UNIVERSAL
LIBRARY

OU_204503

UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 816/V46B Accession No. T4576

Author వెంకట రామ శ్రీధర మల్లె.

Title ప్రబోధాత్మక ఖండకావ్యము 1955-

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

శ్రీధరమల్లె వేంకటరామ కవిక్రృత

బ్రహ్మోత్తరఖండము

BRET P.NA BOOK DEPOT MA...
Secunderabad

చెన్న పురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the 'VAVILLA' PRESS
Madras.

2nd Edition—1922
3rd Edition—1936
4th Edition—1955

ked 1969

Checked 1965

మొదటి కూర్పు

పీఠిక

శ్రీస్కాందపురాణాంతర్గతమగు నీబ్రహ్మోత్తరఖండమున శివమాహాత్మ్యము, శివమంత్రమాహాత్మ్యము, విభూతి, రుద్రాక్ష, సోమవారవ్రతరుద్రాధ్యాయాంగముల మాహాత్మ్యములు వర్ణింపఁబడినవి. ఏతద్గ్రంథకర్త శ్రీధరమల్లె వేంకటరామకవి. ఇతఁడు బడగలనాటి కర్ణాటకుఁడు. అయ్యనార్యుని పుత్రుఁడు. భారద్వాజసగోత్రుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు. ఈగ్రంథము నీకవి శ్రీజ్యోతి రామమంత్రి శ్రీలక్ష్మీనారాయణ మంత్రుల ప్రేరణమున రచియించి అంబాపురమున నెలకొన్న పార్థివేశ్వరస్వామికిఁ గృతిగా సమర్పించెను. ఈయంబాపురము సిద్ధవటమునకుఁ బడమర నైదామైళ్లదూరమున నున్న పొన్నవోలు సమీపమునఁ బినాకినీతీరమున నున్నది. ఈసిద్ధవటము కడపజిల్లాలోనిది. కృతికారయితలును బడగల నాటికర్ణాటకులు పొన్నవోలు వాస్తవ్యులు.

ఈగ్రంథము శా. శ॥ 1737-వ సంవత్సరమునకు సరియైన యువసంవత్సర కార్తికశుద్ధ పున్నమనాఁడు కృతి యీఁబడినట్టు గ్రంథాంతమునఁగల సీసపద్యమువలన స్పష్టమగుచున్నది.

ఈ బ్రహ్మోత్తరఖండమును శ్రీపట్టమెట్ట సోమనాథ సోమయాజి, శ్రీముత్తరాజు వేంకటకృష్ణకవి, ప్రాతకోట మల్లయకవి అను వీరు మువ్వురును బద్యరూపమునసే తెలిఁగించియున్నారు. ఇవి అముద్రితములు. ఈవేంకటరామకవి కవిత్వము పురాణశైలిని స్తోకనినముగను సరసముగను నున్నది. దీని పూర్వముద్రణము పెక్కు తప్పులతోను, లోపములతోను నిండియుండినది. దీని ఆంధ్రసాహిత్యపరిషత్తునంగల తాళపత్రమాతృకలతో సరిచూచి లోపములు పూరించి కూడినంతవఱకుఁ దప్పులుదిద్దించి చక్కఁజేసితిని.

తండయాశ్వేట,
దిన్నపట్టను.
1901

ఇట్లు,
వావిళ్ల వేంకటేశ్వరులు.

విషయసూచిక

పీఠిక

విషయము.		పుట.
కృత్యవతరణిక	...	1
పూర్వకవిస్తుతి	...	3
కవీశ్వరునకు శ్రీరామమూర్తి సాహాయ్యకరించుట	...	4
పంచాన్వయక్రమణిక	...	6
షష్ట్యంతములు	...	16

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము	...	18
పంచాశ్చర్యప్రభావము	...	21
కాశీపురవర్ణన	...	24
కాశీరాజుచరిత్రము	...	26

ద్వితీయాశ్వాసము

మిత్రసహోపాఖ్యానము	...	47
గోకర్ణస్థలమహత్వము	...	54
శివలోకప్రభావము	...	69
దీపకళికాప్రదానప్రభావము	...	71
దాశరాజుచరిత్రము	...	,,
చంద్రసేనమహారాజుచరిత్రము	...	81
మణిభద్రుండు చంద్రసేనమహారాజునకుఁ జింతామణి నిచ్చుట		82

విషయము.		పుట.
గోపబాలునిచరిత్రము	...	88
హనుమంతుఁడు రాజులకుఁ బ్రత్యక్షంబై గోపబాలునికథఁ జెప్పుట		98
సత్యమహారాజుకథ	...	101
శివపూజావిధానము	...	110
వసంతఋతువర్ణనము	...	119
చిత్రరథుం డనుగంధర్వరాజు ధర్మగుప్తునకుఁ దనకూఁతు నిచ్చి వివాహం బొనర్చుట	...	122
ధర్మగుప్తమహారాజు తనశత్రువైన దుర్మర్షణుని వధించి తనరాజ్యంబు మరలఁ బొగొనుట	...	125

తృతీయాశ్వాసము

సోమవారప్రతప్రభావము	...	130
చిత్రవర్మమహారాజుచరిత్రము	...	131
చిత్రవర్మ సీమంతినికి వివాహం బొనర్చుట	...	138
సీమంతినీపుర్వివాహఘట్టము	...	163
సుమేధ సోమవంతులచరిత్రము	...	172
ఆశ్వాసాంతము	...	194

చతుర్థాశ్వాసము.

మందరుం డనుబ్రాహ్మణునిచరిత్ర	...	196
బుషభయోగి మందరుం డనుబ్రాహ్మణగృహంబునకు వచ్చుట		,,
వజ్రబాహుండు తనజ్యేష్ఠభార్య యైనసుమతిని పుత్రసహితంబుగా నరణ్యంబున కనుచుట	...	199
సుమతి దైవవశంబునఁ బద్మాకరం డనువైశ్యునిపట్టనంబుఁ జేరి యతనిచే మన్ననలఁ బొందుట	...	200
మృతుం డైనతుమారునిం గూర్చి సుమతి విలపించుట	...	202

విషయము.	పుట.
ఋషభయోగి సుమతికిఁ దత్త్వోపదేశంబు చేయుట ...	203
ఋషభయోగీశ్వరుండు మృతుండైన రాజకుమారుని బ్రదికించుట	208
ఋషభయోగీశ్వరుఁడు భద్రాయువునకు నష్టాదశపురాణరహస్యంబు లుపదేశించుట ...	212
ఋషభయోగి భద్రాయువునకు శివకవచం బుపదేశంబు చేయుట	217
వజ్రబాహుని మగధదేశపురాజు జయించుట ...	224
భద్రాయువు మాగధుని జయించి తనతండ్రికి మరల రాజ్యము నిచ్చుట	226
సూర్యాస్తమయవర్ణనము ...	233
ఋషభయోగీశ్వరుండు చంద్రాంగదునియొద్దకిఁ జని భద్రాయువునకుఁ గూఁతునిచ్చి వివాహంబు సేయుమని యుపదేశించుట	235
చంద్రాంగదమహారాజు భద్రాయువును శుభలేఖ వ్రాసి పిలిపించుట	238
భద్రాయువు వివాహార్థమై నిషధపురమునకు వచ్చుట ...	239
భద్రాయువునకు వివాహం బొనర్చుట ...	240
చంద్రాంగదమహారాజు వజ్రబాహునకు భద్రాయుసుమతులవృత్తాంతం బెఱిఁగించి మరల నొప్పగించుట ...	243
భద్రాయువునకుఁ బట్టముగట్టుట ...	251
వసంతఋతువర్ణనము ...	256
భద్రాయువు భార్యతోఁగూడి వనవిహారంబు సల్పుట ...	,,
కృత్రిమదంపతీకథనము ...	259
భద్రాయువునకు శ్రీసాంబమూర్తి ప్రత్యక్షం బగుట ...	264
ఆశ్వాసాంతము ...	271

పంచమాశ్వాసము

విభూతిమహాత్మ్యము-వామదేవోపాఖ్యానము ...	273
వామదేవభక్తిశక్తిచే బ్రహ్మరాక్షసుండు చనుదెంచుట ...	274
వామదేవమహామునియొక్క దేవాస్పర్శనముచే బ్రహ్మరక్షస్సు తనరాక్షస భావము వదలి పూర్వజన్మజ్ఞానముచే స్తుతియించుట...	275

విషయము.		పుట.
వామదేవుండు బ్రహ్మరాక్షసునకు భస్మప్రభావంబు దెలుపుట		278
వామదేవమహాముని పాపవిముక్తుఁ డగుబ్రహ్మరాక్షసునకు నితిహాస రూపంబున భస్మధారణవిక్రమం బెఱిఁగించుట	...	281
సాంబమూర్తి సనత్కుమారునకు భస్మప్రభావం బెఱిఁగించుట		283
సూతుండు శౌనకాదిఋషులకు భక్తిశ్రద్ధాస్వరూపంబుల నితిహాసరూపంబుగా నెఱిఁగించుట	...	287
చండకుండను శబరోపాఖ్యానము	...	289
ఉమామహేశ్వరప్రతమునందు శారదోపాఖ్యానము	...	295
శారద దీర్ఘసుమంగలి యగుట	...	296
ఉమామహేశ్వరప్రతక్రమము దెలుపుట	...	298
శారదయొక్క పూర్వజన్మవృత్తాంతము దెలుపుట	...	302
రుద్రాక్షమహత్వము	...	312
పరాశరుండు భద్రసేనుసభకు వచ్చుట	...	315
పరాశరుండు సుధర్మతారకులవృత్తాంతంబు దెలిపెడు కథ	...	316
కుక్కుటకథనము	...	317
వేశ్యావైశ్యసంవాదము	...	318
మనోరంజనికి సాంబమూర్తి ప్రత్యక్షం బగుట	...	323
పరాశరుండు భద్రసేనమహారాజునకు రుద్రాధ్యాయప్రభావం బెఱిఁగించుట	...	326
యముఁడు బ్రహ్మసభకుఁ బోవుట	...	327
భద్రసేనుసభకు నారదమహాముని వచ్చుట	...	331
వీరభద్రయమవివాదము	...	332
పురాణశ్రవణమాహాత్మ్యము	...	334
విదురవంశోపాఖ్యానము	...	338

శ్రీరస్తు

శ్రీ హయగ్రీవాయ నమః

బ్రహ్మోత్తరఖండము

పీఠిక

కృత్యవతరణిక

శా. శ్రీగౌరీసతిఁ గూడి హైమవిలసత్సింహాసనాసీనుఁ డై
వాగర్థాంచితరీతినుండి నిజలావణ్యప్రసంగంబులన్
రాగంబొప్ప వినోదముం సలిపి యారాత్యరత్నహారప్రభన్
డాఁగన్పట్టినమాత్ర నూఱడిలు భద్రాత్మున్ శివుం గొల్చెదన్.

ఉ. ఆదియుగంబునందు మహిషాసురశుంభనిశుంభరక్తబీ
జాది సమస్త దుర్మదనిశాటవిదారణ మాచరించి బ్ర
హ్మోదులు గొల్వఁ దాండవము లాడిన శ్రీజగదంబ మాకు న
త్యాదరలీల నిచ్చు విజయంబుల శాశ్వతవైభవంబులన్. 2

ఉ. ఎప్పుడు ధర్మహాని యగు నీధరణీస్థలి నాఁటణంబునన్
దప్పక మాటిమాటి కవతారము లెత్తుచు సాధుకోటి మే
లొప్పఁగ నుద్ధరించి కుజనోద్ధతి మాన్పిన విష్ణుమూర్తి మా
యప్ప కృపాపయోనిధి నిరంతరసౌఖ్యము మాకు నీవుతన్.

సీ. ఏసుందరాంగి పాలేటిరాచూలన
నమృతంబుతోఁగూడ నవతరించె
నేభామినికటాక్ష మెసఁగిన నజరుద్ర
మఘుపుల కబ్బె సామ్రాజ్యపదవి
నేచకోరేక్షణ కేప్రొద్దు శ్రీవిష్ణు
వక్షఃస్థలంబు నివాస మయ్యె
నేదేవిభజనంబు హితమతిఁ గావింప
జలియించి లేములు దొలఁగిపోవు

తే. శారదయు శంభురాణియు శక్రసతియు
నేజగన్మాతసఖ్యంబు నిచ్చగింతు
రట్టి విష్ణువధూటి భాగ్యములపేటి
శ్రీమహాలక్ష్మి మమ్ము రక్షించుఁగాత. 4

చ. ప్రజలసృజించి వారల పురాకృతకర్మఫలానుభూతులఁ
నిజముగ ఫాలదేశముల నెమ్మి లిఖింపఁగ నేర్పుగల్గు వా
రిజభవుఁ డష్టనేత్రుఁడు విరించి సురాసురమానిసన్నుతుం
డజుఁడు విభుండు మా కొసఁగు నాయువు శ్రేయము నన్న
సిద్ధియున్. 5

ఉ. చుక్కలరాయఁ డొదలను శోభిలఁ గేలను వీణె మీటుచుఁ
మక్కువ బుస్తకంబు జపమాలికయుఁ ధరియించుతల్లికిఁ
జక్కనియంచతేజిగల సాధ్వికి నాశ్రితకల్పవల్లికిఁ
మ్రొక్కెద శారదాంబకు నమోఘుకవిత్వపటుత్వసిద్ధికిన్. 6

మ. కటనిష్యంచమదభ్రమద్భ్రమరసంఘుక్షోభణవ్యాజవి
స్ఫుటకించిచ్చలితస్వకర్ణపవనప్రోక్షిప్తశైలోత్కరుఁ

బటుదంతాంచలఖేలనోద్ధృత ధరాభారైకసంప్రీణిత
స్ఫటిరాడాదివరాహకీర్తిబలుఁ బ్రార్థింతు హేరంబునిన్.

క. సామజవదను గణేశ్వరుఁ
జామరకర్ణుని మహత్తు శంకరతనయున్
వామనరూపు నుతించెద
నేమముగ మదీయకావ్యనిర్విఘ్నతకున్. 8

మ. స్మృతిచోరుం డగుసోమకుం డనెడు రక్షోవీరునిం ద్రుంపరో
హితరూపంబున వార్ధిఁ జొచ్చి యతనిఁ హింసించి యా
మ్నాయముల్, చతురత్వంబున బ్రహ్మకుఁ మరలఁగా సం
ప్రీతితోఁ నిచ్చి తాఁ, గృతకృత్యుం డగుదేవదేవుని హయ
గ్రీవుఁ బ్రశంసించెదన్. 9

మ. ఉదయాస్తాచలసీమల న్నిలిచి యయ్యష్టాంశునిం జేరి నె
మ్మది నాచార్యునిఁగా వరించి సకలామ్నాయాదివిద్యాధ్యుఁ
డై, కచనఖోణిని దైత్యవీరవరులఁ ఖండించి శ్రీరామకా
ర్యపయాళుం డగునాంజనేయునిఁ దగఁ బ్రార్థింతు నశ్రాంత
ముఁన్. 10

పూర్వకవిస్తుతి

తే. వరుస వల్మీకసంభవ వ్యాస కాళి
దాస భవభూతి బిల్హణ దండి మాఘు
భట్టబౌణ మయూరాది భద్రయశులఁ
గావ్యదక్షుల గీర్వాణకవులఁ దలఁతు. 11

ఉ. నన్నయభట్టుఁ దిక్కఘును నాచన సోమని భీమనాఖ్యునిం
బన్నగశాయిభక్తుఁ డగుబమ్మెరపోతన నల్లసానిపె

ద్దన్నను బొండురంగకవిధన్యునిఁ బింగళిసూరనార్యునిఁ
సన్నుతిఁజేతు నాంధ్రకవిసత్తములఁ గవిత్వసిద్ధికిన్. 12

క. మఱికములు దుర్వ్యాణముల
నీక్షించెడిభంగి తప్పు లెన్నుచునుండే
కుక్షింభరు లగుకుకవుల
నక్షములయినట్టివారి నాక్షేపింతున్. 13

వ. అని మదీయకులదేవతాప్రార్థనంబును నాంధ్రగీర్వాణకవి
రాజకీర్తనంబును గుకవిధిక్కరణంబునుం గావించి యేనొక్క
పురాతనపుణ్యచరిత్రంబు పద్యకావ్యంబుగాఁ దెనుఁ
గున రచియింపవలయు ననిమనంబున విచారించుచున్న
సమయంబున. 14

కవీశ్వరునకు శ్రీరామమూర్తి సాక్షాత్కరించుట

సీ. బలభిన్నణిశ్యామభాసురాంగముతోడఁ
గమలవిశాలనేత్రములతోడ
నాజానుదీర్ఘబాహాదండములతోడ
శశిబింబసుందరాస్యంబుతోడఁ
గరయుగ్మకీలితశరచాపములతోడ
నవరత్నమయభూషణములతోడ
హాటకమయదీప్తహరితాంశుకముతోడ
రతిరాజకోటివిభ్రమముతోడఁ

తే. గామినీయుక్తవామభాగంబుతోడఁ
గలితకరుణాకటాక్ష వీక్షణము లమర
మామకస్వప్నమునఁ దోఁచె మాననీయుఁ
డొకమహాపురుషుండు శౌర్యోజ్జ్వలుండు. 15

వ. ఇట్లు మదీయభాగ్యదేవతయనుంబోలెఁ బ్రసన్నుండయి
వెలుంగుచున్న యద్దివ్యపురుషునిం గాంచి భయభక్తి
వినయసంభ్రమంబులు దోఁపం బులకీకృతశరీరుండ నయి
యేను ప్రణామకృత్యంబు లాచరించి నిటలతలఘటితాంజలి
పుటుండ నయి యున్న నన్నుం గరుణార్ద్రదృష్టిం జూచి
యమ్మహాత్ముండు సర్వజ్ఞుండు గావున మన్మనోభిప్రాయం
బెఱింగి యేను గరుణామృతసముద్రుండ నగురామ
భద్రుండ భవదాశ్వాంఛితంబు సఫలంబునేయుటకు నీకుం
బొడసూపితి నని పలికి మఱియు ని ట్లని యానతిచ్చె. 16

తే. నీవు కృతి నొనరింపఁ బూనితివిగాన
దాని కేను సహాయతఁ దగ నొనర్తు
రమ్యతరముగ నాంధ్రగీర్వాణభాష
ణములరచియింపు మఖిలమానవులువొగడ. 17

క. శంకరుఁ డేనును నేనే
శంకరుఁడును గాన నీదు సమ్మతముగ ని
శ్శంకమతి నొకరిపేరిట
నంకితముగఁ గృతియొనర్చు మలరు శుభంబుల్. 18

వ. అని యానతిచ్చి యమ్మహాత్ముండు తిరోధానంబు నొందిన
నేను ప్రభాతసమయంబున మేల్కాంచి యాశుభ
స్వప్నంబు మదీయచేలాంచలస్థితం బయినమహాధనంబుగా
తే. నిశ్చయించి మత్కావ్యంబునకు నెయ్యది సమకూరునో
యని వితర్కించుచున్న సమయంబున. 19

వంశానుక్రమణిక

సీ. శ్రీదేవితోఁగూడి చెలఁగుచుండెడువాఁడు
చుట్టుకైదువుఁ జేతఁ బట్టువాఁడు
బంగరువన్నె దుప్పటము గప్పెడువాఁడు
పక్కరాతేజిపై నెక్కువాఁడు
కాండజాతభవాండకాండ మేలెడువాఁడు
నాద్యంతరహితుఁడై యలరువాఁడు
నీలంపుఁజాయలనెమ్మేనుగల్గువాఁ
డిష్టకామార్థంబు లిచ్చువాఁడు

తే. నారద వ్యాస సనక సనందనాది
మానిహృత్పద్మకర్ణికాసీనుఁ డగుచు
నఖిలజగములకేమంబు లరయుచుండు
నార్తరక్షణుఁ డాదినారాయణుండు. 20

తే. అట్టి శ్రీవిష్ణునాభియం దవతరించె
తామరసగర్భుఁ డతనిసంతతిఁ జనించె
వేదవేదాంతశాస్త్రార్థవేది యయిన
మునివరేణ్యుండు విష్ణుశర్మనుఁ డనంగ. 21

క. వెలయఁగ నమ్మునిసంతతి
నలఘుప్రాభవుఁడు వైష్ణవాచారుం డై
తలిశానప్ప జనించెను
కలియుగమునఁ జతురుపాయకార్యజ్ఞుం డై. 22

క. ఈతలిశానప్ప వశీ
భూతానిలనందనుండు బుధనుతుఁడు మహా

భూతోచ్చాటనదక్షుఁడు
జ్యోతికులాంభోధిపూర్ణసోముఁడు వెలయున్. 23

క. ఘనుఁ డామంత్రిశిఖామణి
యనుపమయశుఁ డొప్పె నాశ్వలాయనసూత్రం
డన నాచార్యధురంధరుఁ
డన బడగల్నాటికన్న డాన్వయుఁ డనఁగన్. 24

క. ఈతలిశానప్పకు విమ
లాతతసత్కీర్తిశాలి హరిచరణాంభో
జాతధ్యానపరుం డగు
సీతారామప్రభుండు చెలువుఁడు పుట్టెన్. 25

శా. చేతో జాతజయంతసుందరుఁడు కాశీసేతుపర్యంతవి
ఖ్యాతప్రాభవశక్తియుక్తుఁడు లసద్ధాంభీర్యవారాశి ని
ర్ధూతాఘుండును విష్ణువర్ధనసగోత్రుం డాశ్రితత్రాణుఁడై
సీతారామఘనుండుపొల్చుజగతిక్ శ్రీమంతుఁడో నాజనుల్.

తే. అతఁడు నిజపత్నియైన లక్ష్మాంబయందు
సారిది గోవిందరాముని సుబ్బనార్యుఁ
గాంచె రఘుపతి జానకీకాంతయందు
మున్ను కుశలవధీరులఁ గన్నపగిది. 27

వ. అం దగ్రజుండు. 28

మ. నరసంఘంబు నుతింపఁగాఁ బ్రబలె శ్రీనారాయణబ్రహ్మ స
ద్గురుకారుణ్యకటాక్షలబ్ధవిలసద్యోగానుసంధానని
ర్భరజాగ్రత్సహజామనస్కపరమబ్రహ్మైక్యబోధామృతాం
కురితాదృశ్యచరాచరాత్మకుఁడునై గోవిందరాముం డిలన్.

ఉ. మంత్రియుగంధరుండు శతమన్యుమహావిభవుండు లోభి దు
ర్మంత్రిగజాంకుశుండు రిపుమర్దనవిక్రమశాలి దేవతా
మంత్రిసమాననీతిగుణమాన్యుడు ధన్యుడు తారకస్ఫుర
న్మంత్రపరాయణుండు బుధమాన్యుడు సుబ్బనమంత్రి ధా
రుణిన్. 30

క. హరిభక్తియు గురుభక్తియుఁ
బరజనహితమార్జనంబు బంధుప్రియముల్
గరుణాపరతయుఁ గలిగిన
సరసుఁడు సుబ్బన్న సాటి సభ్యులు గలరే. 31

శా. ఆసుబ్బన్న యనుంగుమామ నరసింహస్వామిపాదాబ్జసే
వాసంభావితభాగ్యవైభవుఁడు తత్త్వజ్ఞానవైరాగ్యదూ
రాన్వేషవ్యసనిష్ఠసన్నిభుఁడు భాస్వన్మంత్రతంత్రాగమా
భ్యాసప్రజ్ఞుఁడు పోల్చు వేంకటనృసింహామాత్యచంద్రుం
డిలన్. 32

సీ. శ్రీమహనీయలక్ష్మీనృసింహపదాబ్జ
మధుపాయమానసన్మానసుండు
రమ్యగుణుండు భారద్వాజగోత్రుండు
సలలితరాజాంశసంభవుండు
ధర్మార్థకామామృతప్రాప్తచరితుండు
విమలతేజుండు భూవిదితయశుండు
ప్రాహ్ణికప్రజాపటలచింతామణి
బంధుమండలకల్పపాదపంబు

తే. సరసరామాయణాన్వయజలధిచంద్రుఁ
డైనవేంకటరామున కాత్మజుండు

సోదరి రాఘవనరసింహసోదరుండు
ధరణిఁ బొగడొందు వేంకటనరసఘనుఁడు. 33

తే. అతఁడు నిజసాధ్వియైన లక్ష్మాంబయందుఁ
గాంచె నరసమ్మ యనఁగ వెంకమ్మ యనఁగఁ
బరఁగు నిద్దఱు దుహితల భద్రమతుల
మఱియుఁ జిక్కప్పయసు సత్కుమారమణిని. 34

శా. ఆచిక్కప్ప మహాప్రధానమణి వేదాంతార్థవిజ్ఞాతమే
ధాచక్రీశుఁడు రాజయోగసుకళాధారేయుఁ డాతెక్కనిం
ష్ఠాచాతుర్యధరుండు సద్గురుకటాక్షావాప్తిధీరుండునై [డై.
భూచక్రంబునఁ బేరుగాంచి వెలసెఁబూర్ణప్రయోగాఢ్యుఁ 35

వ. అంత. 36

క. ఘనుఁ డాసుబ్బన్న జగ
ద్వినుతుఁడు రామాయణంబు వేంకటనరసిం
హనిపుత్రి గ్రొన్ననగస
మ్మను బరిణయమయ్యె హరి రమాసతిఁగదిన్. 37

సీ. అతిథిసత్కారంబు లాచరించెడివేళ
నన్నపూర్ణకు సుద్ది యనఁగవచ్చు
నతిశయభోగంబు లనుభవించెడిపల్లు
శ్రీదేవికిని సాటిచెప్పవచ్చు
సతతక్షమాగుణసంపత్సమృద్ధిచే
భూదేవికిని సరిపోల్పవచ్చుఁ
బరమపాతివ్రత్యభవ్యశీలంబుల
నయ్యరుంధతికి జో డనఁగవచ్చు

తే. నౌర సుబ్బన్న మంత్రియర్థాంగలక్ష్మి
యనఁగఁ జెలువొందు నిరతంబు సవనియందు
విమలసౌజన్యసీమ సాధ్వీలలామ
నవ్యసౌభాగ్యనికురుంబ నరసమాంబ. 38

మ. సూనశరోపమానుఁ డగు సుబ్బనమంత్రి ముదంబు మీ
ఱఁగా, నానరసమ్మయందు నుదితార్కసమానులఁ గాంచె
ముప్పురక్, భూసుతకీర్తి పాండునృపపుంగవుఁ డాపృథ
యందు ధర్మజుక్, మానితశౌర్య భీము నసమానుని
బార్థునిఁ గన్నకైవడిన్. 39

తే. ఆకుమారాహ్వయంబుల నభినుతింతు
ధర్మశీలుండు రామప్రధానమౌళి
రాజమాన్యుండు లక్ష్మినారాయణుండు
రమ్యతరకీర్తి చెంగల్వరాయవిభుఁడు. 40

క. ఈముప్పురుసుతులందు మ
హామతి శేషాహిమూర్తి యనఁగా వెలసెన్
రామన్న కల్పతరుచిం
తామణిసురధేనుసదృశ దానోజ్జ్వలుఁ డై. 41

సీ. పక్షపాతంబునఁ బక్షపాతము లేని
నిర్మలస్వాంతుండు నీతిపరుఁడు
రణభీరుతయు వితరణభీరుతయు లేని
సత్యప్రతిజ్ఞుండు సజ్జనుండు
హరునందు వైత్యసంహరునందు మతభేద
వాదంబు లేని తత్త్వజ్ఞమూర్తి

అధికారులందు ననధికారులందును
సమదృష్టిగలుగునిశ్చలగుణుండు
తే. యవనకర్ణాటహూణచోళాధినాథ
ఘనతరాస్థానమంటపాగ్రముల నిలిచి
రాజకార్యధురీణతా ప్రౌఢి వెలయు
ధైర్యగుణశాలి రామప్రధానమౌళి. 42

క. ఆరామామాత్యునకును
గూరిమితమ్ముఁడన వెలసెఁ గూరిమి లక్ష్మీ
నారాయణప్ప ధారుణిఁ
బేరయ్య మహేంద్రునకు నుపేంద్రునిమాడ్కిన్. 43

సీ. తనకీర్తిదరకుందఘనసారచంద్రికా
శరదభ్రవిభ్రమస్ఫురణ మెరయఁ
దనవిక్రమోద్వృత్తితారక ప్రత్యర్థి
పరశురామాతిగ ప్రతిభ వెలయఁ
దనవదాన్యతకర్ణదారాధరామర
ణ్యోర్వీరుహంబులఁ జుల్కనేయ
తనదువైష్ణవభక్తి తార్క్ష్యవిష్వక్సేన
పార్థాదిసామ్యవిభ్రమత నెనయ

తే. ధారుణిస్థలిఁ జెలువొందుధర్మపరుఁడు
బంధుపోషణుఁ డతిమృదుభాషణుండు
శౌర్యగాంభీర్యధైర్యాదిసకలసుగుణ
రత్నములకుప్ప లక్ష్మీనారాయణప్ప. 44

వ. అతనియనుంగుఁదమ్ముఁడు మహామతిమంతుఁడు దానమానవి
శ్రుతుఁడు ముకుందభక్తిపరిశుద్ధమనస్కుఁడు సాధులోకస

మ్మతుఁడును నీతిశాలి యసమానగుణాఢ్యుఁడు రూపకాంతిస
ద్రతిపతియొప్పుఁజెంగలువరాయఁడు ధైర్యకళాభిరాముఁడై.
వ. అం దగ్రజుండు. 46

క. రామఘనుఁ డధికసుగుణా
రాముఁడు కొవ్వూరి యాచిరాజతనూజ
శ్రీమతియగునచ్చమ్మను
గోమతిని వరించె సుభయకులములు వెలయన్. 47

ఉ. సమ్మతశీలవృత్తముల శాంతరసానుభవంబునన్ వివే
కమ్మున దానమానములఁ గారుణికత్వమునన్ బతివ్రతా
త్వమ్మున బోతి రామసచివాగ్రణికిం బ్రియపత్నియైన య
చ్చమ్మకు సాటివత్తురె నిజమ్ముగ లోకములోనభామినుల్. 48

క. ఆలక్ష్మీనారాయణుఁ
డోలిమియతిరాజు రాఘవోత్తమసుతయా
శీలవతిసుబ్బమాంబను
బాలామణి నువ్వహించె భాగ్యము లొలయన్. 49

సీ. కొనవ్రేలఁ జూపించుకొననియురుంధతి
చలనంబు నొందనికలిమిబోటి
చండిక గానట్టి శైలరాజతనూజ
తలవాఁకి లెఱుఁగని పలుకువెలఁది
పతివచోహితవృత్తిఁ బఱగు లోపాముద్ర
భయకంపములులేని పంటపొలఁతి
చెలువుని నకళంకుఁ జేసినరోహిణి
పరుషోక్తులాడనిధరణితనయ

తే. యనఁగ విలసిల్లి లక్ష్మీనారాయణప్ప
పాలిసౌభాగ్యలక్ష్మి యై ప్రబలుచుండు
స్థిరకృపాలంబ పోషితద్విజకుటుంబ
సోమసంకాశముఖబింబ సుబ్బమాంబ. 50

తే. కంతుసన్నిభుఁ డైన చెంగల్వరాయ
ఘనుఁడు రామాయణంబు చిక్కప్పపుత్త్రిఁ
జెంచమాంబను వరియించె నంచితముగ
ఫల్గునుండు సుభద్రఁ జేపట్టినట్లు. 51

వ. అంత. 52

క. ఆరామఘనుఁడు లక్ష్మీ
నారాయణధీరుఁడును జనస్తుత్యగుణో
దారతఁ బేరొందిరి కా
శీరామేశ్వరసుమధ్యసీమలయందున్. 53

వ. మఱియు సమ్మహాప్రధానశేఖరులు శ్రీరామచంద్రచరణారవింద మరందబిందు బృందాస్వాదనతుందిలేందిందిరాయమానానందమానసులును నిరంతరాన్నదానసంతర్పితానేకభూసురాశీర్వాదసంపన్నులును మహావిభవాభిరాములును సమస్తజనమాన్యులును సకలసద్గుణసంపన్నులును బరేంగితజ్ఞాననిపుణులును నీతికార్యవిదులును బరోపకారులును బరస్పరసౌభ్రాత్రకులును నై యనవరతంబు సకల బాంధవ మిత్రపుత్త్ర విద్వజ్జనకవిగాయక పౌరాణికసహితంబుగా నిష్టకథాసులాపంబులఁ బ్రొద్దుఁ గడపుచుండి యొక్కదివసంబున సప్తసంతానలాభమహాభిలాషంబు మనం

బున నంకురింప స్తంభసంతానంబులయందు ముఖ్యసంతానంబు ప్రబంధంబుగావున నస్మద్గురుదేవతావతంసుం డగుపార్థివేశ్వరునిపేరిట నంకితంబుగాఁ గృతి రచియింప నొక్కకవీంద్రునియోగింపవలయు నట్లైన నస్మద్వంశంబు పావనం బగునాచంద్రతారార్కంబుగా యశంబు ధ్రువం బయియుండునని మనంబున నిశ్చయించి. 54

శా. శ్రీమద్వేంకటరామనామునిఁ గవిశ్రేష్ఠున్ రమావల్లభ
ప్రేమాపాంగవిశేషలబ్ధకవితాభివ్యక్తసూక్ష్మన్వితుం
గామారిస్తవభుక్తియుక్తు విలసద్గాంభీర్యధైర్యాద్యు నన్
నామోదంబునఁ జూచి పల్కిరి సముద్యత్కౌతుకం బొప్పఁగన్. 55

క. వనములును దటాకంబులు
ధననిక్షేపములు దేవతాగృహములు నం
దనములు పుత్రములు కృతులును
జనముల కివి తలంప స్తంభసంతానంబుల్. 56

క. ఈచెప్పినసంతానము
లాచంద్రార్కముగ నుండు నయినను గృతియే
భూచక్రంబునఁ బుణ్యక
థాచరితం బగుచు శాశ్వతంబుగ వెలయున్. 57

వ. అట్లు గావున. 58

సీ. శ్రీవేంకటాచల శ్రీయహోబలమధ్య
సీమలయందుఁ బ్రసిద్ధ మగుచు
సిరులచేఁ జెన్నొంది శ్రీశైలదక్షిణ
ద్వారమై తగు సిద్ధవటపురంబు

నప్పురంబునకుఁ బ్రత్యగ్భాగమున నర్ధ
యోజనదూర మై తేజరిల్లు
జలసస్యతరులతాజనకృతానందమై
పురుహూతపురిబోలు జొన్నవోలు

ఆ. అది పురాతనంబు నస్మదీయగ్రాము
మచట జనపదంబు లైదు గలవు
అట్టిపల్లెలందు నంబాపురంబు నా
వెలయు నొకటి భూమితిలక మగుచు. 59

ఉ. శ్రీపతిమిత్రుఁ డార్యజనసేవ్యపరుండు పినాకినీతట
స్థాపితమందిరుండును భుజంగవిభూషణుఁ డీశ్వరుండు నం
బాపురవాసుఁ డైన వృషభధ్వజు పేరిట నంకితంబుగా
దీపితమైన యొక్కకృతిఁ దెల్లముగా రచియింపఁగాఁ దగున్.

క. ఖండేందుధర ప్రియ మా
ఖండలభాగ్యప్రదంబు కల్మషలతికా
ఖండన మగు బ్రహ్మోత్తర
ఖండము రచియింపు పద్యకావ్యము గాఁగన్. 61

తే. తరుతటాకాదిసప్తసంతానములకు
నొక్క వేళల శైథిల్య ముప్పతిల్లు
గాని కృతులకు నెన్నండు హాని లేదు
ప్రతియుగంబున ధ్రువము లై బ్రబలుచుండు. 62

ఉ. శ్రీవనితాధిపాంఘ్రిసరసీరుహయుగ్మము సేవచేసినన్
కేవల భక్తియుక్తి శివకేశవభేదముఁ జేయ మెన్నఁడున్
గావున నీశ్వరాంకితముగా రచియింపు మహోద్ర కావ్యముల్
బావనమైనపుణ్యకథఁ బల్కిన సర్వశుభంబు లయ్యెడిన్. 63

వ. అని పలికి బహుమానపూర్వకంబుగాఁ దాంబూలదాంబూన దాంబరాభరణంబు లొసంగిన నేనును బహుమానందకంపరిత హృదయారవిందుండ నై స్కందపురాణో క్తంబైన బ్రహ్మో త్తరఖండంబు పరమేశ్వరమహిమానుభావంబును బురాతన పుణ్యచరితంబును భోగమోక్ష ప్రదంబును నగుటంజేసి. 64

ఉ. ఉత్తమ మైనపూర్వకవు లొక్కఁట నాంధ్రకృతుల్ రచిం పుచు, న్ని త్తఱి మన్మహాసుకృత మెట్టిదో మూఁ దెనిఁగింప వైరి బ్రహ్మోత్తరఖండ మిప్పు డది యొప్పుగఁ జెప్పెదఁ బవ్య కావ్యమున్, జిత్తమునందు సన్నుతముఁ జెందఁగ జన్మము సార్థకంబుగన్. 65

క. పురహరునుతించు కావ్యము
లిరవుగ శబ్దార్థపుష్టిహీనము లైనన్
సరసంబు లేకుఖండము
లురువక్రము లైన రసము లూరకయున్నే. 66

వ. అట్లుగావున నిమ్మహాపురాణంబు సకలజనమనోహరంబుగాఁ దెనుఁగుఁ గావించెద నని మనంబున నిశ్చయించి కృతి నాథుం డైన శ్రీమహాదేవునకు షష్ట్యంతంబులు వివరిం చెద. 67

ష ష్ట్య ం త ము లు

క. ఓంకారరూపునకుఁ బా
శాంకుశశూలాయుధునకు నకలంకునకున్
శంకరునకుఁ బన్నగరా
ట్కంకణునకు శాశ్వతునకు గౌరీశునకున్. 68

క. సారంగదనుజనాయక
సారంగమృగేంద్రనకును సజ్జనపటలీ
సారంగవారిధరునకు
సారంగకరాగ్రసకును సర్వజ్ఞునకున్. 69

క. హాలాహాలభక్షణునకుఁ
గైలాసనివాసునకును గాలాత్మునకుం
గాలమనధ్వంసునకును
ఫాలాక్షున కభవునకును బరమాత్మునకున్. 70

క. ఉమేంద్రవాహనునకు సం
రక్షితబాణునకు రాజరాజాప్తునకున్
కుక్షిస్థితభువనునకును
దక్షాధ్వరహరున కమితతాపఘ్నునకున్. 71

క. అంబరకచునకు గజచ
ర్మాంబరధారునకు సచ్చిదానందునకున్
శంబరధరశేఖరునకు
నంబాపురవాసునకు మహాదేవునకున్. 72

వ. అంకితంబుగా నారచియింపంబూనిన బ్రహ్మోత్తరఖండం
బనుమహాపురాణంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన. 73

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము

సీ. కపిలమార్కండేయకణ్వకౌశికముఖ్య
బహుతాపసాశ్రమబ్రాజితంబు
మునికన్యకాహాస్తవనజాతధృతఘటీ
వారివర్ధితవృక్షవాటికంబు
వైఖానసోత్సంగవర్జితనాభినా
ళస్ఖలన్మృగశాబలక్షీతంబు
సంయమ్యనుష్ఠానసమయోచితస్వచ్ఛ
పులినశోభితనదీభూషితంబు

తే. హంససారసచక్రవాకాదిపక్షి
కలకలారావకాసారకలితమగుచు
వెలయు జగతీతలంబున విబుధవరశ
రణ్య మొప్పారు నైమిశారణ్య మెపుడు. 1

ఆ. బ్రహ్మపాశరతులు బ్రహ్మసమానులు
యాగదీక్షితులును యోగరతులు
బ్రహ్మనిష్ఠ లైన బ్రహ్మర్షివరులచే
నొప్పుచుండు నవ్వనోత్తమంబు. 2

వ. మఱియు నమ్మహారణ్యంబు గాలవ శాండిల్య పిప్పల కింశుక
ప్లక్ష వట తింత్రిణీ రసాల సాల తమాల చందనా ద్యనేక

వృక్షవాటికావిరాజితంబును, సింహ శరభ శార్దూల గండక భేరుండ వరాహ సారంగ గజ గవయ రోహిష మహిషాది మృగసంకులంబును భరద్వాజ శుక శారికా నీలకంఠ క్రౌంచరవముఖరితదిఙ్ముఖంబును, వికసిత కమల కైరవామోదసుమంసుమిత జలప్రపూరిత కమలాకరం బులుం గలిగి, భువనపావనంబు నై యొప్పు నవ్వనంబునందు శౌనకాదిమహామునులు వ్యాసశిష్యుండును రోమహర్షణ కుమారుండును నైన యుగ్రశ్రవసుం డనుపేరంబరంగిన సూతునివలన సకలపురాణేతిహాసంబులు వినుచుండి యొక్క నాఁడు వెండియు సూతుంజూచి యమ్మహాముసు లిట్లనిరి. 3

క. ధన్యుండవు విద్వజ్జన
మాన్యుండవు కుశలమతివి మానితగుణసౌ
జన్యుండవు మానవసా
మాన్యుండవె నీవు నీసమానులు గలరే? 4

శా. వేదవ్యాసమునీంద్రుఁ డాచ్యుఁడు మహావిద్వద్వతంసుండు దా, వేదార్థంబు పురాణసంహితలుగా విఖ్యాతి నిర్మించి వి ద్యాదానంబుగ నీకొసంగ నవి యావ్యంతంబుగానట్లు స మ్మోవసూళ్ళర్థిజెలంగఁబల్కితివి సంపూర్ణాంతరంగుండవై.

శా. ఉల్లంబందుల నన్యకర్మకలనం బూహింపఁగా నేటికిఁ
ముల్లోకంబుల కాదిదేవుఁడు జగత్పూజ్యుండు గౌరీశుఁ డు
ద్యల్లక్ష్మీసలదుండు శంభుఁడు శివుం డట్లౌట నేతత్కథా
సల్లాపంబులఁ బ్రొద్దుపుచ్చుము భవజ్జన్మంబు ధన్యంబుగన్.

ఉ. వింటిమి సర్వధర్మములు వింటి మశేషపురాణసంహితల్
వింటిమి పూర్వరాజులపవిత్రచరిత్రము లార్యవృత్తముల్
వింటిమి విష్ణుసత్కథలు వీనులవిందుగ నింక మాకు ము
క్కంటిచరిత్రముల్ వినఁగఁ గౌతుకమయ్యెడిఁ దెల్పు
మేర్పడన్. 7

సీ. కాలు నిర్జించి మార్కండేయమునికిఁ గ
ల్పాంతపర్యంతదీర్ఘాయు వొసఁగె
దశకంధరుఁడు దేవదానవాభేద్యుఁడై
భాసిల్ల నొకచంద్రహాస మొసఁగె
భక్తవత్సలుఁ డౌట బాణాసురునియింటఁ
గావలియుండె సత్కరుణ మెఱసి
గాండీవిరథముచెంగట నుండి శూలియై
కౌరవ్యబలముల నీఱుజేసె

ఆ. భార్వతీప్రియుండు పరమపవిత్రుండు
చంద్రశేఖరుండు శంకరుండు
నమ్మహానుభావు నాశ్రయించినవార
లిందునందు శుభములందు టరుదె ? 8

క. ముంగొంగుపసిఁడి వాఁకిలి
ముంగిటఁగల్పద్రుమంబు మొగి గోష్ఠములో
నంగల్లు కామధేనువు
తంగెడుజు న్నరయఁగా సదాశివుఁ డెందున్. 9

వ. అట్లుకావునఁ బరమేశ్వరచరిత్రంబులును, దత్కవచవ్రత
ప్రభావంబులును, దద్భక్తలక్షణంబులును సవిస్తరంబుగాఁ
దెలియం బలుకవలయునని, శౌనకాదిమహాములు శివ

కథాశ్రవణ కుతూహలచిత్తు లై యడిగిన, రోమహర్షణ కుమారుం డగు సూతుండు పరమానందకందళితాంతరంగుం డై యమ్మహర్షుల కి ట్లనియె. మహాత్ములారా సర్వజ్ఞులైన మీకుం దెలియరానియర్థంబులుం గలవే యైనను మీరు నన్నడిగినప్రశ్నలకు నుత్తరంబీవలయుం గావున నాకుం దోచినంతయుఁ జెప్పెద సావధానులరై వినుండని కృష్ణ ద్వైపాయనుం దలంచి గురువంశంబు గావించి పంచా తీరిమహత్త్వం బి ట్లని చెప్పం దొడంగె. 10

పంచాతీరిప్రభావము

క. పంచాతీరిమహత్త్వము
లెంచఁగ శక్యంబె జగతి నెవ్వరికైనన్
బంచాస్త్రజనక శక్రవి
రించి ప్రముఖులు దలంతు రిష్టముగాఁగన్. 11

ఆ. పుణ్యకాలమందు పుణ్యతీర్థములందు
పుణ్యవంతులైన పురుషవరుల
కృపకుఁ బాత్రులగుచు నుపదేశములుగొన్న
వారిమహిమ లెన్న వశముగాదు. 12

వ. అట్టి పుణ్యతీర్థ పుణ్యకాలాదు లెయ్యవియనిన. 13

మ. మధురాద్వారవతీచిదంబరమహామాయాకురుక్షేత్రముల్
మిథిలావంతి గయా ప్రయాగములు రామేశాదిపుణ్యస్థలుల్
నిధులున్ సూర్యసుతాసరస్వతులు వేణి తుంగభద్రా కళా
నిధిపుత్రీమణికర్ణికాదినదులున్ నిశ్శ్రేయసస్థానముల్. 14

ఆ. వ్యాసపూర్ణిమలును హరివాసరంబులు
ద్వాదశులును భానువాసరములు
సంక్రమణము లర్కచంద్రోపరాగంబు
లెలమిఁ బుణ్యకాలములు దలంప. 15

క. గతదోషులు మితభాషులు
జితకామవిచారు లాత్మశిష్యప్రియులుఁ
మతిమంతులు నతిశాంతులు
గుతుకాత్మకు లైనఘనులు గురువులు దలఁపన్. 16

క. చిత్తమున శుద్ధిగలిగియు
మత్తత్వము లేక విగతమత్సరు లగుచుఁ
సత్తామాత్రంబుగ సుగు
ణోత్తరు లయినట్టిశిష్యలుపదేశార్హుల్. 17

మ. పరమక్షేత్రములందు సాధుజనసంభావ్యైకకాలంబునఁ
గురువక్త్రోదిత మైన శాంకరమహాగుప్తార్థమంత్రంబు నె
వ్వరికైనఁ శుభమోక్ష సత్ఫలదమై భాసిల్లు నెట్లన్న శం
బరరాశిస్థితశుక్తిసంపుటపతత్స్వాత్యంబుబిందుక్రియన్. 18

క. సలలితముగ నిమ్మంత్రముఁ
దలఁపఁగ సుపదేశహోమతర్పణదీక్షా
దులు లేకున్నను జపితల
కలవడ నిష్టార్థమొసఁగు నఘము లడంచున్. 19

సీ. రమణీయతరమంత్రరాజంబులం దెల్ల
నధికమై యొప్పుఁ బంచాక్షరంబు
ఆగామిసంచితప్రారబ్ధపాతక
హరణకారణము పంచాక్షరంబు

గణుతింప ధర్మార్థకామమోక్షము లతి
దక్షత నిచ్చుఁ బంచాక్షరంబు
కౌశికాగస్త్యాదిఘనమునీంద్రులు దెల్పు
లక్షణం బరయ పంచాక్షరంబు

తే. జపపరాయణులకు సాధుజనులకెల్ల
నక్షయఫలప్రదంబు పంచాక్షరంబు
పూర్వజన్మకృతానేకపుణ్యసాధ్య
మాగమోక్తంబు శైవపంచాక్షరంబు. 20

క. ఇమ్మంత్రము ప్రణవసహా
యమ్ముగ జపియింప నది షడక్షరమగు మీ
రెమ్మెయి భజియించిన నది
సమ్మతమగు శంకరునకు సన్నుతులారా. 21

మ. కలుషధ్వాంతదివాకరం బమృతమార్గస్వచ్ఛదీపంబు ని
శ్చలతాపత్రయదావపావకము సంసారాబ్ధిపోతంబు ని
ర్మలకల్యాణఫలప్రదంబు విలసన్మంత్రాధిరాజంబు నై
యలరున్ శైవషడక్షరంబు నిఖిలార్యస్తుత్యమై నిత్యమున్.

తే. తారకలయందు శశియును దరువులందుఁ
గల్పకము శైలములయందుఁ గనకగిరియు
నరయ మంత్రంబులందు షడక్షరంబు
శ్రేష్ఠతరమనఁ దగు మునిశ్రేష్ఠులారా. 23

వ. మఱియు నీయర్థంబునకుఁ బురాతనం బయిన యొక్క యితి
హాసంబు గలదు దానంజేసి మీసంశయంబులు దొలంగు
నది సమస్తదురితభంజనంబును సుజనమనోరంజనంబును

ముక్తినిధానాంజనంబును నగుదానిం జెప్పెద వినుం డని సూతుం డిట్లని చెప్పందొడంగె. 24

కాశీపురవర్ణన

సీ. అవనిలోఁ గల్గుపుణ్యక్షేత్రములకంటె
సిరిమించి యుండుఁ గాశీపురంబు
బ్రహ్మర్షి దేవర్షి రాజర్షి సముదాయ
సేవ్యమై యుండుఁ గాశీపురంబు
కైవల్యసంధాయకంబు నై భువనప్ర
సిద్ధమై యుండుఁ గాశీపురంబు
బ్రహ్మహత్యాదిపాపములు భస్మములుగాఁ
జేయుచు నుండుఁ గాశీపురంబు

తే. మహితజలరాశిమధ్యనిమజ్జమాన
పటుచరాచరజాలకల్పాంతకాల
కాలభైరవకరధృతకఠినశూల
శిఖరసంస్థాపితంబు గాశీపురంబు. 25

క. కాశీక్షేత్రమహత్త్వము
గాశీశునకైనఁ గమలగర్భున కైనం
గాశికున్నకైన నెన్నం
గా శక్యముగాదు నీలగళునకుఁ దక్కన్. 26

ఆ. కాలభైరవుండు గణనాయకుండును
బిందుమాధవుండు నిందుధరుఁడు
పార్వతియును గుహయు భాగీరథియు మణి
కర్ణికయును వెలయుఁ గాశియందు. 27

ఉ. ఎప్పుడు గాశికింజనుదు నెప్పుడుగాంతును విశ్వనాథు నే
నెప్పుడు భైరవేశ్వరున కింపుగ మ్రొక్కుదు నిండువేడ్కతో
నెప్పుడు గాంగతోయములనిమ్ముగఁదోఁగుదు నంచుభక్తితో
నెప్పుడుఁబల్కుమానవులు కీశ్వరుఁ డిచ్చు నఖండసంపదల్.

వ. మఱియును. 29

సీ. దిగ్గజంబులనైన ధిక్కరింపఁగఁజాలు
బలములుగలిగినభద్రకరులు
కమలబాంధవరథాశ్వముల నెక్కసమాడు
జవములుగలిగిన సైంధవములు
పర్వతంబుల నైనఁ బరిహసింపఁగఁజాలు
నమితమహోన్నతస్యందనములు
కంఠీరవంబులగర్వంబు మాయించు
ఘనశౌర్యములు గల్గుకాల్బలములు

తే. బ్రహ్మతోనైన వాదించు బ్రాహ్మణులును
భార్గవునితోనెదుర్కొనుపార్థివులును
యముపతితుల్యులైనట్టి యార్యజనులు
బలునిమెచ్చనిహాలికుల్ గలరు పురిని. 30

వ. మఱియు నమ్మహానగరంబునం గనకమయసముత్తుంగ సౌధ
ప్రాకారగోపురాట్టాలక భ్రాజమానంబును, విచిత్రమణిమయ
గృహద్వారతోరణవితర్ది కాదేహళీకుడ్యవాతాయనకు సూల
స్తంభవిటంకకేతనాలంకృతంబును, బ్రతిగృహప్రాంగణవిర
చితరంగవల్లీవిరాజితంబును, సమస్తవస్తువిస్తారనిస్తుల ప్రశస్త
విపణిమార్గప్రదేశంబును, ఘనసారమృగమదచందనసమ్మిశ్ర
హిమజలపరిషిక్తరాజమార్గంబును, హారకుండలమంజీరకంకణ

కింకిణీమేఖలావిరత్న హాటకమయభూషణాలంకృతవారకామినీ
నర్తనరుళింరుళాయమానరంగస్థలంబును, సాలవకులకదళీ
కాశ్మీరనారంగమాతులుంగనారికేళక్రముకహనసజంబీరఖర్జూర
మాలూర సౌవీరచందనమందారనింబజంబూకదంబాదితరుషం
డమండితోద్యానవనసమంచితకీర మయూరకోకిలారావకోలా
హలంబును మాలతీమల్లికానేవంతికాకురంటక చంపకాద్య
నేకపుష్పవాటికా శోభితంబును, గంగానదీప్రవాహసంభూత
బహువిధకుల్యాజలప్రవర్ధమానఫలితరసాలకలమాదిసస్య
పరిపూర్ణంబును, బకబలాహాకచక్రవాకకోయష్టికకారండవ
కలహంసముఖరజల పతంగవిహరణసముల్లసత్కమలకైరవ
కల్హారపరాగసుగంధవాసితసలిలసారమ్యంబును, విశ్వేశ్వర
మహోత్సవసంచర్మనార్థసమాగతచతుర్విధవర్ణాశ్రమజననిరం
తర కలకలారావసమన్వితంబును, మృదంగపటహానిస్వాణ
వేణువీణాదివాద్యహృద్యంబునై, బ్రహ్మసదనంబునుంబోలె
బ్రహ్మర్షిసేవ్యంబయి, మహేంద్రభవనంబునుంబోలె బహు
విబుధాకీర్ణంబయి, మానససరోవరంబునుంబోలె సముల్లస
ద్రాజహంసంబై, చంద్రమండలంబునుంబోలె నమృతాస్పదం
బయి నారాయణాశ్రమంబునుంబోలె జగత్పావనంబయి
యొప్పుచుండు. 31

కాశిరాజుచరిత్రము

క. ఆకాశీపురమేలెడు
భూకాంతుఁడు శక్రతుల్యభోగుఁడు వినుత

శ్రీకంఠుఁడు శరచందన
రాకేందుయశుండు కాశిరా జన వెలయున్. 32

సీ. తనభవ్యతరకీర్తి దశహరిద్భామినీ
ధమ్మిల్లములఁ బుష్పతతులుగాఁగఁ
దనప్రతాపస్ఫూర్తి దగఁ జక్రవాళాద్రి
చరమభాగతమిస్రజాల మడఁపఁ
దననిరంతరదానధారాప్రవాహంబు
జలరాసులకు మహోత్సవ మొనర్పఁ
దనరూపవిభవంబు ధనదాత్మజ వసంత
మదనేంద్రజులకు విస్మయ మొనర్పఁ

తే. దనభరణశక్తిదిగ్దంతిఫణికులేంద్ర
జరఠకచ్ఛపములకు విశ్రాంతి యొసఁగ
లాలితంబుగఁ దత్పురం బేలుచుండె
జిష్ణుశుభలక్షణుండు గాశీవిభుండు. 33

క. ఆరాజురాజ్య మతిచో
రారాతిభూమడాంబరాదికరక్షో
మారీభయవిరహిత మై
ధారుణి నిరుపద్రవముగఁ దనరుచు నుండెన్. 34

క. ఈవిధమున నాభూపతి
దేవీసహితుండు నగుచుఁ దేజము మెఱయఁ
శ్రీవిశ్వేశ్వరుకరుణను
భూవలయం బేలుచుండె బుధులు నుతింపన్. 35

ఉ. సంతతిలేక యీనృపతిసత్తముఁ డెంతయు నిష్ఠమీఱఁగా
నింతియుఁదాను సువ్రతము నీశ్వరపూజలు దానధర్మముల్

శాంతికపౌష్టికక్రియలు సంయమిసేవలు సేయుచుండఁ బ
త్యంతకుఁ జూలునిల్చెఁ గుతుకంబునఁ బౌరులు సంతసిల్లఁ
గన్. 36

మ. భరమయ్యెన్నణిభూషణంబులు దలంపఁగాను లావయ్యెని
ద్దురమబ్బుల్ ఘనమయ్యె దేహమునఁ గాంతుల్మించె
నాహారముఁ, విరసంబయ్యెఁ జనించెఁ గోరికెలు నీవీబం
ధముఁ బాపెచ్చె న, త్తరుణీరత్నము నాఁటినాఁటికిని యం
తర్వత్నియై వర్ధిలన్. 37

తే. నెలఁత కీరీతిఁ దొమ్మిదినెలలు నిండ
దశమమాసంబునందు సంతసమెలర్ప
గ్రహములొక్కట శుభదృష్టిఁ గనుచునుండ
నవ్యగుణధన్య యొక్కకన్యక జనించె. 38

వ. ఇట్లుపయించిన యక్కన్యకారత్నంబునకు జాతకర్మాదిసం
స్కారంబులు నిర్వర్తించి యాభూపాలుండు పరమానందం
బున భూసురసమారాధనంబులుచేసి భూహిరణ్యాదిదానం
బులు గావించి హైమవతిం గాంచిన హిమవంతునివిధం
బున సంతుష్టాంతరంగుం డై యుండె నంత. 39

క. శ్రీమతియును ధీమతియును
భామతియును నగుటఁజేసి బ్రాహ్మణజనముల్
నామక్రియ లొనరించిరి
ప్రేమఁ గళావతి యనంగ బింబాధరికిన్. 40

క. ఆకన్యక నానాఁటికి
భూకాంతునిగృహమునందుఁ బోషితయగుచుం

శ్రీకాంతికలిత యగుచును
బ్రాకట బాలేందురేఖపగిదిఁ దనర్చెన్. 41

చ. కమలదళంబులందెగడుకన్నులు కుందములట్లహాసించి దం
తములు వినూత్నసైకతనితంబముచందురుఁ గేరుమోమునుం
భ్రమరనిభాలకంబులును బల్లవకోమలపాదహస్తముల్
సమదమరాళయానమును జక్కెరమోవియు నొప్పెనింతికిన్.

క. శైశవమునఁగని మేథా
కౌశలమునఁ గావ్యనాటకాలంకారా
భ్యాసంబులు గావించెను
గాశీవిభుకూర్మిపుత్రి గౌతుకమొదవన్. 43

వ. అంత. 44

క. వాసవముఖసురగణసం
త్రాసనకరఘనతపోవిలాసుఁడు యోగా
భ్యాసుఁడు దూర్వాసుండను
భూసురుఁ డేతెంచె రాజపుంగవుసభకున్. 45

శా. దుర్వారస్వతపోబలానుభవనిర్ధూతాఘుఁ డాత్రేయుఁడు
న్నిర్వాణప్రమదాసమేతుఁడు భవానీశాంశజుం డైన యా
దుర్వాసుం డరుదెంచినం గని బుధస్తోమంబునుఁ దాను న
య్యుర్వీశుండెదురేగుదెంచెయతికభ్యర్థానపూర్వంబుగన్. 46

తే. ఇవ్విధంబున నమ్మునిఁ గెదురునడిచి
యర్ఘ్యపాద్యంబు లొసఁగి యర్హాసనమున

నునిచి యభివాదనమొనర్చి మనుజవిభుఁడు
నిష్ఠ మాధుర్యభాషల నిట్టులనియె. 47

మ. స్థరనథ్యాత్మకమృచ్ఛిలామయము లౌతీర్థంబులుం దేవత
ల్చిరకాలంబున ముక్తినిత్తురు మహర్షిశ్రేష్ఠులైనట్టి మీ
చరణాంభోజపరాగలేశమున మోక్షప్రాప్తి సిద్ధించు స
త్వరమార్గంబున దివ్యయోగికులచంద్రా సత్కృపాంభోనిధీ.

ఉ. ఓమునిసార్వభౌమ మహిమోజ్జ్వల మీరిట కేగుదెంచుట
న్నామది సంతసం బొదవె నాదుగృహంబు పవిత్రమయ్యెమ
త్కామితము ల్ఫలించెఁ గడు ధన్యుఁడ మాన్యుఁడ నైతి
నంచు నా, భూమివిభుండు పల్కుచును బూజ లొనర్చె
మహాముదంబునన్. 49

క. తదనంతరమున మునిపతి
సదమలమృష్టాన్న పానసంతృప్తునిఁగా
ముదమొనరఁగఁ గావించియుఁ
బదపద్మము లొత్తుచుండఁ బార్థివుఁ డంతన్. 50

వ. ఇట్లు పరిచర్యలొనరింపుచున్న యన్నరనాథునిం గని పర
మానందకందళితహృదయారవిందుం డయి యమ్మహా
మునీంద్రుం డారాజేంద్రున కిట్లనియె. 51

మ. ధరణీనాయక ధర్మపద్ధతి భవద్రాజ్యంబు పాలింతువే
పురముల్ రాష్ట్రము దుర్గముల్ బలములున్ బూర్ణాను
భోగంబులే, తురగానేకగోగణంబులును సంతుష్టంబులై
యుండునే, తరుణీబాంధవపుత్రమిత్రులకు భద్రంబేకదా
నిత్యమున్. 52

క. అని యడిగిన యమ్మునితో
జననాయకుఁ డపుడు వేడ్క_జనియింపఁగ మీ
ఘనతరకారుణ్యంబున
ననిశము సర్వమును గుశల మని పల్కెఁ దగన్. 53

ఆ. మఱియు నిట్టులనియె మనుజాధినాయకుం
డోమునీంద్ర చంద్ర సేమములర
నస్మదీయగృహమునందుఁ గొన్ని దినంబు
లుండవలయుఁ గనులపండువుగను. 54

క. అని పలికి యమ్మహామని
యనుమతిఁ గైకోలువడసి యవనీపతి నె
మ్మనమున సుప్రాంగుచు నిజ
తనయఁ గలావతిని జూచి తా నిట్లనియెన్. 55

క. అమ్మా వినుఁ నామాట ని
జమ్ముగ నిమ్మునికి వినయసత్కారములన్
సమ్మతముగ భోజనపా
నమ్ముల సంతుష్టిఁ జేయు నలినప్రాక్షీ. 56

తే. ఇమ్మహత్తుఁడు దనహృదయమ్మునందు
సంతసిల్లిన జగములు సంతసిల్లు
నట్లుకావున నన్న పానాదికములఁ
బూర్ణకాముని గావింప బొసఁగు శుభము. 57

క. అని జనకుఁడు నియమించిన
వినయమ్మున సమ్మతించి విలసన్మతి ని
మ్మునిసార్వభౌముఁ బ్రమదా
వనమధ్యగరత్నభవనవాసునిఁ జేసెన్. 58

సీ. ప్రతిదివసంబును బ్రత్యూషవేళల
సరసపుణ్యోదకస్నాతుఁజేయుఁ
బ్రకటసౌవర్ణశాటికలు గట్టఁగ నిచ్చు
ఘుమఘుమామోదగంధములు పూయుఁ
దులసికామాలూరదళముల నర్పించుఁ
బరిమళ ధూపదీపంబు లొసఁగు
భక్ష్యభోజ్యంబులఁ బరితుష్టిఁ గావించుఁ
దగ శీతజలముల నప్పిదీర్చు

తే. హస్తపాదాంబురుహశుద్ధి యాచరించు
నాచమింపఁగఁ జేయు హిమాంబువులను
మృదులశయనతలంబునఁ బదములొత్తు
నాకళావతి లబ్ధవివేకి యగుచు. 59

క. ఈరీతిఁ గొన్నిదివసము
లారాజతనూజ మౌని నారాధింపఁ
గారుణ్యమొదవి తాపసుఁ
డారవణీమణికి నిట్టు లనియెె ముదమునన్. 60

ఆ. బాల వినుము నీసుశీలవృత్తములకు
వినయమునకు నీవివేకమునకు
నిజము మెచ్చినాఁడ నీకుఁ బంచాక్షరి
నిత్తుఁ గొనుము వేగఁ జిత్తమలర. 61

వ. అని పలికి. 62

క. అక్షీణకృపాకలితక
టాక్షామృతదృష్టిఁ జూచి యమ్మునిచంద్రుం

డాఁకుణమున నింతికిఁ బం
చాఁకురి సుపదేశ మొసఁగి చనియెఁ యథేచ్ఛన్. 63

వ. ఇవ్విధంబున నక్కన్యకారత్నంబు దూర్వాసమహాముసీంద్రు వలనఁ బంచాక్షరీమంత్రోపదేశంబు వడసి నిరంతరంబు దన్మంత్రానుష్ఠానపరాయణత్వంబు గలిగి తదేకధ్యాన సమాధి లక్షణంబునఁ గాలంబు గడుపుచు విధూతకల్మషయు వినిర్మల స్వాంతయు సదాచారపవిత్రయుఁ బుణ్యచరిత్రయు నై యుండె నంత. 64

శా. ఆకాశీవిభుకూర్మిపట్టికిని బాల్యాతీతకాలంబునం
దాకర్ణాంతము లయ్యె నేత్రములు నూగా రుద్భవంబందె న
స్తోకంబయ్యె నితంబ మున్నతము లై చూపట్టె వక్షోజముల్
రాకేందు ప్రతిమాన మయ్యె ముఖ మభ్రస్ఫూర్తి లయ్యెన్ గురుల్. 65

ఉ. బంగరువంటిదేహము నభంబస నొప్పెడుకొప్పు దీఁగెసం
పంగినిబోలునాసికము పాటలగంధము కెంపుమోవి యు
త్తుంగకుచద్వయంబు శరదుత్పలనేత్రము లొప్పుచుండఁగా
నంగజరాజ్యలక్ష్మి యన నాశుకవాణి చెలంగె నెంతయున్. 66

క. ఈవిధమున నవయౌవన
భావంబు వహించి యున్న భామామణికిన్
వై వాహికప్రయత్నము
గావింపఁగఁ దద్గురుండు ఘనమతిఁ దలఁచెన్. 67

వ. ఇ ట్లమ్మహీనాయకుండు సంప్రాప్తతారుణ్యయు సకలసద్గుణ గణ్యయు సర్వజనమాన్యయు సౌజన్యధన్యయు నై యున్న

యక్కన్యకకుం దగినవరుం డెవ్వం డగునోయని విచారింపు
చుండె నాసమయంబున. 68

క. విధుకుల నృపపాలితమై
మధుభోజాంధకదశార్హ మానితమగుచున్
బుధజనరంజనకరమగు
మధురాపురి వెలయు ధరణిమండన మగుగన్. 69

మ. మదనప్రోజ్జ్వలవిగ్రహుండు మృదువాఙ్మాధుర్యధుర్యుండు దు
ర్మదవైరిక్షితిమండలేంద్రగజహర్యక్షుండు దక్షుండు శ్రీ
యదువంశాంబుధి పూర్ణచంద్రుడన దాశార్హుడుమాపాలకుం
డుదితార్కప్రతిమానతేజుఁ డొకఁ డుండుం దత్పురం బేలు
చున్. 70

క. ఆరాజతనయుఁ డభినవ
తారుణ్యవిలాసశౌర్యధైర్యాదిగుణో
దారుం డని జనులెన్నఁగ
ధారుణిలోఁ బేరుగాంచె ధార్మికమతి యై. 71

క. ఆదాశార్హమహీశుని
సాదరమతిఁ బిలువనంపి సమ్మద మొదవన్
వేధోక్తవిధి వివాహము
గాదిలిసుత నిచ్చి చేసె గాశీవిభుఁడున్. 72

వ. సకలజననయనోత్సవంబుగా దాశార్హమహీపాలునకుఁ దననందన
యగు కళావతిని బాణిగ్రహణంబు చేయించి హాయగజ
స్యందన విలాసినీ శతంబులు గోసహస్రంబులు నపరిమితంబు
లైనసువర్ణమణిమయాంబరాభరణంబులును నాదిగాఁగల

సమస్తవస్తువులు నరణం బిచ్చినం గైకొని యవ్వధూవరులు తూర్యఘోషంబులు చెలంగ మధురాపురంబునకుం జను దెంచి రత్నస్తంభవిభ్రాజితంబును హరిన్మణిస్థాపిత ద్వార దేహళీసమేతంబును స్ఫాటికోపలకుడ్యవాతాయన ప్రదీప్తం బును నవాశ్వత్థరసాలవల్లవతోరణమాలికాలం కృతంబును నై యొప్పుచున్న నిజశుద్ధాంతభవనంబు సకలకల్యాణ మహో త్సవంబుతో శుభలగ్నంబునం బ్రవేశించి దేవతావిప్రసంతర్ప ణంబులు గావించి నిజసామ్రాజ్య భోగంబు లనుభవింపుచు సుఖంబున నుండి రంత. 73

మ. అమరేంద్రప్రతిమానభోగుఁ డగుదాశార్హుండు దైవజ్ఞస్థ ముహూర్తంబున నాటిరాత్రి నిజకాంతాసంగమాపేక్షుఁ డై, కమలాప్తప్రభ గల్గునట్టి శయనాగారంబున న్మల్లి కా, సుమశయ్యఁ శయనించి మన్మథవిలాసుం డుండె మోదంబునన్. 74

వ. అంత. 75

సీ. రాజమండలవినిర్గతకురంగమురీతిఁ
జెఱకువిల్కానిరాచిల్క భాతి
మానససంచరన్మదమరాళముపోల్కి
వార్షికాంబుదతటిద్వల్లికరణి
గగననిష్యందనక్షత్రంబుచాడ్పున
సాకారహేమశలాకచాయ
మయవినిర్మితరత్నమయపుష్పకము మాడ్కి
దీపించు మోహినీదేవిలీల

తే. నిర్మలసువర్ణరత్నమాణిక్యఖచిత
భూషణంబులు దాల్చి సంతోష మొపవ
వచ్చి నిలుచుండి జీవితేశ్వరునిమ్రోల
నాకలావతి దన్మనోహరతఁ దనరి. 76

తే. ఇట్లు తన మ్రోల నిలిచిన యింతిఁ జూచి
సంగమాసక్తిఁ బిలిచె నజ్ఞసవిభుండు
పలుదెఱంగులఁ బిలిచినఁ బలుకకున్న
నువిదఁ జెయివట్టి తిగువ నుద్యక్తుఁ డయ్యె. 77

వ. అప్పు డాకళావతి పతిసంభ్రమం బెఱింగి యిట్లనియె. 78

శా. ఓరాజన్యకుమార చోలు నిఁక నోహో రాకు సన్నంటఁగా
వారస్త్రీకులటాదికామిసులతో వర్తింపుచు న్నిర్మలా
చారం బేమియు లేక నీవు మధుమాంసద్రవ్యలోలుండవై
ధీరోదాత్తనిభంగిఁ జీఱెదవు భ్రాంతిం జెంద నీకేటికిన్. 79

చ. వ్రతములఁ జేయునింతి యుపవాసము లున్నవధూటి గర్భిణీ
సతియు సుదీర్ఘరోగిణియు సంగమయోగ్యులుగారు శంకర
వ్రతజపమంత్రతంత్రముల వన్నియకెక్కినదానఁ గాన నే
నతిపరిశుద్ధురాల ననుఁ నంటఁగ శక్యమెయంచుఁ బల్కఁగన్.

శా. జాయారత్నముపల్కఁగైకొనక హస్తస్పర్శముం జేయఁ ద
ప్తాయగిపిండసమాన మైనసతిగాత్రంబు న్వీలోకించి చిం
తాయత్తం బగుమానసంబున భయోత్కంపంబుసంధిల్లఁగా
నాయుర్వీశ్వరుఁ డాకళావతివిమోహభ్రాంతుఁడై యిట్లనున్.

తే. ఇంతి నీమేను గ్రాగిన యినుపముద్ద
కరణి నుండుట కిది యేమికారణంబు

చంపతులపట్ల నిట్టిచందములు గలవె
నా కెఱింగింపు మింతయు నలిననయన. 82

క. సతియుఁ బతితోడఁ గూడిన
రతి జగతి సుతోదయాకరం బగు భార్యా
రతిపుత్ర ఫలప్రద యని
శ్రుతి పలుకఁగ వినఁగలేదె సోమనిభాస్యా. 83

వ. అని పలికిన ప్రాణవల్లభునకుఁ గళావతి యిట్లనియె. 84

ఉ. తహనదోన్మతనుఁ డత్రిపుత్రుఁడు త్రినేత్రాంశావతారుండుమం
త్రపురాణాగమతత్త్వ వేది యగు దుర్వాసుండు పంచాక్షరం
బుపదేశించె సకీలకంబుగను విధ్యుక్తంబుగా నేను ద
జ్జపనిష్ఠారతిచేఁ బవిత్రనయితిఁ సర్వంసహాధీశ్వరా. 85

క. నీవు సదాచారుండవు
గావు దురాచారవృత్తిగలిగిన నీకుం
భావింప నింక సద్గురు
సేవ యొనర్చుటను మేలు చేకుఱు నధిపా. 86

క. అని పలికిన నయ్యింతిం
గనుఁగొని పంచాక్షరంబుఁ గారుణ్యమునం
దన కుపదేశింపు మనఁ
వనితామణి పల్కెఁ బ్రౌఢవాక్యస్ఫురణన్. 87

ఉ. భర్తవు నీవు నీకయిన భార్యను నే నుపదేశ మీయఁగాఁ
గీర్తియె నీకు గర్హమునికిఁ బ్రణమిల్లి భజింపు మిప్పు డ
య్యార్తిహరుండు నిన్నుసుకృతాత్మునిఁగా నొనరించుసత్కృపా

సూర్ధ్వర్తి మహామహుండు కృతపుణ్యుఁడు నీ కుపదేశకుండగున్. 88

క. కలుషంబు లడఁపఁ గోర్కులు
ఫలియింపఁగఁ దెలియ లబ్ధబోశకుఁ డస్మ
త్కులగురు వతనిభజించినఁ
దెలియఁగఁ బంచాక్షరోపదేశ మొసంగున్. 89

ఆ. అనుచు విన్నవించి యావిభావరియందు
దంపతులు మహాముదంబు మీఱి
జనిరి గర్గమౌనిసదనంబుఁ జేరంగ
నితరజనము లెవ్వ రెఱుఁగకుండ. 90

క. భర్గసమానుని జితష
డ్వర్గుని సంభావితాపవర్గుని సత్సం
సర్గుని నిర్గళితాఘుని
గర్గమహామునివరేణ్యుఁ గాంచిరి వారల్. 91

క. కని భయభక్తులు దోఁపఁగ
దనపదముల కెఱుఁగియున్న దంపతులఁ గనుం
గొని యాసంయమివర్యుఁడు
ఘనభాషల నిట్టు లనియె కారుణ్యమునన్. 92

క. ఈరేయి భవచ్ఛయ్యా
గారంబుఁ బరిత్యజించి కౌతుక మొదవ
స్మీ రిచ్చటి కరుదెంచిన
కారణ మదియేమొ తెలుపఁగాఁ దగు మాకున్. 93

వ. అనియడిగిన నమ్మునీంద్రునితోఁ గళావతి యిట్లనియె మహాత్మా యిమ్మహీపాలుండు ప్రాక్కృతపురుషుండును సదాచారవర్జితుండు నయియుండుఁ గానను మీర లిప్పు డీనృపాలునకుం గటాక్షించి భోగమోక్షప్రదంబును నిఖిలపరసాధకంబును బరమపవిత్రంబును మంత్రరాజంబు నయినశైవపంచాక్షరంబుపదేశింపవలయు నట్లయిన నితండు కృతార్థుం డగునాగామి సంచితప్రారబ్ధంబు లయినదుష్కర్మంబులుం దొలంగి సకల శుభంబులుం బ్రాపించునట్లుగాఁ బ్రసాదింపవలయునని విన్న వించిన నమ్మానిని మృదుమధురభాషణంబుల కలరుచు నట్ల నేయుదునని సమ్మతించిన. 94

సీ. ఆరాజమిథునంబు నమ్మెయిఁ దోడరా
యమునానదీసమీపమున కేఁగి
వనజాక్షి తత్తీరముననుండ నియమించి
భూపాలు సంకల్పపూర్వకముగ
నఘమర్షణస్నాన మాచరింపఁగఁజేసి
లలితవిభూతి ఫాలమున నలఁది
సిద్ధాసనస్థుగాఁ జేయుచు నిజపాద
తలమున నతనిహస్తముల నునిచి

తే. మౌనివర్యుండు విధ్యుక్తమార్గమునను
హస్తమస్తకసంయోగ మాచరించి
శైవపంచాక్షరోపదేశం బొనర్చెఁ
గరుణ వెలయంగ దాశార్హధరణిపతికి. 95

క. అంతట నజ్జనపతి యే
కాంతమతిం దేవదేవు గజచర్మధరుం

గంతుద్వేషిని మదిలోఁ
జింతింపుచు నిష్ఠ జపము సేయుచునుండెన్. 96

వ. తదనంతరంబ. 97

శా. శ్రీకంఠుం గిరిజాసమేతు మదిలోఁ జింతింపుచున్నిష్ఠతో
భూకాంతుండుజపింపఁగాఁదసుసముద్భూతంబులై వాయసా
నీకంబుల్ శతకోటిసంఖ్య వెడలెన్నిర్దగ్ధపక్షంబులై
కాకారావము జేయుచుం బడియె నక్కాళింది మధ్యంబునన్.

ఉ. ఈమహోశ్చర్య మంతయు నేర్పడంగఁ
జూచి యాదవవీరుండు చోద్యమంది
తమకులాచార్యునకు వంచనములు సేసి
విస్మయంబుగ నీవార్త విన్నవించె. 99

క. నావిని మునివరుఁ డి ట్లను
భూవల్లభుఁ జూచి నీదు పూర్వభవకృతం
బై వెలయుఁ గలుషసముదయ
మీవాయసతతి యదగుచు నిట్టుల వెడలెన్. 100

క. పంచాక్షరమంత్రంబు జ
పించిన మాత్రమునఁ బాపబృందము లణఁగు
న్నించుక యనలము సోక ను
దంచితమగుతూలరాశి దగ్ధము కాదే. 101

వ. అట్లు కావున సదాశివానుగ్రహంబున నిమ్మహామంత్ర
రాజంబు ప్రాప్తం బయ్యె దానంజేసి నీవు ధర్మశీలుండవైతివి
గావున నీవింక భవద్దేవీసహితంబుగా సమ్మతంబున సుఖం
బుండుదువు భవదన్వయంబున భగవంతుం డైన శ్రీవిష్ణుండు

కృష్ణాభిధానంబున నవతరించు మీకులంబు పావనం బగు నని చెప్పి యారాజవంశతుల నాశీర్వదించి వారలం దోడ్కొని క్రమ్మఱ నిజనివాసంబునకు వచ్చిన యమ్మహా మునీంద్రు చరణంబులకుఁ బ్రణామంబుగావించి యవ్వధూ వరు లమ్మహాత్ముని యనుజ్ఞ వడసి. 102

మత్తకోకిల.—

రాజవంశతు లీవిధంబున రాజసంబు జనింపఁగా
రాజధానికి వచ్చి క్రమ్మఱ రాజరాజనిశాంతవి
భ్రాజితం బగునాత్మసౌధము రాజహంసములల్లస
త్తేజము ల్వెలయంగఁ జొచ్చిరి ధీరచిత్తము లొప్పఁగాన్.

శా. ఆకేళీగృహమందుఁ బుష్పమయపర్యంకప్రదేశంబునన్
రాకాచంద్రముఖిన్ సరోజనయనన్ రంభాంగనారూపయుం
టాకన్ జందనచంద్రశీతలను వేడ్కన్ గౌఁగిటన్ జేర్చెనా
భూకాంతుండుఁ గళావతిన్ గుణవతిన్ బూర్ణప్రభావోన్న
తిన్. 104

వ. తదనంతరంబున. 105

చ. లలితకళాభిమర్శనములన్ గిలిగింతలఁ గౌఁగిలింతలం
గిలకిల నవ్వుచున్ నిడుద కీల్జడవేఁటుల గుబ్బపోటులన్
బలుమొనకాటులన్ జతురబంధములన్ వదనాపిచుంబనం
బులఁ బరితృప్తు లైరపుడు పుష్పశరాసనకేళి నిర్వురున్. 106

వ. ఇవ్విధంబున నాదంపతులు పరస్పరప్రేమానురాగంబుల సురతసౌఖ్యంబు లనుభవించుచుఁ బరిపూర్ణమనోరథు లై యుండుసమయంబున. 107

చ. తెలతెల నయ్యెఁ దూర్పు నలుదిక్కుల సంతమసంబు విచ్చెఁ
జెంగలువలు మోడ్చెఁ దమ్ములు వికాసతఁ జెందెఁ బదా
యుధధ్వను, ల్నలువుగఁ బిక్కటిల్లె గగనంబునఁ జుక్కలు
మాసె శీతలా, నిలములు వీచె జక్కవలు నెమ్మది నుండె
నహర్ముఖంబునన్. 108

తే. సకలదేవర్షి సంఘ ప్రశస్యమాన
దివ్యతేజంబు వెలుఁగ మందేహదనుజ
సముదితాటోపహృత్సదర్శన మనంగ
నుదయశైలంబుపైఁ దోఁచె నుష్ణకరుఁడు. 109

వ. అయ్యవసరంబున. 110

చ. శివపదపద్మచింతనముఁ జేయుచు మాగధవందిపాఠక
స్తవములఁ దూర్యఘోషముల సామజబృంహిత వాజిహేషి
కారవముల మేలుకాంచిరి దరస్మితవక్త్రము లొప్ప మేదినీ
ధవుఁడుఁ దదీయపత్నియును దత్పరివారము సుల్లసిల్లఁగన్

సీ. నిద్దురమేల్కాంచి నిర్మలచిత్తుఁ డై
మహనీయవిధ్యుక్తమార్గమునను
స్నానసంధ్యాదివ్యసుస్థానజపంబులుఁ
గమలబాంధవనమస్కారములును
బంచాక్షరీమంత్రపఠనంబు లాదిగాఁ
గలిగినసత్కర్మముల నొనర్చి
భూసురాతిథిదేవపూజలు గావించి
మృష్టాన్నపానసంతృప్తుఁ డగుచు

తే. మహితవర్ణాశ్రమాచారమార్గములను
దప్పకుండఁగ ధారుణీతలమునందు
బ్రజలఁ బాలింపుచును నిజరాజ్య మేలె
ధర్మచరితుండు దాశార్హధరణివిభుఁడు. 112

క. బ్రహ్మవిచారము దేవ
బ్రాహ్మణభక్తియును గల్గి పార్థివుఁ డుర్వీ
బ్రహ్మోత్తరముగ నేలెను
బ్రహ్మపతాద్యిమునులు ప్రస్తుతిసేయన్. 113

చ. ప్రతిదివసంబు శంకరజపవ్రతమంత్రపరాయణత్వ స
మ్మతియును గల్గి భర్తయెడ మజ్జనభోజనపానతల్పస
త్కృతుల ముదంబొనర్చుచును దియ్యనిమాటల నాదరింపు
చుఁ, జతురత నాకళావతియు సమ్మదమొప్ప మెలంగె
నత్తఱిన్. 114

తే. తాను గురుసేవఁ జేసి కృతార్థయయ్యెఁ
దనమనోవల్లభునిఁ బుణ్యతమునిఁ జేసె
నుభయవంశంబులను దోన యుద్ధరించె
నాకళావతిసాటి యెందైనఁ గలదె? 115

శా. శ్రీమంతంబు శివస్వరూపమును దూరీభూతతాపత్రయం
బామోదప్రద మార్యసమ్మతము తత్త్వార్థప్రదీపంబు శ్రీ
రామాగస్త్యమహర్షిలోకభజనార్హం బైనపంచాక్షర
శ్రీమంత్రంబు నమశ్శివాయ యనుచుఁ జింతింపుఁ డశ్రాం
తమున్. 116

క. ఈకథ యాకర్ణించినఁ
బ్రాకటమగుభక్తితోడఁ బఠియించిన సు
శ్లోకులగుమానవులకును
శ్రీకంఠుఁ డొసంగు నెపుడు సిరులు శుభంబుల్. 117

వ. అని యిట్లు సూతుండు శౌనకాదిమహామునులకు శైవ
పంచాక్షరీమహాత్మ్యం బెఱింగించిన విని సంతుష్టాంతరంగు
లై వెండియు శివకథాశ్రవణకుతూహలతత్పరులై శివ
మహత్వంబు లెఱింగింపుఁ డని యడిగిన. 118

మత్తకోకిల.—

చంద్రశేఖర సత్కృపాకర చంద్రికాధవళాంగ ని
స్తంద్రవైభవ మానిరంజన దక్షయాగవిభంగ నా
గేంద్రభూషణ భక్తపోషణ కేశవప్రియ హేమశై
లేంద్రకార్ముక దేవదేవ మహేశ్వరా భవ శంకరా! 119

క. అంబాపురాధినాథ స
దంబరచరవినుతపాద హరిణాంకధరా
స్తంభేరమదనజాంతక
సాంబసదాశివ గిరీశ సకలాధీశా! 120

మాలిని.—

రవిశశిశిఖినేత్రా రాజరాజైకమిత్రా
భువనభరణసూత్రా పుణ్యభాస్వచ్చరిత్రా
భవహరపురజైత్రా ప్రస్ఫురచ్ఛుభ్రగాత్రా
శివపరమపవిత్రా శ్రీభవానీకళత్రా. 122

గద్య. ఇది శ్రీమద్రామభద్రకరుణాకటాక్షవీక్షణసమాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వకళాధురంధర బడగలనాటికన్నడ వంశపయఃపారావారరాకాసుధాకర ఆశ్వలాయనసూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్యతనయ సూరిజన విధేయ వేంకటరామనామధేయ బ్రణీతంబయిన బ్రహ్మోత్తర ఖండంబును మహాపురాణంబునం దిష్టదేవతా ప్రార్థనంబును వంశానుచరితంబును సూతమునీంద్రసంవాదంబును గాశికా నగరవర్ణనంబును దూర్వాసాగమనంబును గళావతీ వివాహం బును దాశార్హభూపాలునకు గర్గమహామునీంద్రుండు పంచా క్షరీమంత్రం బుపదేశించుటయుఁ బంచాక్షర ప్రభావంబును, ననుకథలు గల ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము

క. శ్రీపార్వతీమనోహర
శాపాయుధహృదయకమలషట్పద భూభృ
చ్ఛాప మహేశ్వర లసదం
బాపురవరపార్థివేశ ప్రమథగణేశా!. 1

వ. దేవా యవధరింపు మశేషపురాణకథాకథనపటుం డైన సూతుం డమ్మహామునుల నవలోకించి యెండియు నిట్లనియె. 2

చ. మునివరులార మీరిపుడు ముక్తినిదానము దివ్యభోగసా
ధనము జయప్రదంబు దురితప్రకరాపహరంబు పుణ్యవ
ర్ధనము విపద్విమోచనము రమ్యతరంబును నైనఫాలలో
చనునిమహత్వ మెన్నెదను సంతసమందుదు నాలకింపుడీ. 3

శా. ఆయుర్వర్ధన మై రుజాపహర మై యారోగ్యసంధాయి యై
శ్రేయస్సాధక మై తపఃఫలద మై క్షేమంకరం బై సదా
ప్రాయశ్చిత్తము లేనిపాపములఁ బాపంజాలు పుణ్యైకగా
థాయుక్తంబగు తన్మహత్వమును ప్రమోదం బొప్పఁగాఁ
దెల్పెదన్. 4

ఉ. భాసురశాంతిదాంతి భయభక్తులతో నెవరైన మాఘమా
సాసితపక్షసమ్మిత మహాశివరాత్రి చతుర్దశీలస
ద్వాసరవేళలందు నుపవాసము జాగరణం బొనర్చినన్
మోసము లేక వారలు ప్రమోదతఁగాంతురు శంభులోకమున్.

ఆ. కేవలముగ మాఘకృష్ణచతుర్దశి
శివున కాగమాభిషేకములును
బిల్వపూజనములు ప్రియమున నొనరించి
జాగరూకవృత్తిసలుపవలయు. 6

క. కమలభవాదిసుపర్వులు
శమదమసంపన్ను లైనసంయమివరులున్
విమలాభిషేకపూజా
క్రమముల శివరాత్రివ్రతము గడుపుదు రెలమిన్. 7

వ. ఈయర్థంబునకు నొక్కపుణ్యాం బయినయితిహాసంబు గలదు దానం జేసి మీమనంబులకు నిశ్చలజ్ఞానం బుదయించు నది యును బ్రకృష్టకలుషభంగంబులు బ్రహృష్టసుజనాంతరం గంబును నై యుండు దానిం జెప్పెద నాకర్ణింపుం డని సూతుం డమ్మునీంద్రులకు నిట్లని చెప్పందొడంగె. 8

మిత్రసహోపాఖ్యానము.

శా. శ్రీకల్యాణపరంపరాలయము రాజీవాప్తవంశోద్భవా
నేకక్షత్రియపాలితంబు నృపభూయిష్ఠంబు విద్విడ్వరా
నీకాభేద్యము విశ్వకర్మకృతమౌనీంద్రప్రజాపూర్ణ మై
సాకేతం బనురాజధాని వెలయున్ సర్వంసహామండలిన్. 9

క. ఆపురమున కధిపతియై
దీపించు కకుత్థ్సవంశతిలకుఁడు విగళ
త్పాపుఁడు మిత్రసహుం డను
భూపశ్రేష్ఠుఁడు మహేంద్రభోగము వెలయన్. 10

శా. వాపీకూపతటాకసేతుపనదేవాగారనిర్మాణదీ
క్షాపారీణుఁ డనేకయాగకరణశ్లాఘ్యుండు వీరాహితా

టోపచ్చేచకుఁ డానృపాలుఁడు పనాటుల్లొల్వనానామృగ
వ్యాపాదస్పృహ నేగుఁగానలకు దివ్యాస్త్రోజ్జ్వలత్పాణియై.

ఉత్సాహ. భూరిశౌర్యుఁడానృపాలపుంగవుండు ఘోరకాం
తారవీథులందుఁ గల్గు దారుణంబు లైన కం
ఠీరవాచ్ఛభల్లవృకకిటి ద్విపాదిసంచర
త్క్రూరదుష్టసత్వములను గూల్చె సాయకంబులన్. 12

వ. ఇట్లు వనంబులోనం గల్గు దుష్టమృగంబుల సమయించు
చున్న సమయంబున నొక్కచక్కసుం గని వాని నొక్క-
నిశితశరంబున విగతప్రాణునిం గావించినఁ దత్సహోదరుం
డగు దానవుండు కైతవంబున సూపకారవేషంబు దాల్చి
వచ్చి యారాజుంగాంచి బద్ధాంజలిపుటుం డై రాజేంద్రా
యేను నానావిధవిచిత్రపాకక్రియానిపుణుండ నిన్ను
సేవింపఁగోరి యిటకుం జనుదెంచితి నని విన్నవించిన
భూవిభుండది యథార్థంబుగాఁ దలంచి వానిం దోడ్కొ-
ని వచ్చి నిజమందిరంబునందుఁ బాకాధ్యక్షునింగా నియమించి
యుండెనంత. 13

సీ. ఒకనాఁడు ధరణీశుఁ డకలంకమతితోడ
మృగమాంసమునను భైక్షకముఁ జేయ
సంకల్పమొనరించి శ్రద్ధాసమేతుఁడై
నిజపురోహితు నిమంత్రితునిజేసి
భోజనంబిడువేళఁ బొలసుచెండి కుబుద్ధి
నవ్వసిష్ఠునకు నరామిషంబు
వడ్డించిన నెఱిఁగి వసుధేశుపైనల్గి
తన కయోగ్యం బైనమనుజపిశిత

తే. మిడిన దుర్మతివీవు వైత్యుండవు గమ్ము
పొమ్మని శపింప నారాజపుంగవుండు
నిరపరాధుండు గావున గురునకలిగి
యపుడు ప్రతిశాప మిచ్చెదనని తలంచి. 14

క. కోపంబున జలములు గొని
శాపం బీదలఁచి యున్న సమయంబున నా
భూపాలుని వారించెను
శాపింపక యుండ నతనిసతి శాంతమతిన్. 15

వ. అప్పు డమ్మిత్రసహుండు నిజభార్యానుకూలుండు గావున దదాక్యంబునకు సమ్మతించి కులగురుం డగువసిష్ఠమహా ముసీంద్రునకుఁ బ్రతిశాపం బిచ్చుట మాని తన ధర్మ పత్నితో ని ట్లనియె. 16

క. ఈపగిది నేఁచరించిన
శాపోదక మిప్పుడెచటఁ జల్లుదు ననినఁ
నీపదముల నిడుకొమ్మని
యాపడఁతి వచింప నాతఁ డట్ల యొనర్చెన్. 17

తే. ఆటుల గావింప నమ్మానవాధిపతికిఁ
దజ్జలస్పర్శనమునఁ బొదములు గమలెఁ
గాన నదియాదిగాఁగ లోకంబునందుఁ
బరఁగె నాతఁడు గల్మాషపాదుఁ డనఁగ. 18

ఉ. అంతట నవ్వసిష్ఠుఁడు మహామతి నాత్మసమాధిఁ జూచి గో
రంతయు రాజునందు నపరాధము లేమి యెఱింగి యమ్మహీ
కాంతుఁడు రాక్షసత్వ మెసఁగ స్నుషవిలోపల ద్వాదశాబ్దప
ర్యంతము సంచరించి మనుజాధిపుఁ డౌననిపల్కెఁ గ్రమ్మరన్.

వ. అంత. 20

సీ. గురుశాపమునఁ జేసి ఘోరరూపముఁ దాల్చి
క్రూరుఁడై నిజరాజ్యదూరుఁ డగుచుఁ
గలుషభావముఁ జెంది కల్మాషపాదుండు
గహనంబుఁ జేరి నిష్కరుణుఁ డగుచు
మృగపక్షిపశుపులాదిగ జంతువులఁ బట్టి
సమయించి వానిమాంసమును దినుచుఁ
గాలంబుఁ గడపుచుఁ గతిపత్వమునసుండి
యొకనాఁడు ఋత్తుచే నోర్వలేక

తే. యశన మొక్కింత నేమియు నమకకున్న
నొక్కచో విప్రమిథునంబు నొప్పఁగాంచి
యడ్డముగ వచ్చి తత్పతి యఱచుచుండఁ
గినుక నాద్విజుఁ బట్టి భక్షించెనపుడు. 21

క. తదనంతరమునఁ దత్పతి
మదయంతీరమణు దనుజమానవనాథున్
మదమత్తుని గనుఁగొని తా
నదయత శోకాభితప్తయై యిట్లనియెన్. 22

పంచచామరము.—

తపస్సమాధిఁ జెందియున్న తాపసేంద్ర మత్పతిం
గృపావిహీనబుద్ధిఁ బట్టి మ్రింగితీవు గావునన్
నృపాధమా భవత్పతిం బరిగ్రహించునంతటన్
వ్యపేతజీవితుండవౌదువంచు నిచ్చె శాపమున్. 23

వ. ఇట్లు కల్మాషపాదునకు భూసురాంగన శాపం బిచ్చి పతి
శల్యంబులతోడన హుతాశనదగ్ధయై దివంబునకుఁ జనియె.

నంత నాభూకాంతుండు ద్వాదశాబ్దంబులు నిండిన రాక్షస
భావంబుఁ బరిత్యజించి క్రమ్మఱ మానుషత్వంబు వహించి
నిజపురంబునకు వచ్చి గురుజనానుజ్ఞాతుండై రాజ్యంబు
సేయుచుండె నాసమయంబున. 24

క. సురతేచ్ఛ నవిభుఁడు నిజ
తరుణీ రాఁబనుప నది యుదగ్రం బగు భూ
సురవనితాశాపస్థితి
నెఱిఁగి నివారింప నుండె నింతులగోష్ఠిన్. 25

ఆ. అట్లు లగుటఁజేసి యారాజుననుమతి
శిష్టుఁ డైన యవ్వసిష్ఠమౌని
యతనిధర్మపత్నియం దశ్మకుండను
సుతుని గలుగఁ జేసె శుభములలర. 26

శా. ఆభీలద్విజభామినీప్రకటశాపాప్తి న్నతి న్మాసి తా
"క్వో భోగో రమణీం వినా" యనెడుపల్లూహించి నిస్సంగుఁడై
యాభూమీశుఁ డనన్యభుక్తమగురాజ్యంబు న్విసర్జించి పౌ
రాభ్యాసత్వము జెంది భూమిదిరుగఁ యాచ్ఛచ్ఛకుండై
చనెన్. 27

మ. సకలోర్వీతలనాయకుండు ధరణీసంచారముం జేయుచోఁ
బ్రకటాభీలకరాళదంష్ట్రలును దుర్గంధాంగదుష్కేశముల్
వికటభ్రూకుటిఫాలముం దనరఁగా వెన్వెంట నేతెంచు కా
శికదుస్తారక నొక్క భీకరపిశాచిం గాంచె మార్గంబునన్. 28

ఆ. అట్టి దుష్పిశాచ మారాజుచేసిన
బ్రహ్మహత్య యనెడు పాతకంబు

వానివెంట నంచె వసుధ నెవ్వరికైనఁ
బూర్వజన్మకృతము పొంచకున్నె? 29

చ. కుటిలపిశాచి గన్పడిన గుండెలు జల్లుమనంగ భూవరుం
డటునిటుమాచి బోరన వనాంతరసీమ లతిక్రమించి యు
త్కటతరభీతి నేగుచును దైవవశంబునఁగాంచె నొక్కచో
జటులతపోధురంధరుని సంయమివంద్య మహాత్ము గౌతమున్. 30

వ. ఇట్లు కని సవినయంబుగా దండప్రణామంబు లాచరించి ముకు
లితకరకమలుం డై యున్న యన్నరపతితో నగ్గౌతమమహా
మునీంద్రుం డి ట్లనియె. 31

మ. నరనాథో త్తమ నీవొకండ విటు కాంతారప్రదేశంబులం
దరుగం గారణమేమి రాజ్యభరణత్యాగంబుఁ గావించి నీ
పురముక్ రాష్ట్రము భద్రమా నిజవధూపుత్రాళికిక్ క్షేమమా
పరిణామంబె భవత్ప్రిథానతతికిక్ బంధుప్రియశ్రేణికిన్. 32

క. మానవనాయక మృదుస
న్మానవచఃప్రియత నిఖిల మానవపతి యా
మానవ్యుడవు సామాన్యపు
మానవ్యుడవె తలఁప నీవు మహితవిచారా. 33

చ. అనిన నరేంద్రుఁ డిట్లనియె నాదిమునీంద్ర భవత్కృపారసం
బున సతతంబు రాజ్యబలపుత్రకళత్రసుహృజ్జనాళి క
త్యనుపమసౌఖ్యముల్గలుగు నైనను మత్కృతకల్మషంబుదాఁ
గనలి పిశాచరూపమునఁ గన్పడుచున్నది భీషణంబుగన్. 34

క. గోమేధము లొనరించితి
గ్రామంబులతో రథాశ్వకరివరముక్తా
దామాదికదానంబులు
భూమిసురోత్తముల కొసఁగి పుణ్యుఁడ నైతిన్. 35

ఉ. చేసితి దానధర్మములు చేసితిఁ దీర్థజలావగాహముల్
చేసితి సువ్రతంబులును జేసితి భూరితరాశ్వమేధముల్
చేసితి దేవపూజలును జేసితి నైనమునీంద్ర తొల్లి నేఁ
జేసిన ఘోరపాపము నశింపకయున్నది యేమిచెప్పుదున్. 36

వ. అదియునుం గాక యఘహరంబులైన ప్రాయశ్చిత్తంబులనేకంబు లొనరించితి నైన నిమ్మహాదుష్కృతంబునకు నిష్కృతి గలుగనేరకున్నయది మహోత్తమ కారుణ్యసముద్రుండవగు నీప్రసాదంబునం జేసి కృతార్థుండ నగుచు నీ బ్రహ్మహత్యాపశాచంబు పరులకు నగోచరం బై మదీయ దృష్టిపథంబునం బడి భర్జింపుచు వెనువెంట నంటియున్న యది విపత్సముద్రంబున మునింగియున్న నన్నుం గడతేర్పనావయుంబోలె భవత్సందర్శనంబు సిద్ధించె నిప్పిశాచంబు దొలంగునట్లుగా ననుగ్రహింపవలయు ననని ప్రార్థించిన యారాజుం గటాక్షవీక్షణంబుల నిరీక్షించి యగ్గౌతమ మహామునీంద్రుం డిట్లనియె. 37

క. ఓకాకుత్థ్సకులేశ్వర
సాకేతపురాధినాథ చయ్యన నీవీ
శోకంబు మాని యిప్పుడు
గోకర్ణస్థలికిఁ జనుము కుశలము గలుగున్. 38

న. అది యెట్టిదంటేని. 39

గోకర్ణస్థలమహాత్మ్యము.

ఉ. శ్రీకంఠ ప్రియమందిరంబు సుకృతక్షేత్రంబు నానాసుప
ర్వాకీర్ణంబు శుభప్రదంబు బహుపాపారణ్యదావాగ్ని యౌ
గోకర్ణస్థలమందుఁ జేరుము భవద్భీరాఘము ల్వాయు నెం
తే కైవల్య మొగిం గరామలక మై దీపించు ధాత్రీశ్వరా.

క. గోకర్ణరాజహరుఁడుగ్
గోకర్ణశయానసఖుఁడు గోపతిసుతుఁడుగ్
గోకర్ణస్థలవాసుఁడు
గోకర్ణాశనతురంగగురుఁ డొసఁగు సిరుల్. 41

శా. స్వర్ణస్తేయము బ్రహ్మఘాతమసురాపానంబుగోహత్యయుఁ
వర్ణాచారవిసర్జనంబు గురువధ్వాస్తి పై శూన్యముం
బూర్ణాహంకృతియుం గృతఘ్నతయునా బొల్వారు పాపాళి
గో, కర్ణక్షేత్రముఁ జేరినంతనె విదగ్ధం బై చను న్భూవరా.

ఉ. రావణకుంభకర్ణముఖరాక్షసకోటి భగీరథాదిరా
జావళియుఁ మఱిం గలుగుయక్షపతంగమహోరగాదులుం
దేవతలు స్తుతీశ్వరులు దిక్పతులుం దపమాచరించి య
ద్దేవునిసన్నిధిస్థలుల ధీరత నిల్పి రనేకలింగముల్. 43

క. విలసితమగు గోకర్ణ
స్థలమాహాత్మ్యంబు లెన్నఁదర మేరికిఁ ద
చ్ఛిలలెల్ల లింగములు త
జ్జలములు తీర్థములు సకలజనులు నుతింపన్. 44

క. అలికాక్షుఁడు శివుఁడు మహా
బలుఁ డనాక్రాంత సప్తపాతాళుండై

వలసిన నాగోకర్ణ
స్థలమున బ్రహ్మాండభాండతనువు వెలుంగన్. 45

మ. అవసీపీఠము వారివాహకలశం బొకాశలింగంబు కై
రవబంధుప్రసవం బినేందుశిఖినేత్రంబుల్ త్రయీవక్త్రమ
ర్ణవతుందంబు కుభృద్భుజాయుగ మజాండస్వచ్ఛదేహంబధో
భువనాంఘ్రుల్ దనరన్ మహాబలుఁడుదాఁబొల్పొందు విశ్వా
కృతిన్. 46

వ. మఱియు నమ్మహాబలదేవుమందిరంబునకు బ్రహ్మేంద్రో
పేంద్రులును, వసురుద్రాదిత్యవిశ్వదేవమరుద్గణంబులును,
జంద్రసూర్యాదిగ్రహంబులును, విమానారూఢులయి పూర్వ
ద్వారంబున వసియించియుందురు. మృత్యుచిత్రగుప్త పావ
కశమనసవిత్రాదిప్రముఖులు దక్షిణద్వారంబున నేవింపుచుందురు.
వరుణుండు గంగాదిమహానదులుం జూపును బశ్చిమద్వారం
బున భజనంబుసేయుచుందురు. భద్రకర్ణియును సప్తమాతృ
కలును జండికాదిదేవతలును సుత్తర ద్వారంబునఁ గొలిచి
యుందురు. విశ్వావసుచిత్రరథాదిగంధర్వులు గానంబుసేయు
చుందురు. రంభోర్వశీమేనకాతిలోత్త మాద్యప్సరసలు
నమ్మహాదేవునిసాన్నిధ్యంబున నర్తనంబులు సలుపుచుందురు.
వసిష్ఠకశ్యపకణ్వవిశ్వామిత్రదుర్వాసభరద్వాజజైమినీ జాబాలి
మరీచ్యంగీరసనారదసనకసనంద నాదిమహామునీంద్రులు తదు
పరిభాగంబున ధ్యానంబు గావింపుచుందురు. యతిబ్రహ్మ
చారిస్నాతకవ్రతిజటావల్క లాంబరధారులును యోగు
లును ద్వగస్థిమాత్రశరీరులైన తాపసులును నాచంద్రశేఖరు
నారాధింపుచుందురు. దేవగంధర్వ కిన్నరకింపురుషచారణ

సిద్ధవిద్యాధరగరుడోరగ భూతభేతాళయక్షరాక్షసులును
జంద్రసూర్యవిద్యుత్ప్రతీకాశంబు లైనవిమానంబు లెక్కి
యావృషభధ్వజుమించట నాడుచుఁ బాడుచు జయజయ
శబ్దంబులతో స్తోత్రంబు లాచరింపుచు యథేష్టభోగంబు లను
భవింపుచు నిత్యానందంబున సుఖంబుండు రని చెప్పి యగ్గౌ
తమమహాముసీంద్రుండు వెండియు నారాజున కిట్లనియె. 47

ఉ. అంబుజగర్భుఁ గూర్చి తపమందినవేళ మహాబలాఖ్యలిం
గం బతిభక్తి నిల్పి జశకంఠుండు పూజయొనర్చె నట్ల హే
రంబకుమారకేశవపురందరమన్మథభద్రకాళికా
బ్జాంబుజ సంభవాదులు నిజాహ్వయలింగము లుంచి రచ్చటన్.

క. ఫణిపజ్రేలాపుత్రక
మణినాగానంతశంఖుమారాది మహా
ఫణిరాజులు ఫణివైరియు
ఫణిభూషణు నిలిపి రచట బహులింగములన్. 49

క. తొల్లి యగస్త్యమహాముని
సల్లలితం బయినతపము సలుపుచు గౌరీ
వల్లభుని భక్తివలనను
ముల్లోకంబులు సుతింప ముచమందె నృపా. 50

క. కాకుత్స్థ యేమిచెప్పుదు
గోకర్ణమునందుఁ గోటికోటులు లింగా
నీకంబులు గల వన్నియు
శ్రీకంఠమయంబు లగుట సిద్ధము సుమ్మీ. 51

క. అలవేల్పులలోన మహా
బలదేవుఁడె తలఁప సార్వభౌముఁడు సర్వ
స్థలములలో గోకర్ణ
స్థలమే ముఖ్యంబు మూఁడుజగములయందున్. 52

క. నీలగ్రీవుఁడు శంభుఁడు
హాలాహలభక్షణుండు హాబలుఁడు ధర
న్నాలుగు యుగములయందును
నాలుగు వర్ణముల వెలయు నసమతచరితా. 53

వ. అది యెట్టులనిన . కృతయుగంబున శ్వేతవర్ణంబును, త్రేతా
యుగంబున రక్తవర్ణంబును, ద్వాపరంబున పీతవర్ణంబును,
గలియుగంబున కృష్ణవర్ణంబును గలిగియుండు. 54

తే. మాఘకృష్ణచతుర్దశి మహితబిల్వ
పత్రశివలింగములు దుర్లభములు నాల్గు
నొక్కచోటను సమకూడి యుండెనేని
మనుజులకు ముక్తి గరతలామలకమరయ. 55

తే. భానుశీతభానుభౌమసౌమ్యసురేజ్య
వారయుక్తదర్శవాసరములఁ
బర్వమార్గిఁ దోఁగి పరమేశు భజియించు
నరుల దుష్కృతములు బొరయ వెందు. 56

క. అతిశయభక్తిశ్రద్ధా
యుతులై యెవ్వారైన నచట నొనరించు జప
వ్రతదాన తర్పణక్రియ
యతిసూక్ష్మం బైనమేలు నై ఫలియించున్. 57

ఉ. సంగరభీమ సీమదిని సంశయమంచక యాశ్రయింపు స
త్సంగము భూషణీకృతభుజంగము దేహకళాజితాభ్రమా
తంగము భక్తపుష్కరపతంగము హుంకృతిమాత్రనిర్జితా
సంగము పాపభంగము మహాబలనామకదివ్యలింగమున్. 58

వ. అని చెప్పి మఱియు నమ్మునీంద్రుండు రాజున కిట్లనియె. 59

సీ. కోసలేశ్వర విను గోకర్ణమునసుండి
యరుగుదెంచితి నిప్పు డతిముదమున
నాస్థలంబున నొక యాశ్చర్య మైనట్టి
చరితంబుఁ గంటి నీశ్వరకృతంబు
తథ్యంబుగాఁగ నంతయు నీకుఁ జెప్పెద
నాలకింపుము చిత్త మలరుచుండి
మాఘమాసమున నిర్మల కృష్ణపక్షచ
తుర్దశియందు సంతోషమొనర

తే. నమ్మహాబలదేవోత్సవమును జూడ
సకలదేశంబులందుండి జతలుగూడి
సద్విజక్షత్రియాదికసద్వజనులు
చేరఁ జనుదెంచి రచటికి శీఘ్రమతిని. 60

శా. సౌరాష్ట్రాంగకళింగవంగశకపాంచాలాంధ్రకర్ణాటకా
శ్మీర ద్రావిడచోళపాండ్యకురుకాశీదేశభూపాలకుల్
భేరీధంధణధంధణార్భటులు శోభిల్లంగ నచ్చోటికిం
జేరన్వచ్చిరి డోలికాద్విరదవాజిస్యందనారూఢు లై. 61

శా. శాండిల్యాత్రిమరీచిగౌతమవసిష్ఠవ్యాసకాత్యాయను
ల్మాండవ్యాసితకణ్వకుత్సశుకరామాగస్త్యదూర్వాసులుఁ

చండాంశుప్రతిమానతేజు లగువిశ్వామిత్రమైత్రేయమా
ర్కండేయాదులు నేముఁ జేరితిమి గోకర్ణేశు వీక్షింపఁగన్.

చ. యతులును బ్రహ్మచారులు గృహస్థవనస్థులు వీతభర్తృకా
సతులును వారకామినులు జారవధూటులు దూతికాజన
ప్రతతులు పంగులంధులును బౌద్ధులు సిద్ధులు యోగులాదిగా
శతనియుతాయుతప్రయుతసంఖ్యలుగాఁ జనుదెంచి రొక్కటన్.

తే. అంత మధ్యాహ్నసమయకృత్యములు దీర్చి
వేడ్క నొక్క తరుచ్ఛాయ విశ్రమించి
వైభవంబులు మెఱయ నీవచ్చునట్టి
ప్రజలఁ గనుఁగొంటి మీఱిణుఁ్వముగను. 64

క. అలోన వృద్ధమనుజుం
డాలియు సంథయును గటిఁటచ్చరయుతయుఁ
లాలామాత్ర పురీషక
రాళాంగియు నైనయొకవరాకిఁ గంటిన్. 65

చ. క్రిమికులసంకులవ్రణయు ఖిన్నమనస్కయుఁ గుష్ఠరోగజ
శ్రమయును పూయశోణిత రసప్రవిదూషిత విస్రగంధియ
ఔమయు బహుక్షుధార్తయు జగత్ప్రతిమానవయాచ
మానయుం, గుమతియు లోష్టపాణియును గుత్సితరూ
పియు నై చరింపుచున్. 66

క. ఆకట మలమల మాడుచుఁ
దేకువ చెడి చేతులొగ్గి దీనత్వమునం
గాకముగతి వాపోవుచు
గోకర్ణక్షేత్రజనులఁ గుయ్యిడఁ దొడఁగెన్. 67

సీ. బంధుమిత్రజ్ఞాతిపతివివర్జితురాల
నన్నుఁ బ్రోవరయ్య యోమనుజులార
నూడునన్నము లేని కులహీనురాలను
నన్నుఁ బ్రోవరయ్య యోమనుజులార
కట్టవస్త్రము లేని కష్టజీవనురాల
నన్నుఁ బ్రోవరయ్య యో మనుజులార
దుర్గంధదూషిత దుష్టవిగ్రహురాల
నన్నుఁ బ్రోవరయ్య యో మనుజులార
ఆ. భోగశూన్యురాల రోగపీడితురాల
నన్నుఁ బ్రోవరయ్య నాథులార
దిక్కుమాలినట్టి బక్కమూనపురాలఁ
గరుణచేయరయ్య సరసులార. 68

చ. పురహరుపాదపద్మములఁ బూజ యొనర్చినదానఁ గా నుమే
శ్వరుని దినంబులందు నుపవాసము సల్పినదానఁగాను శం
కరమహనీయలింగములఁ గన్నులఁజూచినదానఁగా నయో
నవరులార నన్ను విడనాడక యన్నము బెట్టి కావరే. 69

సీ. శ్రీపార్వతీనాథుఁ జింతింపనేరని
దౌర్భాగ్యురాల నోధన్యులార
పంచాక్షరీమంత్రపఠనం బొనర్పని
పాపాత్మురాల నోభవ్యులార
చంద్రశేఖరకథాశ్రవణవర్జిత నైస
దారిద్ర్యురాల నోధీరులార
రజితాద్రినిలయుని భజనంబు సేయని
భిక్షుకురాల నోదక్షులార

ఆ. కాసువీసములను కల నైననియ్యని
కష్టురాల నన్నుఁ గావరయ్య
మేలుచేయరయ్య మీకు మ్రొక్కెదనయ్య
ధర్మ మియ్యరయ్య ధనికులార. 70

ఆ. అనుచుఁ దల్లడించు నంజలి యొనరించు
సకలదిక్కులందు సంచరించు
వేదదీనురాలు వేరాకటను జిక్కి
వేఁడఁదగనివారి వేఁడుచుండు. 71

క. ఈవిధముల వర్తింపఁగ
నావేళ మహేశ్వరప్రతాపాఢ్యకు లై
యేవంకఁ దిరిగినను సం
భావింపకనన్న మిడరు ప్రజ లెవ్వారల్. 72

ఆ. ఆప్రదోషకాలమందు ధూర్తుఁ డొకండు
భిక్షు మనుచుఁ బెట్టి బిల్వదళము
లవి పరిగ్రహించి యశనంబు గాకున్న
ఆలమీఁదఁ బడఁగ నేలవైచె. 73

ఆ. అంత నాస మాలి యచ్చోట నుండక
యొనరఁ గాళిగుడికి సుత్తరమున
సారిదిఁ బవ్వళించి శోషించి శోషించి
చెడుగురండ విగతజీవియయ్యె. 74

ఉ. అంతట పార్వతీరమణునాజ్ఞ శిరంబునఁ దాల్చి నిర్మల
స్వాంతులు శాంతులు న్నకలసద్గుణవంతులు నుల్లసద్యశో
వంతులు నైన నల్లురు శివప్రియకింకరు లాక్షణంబ ధీ
మంతులువచ్చిరంచితవిమానముఁగొంచుదిశల్ వెలుంగఁగన్.

వ. వారలు విభూతిరుద్రాక్షమాలికాధారులును మణిమండల
భాజితగండభాగులును త్రిశూలఖట్వాంగధారణులును
దివ్యతేజోవిరాజమానులు నై చనుదెంచు చున్నసమ
యంబున. 76

క. పొంకంబుగ నే నచట ని
రంకుశగతి వచ్చువారి నమలాత్మకులన్
బంకజబాంధవతేజుల
శంకరకింకరులఁ గంటి జగతీనాథా. 77

క. కని భయభక్తులు వినయం
బును దోపఁగ వారిఁ జూచి పుష్పకధరు నై
చనుదెంచిన మీ రెవ్వరు
చనియెప రెచ్చటికి ననిప సమ్మతి దనరన్. 78

క. గగనమున నుండి తమనే
మ్మొగమునఁ జిరునవ్వు లొప్ప మోచముతోడన్
నగజారమణునికింకరు
లొగి నిట్లనిపలికి రతిమృదూక్తులు వెలయన్. 79

ఉ. ఇంతకు ముప్ను మీరు తగ నిచ్చట నుండఁగ నేగినట్టిమా
యంత్యజురాలిఁ దె మ్మనుచు నాజ్ఞయిడెం బరమేశ్వరుండును
స్వాంతుఁడు భక్తరక్షకుఁడు సారకృపాబలరాశి గావునన్
సంతస మొప్ప దానిఁ గొనిసన్నిధి కేఁగెదమయ్య క్రమ్మఱన్.

క. అని యీవిధమునఁ జెప్పిన
ఘనతరరుద్రాక్షమాలికాధారకులన్
మనసిజహారకింకరులం
గని నే నిట్లంటి వెరపుగలిగినమదితోన్. 81

క. క్రతుశాల కెక్కఁదగునే
కుతలంబున నీచమైన కుక్కురమునకుం
బతితకు చండాలాంగన
కతివివ్యవిమాన మెక్క నర్హత గలదే. 82

చ. వ్రతములు చేసెనో సదుపవాసము సల్పెనొ శంభునామముల్
మతి జపియించి తీరముల మజ్జనమాడెనొ దానధర్మము
ల్ప్రీతువు లొనర్చెనో యిపుడ కారణమెట్లు విమానమెక్క స
మ్మతముగ నర్హతయ్యెఁ గసుమాలపు చూలకు దుష్టశీలకున్.

మ. చలిపందిళ్లొనరించెనో తెరువులఁ సత్రాన్నము ల్పెట్టెనో
కొలఁకుల్ద్రవ్వెనొ శంకరాచ్యుతులకుఁ గుల్లేమి నిర్మించెనో
సలరాజంబుల కేగి పోడశమహాదానంబులుఁ జేసెనో
భళిరా యిట్టివిమాన మెక్కనగునే పాపిష్ఠచండాలికిన్. 84

శా. నిత్యానిత్యవివేకము ల్గలిగెనో నిష్ఠాతిం జెందెనో
సత్యోక్తుల్పచరించెనో శివకథాసల్లాపము ల్చేసెనో
శ్రుత్యాచార్యుల విశ్వసించెనొ ముముక్షుత్వంబు సాధించెనో
యత్యంతాఘవిదూషితాంగికి విమానారోహణం బర్హమే.

క. ఈవార్త తెలియఁ బలుకం
గావలయు మహత్తులార కారుణ్యమునఁ
శ్రీవిశ్వేశ్వరుమహిమలు
భావింపఁగ జగములందుఁ బరమాద్భుతముల్. 86

వ. అని యడిగిన వారలు దవ్వృత్తాంతంబంతయు నీకుం దెలియం
జెప్పెదము వినుమని యాశివకింకరు లిట్లని చెప్పం దొడం
గిరి. 87

సీ. గౌతమమునిచంద్ర కలదొక్కచరితంబు
వినుపింతు మది నీవు వినుము తొల్లి
కలఁ డొక్కరుఁడు యజ్వకులసంభవుం డైన
బ్రాహ్మణుం డాగమపారవేది
యావిప్రున కపత్యమై పుట్టె నొకకన్య
యది రూపవతి యన నతిశయిల్లు
నట పూటపూటకు నవయవస్ఫురణచేఁ
బెరుగుచునుండ నత్తరుణిఁ జూచి

ఆ. తగినవరున కిచ్చి తజ్జనకుండు వే
దోక్తవిధి వివాహ మొనరఁ జేసి
నంతఁ గొన్నిదినము లరిగినపిమ్మట
దైవనిహతిఁ జెంచె దానిమగఁడు. 88

వ. అంత. 89

మత్తకోకిల.—

వాలుఁగన్నులు వల్దచన్నులు వట్టువైనపిఱుందు నీ
లాలకంబులు కెంపుమోవియు నబ్జరాగకరాంఘ్రులుం
బాలచంద్రునిబోలు చక్కనిఫాలదేశముఁ గల్గి యా
బాలికామణి యొప్పె నప్పుడు భావజాస్త్రము కైవడిన్. 90

క. కామాస్త్రంబుల కోర్వక
కామిని నిర్లజ్జ యగుచు గతశేముషి యై
కామికులఁ గూడి నిరతముఁ
గామక్రీడలఁ జరించెఁ గామాతుర యై. 91

శా. ఆవిశ్వాస్త్ర యనంగ సంగరవినోదాంచద్భుజంగాలితో
గ్రీవాశ్లేషణచుంబనాదిసురతక్రీడావిశేషంబులం

దావ ర్తింపఁగఁ గాలకర్మగతి నంతర్వత్నియై యున్న చో
నావామాక్షిఁ బరిత్యజించిరి తదీయజ్ఞాతిబంధుప్రియుల్. 92

క. అంతట నక్కులటయు దే
శాంతరముల నుండ ధనికుఁ డగు నొకవృషలుం
డెంతయు నయ్యింతిం గని
భ్రాంతిం గొని చనియెఁ దనదుభవనంబునకున్. 93

ఆ. శూద్రనాథుఁ గూడి సుగతభోగాస క్తి
నహరహంబు బంధనాదిగతుల
మద్యపానములను మాంసభక్షణములఁ
గాల మొక్కరీతిఁ గడపుచుండె. 94

క. తరుణి యొకరేయి మధుమద
పరవశ యై మేషమాంసభక్షణపరతం
గరవాలముఁ గొని చనియెను
గొఱియలు వత్సంబు లున్నగోష్ఠంబునకున్. 95

క. చని తామసమున నాదు
ర్వినితయు మేషం బటుంచు నత్సము ఖండిం
చిన నది యాక్రోశింపఁగ
విని శివశివ యనుచు నుడివె వివ్వాలమతి యై. 96

మ. కులటాగ్రేసరి యీగతిన్ మదమునం గోవత్సముం జంపి దో
హలభావం బెసఁగన్ దదర్థతసుమాంసాహారముం జేసి చం
చలతం జిక్కినభాగ మట్లునిచి హా శార్దూల మేతెంచి యి
క్కొలఁదిన్ వత్సముఁ జంపెఁ జంపె ననియాక్రోశించి
చాలెన్ బురిన్. 97

క. దాని విని పౌరులందఱు
నానిశి యే తెంచి వత్స మాఁకసి తథ్యం
బౌ నని తలఁచుచు విస్మిత
మానసులై మరలఁ జనిరి మంచిరమూలకున్. 98

వ. ఇవ్విధంబున నాకాంత గొంతకాలం బాశూద్రనాయకుం గూడి యథేచ్ఛావిహారంబుల వర్తించి కాలవశంబునఁ గృతాంతుపురంబునకుం జనిన సమవర్తియు దానిదుష్కృతం బులు చిత్రగుప్తవలన నెఱింగి దుర్గతిద్రోయించిన నదియును కాలసూత్రాసిపత్రదారుయంత్రతప్తపాషాణ శూలారోహణ వైతరణీకుంభీపాకమహారౌరవాక్షిశూకనరకంబు లనుభవించి దండధరుశాసనంబునఁ గ్రమ్మఱ మర్త్యలోకంబునందుఁ జండాలయోనింబుట్టి జాత్యంధయుఁ గుష్ఠరుజాక్రాంతయుఁ గ్రిమిసంకులవ్రణయును బంధువిహీనయు ఱుత్పిపాసాతురయు నుచ్ఛిష్టాన్నభోక్త్రియునై భిక్షాటనంబు సేయుచు సంచరింపుచుండె నని యా చండాలి పూర్వజన్మవృత్తాం తంబుఁ జెప్పిన విని యాశ్చర్యంబు నొంది యాశివకింకరులం జూచి యే నిట్లంటి. 99

క. ఏయేకర్మంబులచే
నీయింతికి సంభవించె నీదురవస్థల్
యేయనువున నిమ్మాలకు
శ్రీయుత మగుశివపదంబుఁ జేరం గలిగెన్? 100

వ. అని యడిగిన నమ్మహాత్ము లిట్లనిరి. 101

సీ. అన్నదానవిహీన మైనదోషంబున
ఱుత్పిపాసార్త మై స్రుక్కుచుండె

కామాంధ యై కన్నుగానని కతమున
జాత్యంధ యై ధాత్రి సంభవించె
గోవత్సమాంసనిషేవణంబునఁ జేసి
దా నుద్భవించెఁ జండాలయోని
స్త్రైరిణి యై యథేచ్ఛావిహారము సల్పు
ఫలమున నయ్యె దౌర్భాగ్యురాలు

తే. విధవ యై జారవిద్యల వెలసెఁ గాన
గుష్ఠరోగాదిపీడలఁ గుందుచుండె
వృషలసంపర్కమునఁజేసి విషమవృత్తిఁ
దద్రక్రిమిబాధలఁ దగిలియుండె. 102

శా. హాలాపానము మాంసభక్షణము సత్యాస్తేఁ గావింప హృ
చ్ఛాలాన్వితప్రజావ్యథ ల్గలిగి విక్షోభింపుచుఁ ధాత్రిఁ జం
డాలత్వంబు భజించె సువ్రతము లిష్టాపూర్తముల్ లేమియా,
నీలాంగారకవర్ణ యిట్లు తిరిగెఁ నిర్భాగ్యురాలై ధరన్. 103

సీ. శ్రీకరం బగుమాఘకృష్ణచతుర్దశీ
దిన మిది శివరాత్రి యనఁగఁబరఁగు
నీపుణ్యదినమున నీహీనకులజకు
నాహనదూరతయు బిల్వార్చనంబు
సంఘటించెను గాన జన్మాంతరార్జిత
దోషసంఘంబు నిశ్శేషమయ్యె
నది యటులుండఁ బుణ్యక్షేత్ర మగునీస్థ
లంబున విడిచెఁ బ్రాణంబు గాన

తే. బహుతరామేయపుణ్యవైభవముఁ జెంది
భద్రకరమైన కైవల్యపదము నొందె

దేవ దేవునికరుణచే నీవిమాన
మెక్కఁగా నర్హుఁ డయ్యె నివ్వధూటి. 104

మ. అలగోవత్సముఁ ద్రుంచుచో శివశివా యంచు న్మహాభీతిచేఁ
బలికెం గావునఁ దన్మహామహిమచేఁ బాపాత్ముఁడైన ని
ర్మలకైవల్యము నొందె నీశ్వరుకృప న్మౌనీంద్ర యద్దేవు ని
శ్చలభక్తిఁ భజియించుమర్త్యులకు మోక్షప్రాప్తిగాకుండునే?

వ. అని యాచండాలపూర్వవృత్తాంతం బంతయు నెఱింగించి
యాశివకింకరు లాక్షణంబున నయ్యింతి నద్దివ్యవిమానంబున
నెక్కించుకొని శివలోకంబునకుం గొనిపోవుచుండ నది
యును నానేక దివ్యాంబరాభరణభూషితయు హరిద్రా సు
గంధవిలేపితాంగియు ఘుమంఘుమితామోదపుష్పదామయు
దివ్యతేజోవిరాజమానయు నై భూతంబు లైన జన్మంబులు
దలంచి తలంచి చండాలసంబంధం బైనదుష్కళేబరం బెందుఁ
బోయె నీదివ్యశరీరం బేరీతిఁ బ్రాప్తం బయ్యె నోహో పర
మేశ్వరుమహిమంబుఁ దెలియ నశక్యం బమ్మహానుభావుండు
పత్రమాత్రసంతుష్టుం డై మత్పూర్వ కృతంబులైన దురి
తంబులం బరిహరించి నిజసాయుజ్యం బొసంగె నని యాశ్చ
ర్యంబు నొందుచు గంధర్వగానంబు లాకర్ణింపుచు విద్యాధర
కీర్తనంబు లాలోకింపుచుఁ బరమానందంబున విమానా
రూఢ యై శివలోకంబునకుం జని యీశ్వరసాన్నిధ్యంబున
సుఖంబుండె నని చెప్పిన విని గౌతమమహామునీంద్రునకుఁ
గల్మాషపాదుం డిట్లనియె. 106

క. నిటలాక్షుఁడు శంభుఁడు ప్ర
స్ఫుటముగ నత్యంతభక్తసులభుఁడు దలఁపఁ

జటివర యిక శివలోకం
బెటువంటిది తెలియఁబలుకు మిద్ధచరిత్రా. 107

శివలోకప్రభావము

చ. అనిన మునీంద్రుఁ డిట్లనియె నజ్జనవల్లభుఁ జూచి భూవరా
వినుము విపజ్జరామరణవేదన లాఁకలి దప్పు లాశలున్
ఘనతరశోకమోహములుఁ గష్టము లెవ్వియు లేక సమ్మదం
బున వసియింపఁగల్గుఁగృతపుణ్యులకున్ శివలోక మెన్నఁగన్.

మ. ఇనచంద్రాగ్నితటిత్ప్రభాపటల మెందేనిం బ్రకాశింపదో
మునులున్ సిద్ధులు యోగు లెచ్చటను సమ్మోదంబుతో నుం
దురో, జనసందోహము లెందుఁ జేరినఁ బునర్జన్మంబు లేకుండు
నో, యనపాయస్థితి నుండు నెద్ది యదియే యాశంభులోకం
బగున్. 109

క. గురుభక్తులు విమలాంతఃకరణులు సాధులు పరోపకారులు కరుణా
పరులును బరతత్త్వజ్ఞులు చిరకాలం బుండు రదియె శివలోక మగున్. 110

వ. అని తెలియఁబలికి యారాజుం జూచి నీవింక నాలస్యంబుచేయ వలవదు సత్వరంబుగా నోకర్ణక్షేత్రంబునకుం జనుము నీ దుష్కృతంబు లడంగు నైహికాముష్మిక ఫలంబులం బొందెదవు భవిష్యత్కాలంబున భవదన్వయంబున భగవంతుం డైన నారాయణదేవుండు శ్రీరామనామంబున నవతరింపంగలఁడు దానంజేసి భవదీయవంశంబునకుఁ బునరావృత్తి రహితం బయిన

బ్రహ్మలోకవాసంబు సిద్ధించు నని యానతిచ్చి తాపసోత్తముండు
నిజాశ్రమంబునకుం జనియె నంత. 111

శా. ఆకల్మాషపదుండు గౌతమమునీంద్రాజ్ఞాప్రకారంబునన్
గోకర్ణంబునఁ గేగి యందు విగళద్గోఘసంవాహుఁడై
శ్రీకంఠు శివు నద్రిజారమణునిన్ సేవించి తాఁ గ్రమ్మరన్
సాకేతంబున కేగుదెంచి నిజరాజ్యం బేలె ధర్మస్థితిన్. 112

క. కువలయనాథుం డీగతి
ప్రవిమలమతి రాజ్యమేలి భక్తిపరుం డై
శివుఁ దలఁచుచు నంతంబున
శివలోకంబున వసించె సిద్ధనుతుండై. 113

క. గోకర్ణమహిమయుత మగు
నీకథ నెవ్వరైన విన్న నెవరు జదివినన్
బ్రాకటవిభవాన్వితులయి
శ్రీకంఠునిపదమునను వసింతురు వారల్. 114

వ. అని యిట్లు సూతుండు శౌనకాదిమహామునులకుం జెప్పిన
విని సంతోషభరితాంతఃకరణులయి క్రమ్మర సూతున కి ట్లనిరి.

క. సుజ్ఞానివి నిఖిలపురా
ణజ్ఞుండవు రోమహర్షణతనూభవ నీ
ప్రజ్ఞాబల మతివిస్మయ
మజ్ఞులు దెలియరు భవన్మహత్వము తలఁపన్. 116

క. స్ఫురితంబులు బహుసంప
ద్భరితంబులు శుభకరములు భర్జితనానా

దురితంబులు పరమేశ్వరు
చరితంబులు వినిన జన్మసాఫల్య మగున్. 117

వ. అని యడిగిన యమ్మునులకు సూతుం డి ట్లనియె. 118

దీపకళికా ప్రదానప్రభావము

తే. అసితసితపక్షములఁ జతుర్దశులయందు
దీపమాలిక లర్పించు ధీరమతులు
మహితసుజ్ఞాను లగుచు సామ్రాజ్యపదముఁ
జెందియుందురు శ్రీసాంబశివునికృపను. 119

వ. ఇందులకు వక్తృశ్రోతృమనోరంజనం బయినయొక్కయితి
హాసంబు గలదు దానింజెప్పెద నాకర్ణింపుం డని సూతుం
డమ్మునుల కి ట్లనియె. 120

దాశరాజు చరిత్రము

తే. జనమనోహర మగుచు నిషాద మనఁగ
నొక్కదేశంబు మహితమై యొప్పుచుండుఁ
దద్విషయ మేలుచుండును దాశరాజ
నామధేయంబు గల్గిన నవరుండు. 121

తే. ఆనిషాదాధినాథుండు హర్ష మెసఁగ
హారిణనయన కుముద్వతి యనఁగఁ బరఁగు
రాజకన్యక వరియించి తేజ మలర
లీల నిజదేశ మెలమిఁ బాలింపుచుండె. 122

శా. ఆదాశక్షితిపాలుఁడెంతయుసుభక్ష్యాభక్ష్యలోలుండుమ
ర్యాదాతీతపథ ప్రవర్తనుఁడు శిష్టాచారహీనుండు స

ద్వేదప్రోక్తబహుక్రియారహితుఁడున్ స్వేచ్ఛావిహారుండునా
నాదుర్జాతికులాంగనారతుల నానందించు నెల్లప్పుడున్. 123

చ. మఱియును భూవరుండు శివమందిరగోపురమండపంబులున్
స్థిరమతితో రచించి హితచేష్ట సహస్రఘటాభిషేకముల్
సురుచిరదీపమాలికలు సొంపుగ బిల్వపళాశ్వత్థంబులున్
సరసమహోత్సవంబులును సల్పు మహేశ్వరభక్తియుక్తుఁడై.

క. ఈరీతిని వర్తింపఁగ
నారాజుం జూచి సంశయాత్మక యగుచున్
ధీరమతిఁ దత్కళత్రం
బీరసమున నిట్టు లనియె నేకాంతమునన్. 125

క. భూపాల దురాచార
వ్యాపారము గల్గి నీవు వర్తింపుచు గౌ
రీపతిచంద్రకళాధరు
శ్రీపరమేశ్వరుని భక్తి సేవింతు వొగిన్. 126

సీ. జననాథ వినుము భూజననిందన్య మగుదురా
చారంబు నీ కెట్లు సంభవించె
నటమీఁద మూఢుల కతిదుర్లభం బైన
యీశ్వరభక్తి నీ కెట్లు కలిగె
నేవేళలందైన నిల నైకమత్యంబు
గలుగునే దీపాంధకారములకు
నటుగాన సువివేక మవివేకమును రెండు
నొకచోట నీయంద యునికిఁజేసి

తే. యిది విచిత్రం బటంచు నా మదికిఁ దోఁచె
దీనికలరూపు జెప్పి సందేహా ముడుపు
మనుచుఁ బ్రార్థించి యడిగిననాత్మమహిషి
యగుకుముద్వతితో నిట్లు లనియె విభుఁడు. 127

క. వినుఁ నే పూర్వభవంబున
మునుఁ పంపానగరమందు ముచిముదిలిర్పక్
. శునకము నై చరియింపుదు
ననిశంబును ఱున్ని వారణాసక్తమతిన్. 128

క. ప్రతిగృహము నెపుడు దిరుగుచు
నతిశయజనభుక్తశేష మాతురమతినై
గతుకుచు వీథుల నుండుచుఁ
గతిపయసంవత్సరములు గడవిచి నచటన్. 129

తే. అంత నొకమాసశివరాత్రియందుఁ బౌరు
లాశ్రితావసుఁ డగు విరూపాక్షుగుడికి
నరిగి యమృతాభిషేకంబు లాచరించి
దీపమాలిక లొసఁగిరి తేజ మెసఁగ. 130

క. దిక్కులఁ గల సకలజనుల్
మక్కువతో నరిగి దీపమాలిక లొసఁగన్
ముక్కంటిభవన మప్పుడు
చుక్కలమండలమురీతి శోభిల్లెఁ గడున్. 131

వ. ఇ ట్లున్న సమయంబున. 132

మ. బలిపీఠస్థిత మైనతత్కబళముఁ భక్షింపఁగాఁ బోయి ని
శ్చలతేజంబున నుండుదీపవితతుల్ సంప్రీతి నీక్షింపుచున్

విలసన్నామసహస్రపాఠరవముల్ వేదధ్వనుల్ వించు నే
నిలువఁ గాంచి మహీసురుల్ కుపితులై నిందించి దండింపఁగన్.

క. అచ్చోటు వాసి చనిచని
యచ్చుగ బలికబళభక్షణాతురమతి నై
వచ్చుచుఁ బోవుచు నుండఁగ
నచ్చటి బాలకులు గొంద ఱత్యుద్ధతు లై. 134

మ. కరుణాహీనత బాలఱువ్వఁగను గైకై శబ్దముల్ సేయుచుఁ
మరలఁ బాఱుచుఁ గ్రమ్మఱం జనఁగ దుర్వారప్రచారుల్ ధను
ర్ధరవీరుల్ ననుఁ గాంచి శాతశరసంధానంబుఁ గావించి భీ
కరలీలఁ బడనేసి రప్పుడు శివాగారప్రదేశంబునన్. 135

వ. మహేశ్వరనివాసం బైనయప్పుణ్యక్షేత్రంబునఁ గృష్ణచతుర్దశీ
ప్రదోషపుణ్యకాలంబున నిరశనత్వంబు నొంది విరూపాక్షు
సాన్నిధ్యంబున దీపమాలికాలోకనం బాచరింపుచు మృతిఁ
బొందుటంజేసి నికృష్టం బైనశ్వానకళేబరంబు విడిచి దివ్య
దేహంబుఁ దాల్చి విమానారూఢుండ నై కొంతకాలంబు
స్వర్గభోగంబు లనుభవించి క్రమ్మఱ నిషాదదేశంబునకు
రాజనై జన్మించితి యిది నాపూర్వవృత్తాంతంబు నాకుఁ బ్రియ
పత్నివి గావున నీరహస్యంబు నీకుఁ దెలియ ననుగ్రహించితి.
కుముద్వతీ! నీవును నప్పరమేశ్వరు భజియింపు మద్దేవుండు
మహానుభావుండు భక్తవత్సలుండు పరమపురుషుండు భోగ
మోక్షప్రదుండు మృత్యుంజయుండు సర్వభూతదయా
పరుండు నీకు నిహపరసౌఖ్యంబు లొసంగునని చెప్పిన నాశ్చ

ర్యంబు నొంది క్రమ్మర ప్రాణవల్లభుం గనుంగొని యక్కా-
మిని యిట్లనియె. 136

ఆ. భూవరేంద్ర నీకుఁ బూర్వజన్మజ్ఞాన
మెట్లు కలిగె ననిన నింతి కనియె
నభవదీపమాలికాలోకనంబున
జ్ఞానసిద్ధి నాకు సంభవించె. 137

చ. పరకృతదీపమాలికలు బాగుగఁ జూచుటఁజేసి చయ్యనఁ
నిరుపమదివ్యబోధమహనీయుఁడ నైతి నికృష్టమైన కు
ర్కురతనువుం దృజించి నృపకుంజరదేహముగంటిగాన శం
కరునకు భక్తిపూర్వకముగా నొనరించితి దీపమాలికల్. 138

క. అని నుడివిన నిజవల్లభుఁ
గనుఁగొని యిట్లనియె నతనికాంతామణి యో
జననాథ త్రికాలజ్ఞుఁడ
వనుపమసుజ్ఞానివగుట యంతయుఁ దెలిసెన్. 139

క. భూపాలక! నీపూర్వ
వ్యాపారముఁ దెలియఁ బలికినట్లుగఁ గృపతో
నాపూర్వజన్మవృత్తం
బీపట్లను దెలియఁ బలుకు మేకాంతముగన్. 140

వ. అని యడిగిన కుముద్వతికిఁ దత్ప్రీణవల్లభుం డిట్లనియె. 141

ఉ. ఓగజగామినీ! వినవె యొప్పుగఁ బూర్వభవంబునందుఁ ముఁ
శ్రీగిరికూటమందు విహరింతువు నీవు కపోతివై యదృ
చ్ఛాగతమాంసఖండము రయంబునఁ గొంచుఁ జనంగ
నంతలో, డేగయు వచ్చె నొక్కటి కడిందిబలంబున నామి
షార్థియై. 142

శా. రౌద్రాస్యం బగుదానిఁ జూచి నిధనత్రాసంబు సంధిల్లఁగా
రుద్రాగారము చుట్టుసుం దిరుగుచుఁ గ్రోధంబుతో శ్యేనమ
క్షుద్రంబై వెసువెంటనంటి తఱుమఁ శోషించి పోలేక శీ
తాద్రిస్వామిసుతామనోహరుధ్వజస్తంభంబుపైవ్రాలినన్.143

క. శ్యేనం బత్యంతకృపా
హీనత గలబుద్ధితోడ నేతెంచుచుఁ ద
త్ప్రాణము హరించి మగుడం
గా నరిగె నిజేచ్ఛ మాంసఖండముఁ గొనుచున్. 144

క. పురహరమందిరనగో
పురములకుఁ బ్రదక్షిణముగఁ బోవుటకతనఁ
ధరణీశకన్యవగుచును
దరుణీ! జనియించి తీవు తత్సుకృతమునన్. 145

క. పంకజముఖి! నీవిఁక సహి
కంకణు జగదీశు నీలకంఠు నుమేశున్
శంకరు నారాధింపుము
సంకటము లణంచి సకలసంపద లొసఁగున్. 146

వ. అని యివ్విధంబునఁ దనపూర్వజన్మవృత్తాంతం బెఱిఁగించిన
విని యాశ్చర్యంబునొంది యాకుమువ్రతి పరమానందం
బున నిజమనోహరుం డైన దాశరాజున కిట్లనియె. 147

శా. నీలగ్రీవమహోత్సవార్చనముల న్నిత్యంబుఁ గావింపుచుఁ
గాలజ్ఞానముఁ గల్గియుండుదువు నీకంటెఁ ఘనుండెవ్వఁడీ
భూలోకంబున నట్లుకావునమనస్సూర్తిఁ దగఁ వేఁడెదఁ
హాళిఁ నాకెఱిఁగింపఁగాఁదగు భవిష్యజ్జన్మ వృత్తాంతముల్.
వ. అనిన నమ్మానవతికి యారాజేంద్రుం డిట్లనియె. 149

క. దేవీ! నీమృదుభాషలు
భావింప సుధారసములు పరు లెవ్వారుఁ
నీవలె నడుగ న్నేరరు
భావిభవంబులను దెలియఁ బలికెద వినుమీ. 150

తే. పద్మదళనేత్రి యాగామిభవమునందు
సింధురా జన ధాత్రిఁ బ్రసిద్ధిఁ గాంతు
స్రుంజయేశ్వరపుత్రివై చెలఁగి నీవు
నన్నుఁ బతిగాఁ గ్రహించెదు సన్నుతముగ. 151

క. ఆరయఁ దృతీయభవమున
సౌరాష్ట్రాధీశుఁ డనఁగ జనియింతు భువిం
గూరిమి గళింగరాజకు
మారిక వై నను వరించి మనియెదు తరుణీ! 152

క. బంధురచతుర్థభవమున
గాంధారప్రభుని నన్ను ఘనమాగధివై
గంధగజయాన ప్రేమము
సంధిల్లఁగఁ గూడె దీవు సరసతమీఱన్. 153

చ. వనజదళాక్షి పంచమభవంబున నేను నవంతిరాజ నై
జననము నొంది బాహుబలసంపదఁ బెంపువహించియుండ నీ
వసుపమలీల భూసుతదశార్ణమహీపతికూర్మిపుత్రివై
నను వరియింపఁగాఁ గల వనారతమోహపరీతచిత్త వై. 154

మ. మరల షష్ఠభవంబునందుఁ దగ బ్రహ్మావర్తదేశంబునఁ
ధరణీనాథుఁడ నై జనించి చెలువందం ధాత్రిఁ బాలింపుచుఁ
దరుణీ నీవు యయాతివంశమునఁ గన్యారత్న మై పుట్టి మ
త్కరపద్మగ్రహణం బొనర్పఁగల వత్యంతానురాగంబునన్.

సీ. పద్మాక్షి వినుము సప్తమజన్మమున నేను
బౌండ్రకాజని ధాత్రిఁ బ్రబలుచుండుఁ
బద్మవర్ణాభిఖ్యఁ బరఁగి దానత్రోత్ర
సాహసద్వైర్యాదిసద్గుణములఁ
బద్మమిత్రప్రభ భాసిలుచుండుదు
వైదర్భివై నీవు వన్నెకెక్కి
వసుమతి యసువేర వర్ధిల్లి భోగసౌం
దర్యాతిశయములఁ దనరుచుండు

తే. వంత సకలార్థవిదులు దేశాధిపతులు
వచ్చియుందురు నీస్వయంవరమునకును
జెలువమీఅంగ దమయంతి నలునిమాడ్కి
నను వరింతువు రాజనందనుల విడిచి. 156

మహాస్రగ్ధర—

అంతఁ గాంధారసాళ్వాద్యఖిలనృపతులుఁ వైహాయ
ల్లాగధాంధ్రుల్, కుంతప్రాసాంకుశోద్యద్గురుతరకరులై ఘోర
సంగ్రామకాండుఁ, బంతంబు లీఅ భేరీపటుపటహలసద్ఘాం
కృతుల్మిన్ను ముట్టఁ, దంతిప్రాముఖ్యసేనాతతి గొలువ
మహోద్దాములై వత్తు రల్కన్. 157

శా. చండాటోపతఁ జుట్టుముట్టిన పరక్ష్మాపాలుఁ దీవ్రోద
దండజ్యాప్రవిముక్తతీవ్రశరసంధానార్తులం జేసి వే
దండస్యందనఘోటకాదుల మహోద్యద్ధోర్బలస్ఫూర్తిచే
ఖండీభూతులఁ జేసి తెత్తు నినుఁ గాఁ రావములోయిఁగన్.

తే. అంత నగరంబునకు వచ్చి హర్ష మెసఁగఁ
బ్రేమ శుభలగ్నమున నిన్నుఁ బెండ్లియాడి

యశ్వమేధాదియాగంబు లాచరించి
బ్రాహ్మణుల కిత్తు వి త్త మపారముగను. 159

వ. ఇవ్విధంబున సకలప్రజానురంజనంబుగా బహువర్ష ంబులు రాజ్యంబుఁ బాలించి యనంతరంబున నిజనందనునకుఁ బట్టంబు గట్టి తపోవనంబునకుం జని యచ్చట నగస్త్యమహా మునిం గాంచి వినయంబునం బ్రణమిల్లి యమ్మహాత్మునిపలన నాత్మవిజ్ఞానంబు వడసి కొంతకాలంబునకు దేహంబులు విడిచి పునరావృత్తిరహితంబైన శివలోకంబున శివసాయు జ్యంబు నొంది యుండుడుము అటుమీఁదట జన్మంబు లేదని భవిష్యత్కాలవృత్తాంతంబులు చెప్పిన విని యాకుముద్వతి మహోచ్చస్థంబునొంది పరమేశ్వర ప్రభావం బింత యొప్పునే యని యగ్గించి నిజవల్లభుం డైనదాశరాజుం బూజించి యితండు సర్వజ్ఞుం డని తలంచి వెండియు నమ్మానవతి యి ట్లనియె. 160

క. శ్వానం బెక్కడ విమల
జ్ఞానంబు వహించి సకలసామ్రాజ్యంబుల్
దానొంది శివపదంబున
నానందముతో వసించు టద్భుత మరయన్. 161

వ. అని పలికి తదనంతరంబున నాదంపతులు మహాదేవుం డైన శ్రీవిరూపాక్షు నారాధింపుచు ననేకసంవత్సరంబులు సౌఖ్యంబు లనుభవించి మఱియు సప్తజన్మంబులు రాజ్యంబు పాలించి యంత్యంబున శివసాయుజ్యంబు నొంది రని చెప్పి సూతుం డి ట్లనియె. 162

క. సదమల మగునీచరితముఁ
జదివిన వ్రాసినను వినిన జనములు బహుసం
పద లనుభవించి శాంకర
పదమున వసియింతు రెపుడు భద్రాత్మకులై. 163

క. శివుఁడే దేవుఁడు జీవుఁడు
శివుఁడే బంధుఁడు గురుండు శివుఁడే పరుఁడుఁ
శివుఁడే రక్షకుఁ డరయఁగ
శివుఁడే తారకుఁడు సకలజీవుల కెల్లన్. 164

ఆ. శివున కర్పితముగఁ జేసినధర్మంబు
స్నానదానయుగము జపము తపము
గొంచె మైన నదియు కోటిశతాధిక
గుణిత మగుచు మిగులఁ గోర్కు లొసఁగు. 165

ఆ. సిద్ధభక్తితోడ శివున కర్పించిన
పత్రపుష్పమూలఫలజలాదు
లల్పమైన సది యనల్పఫలం బిచ్చు
సంశయంబు వలదు సత్య మరయ. 166

క. తనసుతునందు సుపార్జిత
ధనమందును గలుగుప్రీతిఁ దనరఁగ శివపూ
జన మాచరించువారల
కనిశము నిష్టార్థసిద్ధి యగు టబ్బురమే? 167

సీ. శంభుఁ బూజించుహస్తంబు హస్తంబులు
శితికంఠుకథ విన్న శ్రుతులు శ్రుతులు
శివవందనము చేయుశీర్షంబు శీర్షంబు
ప్రమథేశుఁ గీర్తించురసన రసన

చిత్తజారి భజించు చిత్తంబు చిత్తంబు
దేవదేవు నెఱుంగు తెలివి తెలివి
భవునకు వలగొన్న పదములు పదములు
త్రిపురాంతకుని చూచుదృష్టి దృష్టి

తే. భూతనాథునిపైఁ గలబుద్ధి బుద్ధి
భర్గుమహిమల నుడివినపలుకు పలుకు
విశ్వనాథుని దెలిపెడువిద్య విద్య
హరునియెడ భక్తిగలిగిననరుఁడు నరుఁడు. 168

చ. పురుషులు షండు లంగనలు పుల్కసహస్రాణకరూశకాదిసం
కరజనశీలవృత్తు లడుగక బనిలే దెవరైన పార్వతీ
శ్వరుభజనం బొనర్చిన నవారితసంసృతిబంధము క్తులై
దురితవిదూరులై ముచముతోవసియింతురు శంభుసన్నిధిన్.

క. అని ముసులకు సూతుం డి
ట్లను నీయర్థంబునకు మహాద్భుతము సనా
తన మగునొకయితిహాసము
వినుపించెద వినుఁడు మీరు వీనులు దనియన్. 170

చంద్రసేనమహారాజుచరిత్రము

ఉ. సజ్జనసంశ్రితంబు బలశాసనపట్టణసన్నిభంబు సం
పజ్జలజేకుణామణినివాసము శాత్రవరాడభేద్యమై
ముజ్జగమందుఁ బేరుగ సమున్నతగోపురభర్మహర్మ్యమై
యుజ్జయినీపురంబు దగ నొప్పుచు నుండు వసుంధరాస్థలిన్.

ఉ. ఆనగరంబునందు గుసుమాస్త్రసమానుఁడు లబ్ధసప్తసం
తానుఁడు మార్గణాలయనిధానుఁడు శాత్రవవాహినీతమో

భానుఁడుభవ్యకాంతిహిమభానుఁడుదుష్కలుషాటవీబృహ
ద్భానుఁడుచంద్రసేనుఁడనుపార్థివుఁడేలుచునుండునెప్పుడున్.

క. ఆభూపతి నిజరాజ్ఞ్రము
వైభవమున నేలుచుండ ఏసుమతి గ్రహపీ
డాభీలమహోత్పాత
క్షోభంబులు లేకయుండె సుస్థిరలీలన్. 173

ఉ. బంగరుకొండధైర్యమున భవ్యపయోధిగభీరమందు సా
రంగధరుండురూపమునరామునిబొహళబలంబునందుఁజం
ద్రాంగదుఁ డంబికాధవపదాంబుజనిశ్చలభక్తి నోర రా
సింగము చంద్రసేనసృపశేఖరుఁ బోల్వఁగలేరు ధారుణిన్. 174

తే. ఆనృపాలుండు సతత మభ్యాగతులకు
యోగులకు సిద్ధులకును వైరాగులకును
నర్థికులకును గోరినయర్థవితతి
నిండువేడుక నొసఁగుచు నుండునంత. 175

ఉ. సారవిభూతిలేపనము శారమృగాజినశాటిదండముం
గారుడలింగము స్మెఅయఁగా శివయోగికులావతంసుఁ డౌ
ధీరుఁడు మాణిభద్రుఁడరుదెంచెమహేశ్వరపాదభక్తియొ
ప్పారఁగఁ జంద్రసేనజనపాలుని జూడ దయార్ద్రచిత్తుఁడై.

మాణిభద్రుండు చంద్రసేనమహారాజునకు చింతామణి నిచ్చుట

ఉ. వచ్చినయోగివర్యునకు వందనకృత్యము లాచరింపుచుఁ
మచ్చిక మాటలాడుచును మజ్జనభోజనపానశయ్యలఁ
హెచ్చుగ ప్రీతిసేయుచు నభీష్టగతిం దనరార నాత్మలో
మెచ్చియొసంగెరాజునక మేయమునూత్నముదివ్యరత్నమున్.

తే. ఇట్లు శివపారిషదముఖ్యుఁ డిద్ధయశుఁడు
మాణిభద్రుండు దీప్తమౌ మణియొసంగి
చంద్రసేనన్నృపాలు హస్తంబు పట్టి
యిష్టసల్లాపములతోడ నిట్టు లనియె. 178

క. సంతతము దాల్పు మిది య
త్యంతశుభంబులు సమేయధనము లొసఁగుశ్రీ
మంతం బని యాన్నృపునకు
జింతామణిమహిమ జెప్పి శివయోగి చనెన్. 179

క. ఆరాజు దివ్యమగుచిం
తారత్నము గళమునందు ధరియించి మహో
దారుఁడు కౌస్తుభధరుఁ డగు
నారాయణు నట్లు వెలిఁగె నరసుతుఁ డగుచున్. 180

చ. కవినిభ మైనయమ్మహితరత్నము సోఁకినయంతమాత్రనే
ప్రవిమలకాంచనంబు లగుఁ బన్నుగ సీసకతామ్రలోహలా
ష్టనము లటుండనిమ్ము మునిసత్తములార తదీయసుప్రభా
లవపరిమిశ్రవస్తువులు లాలితహేమమయంబులౌఁ దగన్.

ఆ. ఆనృపాలచంద్రు నంతఃపురంబునఁ
గలుగునట్టివేదికాకవాట
సౌధకుడ్యభాండశయనాసనద్వార
చయము లెల్ల హేమమయము లయ్యె. 182

క. శ్వేతాహారుం డభవుఁడు
వ్యాళవిభూషణుఁడు నైనవరదునకు మహా
కాళేశ్వరునకును మహా
కాళికి నారాజు సేవఁ గావించు దగన్. 183

ఉత్సాహ.—

చంద్రశేఖరోల్లసత్ప్రసాదలబ్ధరాజ్యుఁడై
చంద్రసోదరీకటాక్షజాతభోగభాగ్యుఁ డై
చంద్రచంద్రికాపటీరసౌమ్యకీర్తి సాంద్రుఁ డై
చంద్రసేనుఁ డుర్వి యేలె సమ్మదంబు వర్ధిలన్. 184

ఉ. సాంద్ర యశోవిశాలుఁడును సత్యవిరాజితభారతీహరి
శ్చంద్రుండుకా ర్తికేయనిభశౌర్యుఁడుమందరతుల్యధైర్యని
స్తంద్రుఁడు నైనయాన్నృపతిస త్తముఁవై భవ మేమిచెప్ప యా
నేంద్రమహేంద్రసంపదలకెక్కుఁడునై విలసిల్లునెంతయున్.

తే. ఇవ్విధంబున సామ్రాజ్య మేలుచుండ
దేవలబ్ధానుభవ మని తెలియలేక
నతనివిభవంబు సర్వంబు నపహరింత
మని తలంచిరి యన్యదేశాధిపతులు. 186

శా. సౌరాష్ట్రాంగకళింగవంగకుపాంచాలాంధ్రగాంధారసౌ
వీరావంతికరూశకేకయశకాభీరాదిభూపాలకు
ల్వీరాగ్రేసరు లొక్కమొత్తమున పృథ్వీభాగ మల్లాడఁగాఁ
దా రేతెంచిరి చంద్రసేనవిజయార్థం బుద్ధతాటోపులై. 187

చ. ధరణితలంబు గ్రక్కదలఁ దారలు డుల్లఁ జమూపరాగ మం
బరమణిగప్ప భూమిధరపఙ్క్తి చలింప దిశామతంగ
జోత్కరములు మ్రొగ్గనప్పుడుగదాముసలాంకుశకాసికాధను
శ్శరధరులై తదీయ లగుసైన్యపతు ల్వచ్చుదెంచి రుద్ధతిన్.

వ. ఇట్లు వచ్చి. 189

క. కట్టల్కఁ గమ్మహీశులు
ముట్టడి గావింత మొక్కఁ మొగి నుజ్జయినీ

పట్టణమున కని సేనల
దిట్టముగాఁ బనిచి రపుడు ధీరోద్ధతులై. 190

క. అత్తఱి నాజనపతి యీ
వృత్తాంతము విని పురంబువెలుపల బరభూ
భృత్తులు చేరుట కెంతయు
జిత్తంబున భయము దోఁపఁ జింతిలుచుండెన్. 191

ఉ. ఈనరనాథయాథపు లనేకులు వీరలతోడ సంగరం
బే నొనరింపఁజాలఁ బరమేశ్వరుఁడే యిఁక నాకు దిక్కటం
చానగరంబువాకిట మహారథుల న్నియమించి యంతటన్
సూనశరారికిన్ శరణుజొచ్చె దృఢీకృతచిత్తవృత్తియై. 192

చ. కమలభవుండు సారథిగఁ గర్బురశైలము కార్ముకంబుగా
ఋమయరదంబుగాఁధరణిచంద్రులుచక్రయుగంబుఁగాఁగవే
దములు తురంగమంబులుగ దానవవైరిశరంబుఁగా భుజం
గమపతిమౌర్వికాఁదగుమృగాంకధరుండ్రిపురారిగొల్చెదన్.

వ. అని నిశ్చయించి. 194

క. శూలాయుధుఁ డైనమహా
కాళేశ్వరుగుడికిఁ జేరి ఘనమతి నభిషే
కాలంకారక్రియలను
మాలూర దళార్చనము లమర్చెను భక్తిన్. 195

చ. మఱియు సుగంధధూపములు మానితగోఘృతదీపమాలికల్
సుచిరభక్ష్యభోజ్యములుచోష్యఫలాద్యమృతోపహారము
ల్నిరుపమ మంత్ర పుష్పము లనేకములైనప్రదక్షిణంబులున్
గురుతరవందనంబులును గోరియొనర్చెను జంద్రమౌళికిన్.

వ. మఱియు నమ్మహీనాథుండు నిజమంత్రిపురోహితసామంత విద్వజ్జనభూసురపరివృతుండై మహోత్సవంబుగా *శివపూజ నంబులు సేయింపుచుండ నద్దేవతాలయంబు నిరంతర బ్రహ్మ

---

*నహోరాత్రంబు లనన్యమానసుండయి శివారాధనానందభరితుండయి యుండు నట్టి సమయంబున.

క. ఆపురిఁ గాపురముండిన, గోపవధూవిధవ యొకతె గొడుకును మేధా
టోపునిఁ బంచాబ్దంబుల, పాపని దయ నెత్తికొనుచుఁ బ్రముదితమతియై.

వ. అమ్మహాదేవుదేవాలయంబులోపలికిఁ జని యం దొక్కచోట.

తే. నిలిచి యాదేవదేవుని నీలకంఠు, భక్తవత్సలుఁ బార్వతీప్రాణనాథు
శ్రీమహాకాళదేవునిఁ జేరి భక్తి, బూజ సేవించుధాత్రీశుఁ బొంచి చూచి.

వ. అప్పు డవ్వల్లవపల్లవాధరి మఱియు నారాజమూర్ధన్యుండు ధన్యుండయి యద్ధరాధరధనుర్ధరు నీశ్వరు వివిధోపాయంబుల ధ్యానంబున నారాధనంబు సేయుఁ తద్విధానంబు సర్వంబునుం గనుంగొని మనంబున బెనంగొను సంతసంబున నచ్చటిముక్కంటికి మ్రొక్కి యొక్కడుకుం దానును నిజశిబిరంబునకుం జనుదెంచి యుండునంత.

క. ఆగోపస్త్రీసుతుఁ డను,రాగంబున భక్తితోడ రాజేంద్రుఁడు త
ద్యోగివిభూషణపూజలు, బాగుగఁ జేయుటలు చూచి భావములోనన్.

క. పలుమఱుఁ దద్విధమంతయుఁ, దలఁచుచు నబ్బాలకుండు దాత్పర్యమునఁ
బలుపుగఁబువ్వులుబత్రియుఁ, జెలువుగనవియెల్లఁ దెచ్చి శివుఁ బూజింపన్.

వ. ఇట్లు తనకు మనోహారంబు లయినపత్రపుష్పంబులు దెచ్చుకొని భుక్తి ముక్తిప్రదాయకం బగుశివపూజ సేయ నుద్యోగించి.

ఆ. తడయ కపుడు వాఁడు దనయింటిచేరువ,నున్న పాడుగుడిసె నూడ్చి యలికి
యందులోన హృద్య మగునొకశిలఁ దెచ్చి,దివ్యలింగముగఁ బ్రతిష్ఠచేసి.

ఆ. అపుడు వేడ్కతోడ నభిషేక మొనరించి,వస్త్రభూషణములు వరుస గంధ
మక్షతలు నొసంగినట్టివాఁడై పత్ర,పుష్పములను బూసఁగఁ బూజసేసి.

వ. ధూపదీపనైవేద్యతాంబూలాదు లాత్మఁ గల్పించి సమర్పించినవాఁడయి యప్పుడు.

ధూపంబులును, భేరీభాంకరణంబులును, శంఖకాహళ ఘంటాఘణఘణాత్కారంబులును, బహువిధమృదంగడమరు డిండిమనాగస్వరపటహ వేణువీణాదిహృద్యవాద్యంబులును, నర్తకధిమిధిమిధ్వానంబులును, గాయక గానరవంబులును, స్తోత్రపాఠకవిరావంబులును గలిగి పౌరజనసంకులంబై కృష్ణాగురుగుగ్గులుధూపాంగాదివాసితంబును, గర్పూరనీరాజనాలంకృతంబును నై భాసురం బైయుండె నివ్విధంబున నమ్మహాదేవునకు మహోత్సవంబుఁ గావింపుచు మహీనాథుండు నిరశనవ్రతుండును, నిశ్చలభక్తియుక్తుండును, దృఢమనస్కుండును, గించిదున్మీలితలోచనుండును, దదేక నిష్ఠాగరిష్ఠుండును నై యద్దేవదేవు నిట్లని స్తుతియించె. 107

చ. జయజయ పార్వతీరమణ! చంద్రకళాధర! నీలకంధరా!
జయజయ ఫాలలోచన! గజాసురభంజన! మాంనిరంజనా!
జయజయ భద్రకేతన! భుజంగవిభూషణ! భక్తపోషణా!
జయజయ వామదేవ! దనుజాంతకసాయక! లోకనాయకా!

సీ. భువనంబులకు నుపద్రవముఁ గావించిన
హాలాహలంబెల్ల నాహరించి
లోకభయంకరాలోకనంబులు గల్గు
త్రిపురదానవుల నిర్జించి మించి
యమకంటకు లైనయంధకాసురగజా
సురుఁను ఖండించి సురలఁ బ్రోచి
తాపసానీకసంత్రాణనార్థంబుగా
వ్యాఘ్రాసురధ్వంస మాచరించి

తే. యఖిలజగములఁ బ్రోచు నయ్యష్టమూర్తి
చారుతరమూర్తి గీర్వాణచక్రవర్తి
దుర్మదాహితకోటులఁ దొలఁగఁ ద్రోచి
చిరకృపావృష్టి మమ్ము రక్షించుఁగాత. 199

క. పురహర భవహర గిరిశ
స్మరహర మృత్యుహర శైలజావర శంభో
హరహర యనుచును బలుమఱు
నరనాథుఁడు సన్నుతించె నరవాహసఖున్. 200

క. అని మఱియును బహువిధముల
వినుతులు గావింపుచును బవిత్రచరిత్రుం
డనఘుఁడు ధరణీకాంతుం
డనయముఁ జింతింపుచుండె హరుపాదములన్. 201

క. అచ్చటివేడుకఁ జూడఁగ
విచ్చలవిడిగాఁగ వీధివీథులవెంట
వచ్చుచుఁ బోవుచు నుండిరి
యచ్చుగ నాబాలవృద్ధ మప్పురిజనముల్. 202

ఉ. అంతటఁ బంచహాయనవయస్కుఁని బాలకు నెత్తికొంచు న
క్కంతువిరోధిఁ జూడఁగ నొకానొకవిప్రియగోపకాంతయా
చెంత వసించి యచ్చటివిశేషములఁ బరికించి ధారుణీ
కాంతుఁడు చేయుపూజఁ గనిక్రమ్మఱనేఁగెఁగుటీరవాటికిన్.

వ. అని చెప్పి సూతుండిట్లనియె. 204

గోపబాలునిచరిత్రము

సీ. వినుఁడు సంయములార విస్మయావహ మైన
యొకవార్త వినిపింతుఁ బ్రకటలీల

నావల్లవాంగన కాత్మ సంభవుఁ డైన
బాలకుం డారాజు భవునిపూజ
నేయ యథాక్రమస్థితులు దప్పక యుండ
భావించి చూచి యేర్పడ గ్రహించి
తనకుటీరంబుముందట నుండు నొకశూన్య
దేశంబునందు శుద్ధిగనొనర్చి
తే. యచటిశిలఁ దెచ్చి శివలింగమనుచు భక్తి
యమర గృత్రిమగంధాక్షతములుపత్ర
పుష్పఫలములు నైవేద్యములు నొసంగి
చిత్త మలరంగ శివపూజ సేయుచుండె. 205

తోటకము.—

సగపతిముందట నాట్యముఁ ద్రొక్కుఁ
గగనశిరోజుని గానము సేయుఁ
భగవంతునిపదభజన మొనర్చుఁ
జగదీశ్వరుసంస్తవముఁ బఠించున్. 206

వ. ఇవ్విధంబున నాగోపబాలకుండు బాల్యక్రీడావినోదంబున నానృపాలుం డాచరించువిధంబున దానును శివార్చనంబు సేయుదు నని సంకల్పించి యాకృతకలింగంబునకు షోడశో పచారవిధులును నమస్కారంబులుం జేయుచు గొంతప్రొద్దు గడపి భోజనవాంఛానిరతుండయి నిశ్చలభావంబునఁ బర మేశ్వరధ్యానంబు సేయుచు నిమీలితలోచనుండును బద్ధాంజలిపుటుండును ననన్యమనస్కుండు నగుచు సమాధి నిష్ఠాతిశయంబున స్థాణురూపంబున నుండునంత. 207

సీ. ఆబాలకునితల్లి యరుదెంచి మమతచే
భుజియింప రమ్మని పుత్త్రుఁ బిలువ
మునిపోల్కి నున్నయాముద్దులపాపని
పలుమాఱుఁ జీరినఁ బలుకకున్న
డగ్గర నేతెంచి తాడనంబులునేయ
స్థాణువుపగిది నిశ్చలతనుండ
నతినిష్ఠురోక్తుల నదలించి బెదరించి
కోపంబు దీపింప గోపికయును

తే. మారుమాటాడకున్న కుమారు దిట్టి
కొట్టి చాలించి యచ్చోటఁ బిట్టమైన
వూజయంతయు జెరిచి దుర్బుద్ధి యగుచు
దూరముగ నశ్మలింగంబుఁ బాఱవైచె. 208

క. కొంతవడికి నాబాలకుఁ
డెంతయుఁ గనుదెఱచి చూచి యిదియేమియొకో
వింత యటంచును మదిలోఁ
జింతింపుచు రోదనంబు సేయఁ దొడంగెన్. 209

వ. ఇవ్విధంబున నాగోపబాలకుండు కొంతప్రొద్దునకు విగత శోకుం డై యిక్కార్యంబు మదీయజననికృతంబు గావ లయు ననిమనంబున నిశ్చయించి తద్దోషపరిహారార్థంబుగా నప్పరమేశ్వరుని ధ్యానం బొనరింపుచు నిట్లని స్తుతియించె.

క. పరమేశ్వర శివశంకర
కరుణాకర నీలకంఠ గజచర్మధరా
గిరిపుత్త్రికామనోహర
పురహర ననుఁ బ్రోవు మఖిలభూతశరణ్యా. 211

మత్తకోకిల.—

తాను జేసినశంభుపూజ యుదగ్రమై తమతల్లి య
జ్ఞానినియై పడఁద్రోచిపోయెను శంకరా ననుఁ గావు మో
దీనరక్షక భక్తవత్సల దేవదేవ దయానిధీ
మానసన్నుత యంచు నేడ్చుచుమైయెఱుంగక మూర్ఛిలెన్.

ఆ. అంత బాలకుండు నవనిపైఁ బడియుండి
బుద్ధి దెలిసి కొంతప్రొద్దునకును
మూర్ఛఁదేరి లేచి ముందట నొక్కఁ డే
వాలయంబు గాంచె నద్భుతముగ. 213

ఉ. శ్రీరమణీయ ముజ్జ్వలవిచిత్రమణీవిలసద్విరణ్మయ
ద్వారకవాటతోరణము వజ్రవిదూరజమా ణిక్యప్రభా
పూరితవేదికాస్థలము భూరితరస్ఫటికాభిరామసౌ
ధోరునవీనహేమకలశోన్నత మైనశివాలయంబునన్. 214

తే. దివ్యచింతామణిప్రభాదీవ్యమాన
భద్రపీఠంబునందుఁ బ్రభాతకాల
భానుకోటి ప్రకాశమై పరఁగునట్టి
భవ్యలింగంబుఁ గాంచె నాబాలకుండు. 215

వ. కనుంగొని తదీయమహాప్రభావంబునకు వెఱఁగుపడి విస్మిత
స్వాంతుండును బులకాంకురితగాత్రుండును హర్షాశ్రుమిళిత
నేత్రుండును నై గద్గదస్వరంబున నిట్లని స్తుతియించె. 216

సీ. జయభక్తసముదాయ సంరక్షణోపాయ
జయకాలకూటభక్షణవినోద
జయవిష్ణుకాండకాంచనశైలకోదండ
జయపద్మజాండభాస్వత్ప్రచండ

జయశైలజాచిత్తజలజాతరోలంబ
జయరక్షితాపన్న జనకదంబ
జయజహ్నుకన్యకాజలసిక్తవరజూట
జయజయహల్లకసఖకిరీట

తే. జయరజితభూధరాంచితస్థలనివాస
జయవృషతురంగ రాజీవశరవిభంగ
జయకృతాంతకమృత్యుభంజనవిలాస
జయకృపాపాంగ ధవళాంగ శంభులింగ. 217

శా. స్వామీ నీదుమహత్వము లెలియఁగాశక్తుండ నేఁగాను వి
ద్యామూఢుండను గోపబాలకుఁడ వీతప్రజ్ఞుఁడఁ జేవ నీ
సామర్థ్యంబు విరించి ముఖ్యవిబుధు ల్చర్చింపఁగా లేరు లీ
లామూర్తిం బ్రభవించు టద్భుతము నీలగ్రీవిశ్వేశ్వరా. 218

క. మాతల్లి నినుఁ ద్రిలోక
ఖ్యాతునిఁగాఁ దెలియలేక కఠినాత్మకనై
వీతప్రజ్ఞతఁ జేసిన
పాతకములు పరిహరించు పరమాత్మ శివా. 219

వ. అని యివ్విధంబున బహుప్రకారంబుల వినుతులు సేయుచున్న సమయంబున. 220

తే. సరసతరపద్మినీదివాసంగమంబు
సేసి తద్దోషపరిహారసిద్ధికొఱకు
స్నాన మొనరింపఁగాఁ బోవుచందమునను
పశ్చిమాంబుధిలోఁ గ్రుంకె భానుఁ డపుడు. 221

వ. ఆసమయంబున గోపబాలకుండు భోజనేచ్ఛావిరహితుండై యమ్మహాప్రదోషకాలంబున మహాదేవపూజనంబు

గావించి యత్యద్భుతకరం బయినయీవృత్తాంతంబు తమ
తల్లికిం దెలియ బలుకవలయు నని మనంబున నిశ్చయించి
యతిత్వరితంబుగా నిజగృహంబునకు జనుదెంచె నంత. 222

క. నవరత్న హేమమయమై
యవిరళధనధాన్యయుక్త మై సాంబుచా
శివుకృపచే నాగోపీ
భవనము వెలసెను గుబేరభవనము మాడ్కిన్. 223

క. రయమునఁ జని నిజమందిర
శయనస్థలమునకుఁ జేరి జననీ లెమ్మా
జయము శుభంబులు వెలయఁగ
దయతో నీశ్వరుఁ డొసంగె దగువిభవంబుల్. 224

క. అని నిదుర లేపి చెప్పిన
జననియు నిజమందిరంబు శయ్యాతలముం
గనుఁగొనఁగ రత్నకీలిత
కనకమయం బగుటఁ జేసి కడువెఱఁగందెన్. 225

తే. మణివిభూషిత మగునిజతనువుఁ జూచి
మహితధనరాశిచే నొప్పు గృహముఁ జూచి
స్వర్ణమణిదీప్త మైన ఖట్వంబుఁ జూచి
యిది యపూర్వం బటంచు నెమ్మది చలంచె. 226

వ. అప్పుడు. 227

శా. మాతందోడొకనివచ్చితత్సుతుఁడుశుంభద్రత్నసౌధంబుపైఁ
జేతస్తోషదమై సువర్ణకలశశ్రీమంతమై కాంతమై
శీతాహార్యసమున్నతం బగుచు లక్ష్మీమందిరం బైనయా
భూతేశాలయ మొప్పఁజూచెనచటఁ బూర్ణప్రమోదంబునన్.

క. గోపికయు వెఱఁగు నొందుచు
భూపాలునికడకుఁ జేరి పురహారభవన
వ్యాపారము నిజతనయా
లాపంబులు విన్నవించె లాలితఫణితిన్. 229

సీ. ఆవార్తవిన్నంత యాశ్చర్యమును జెంది
శంభుపూజామహోత్సవము విడిచి
శీఘ్రంబుగాఁ జంద్రసేనమహారాజు
పరివారసహితుఁడై యరుగుదెంచి
దివ్యమాణిక్యదేదీప్యమానంబైన
యంబికారమణుదేవాలయంబు
నందుఁ గాంచనమయం బగురత్నవేదికా
స్థలమునఁ బీఠమధ్యమున వెలసి

తే. బాలభానుస్ఫురత్కాంతిపరిధివిల్ల
నఖిలజనచిత్తలోచనాహ్లాద మగుచుఁ
బూర్ణవిభవాభిరామ మపూర్వమైన
కనకమణిమయదివ్యలింగంబుఁ గాంచె. 230

క. దాని విని పౌరులందఱు
మానుగఁ జనుదెంచి హర్ష మగ్నాత్మకులై
యానూతనశివలింగము
నానిశి వీక్షించి రద్భుతావృతమతులై. 231

తే. ఇట్లు వీక్షించి సాష్టాంగ మెరఁగి భక్తి
పూర్వకంబుగ నభిషేకములను బిల్వ
పూజనంబులు కీర్తనంబులును జేయు
చుండి రారేయి భూపాలయుక్తముగను. 232

వ. ఇవ్విధంబున నితరవ్యాపారంబులు మాని పౌరజనపరివారసమేతంబుగా నమ్మహీవల్లభుండు ప్రహృష్టాంతరంగుఁడై భుజంగాభరణం బైన యమ్మహాలింగంబునకుఁ బూజామహోత్సవంబు సలుపుచుండె నంత. 233

క. ఆనరపతికినిఁ దత్పర
భూనాయకులకును సంధిఁ బొసఁగించుటకై
తా సరుగు దెంచెనో యన
భానుఁడు దోఁ తెంచె సపుడు బ్రాగ్భాగమునన్. 234

ఉ. కూరిమి చంద్రసేననృపకుంజరుపట్టణమందు నొక్కయా
భీరకుమారుఁ డాటలకు భీమసమర్పనఁ జేయుచుండ ని
ష్కారణలీలఁ గన్పడియె శంకరుమందిర మంచు నాస్థపుల్
జారులు దెల్పఁగావిని భృశంబుగ విస్మయమంది రందఱున్.

ఉ. ఈవిభుసంగరంబున జయింపఁగరాదు మహానుభావుఁడున్
దైవబలాభిరాముఁడును దారయశుం డని నిశ్చితాత్ములై
యావసుధేశులందఱు రహస్యమునన్ గుమిగూడి వీనితో
నేవిధినైన నిష్టమతి నేర్పడ నుండుద మంచు నెంచుచున్.

క. ధీరుల నతిగంభీరుల
సారనయానయవచోవిచారులను మహో
దారులఁ జారులఁ గనుఁగొని
యారాజకుమారు లిట్టు లని రతిమైత్రిన్. 237

క. శ్రీహరుఁడు సాత్యకను మా
వాహనములు నాయుధములు వర్జించి మహో
స్నేహమున భవత్పరికిన్
సాహసకృత్యములు మాని చనుదెంతు మొగిన్. 238

క. ఈవృత్తాంతము మీ రా
భూవిభునకుఁ జెప్పి రండు పొం డని పనుపం
గా వచ్చి రపుడు చారులు
వేవేగమె చంద్రసేనవిభుసన్నిధికిన్. 239

ఉ. వచ్చి నృపాలచంద్రునకు వందనకృత్యము లాచరింపుచున్
మచ్చికఁ జారు లిట్లనిరి మానవనాయక యుద్ధకాంక్షులై
వచ్చినరాజవర్యులు శివాలయగోపకదర్శనార్థమై
వచ్చినవారు వాఁకిటికి వారలవాక్యము లాదరింపుఁడీ. 240

క. శ్రీహరుఁడు సాక్షిగను మా
వాహనములు నాయుధములు వర్జించి మహా
స్నేహమున భవత్పురికిఁ
సాహసకృత్యములు మాని చనుదెంతు మొగిన్. 241

క. అని చారముఖంబున నుడి
వినృపవచనముల కలరి విభుఁ డతిమైత్రిఁ
జనపతుల వేగ రమ్మని
తనభృత్యులఁ బంపె నతిముదంబు సెలంగన్. 242

క. ఆదూతవరులు చని యపు
డాదేశాధీశ్వరులకు ననుమతి యొసఁగఁ
మోదంబునఁ జనుదెంచిరి
నాదరతను చంద్రసేనుసన్నిధి కరయన్. 243

వ. ఇట్లు పురంబులోనికిఁ జనుదెంచిన యారాజసత్తములకు
నత్యంతవినయంబునం జంద్రసేనమహీనాథుం డెదుర్కొని
వందనాలింగనాదిసత్కారంబుల వారల నాదరించి
తోడ్కొని తెచ్చి వారలుం దానును నత్యంతమిత్రభా

వంబు మెఱయ హేమరత్నమయం బైన నూతనశివాల యంబునకు వచ్చి యమ్మహాదేవుదర్శనంబు గావించి సాష్టాంగదండప్రణామంబు లాచరించి యందఱు సభాస్థరణంబుల సుఖాసీనులై మృదుమధురసల్లాపంబు లొనర్చుచుఁ బరమానందంబున సుఖవృత్తి నుండి రంత. 244

క. ఆభూమీశ్వరు లపు డా
యాభీరకుమారు గుణగణాలంకారుం
బ్రాభవరేఖాకారుఁ
శోభితశంకరవిచారుఁ జూచిరి ప్రీతిన్. 245

శా. వాత్సల్యంబున బాలకుం బిలిచి సంభావించి యాభూపతుల్ స్వోత్సంగంబుల నుంచి తద్గుణగణోదోర్యోగ ప్రచారంబులం దత్సామర్థ్యముఁ బన్నఁగా దృఢతయుఁ దర్శించి యూహించియ త్యుత్సాహంబునసిచ్చిరప్పుడు ప్రభాయుక్తార్హభూషావళుల్.

ఉ. కొందఱు ఘంటకంబులను గొందఱు భద్రగజోత్కరం బులఁ, గొందఱు చామరంబులను గొందఱు భవ్యసితాత పత్రముల్, గొందఱు భేరికాదులను గొందఱు రత్నకిరీట కేతువుల్, గొందఱు రాంకవంబులను గోపకుమారున కిచ్చి రాన్నృపుల్. 247

వ. మఱియును. 248

క. గోపతి విభవము మెఱయఁగ
గోపకులంబునకు నెల్ల గురుఁ డగు నంచున్
గోపాధ్యక్షుని జేసిరి
గోపార్భకు నచటఁ గలుగుగోత్రాధిపతుల్. 249

హనుమంతుఁడు రాజులకుఁ బ్రత్యక్షుఁడై గోపబాలునికథఁ జెప్పుట.

శా. అంతఁ సర్వధరాధినాథులు ప్రమోదాయత్తులై మూడశ్రీ
మంతుం డుజ్జ్వలకీర్తిమంతుఁ డతిధీమంతుండు ధైర్యాంతుం డంచితరామనామజపమంత్రథ్యానసంతోషిత
స్వాంతుం డాహనుమంతుఁ డయ్యెడను సాక్షాత్కారుఁ
డయ్యెఁ గృపన్. 250

క. శ్రీత్యధినాయకు లందఱు
నత్యుజ్జ్వలతేజుఁ డైనహనుమంతునకున్
బ్రత్యుత్థానము మొదలుగ
శ్రుత్యుపచారము లొనర్చి శోభిల్లి రొగిన్. 251

క. ఆస్థితిపులమధ్యంబున
నత్యుసురదమనుఁ డైనయనిలజుఁ డొప్పెన్
నత్యుత్తమండలంబున
నత్యుత్తేశ్వరునికరణి నభినుతుఁ డగుచున్. 252

వ. ఇట్లు రాజసభామధ్యంబున నూర్చుండి యమ్మరున్నందనుండు గోపకుమారు నుద్దేశించి యమ్మహీనాథులతో ని ట్లనియె.

క. ఈవల్లవబాలుఁడు ధర
నైవాత్మకుఁడై యశోవిశాలుం డగుచున్
బావనచరితుం డగుచును
శ్రీవెలయఁగ బేరు గాంచు శ్రీకరుఁ డనఁగన్. 254

ఆ. అరయ నితనికులజుఁ డప్రమపురుషుండు
నందుఁ డన జనించునందనుండు

నతఁడు గోపకులకు నధినాథుఁ డగుచును
థారుణీతలమున బేరు వెలయు. 255

శా. ఆనందుం డతిథార్మికాగ్రణి సమస్తాభీరనాథుండునా
దానత్రోత్రపరుండునా దగి యశోదాభర్తయై యుండఁ ద
త్పూనుత్వంబున బాలకేళి విహరించుం దన్ని వాసంబునన్
శ్రీనారాయణుఁ డార్తరక్షకుఁడు శ్రీకృష్ణావతారంబునన్.

క. ఉభయత్ర యోదశులయం
దిభచర్మాంబరునిపూజ లెడపడకుండన్
శుభమతి జేసిననరులకు
విభవంబులు చెందు లోకవిఖ్యాతముగన్. 257

చ. ప్రవిమలకృష్ణపక్షమున భద్రకరంబు శనిత్ర యోదశీ
దివసముగాన నందు సుమతిన్ శివపూజన మాచరించుమా
నవులు మహేశసత్కరుణ నాగతురంగరథాధిరాజ్యవై
భవములుచెందియుందురు నృపాలకులారభజింపఁ డీశ్వరున్.

క. ఈగోపకుమారుని కీ
యోగము చేకూరు శనిత్ర యోదశి యగుటన్
శ్రీగౌరిశార్చనమున
వేగమె సమకూరె భవ్యవిభవస్ఫూర్తుల్. 259

క. అని పలికి గోపబాలున
కనుపమశివమంత్రములు శివాచారవిధుల్
పనుపడ నుపదేశించియు
హనుమంతుఁడు చనియె నప్పు డంతర్హితుఁడై. 260

ఆ. చంద్రకీర్తి యైనచంద్రసేననృపాలుఁ
డఖిలభూపతులకు హర్ష మొదవ

భూషణాదికములఁ బూజించి పనిచెను
మగుడ వారివారినగరములకు. 261

వ. తదనంతరంబున నాచంద్రసేన మహీపాలుండును శ్రీకరుండును మహేశ్వరారాధనతత్పరులై యనేకవర్షంబులు భూలోకమున నపరిమితసామ్రాజ్యభోగము లనుభవించి యంత్యమున సిద్ధగంధర్వవిద్యాధరజేగీయమానులై శివలోకమునకుం జని తత్సాయుజ్యము నొంది రని చెప్పి సూతుం డిట్లనియె. 262

ఉ. మానివరేణ్యులార మతిమంతులు శాంతులు దాంతులైనస
న్మానవు లెవ్వరేని నియమంబున శైవకథాసుధాపయఃపానము శ్రీనిధానమును వేదసమానము నైనయీయుపా
ఖ్యానమువిన్న వారలకుఁ గల్గుఁజిరాయువుభోగమోక్షముల్. 263

క. అని చెప్పినయాసూతుం
గనుఁగొని యిట్లనిరి శౌనకప్రముఖమునుల్
ఘనమతి వగునీవలనను
వినఁగంటిమి శైవకథలు విస్మయపదముల్. 264

ఆ. అమృత మారగింప నరుచి లేనట్లు శ్రీ
సాంబశివునికథలు సంతతమును
వినఁగవినఁగ మాకుఁ దనివి లే దెంతయుఁ
దెలియఁ బలుకుమయ్య తేటపడఁగ. 265

వ. అనిన సూతుం డిట్లనియె. 266

ఉ. తాపసులార మీరు కడుధన్యులు విశ్రుతు లెవ్వరేనియున్
మీపగిదిన్ సదాశివసమృద్ధకథల్ వలుమారు వేఁడఁగా
నోపరు ఫాలనేత్రుఁడు మహోగ్రతరంగుఁడుభక్తలోకసం

తాపహరుండుశంకరుడుదారుడు పూజ్యుడుముజ్జగంబులన్.

క. తరమే ప్రదోషమహిమల
నెఱిగింపఁగ నెవ్వఁ డోపు నింద్రాదిసురల్
పరమేశ్వరు సేవింతురు
నిరతము దత్పరమయమునను నిశ్చలమతులై. 268

చ. భవభయరోగతాపబహుపాపనితాంతవిపజ్జరామహా
ర్ణవవినిమగ్నమర్త్యులకు నావ గదా పరమేశ్వరుండు నా
శివుభజనంబు నిశ్చలత చేయుమహాత్ములు భూరిశాత్రవా
హవషణిశై లమధ్యగతులయ్యనుబాధలఁజెంద రెన్నఁడున్.

క. ఈయర్థమునకు నొకకథ
పాయక వినుపింతు నదియుఁ బాపవినాశం
బాయుష్కర మారోగ్యము
శ్రేయస్కర మగుచు నుండు సిద్ధం బరయన్. 270

సత్యమహారాజుకథ

చ. సరసవిదర్భదేశమున సత్యరథుం డనుభూవరుండు భా
సురతరధర్మశీలుఁడు యశోధనుఁ డార్తశరణ్యనుండు నై
నిరతము ధారుణీతలము నీతిపథంబున నేలుచుండఁగా
నరిగె ననేకవత్సరము లానరపాలునకున్ సుఖంబుగన్. 271

ఉ. అంత కృతాంతతుల్యులు మహాబలవంతులు దుర్మదాంధుల
శ్రాంతజయాభిలాషులు ససైన్యులునై చనుదెంచి శత్రుభూ
కాంతవరు ల్విదర్భకటకంబునఁ దన్నగరంబుచుట్టు న
త్యంతపరాక్రమంబు వెలయ న్విడియించిరి సర్వసేనలన్. 272

క. ఆసత్యరథుఁడు నిజసే
నాసహితముగాఁగ నరిగి నానారిపువి

త్రాసనుఁ డగుదుర్గ్రహ
తో సంగర మపు డొనరెఁ దోర్బల మెసఁగన్. 273

క. సింధురవాజిస్యందన
బంధురసైన్యద్వయంబు పాతాళమునఁ
గంధర్వపన్నగుల క్రియ
సంధిల ననిఁ జేసి రపుడు శౌర్యం బెసఁగన్. 274

క. ఆసంకులసమరంబున
నాసత్యరథుండు నిహతుఁ డయియుండ మహో
త్రాసమున గదనరంగముఁ
బాసి పరాభవము నొంది పరఁచెం బలమున్. 275

వ. ఆసమయమున దుర్గ్రహప్రధానప్రముఖు లావిదర్భనగరం
బాక్రమించి చొచ్చిన యవసరమున యప్పురము ప్రణష్ట
రాజకమునుఁ బ్రక్షోభితబాలవృద్ధజనమును ప్రధావితపౌర
లోకమును ప్రభూతకోలాహలంబునై యుండె నంత. 276

మ. అరివీరుల్ పురిలోనఁజొచ్చినఁ బదీయారావమాలించి యా
ధరణీపాలునిపత్ని పూర్వమున నంతర్వత్నియై యుండి త
న్నొరులెవ్వారలెఱుంగకుండ నతిమాత్రోద్భీతయైయంతస
త్వరయానంబుననేఁగెబశ్చిమహరిత్కాంతారమార్గంబునన్.

తే. ఇట్లు కాంతారపథమున నేఁగి యేఁగి
యచట నొక్కసరోవరం బమరఁ గాంచి
తత్తటంబున సుండుశీతలవటంబు
క్రింద నిలిచె శ్రమంబులు డిందుపడఁగ. 278

తే. తరుణి యవ్వేళ శుభముహూర్తంబునందు
లలితసామ్రాజ్యలక్షణలక్షితాంగు

నొక్కసుతుఁ గాంచి యచ్చోట సునిచి చనియె
సలిలపానాభికాంక్షఁ గాసారమునకు. 279

క. అమ్ముదిత పిపాసాతిశ
యమ్మునఁ జని నీరు ద్రావ నపు డొకకుంభీ
ర మ్మేగు దెంచి పట్టిహ్ర
దమ్మున దిగ్గ్రింగె నపుడు ధరణీశసతిన్. 280

సీ. అంత నాబాలకుం డభ్యుదితుం డైన
భాస్కరుం డన మహాప్రభ వెలుంగ
ఋత్పిపాసార్తుఁ డై స్రుక్కి భూతలమున
వసియించి రోదనధ్వని చెలంగ
నేడ్చుచు బితృమాతృహీనుఁడై యున్నచో
నాస్థలంబునకు భిక్షార్థి యగుచు
సుమ యనఁబరగిన యొకవిప్రభామిని
యేకహాయనసుతు నెత్తుకొనుచు

తే. నిరత మూరూరు దిరుగుచు నరిగి యరిగి
విమలమతి వచ్చె నైవయోగమునఁ జేసి
యంత నాడింభకునిఁగాంచి యావధూటి
మదిని జింతించి చాలవిస్మయము నొందె. 281

ఉ. లాలితరూపకాంతిశుభలక్షణలక్షితదివ్యదేహుఁడై
నేల వసించినాఁడు జననీజనకు లలపోయ నెవ్వరీ [యున్నచం
బాలుఁడువిప్రుడో నృపుఁడొ వైశ్యుఁడొ శూద్రుఁడొ కాక
డాలుఁడొ వీనినంటుట కొడంబడ దెంతయునామనంబొగిన్.

క. వీఁ డెవ్వఁడొకో వీనిం
జూడఁగ నచ్చిన్న నాభిమాత్రుం డహహా

నేఁ డెంతవింత గనుపడె
నీడింభకుఁ గన్నతల్లి యెం దతిశినదో. 283

క. ఈయర్భకుచే నంటక
పోయెద ననియెడుతలంపు పుట్టదు మదికిన్
వేయేల వీనిఁ గొని చని
నాయింటను బెంచుచుందు ననవరతంబున్. 284

ఆ. అనుచు నిశ్చయించు నాత్మలోఁ జింతించు
సమ్మతించు మగుడ సంశయించు
నట్లు లిట్లు చనక యావీతభర్తృక
శిశువుమీఁది భ్రాంతి జెందియుండు. 285

వ. ఇట్లు డోలాయమానమానసయై విచారించుచున్న సమయంబున. 286

క. విచ్చలవిడి నాఁకొణమున
వచ్చె నొకానొకఁడు భిక్షువర్యుఁ డచటికిన్
మచ్చిక నాబాలకునిం
జెచ్చెర కరుణింప వచ్చుశివుఁడో యనఁగన్. 287

చ. లలితమృదూక్తి భూసురకులాంగనఁ గన్గొనిభిక్షుఁడిట్లనెన్
వలవదు సంశయింపఁగ నవశ్యము నీశిశువున్ భరింపు ని
శ్చలమతితోడ నీ వధికసమ్మదలీల శుభంబు లందఁగాఁ
గలవనిచెప్పియాఘునుఁడు క్రమ్మరదాఁజనియెన్రయంబునన్.

తే. అప్పు డాభిక్షువర్యునియాజ్ఞ శిశువు
నెత్తుకొని వేగ నాలేమ యేకచక్ర
పురమునకు వచ్చి తనయింటఁ గరుణ నునిచి
చిత్తమలరంగ వానిఁ బోషింపుచుండె. 289

సీ. తనపుత్రుతో పాటు చనుబా లొసంగుచుఁ
గూరిమితోఁ బెంచెఁ గొన్ని నాళ్లు
బాగుగా నింటింట భైక్షాన్నములు తెచ్చి
కుడువఁబెట్టుచు సాఁకెఁ గొన్ని నాళ్లు
సతతంబు దేవతాసంతర్పణంబులఁ
గొమరొప్పఁ బోషించెఁ గొన్ని నాళ్లు
అవనీసురులయిండ్ల హావ్యకవ్యము లైనఁ
గోర్కులు సమకూర్చెఁ గొన్ని నాళ్లు

తే. ఆత్మసుతుఁ డంచు బరసుతుఁ డంచు మదిని
భేద మింతయు లేక సమ్మోదమునను
ప్రేమ నిరువుర నొకరీతిఁ బెంపుచుండె
నౌర యాయమసాటి యెందైనఁగలరె. 290

క. ఇమ్ముగ భూసురజనముల
సమ్మతిఁ జేలోపనయనసంస్కారంబుల్
సమ్మదమునఁ గావించె శు
భమ్ముగ నమ్మానవులకుఁ బ్రాభవ మెసఁగన్. 291

ఉ. జోలెలు చంకలం దిడి కిశోరకభావము లుప్పతిల్లఁగా
ఫాలమునందు భూతికలపంబులుపూయుచు బ్రహ్మచారులై
బాలకు లిర్వు రెప్పు డిరుపార్శ్వములఁ జనుదేర నేగి గ్రా
మాలయసీమలందిరిగియాయమభైక్షముఁదెచ్చు నిత్యమున్.

క. ఈరీతి సబాలకయై
యూరూరును దిరుగుచుండి యొకనాఁడు విధి
ప్రేరణమున నొక్కశివా
గారమునకుఁ జనియె సుమయుఁ గౌతుక మొదవన్. 293

ఆ. అచట వృద్ధ లగుమహర్షి సంఘంబులు
పౌరజనులు జాఘపదులుఁ గూడి
శివమహోత్సవంబు సేయుచు నుండ న
య్యుత్సవంబుఁ జూచుచుండె నంత. 294

శా.మాండవ్యాదిమహాముసీశ్వరసభామధ్యస్థుఁడై చండమా
ర్తాండప్రోజ్జ్వలతేజుఁ డంచితశివధ్యానైకపారీణుఁడుఁ
ఖండీభూతసమస్తకల్మషుఁడు లోకఖ్యాతచారిత్రుఁ డౌ
శాండిల్యుండనుమానియిట్లనియెనాశ్చర్యంబు సంధిల్లఁగన్.

చ. స్థిరతరమైనదైవగతి చిత్రముగుఁ నిజకర్మపాక మె
వ్వరికి దురత్యయంబు జనపాలకనందనుఁ డివ్విధంబునఁ
బరసతి నాత్మమాత యని భావనచేయుచు మానహీనతం
దిరిగెడు భైక్షవృత్తి నిరతిం బ్రతిగేహముఁదప్పకుండఁగన్.

క. అని పలుకుచున్న మౌనిం
గనుఁగొని యావిప్రవనిత కౌతుకమతియై
వినయమ్మున నమ్మునిపద
వనజంబుల కెరఁగి కలరవంబున ననియెన్. 297

ఆ. ఓమహానుభావ యీమాణవకుఁ డెవ్వఁ
డెవరు తల్లిదండ్రి యెద్దికులము
పుత్రుపగిది నితనిఁ బోషించి పెంచితిఁ
దెలియఁబలుకు వీనికలతెఱంగు. 298

క. భిక్షార్థ మరుగుచో నొక
వృక్షసమీపమునఁ బోరు వెట్టుచు నుండఁ
వీక్షించి సంశయింపక
భిక్షు నియోగమునఁ దెచ్చి పెనిచితిఁ గరుణన్. 299

వ. మునీంద్రా యీబాలకుజన్మంబు సవిస్తరంబుగాఁ దెలియ
నను గ్రహింపవలయు ననిప్రార్థించిన నావిప్రభామినిం
గటాక్షదృష్టిం జూచి యమ్మహాత్ముండు. 300

క. తజ్జనకునిరణమృతియుఁ
దజ్జన్మప్రకరణంబు నక్రమువలనం
దజ్జనని మరణ మొందుట
తజ్జాతియుఁ దెలియఁజెప్పె దథ్యముగాఁగన్. 301

సీ. అని యానతిచ్చిన యమ్మహామునిఁ గాంచి
వెండియు ద్విజకాంత విన్నవించె
నేమికారణమున నీయర్భకునితండ్రి
సమరరంగమున బంచత్వ మొందె
నేదుష్కృతంబున నీసొబగునితల్లి
కర్కశగ్రాహసంగ్రస్తయయ్యె
నేకర్మమునఁజేసి యారాజసుతునకుఁ
జేకూఁతె భిక్షాన్నజీవనంబు

తే. ఇది మహాద్భుత మనుచు నామదికిఁ దోఁచె
తాపసోత్తమ కరుణామృతాంబురాశి
వరయ సర్వజ్ఞమూర్తి వట్లగుటఁ జేసి
యన్నియనుఁ దెలియఁగాఁబల్కు మిద్ధచరిత. 302

వ. అని యడిగిన యాతాపసవర్యుం డాభూసురాంగన
కి ట్లనియె. 303

చ. వినుమిలపాండ్యరాజనఁగ వీనిగురుండు భవాంతరంబునఁ
దనరి ప్రదోషపూజనముదప్పకచేయుచునుండె నంతయుఁ
ఘనమతి నొక్కనాఁడు శితికంఠసమర్చన సేయునట్టివే

ళనుదుములంబుగాఁ గలకలార్భటులుప్పతిల్లెఁబురంబునన్.

శా. ఆకోలాహల మాలకించి శివపూజాసక్తి వర్జించి భీ
మాకారంబున రాజు వచ్చి విశిఖామధ్యంబున న్నిల్వఁగా
నాకాలంబున దత్ప్రధానుఁడు గృహీతారాతియై వచ్చితా
సాకల్యంబుగ దెల్పె దద్రచితచంచద్దుష్క్రియారంభముల్.

శా. చండక్రోధముమీఱఁబొండ్యవిభుఁడాశత్రుక్షమావల్లభున్
ఖండీభూతశిరస్కుఁజేసి దురహంకారంబు దీపింప ను
ద్దండప్రాభవ మొప్ప వచ్చి నిజసౌధంబందు మృష్టాన్నతృ
ప్తుండై కోమలపుష్పతల్పమునసుప్తుండయ్యెమూఢాత్మతన్.

తే. పంచవక్త్రునిపూజ వర్జించినట్టి
దోషమునఁజేసి సామ్రాజ్యదూరుఁ డయ్యె
బద్ధుఁ డగువైరి జంపెనపాపమున ని
కృత్తమస్తకుఁ డయ్యె నానృపవరుండు. 307

ఉ. ఆనరపాలనందనుఁ డహంకృతి మున్నుఁ బ్రదోషకాలమం
దానగజాకళత్రుని సమర్చన మాని భుజించి యంతటఁ
దా నటు నిద్రఁ జెందినకతంబున నీజననంబునందు భి
క్షానియతాత్మకుం డగుచు శైశవభావమునన్మైలంగెడున్.

క. ఆరాజుపత్ని సవతికి
ఘోరవిషాన్న మిడి చంపెఁ గుత్సితమతిఁ ద
త్కారణమున నిప్పుడు కుం
భీరముఖగ్రస్తమయ్యె భీతాత్మకయై. 309

క. పరమేశ్వరుఁ బూజింపని
నరులకుఁ బేదఱికమొదవు నగజారమణున్
ధరఁ బూజించినజనులకు

జిరతరసంపదలు చెందు సిద్ధం బరయన్. 310

వ. అని యావిదర్భరాజకుమారు పూర్వవృత్తాంతంబు సవిస్త
రంబుగాఁ దెలియఁజెప్పి యాభూసురాంగనతో వెండియు
శాండిల్యమహాముసీంద్రుం డి ట్లనియె. 311

ఉ. సారము వేదసమ్మతము సత్యము భద్రకరంబు నాపదు
ద్ధారక మైనవాక్యము హితంబుగ నే వచియింతు ఘోరసం
సారపయోధిమగ్న లగుజంతుకణంబుల కీశ్వరాంఘ్రిపూ
జారతిదప్ప వేఱొకటి సాధన మేమియు లేదు చూడఁగన్.

చ. ఎవరు మహాప్రదోషమున నీశ్వరపూజ యొనర్పకుందురో
యెవరు విశిష్టభ క్తి గిరిజేశనమస్కృతు లాచరింపరో
యెవరు నిరంతరంబుఁ బరమేశ్వరుసత్కథ లాలకింపరో
భువి నతిమూఢభావమునఁ బుట్టుదు రామనుజు ల్దరిద్రులై.

ఉ. ఏనరు లైనగాని నిటలేక్షణుఁగూర్చి యనన్యచిత్తు లై
పూని ప్రదోషకాలమున పూజ లొనర్చినవార లెప్పుడుఁ
భూనుతభోగభాగ్యజయపుత్రకళత్రసుహృత్స మేతులై
దీనతలేక యుందురు సుధీజనమానితులై ముదంబునన్. 314

సీ. కైలాసగిరిమీఁదఁ గాలకంఠుఁడు దివ్య
హాటకరత్నసింహాసనమున
నద్రిజ నుంచి మహాప్రదోషంబున
సకలదేవర్షులు సన్నుతింప
వాణీమహాదేవి వీణ మీటుచునుండ
గమలసంభవుఁడు తాళములు వైవ
దానవాంతకుఁడు మృదంగవాద్యము సల్ప
శ్రీలక్ష్మి గానంబు సేయుచుండ

తే. వాసవుఁడు వైణవోన్నతస్వరముఁ గూర్ప
గరుడగంధర్వయక్షకిన్నరపతంగ
సిద్ధవిద్యాధరాధిపు ల్చేరి కొలువ
హర్ష మిగురొ త్త దాండవం బాడుచుండు. 315

ఆ. ఆప్రదోషమునను హరుఁ డొక్కరుఁడు దక్కఁ
బూజ్యు లెవరు లేరు భూతలమున
ఆమహానుభావుఁ డర్చితుం డైనఁ బ్ర
సన్నుఁ లగుచు రెపుడు సకలసురులు. 316

మ. వనితా నీతనయుండు పూర్వమున విప్రశ్రేష్ఠుఁడై యాత్మజీ
వనకౌర్థము దుష్ప్రతిగ్రహత యావజ్జీవపర్యంతముఁ
దనరం గాలముఁ బుచ్చి దాన రహితత్వం బొందుటంజేసిభై
రవినితాంతసితి నుండె నీభవమునఁ సంపత్కళాహీనుఁ డై.

క. కావున నీతనయుని నీ
భూవరసుతు నీప్రదోషపూజాపరులం
గావింపుము సంచితదో
షావళి నశియించు భాగ్య మబ్బెడు నెలమిన్. 318

చ. అనవిని యాధరామరవరాంగన యమ్మునిసార్వభౌమునిం
గనుఁగొని తత్పదంబులకుఁ గ్రమ్మర వందన మాచరించి యి
ట్లనియె ముదంబు మీఱఁగ మహాత్మ సదాశివపూజనక్రమం
బును వివరింపఁగావలయుఁ బూర్ణకృపారసభావ మేర్పడన్.

వ. అని యడిగిన నాభూసురభామినికి శాండిల్యమహాము
నీంద్రుం డి ట్లనియె. 320

శివపూజావిధానము

తే. ఉభయపక్షంబులందుఁ ద్రయోదశులను

దినమునందు నిరాహారదీక్షుఁ డగుచు
నస్తమయపూర్వఘటికాత్రయంబునందు
స్నానసంధ్యాదికృత్యములల్లలుపవలయు. 321

సీ. తదనంతరంబున దరుణేందుశేఖరుఁ
జిరతరభక్తిఁ బూజింపవలయు
నిగ్గలసలమున నిబిడగోమయమిశ్ర
జలముల నచ్చోట నలుకవలయుఁ
బంచవర్ణములుగాఁ బద్మకాదివిచిత్ర
రంగవల్లుల నొనర్పంగవలయు
ఆమ్రోదనవపల్లవామేయఫలపుష్ప
వృతమంటపమ్ము నిర్మింపవలయు
తే. నచట నవరత్నఖచితభద్రాసనమున
నంచితంబుగ శివమూర్తి నుంచవలయు
గంధపుష్పాదిపూజోపకరణవస్తు
సంగ్రహము చేసి మునినృత్తి సలుపవలయు. 322

తే. ఆగమోక్తప్రకారమంత్రాభియుక్తి
నమరపీఠంబు నావాహనము నొనర్చి
నాత్మసంశుద్ధి భూతశుద్ధ్యాదివిధుల
నొప్పఁ గూర్చుండవలయు ధీరోత్తముండు. 323

క. ధీమంతుఁ డైనశ్రేయ
స్కాముఁడు ముమ్మారు నుదువఁగాఁ దగుఁ బ్రాణా
యామంబులు నిశ్చలుఁ డై
కామాద్యంతర్విపక్షఖండనమతి యైు. 324

మ. కలుషాభీలదురంతరోగభవదుఃఖంబు న్నివారించి యు
జ్జ్వలకల్యాణపరంపరాన్వితునిగా సౌభాగ్యవర్ధిష్ణుగా
గలితశ్రీనిధిగా నొనర్పు మని సంకల్పంబుఁ గావించి యిం
పలరారఁ శివపూజ చేయఁదగు నిష్టార్థంబు లీడేఱఁగన్. 325

వ. ఇట్లు సంకల్పంబు గావించినబిందుకంబు లయిన బీజవర్ణంబు లతో నంతర్మాతృకాధ్యానము ద్రాథారణంబు లొనర్చి నిజ హృదయకమలకర్ణికామధ్యంబున దక్షిణోత్తరప్రదేశంబుల గణపతిగురుసమేతంబుగా సాంబసదాశివునిం బ్రతిష్ఠించి యమ్మహాదేవుండు చంద్రకోటిప్రతీకాశుండును జంద్రార్క వహ్నిలోచనుండును జంద్రశేఖరుండును బిశంగజటా జూటుండును నీలకంధరుండును నాగేంద్రకుండలుండును నాగకేయూరహారకంకణముద్రికావలయ విరాజితుండును వ్యాఘ్రచర్మాంబరుండును బ్రహ్మేంద్రాది సమర్చిత పాద పద్ముండును రత్నసింహాసనాసీనుండును మృత్యుంజయుం డును వృషభధ్వజుండును నీలలోహితుండును అష్ట మూర్తియు శూలపినాకహస్తుండును జగదీశ్వరుండును భగవంతుండునుగా మనంబునం దలంపుచు దద్వామ భాగంబున జపాపుష్పసంకాశవర్ణయు నుదయార్కప్రభాభాస మానయు విద్యుత్సమానాంబరయు బాలేందుశేఖరయు సుస్నిగ్ధనీలకుంచితకుంతలయు రోలంబనీలాలకయు మాణిక్య ఖచితకుండలభ్రాజిత ముఖాంభోజయు సింధూరతిల కాంచితఫాలభాగయు హరిద్రాగంధవిలేపితకపోలదర్ప ణయు మందహాసవిరాజితశోణాధరబింబయుఁ ద్రిరేఖా యుతకంబుకంఠియుఁ బద్మకోశనికాశకుచయుగ్మయుఁ జతు

ర్భజయుఁ బాశాంకుశధనుర్బాణధారిణియు సువర్ణమణి మయమేఖలాపరిశోభితనితంబబింబయు రంభాస్తంభప్రతి మాసమృదూరుయుగ్మయుఁ గందర్పతూణీరసమానజంఘి కయు దేవగంధర్వకామినీసమర్చితపాదకమలయు నిందీవ రేక్షణయు మందారపుష్పదామవిరాజద్వేణియు మహా త్రిపురసుందరియు జగదంబయు నైనగిరికన్యక నాహ్లా దలంచి తదనంతరంబున బాహ్యపూజాపరుండయి సవ్యాప సవ్యంబుల గురుగణేశులఁబూజించి యీశాన్యాదిపత్రిష్టగాఖ్య గంబుల మైత్రపాలక వాస్తోష్పతి సరస్వతీ పార్వతి ధర్మజ్ఞాన వైరాగ్యైశ్వర్యంబుల నమోంతంబులుగాఁ బూజనంబులు గావించి ఇంద్రాదిదశదిక్పాలకులను సప్తమాతృకలను నవి మాదిదశదిక్పాలసిద్ధులను ధర్మాధర్మంబులను దత్తద్దేవతాకంబు లయినమంత్రంబుల సమర్చితులం గావించి నందీశ్వర చండీశ్వర భృంగీశ్వర కుమారవీరభద్రసమేతుండును దేవోమయుండును నైనసాంబసదాశివస్వామిని న్యాస పూర్వకంబుగా రుద్రసూక్తంబుల షోడశోపచారవిధులం బూజింపఁదలయు. 326

సీ. ధ్యానంబు త్రిజగదాధారచిన్మూర్తికి
నావాహనము శైలజాధిపతికి
నవరత్నసింహాసనము దేవదేవున
కర్ఘ్యంబు త్రిపురసంహారునకును
బాద్యంబు త్రైలోక్యపాలనశీలున
కాచమనంబు ఫాలాక్షునకును

అభిషేకములు నిర్జరాపగాధరునకు
వస్త్రయుగ్మంబు దిగ్వసనునకును
తే. యజ్ఞసూత్రంబు బహువిధయజ్ఞపతికి
గంధపుష్పాక్షతములు శ్రీకంఠునకును
పరిమళోపేతధూపంబు పశుపతికిని
దీప మిడఁ దగు బ్రహ్మాండదీపకునకు. 327

చ. సలలితగోఘృతాక్తగుడశాకసమిశ్రితభక్ష్యభోజ్యముల్
ఫలములుకందమూలములుపాయసముల్కలమాన్న సూపశీ
తలజలదుగ్ధమస్తు దధితక్రముఖప్రథితోపహారము
ల్వెలయ నొసంగి కప్పురపునీటిక లీఁదగుఁ జంద్రమౌళికిన్.

వ. తదనంతరంబున. 329

క. కైరవహితకేళికునకు
గౌరీహృదయారవిందకమలాప్తునకున్
శ్రీరంజిల్లఁగ నుత్తర
నీరాజన మొసఁగవలయు నిర్మలభక్తిన్. 330

క. గీష్పతికమలావరవా
స్తోష్పతిముఖదేవవినుతశుభపాదునకున్
బుష్పాయుధసంహారునకుఁ
బుష్పాంజలి యొసఁగవలయు బుధులు నుతింపన్. 331

ఆ. ఉక్షవాహనకుఁ బ్రదక్షిణత్రయనమ
స్కారపంచకంబు సలుపవలయు
సిద్ధసేవ్యుఁ డైన శ్రీసదాశివుమ్రోల
నృత్యగీతవిధులు నెరపవలయు. 332

సీ. జయ చంద్రకోటీర జయ భక్తమందార
జయ గరళాహార సర్పహార
జయ పోషితాజాండ జయ జనార్దనకాండ
జయ మేరుకోదండ సవసఖండ
జయ నిర్జితాపంగ జయ సత్కృపాపాంగ
జయ సుధాధవళాంగ జయకురంగ
జయ దేవతాధ్యక్ష జయ మదాసురశిక్ష
జయ శ్రీవిరూపాక్ష సాధురక్ష
తే. జయ గగనకేశ సంసారభయవినాశ
జయ భుజగనాయకోష్ణీష సత్యభాష
జయ కరాంచితశూల దుర్జనవిశాల
జయ శుభప్రదనామ భాస్కరసుధామ. 333

శా. ఆధివ్యాధిసమావృతుండ భవభీరాధీనుండ దీనుండ
బాధాయుక్తుడనేనకించనుడ దుష్పాపాకులస్వాంతుండ
గ్రోధాద్యావృతుండ జడుండశఠుండ గ్రూరుండగష్టుండ
నో, వేధస్సన్నుత దేవదేవ కరుణన్వీక్షించి రక్షింపవే. 334

క. శరభావతార శంకర
శరభా హేరంభజనక చంద్రవతంసా
శరభార్కచంద్రపాండుర
శరభంగాదికమహర్షిసన్నుతచరితా. 335

తే. శరణు శ్రీపార్వతీనాథ శరణుశరణు
శరణు కైలాసగిరివాస శరణుశరణు
శరణు వృషభేంద్రవాహన శరణుశరణు
శరణు సర్వమహాదేవ శరణుశరణు. 336

క. రక్షింపుము పరమేశ్వర
రక్షింపుము ఫాలనేత్ర రమ్యచరిత్రా
రక్షింపు భక్తవత్సల
రక్షింపు విపన్నజనశరణ్య మహాత్మా. 337

తే. నిఖిలలోకైకనాథ మానీంద్రవంద్య
మించి నేఁ జేయుతప్పు సహించి ప్రోవు
మనుచుఁ బ్రార్థన మొనరించి హర్ష మొసఁగ
శివకథాకర్ణనంబుఁ దాఁ జేయవలయు. 338

క. అనయంబు సాధకుఁడు ని
ర్ధనుఁడైన మహాధ్యుఁడైనఁ దద్దయుఁ బ్రీతిన్
వినయమున శంకరుని ప్రా
ర్థనచేయఁగవలయు భక్తితత్పరతమునన్. 339

మ. జపహోమంబులొనర్చిసాధకుఁడు సచ్ఛాల్యన్నదానక్రియా
ద్యుపచారంబులభూసురేంద్రులకు సంతోషంబుగావించిమా
న్యపరీతుండగుచుం దదీయవిభుసాన్నప్రాశనుండై యుమా
ధిపు సేవించినఁ జెందు సంపదలు భక్తిజ్ఞానవైరాగ్యముల్.

చ. ప్రమథగణేశు శంకరుని బన్నగహారు మహాప్రదోషకా
లమున నితాంతభక్తి విమలాత్ములు పూజలొనర్చి భోగభా
గ్యముల సుఖంబుఁ గాంతురు జగద్వితంబుగ నట్టివారిదే
హములను లేము లంటవు సహస్రభవంబులకైన మానినీ.

మ. ధరణీభాగమునందు మర్త్యులు శివద్రవ్యాపహారక్రియా
చరితంబొక్కటిచక్కదక్కినమహాదుష్పాపముల్ ద్రోచిబం
ధురభాగ్యోన్నతిఁ జెంది మిత్రజనబంధుశ్రేణులుందాము సు
స్థిరులైయుండ్రు ప్రదోషకాలమునభక్తిన్ శంభుపూజించినన్.

శా. ఆనుష్యంబు సుపుత్రపౌత్రసముదాయప్రాణం బంచిత
శ్రేయోరాశన ముత్తమవ్రతము దారిద్ర్యక్షీయం బుజ్జ్వల
శ్రీయోగంబు నభీష్టభోగవిభవప్రేమంకరం బైన యీ
సాయంకాలశివార్చనామహిమ యెంచ శక్యమే యేరికిన్.

వ. అట్లుగావున నీవింక నీబాలకులచేత మహాప్రదోషవ్రతంబు
నేయింపుము అట్లు గావించిన వీరలకు దారిద్ర్యంబులు
దొలంగి మహావైశ్వర్యములు సిద్ధించునని యానతిచ్చిన
యమ్మహామునివచనమ్ము లాకర్ణించి యావిప్రభామిని బాల
కులుం దానును సమ్మహోత్సునిపాదములకు సాష్టాంగదండ
ప్రణామంబు లాచరించి ముకుళితహస్తయై యిట్లనియె. 344

క. మునినాథ నీప్రసాదం
బునఁజేసి కృతార్థనైతి బుధసన్నుత మ
జ్జ్ఞానమునులుగా నీ యిరువుర
నవయము నొకరీతిఁ బెంచి యరసితి వీరిన్. 345

తే. వసుధ మత్పుత్రకుఁడు శుచివ్రతుఁ డనంగఁ
బేరుగాఁ బిసరట్టివాఁడు నీథారుణీశ
సంపసుఁడు ధర్మగుప్తుఁ డనంగ వెలసె
నింక సీమువ్వురము భవత్కింకరులము. 346

వ. మునీంద్రా! యీమహాఘోరదారిద్ర్యపారావారంబున
మునింగియున్న మమ్మున్ధరింప నీవ యస్తండవు అనన్యశరణ్య
లమై యున్నమమ్ము గడతేర్పు మని దైన్యరసంబుఁ దోఁపం
బలికిన యాభూసురభామినిం గటాక్షించి యమృతోప
మానంబు లగువాక్యముల నూరడించి యాబాలకులకు

మహేశ్వరారాధనపరం బయిన మంత్రవిద్య నుపదేశించిన వారును ప్రహృష్టాంతరంగులై యమ్మహర్షిసత్తమునకుం బ్రణమిల్లి తదనుజ్ఞాతులై యమ్ముని నిజమందిరమునకుం గ్రమ్మఱ జనుదెంచిరి శాండిల్యమహాముసీంద్రుండును నిజ తపోవనమునకుం జనియె నంత. 347

క. మునివరునుపదేశక్రమ
మున నయ్యిరువురుం బ్రదోషపూజాపరు లై
యనుదినమును వర్తింపఁగఁ
జనియె న్మాసములు నాల్గు సమ్మదలీలన్. 348

సీ. అంతట నొక్కనాఁ డాబాలు రిరువురు
మాధ్యాహ్ని కస్నాన మాచరింప
బోయి నదీతటంబున విహారము సల్పు
చుండ నం దొకచోట నుత్కటముగ
నిర్ఘాతపాతవినిర్గతం బగుధన
నిక్షేపమొక్కటి నేత్రములకు
నగుపడఁ జూచి యత్యాశ్చర్యమును బొంది
మనము రంజిల దానిఁ గొనుచు వచ్చి

తే. అంబ! వీక్షింపవమ్మ శ్రీసాంబశివుని
మానితానుగ్రహం బీనిధానకుంభ
రూపమునఁ గానఁబడియె నిర్దుష్టముగను
సత్వరంబుగ మనయదృష్టము ఫలించె. 349

క. అని చెప్పిన బాలకులం
గనుఁగొని యాయమయు హర్షకలితాత్మకయై
తనయుల కిట్లనె మీ రీ

ధనము విభాగించికొనుఁడు ధర్మస్థితిగన్. 350

వ. అని పలికిన రాజకుమారుం డిట్లనియె. 351

తే. తల్లి! నీతనయుండె యీధనముఁ గొనుట
కర్హుఁ డగుఁగాని యేను గా నట్లులగుట
నీశ్వరుం డింక నేమైన నిచ్చెనేని
దాని నే భక్తిఁ గొందుఁ దథ్యంబుగాఁగ. 352

క. అని పలికి ధర్మగుప్తుఁడు
మునుపటిచందమున నభవ్రఁ బూజించుచుఁ బా
వనమతి నుండఁగఁ గాలము
చనియెఁ సంవత్సరంబు సంపూర్ణముగన్. 353

తే. ఇట్లు వైదర్భనందనుం డింపుమీఱ
ద్వాదశాబ్దవయస్కుఁడై మోహ మలర
విమలభక్తి గురూపదేశమునఁ జేసి
సంతతంబును శివపూజ సలుపుచుండె. 354

ఉ. అంత నతిప్రకాశితదిగంతము వర్ధితశాతకామరా
ట్కుంతము తోషితాఖిలశకుంతముఁ గైటభజిత్కుమారసా
మంతము భృంగమార్గణశమంతము సర్వవసుంధరాస్థలా
క్రాంతము పాంథజీవనదురంతముదోఁచెవసంతమయ్యెడన్.

వసంతఋతువర్ణనము

క. కలకంఠశుకపికావళి
కలకలరవముల నెసంగెఁ గాననభూముల్
జలజేందీవరహల్లక
కలితములై యొప్పుచుండెఁ గాసారంబుల్. 356

వ. ఇ ట్లిళాజనచిత్తానందకరంబును సమస్తమంగళాయతనంబును సకలోపనిషద్వాటికాజీవనౌషధమును రతిరాజవిజయకారణంబు నైన యవ్వసంతసమయమున నా బ్రహ్మాక్షత్రియనందనుం లీలావిహారంబుల నర్థింపుచున్నంత సకలదూరంబునఁ గ్రీడించుచున్న గంధర్వకన్యలం జూచి తద్వీలాసాతిశయములకుఁ దనమనంబున విస్మయము దీపింప శశిచిత్రతుం జూచి ధర్మగుప్తుం డి ట్లనియె. 357

శా. ఆన్నా కర్ణోనుమివ్వనాంతరమునం దత్యంతసౌందర్యసం
పన్నాకారము లొప్ప దివ్యవనితల్ భాసిల్లుచున్నారు వ
త్తాన్నిధ్యంబున కేగి చూతము విలాసార్థంబుగా నీవు ర
మ్మన్నన్ భూసురనందనుండనియెసాంతాశ్వీలాపపూర్వంబుగన్.

చ. బుధులము బ్రహ్మచారులముపూర్ణవయస్కులమైనితాంతవా
ఙ్మాధురిమముం జలత్కపటమానసికంబులు గల్గుస్త్రీలస
న్నిధిఁ జరియింపఁ బోవఁ దగునే మనకిప్పుడు గ్రమ్మరంగన
త్యధికరయంబునన్ని జగృహంబునకేఁగుటయుక్తమార్యన్.

క. నావిని రాజతనూభవుఁ
డావిప్రకుమారుతోడ నటులైనఁ దగన్
నీవిచట నుండు మిప్పుడు
వే వచ్చెద ననుచుఁ బలికి వేడుకఁ జనియెన్. 360

శా. ఆరాజన్యకుమారుఁ డొక్కరుఁడ యుద్యానప్రదేశంబునం
దారామామణులం గనుంగొనఁగ నత్యానందభావంబునన్
జేరన్వచ్చినచో నొకానొకవరస్త్రీరత్న మా రాసుతున్
శ్రీరంజిల్లఁగఁజూచి యద్భుతముగాఁ జింతించెఁజిత్తంబునన్.

శా. మాటుండో నలకూబరుండొ విధుడో మానుష్య దేహంబునం
జేరక వచ్చె నిజేచ్ఛతో నిపు డహో చిత్రంబు చర్చింప నీ
తారుణ్యస్థితి యీ ప్రసస్తి తము నీ దైర్యంబు శౌర్యంబు మున్నే రాజన్యకుమార రత్న ముల యం దీక్షింపలే దెన్నడున్.

చ. కమలపలాయతేక్షణుఁడు కంబుగభుండతిదీర్ఘ బాహుఁడున్
సమపగ జేంద్రయానుఁడు విశాలసువక్షుఁడు సుందరాననుం
డమలసువర్ణవర్ణుఁడగునట్టిగుణోన్నతునంబుజాసనుం, డమర
స్రష్టించెనో కయహాహ యనుచుం బలయూహచుమాటికిన్.

ఉ. ఈసరనాథచంద్రుఁడుపమేం ద్రకుమారనిభుండుగావునన్
వీని పరింప నామదికి వేడ్క జనించె నటంచు నుండ నా
లోన సతండు వచ్చి యిమలోత్పలనేత్రి మరాళగామినిం
భూసుతఁ దైనచిత్రరథపుత్రికనై తగుదానిఁ గన్గొనెన్.

మ. కనియిక్కోమలి వేసతాయుతయోగంధర్వరాట్కన్యయో
దసుజేట్పుత్రియొ నాగకామినియొసిద్ధాప్సరోమోలోకమో
హినియై తోఁచె నటంచు రాసుతుఁడుదానీక్షించెనీలాలకన్
కనకాంగిం గరిరాజగామిని శరత్కంజాతపత్రేక్షణన్. 365

ఆ. ఆదియు సృష్టకుమారుహావభావవిలాస
విభ్రమములఁ జూచి వేడ్కతోడ
నచటఁ జెలుల సునిచి యారాజసుతుఁకకు
నెదురువచ్చి ప్రీతి నిట్టు లనియె. 366

క. ఓరాజతనయ భవదా
గారంబున కేగు మిపుడు గారాల్పథముగా
నీరేయి గడపి క్రమ్మఱి
వేమ్ము ప్రభాతమునను వెలయు శుభంబుల్. 367

వ. అని పల్కి యాగంధర్వరాజకన్యక సఖీజనసమీపంబునకు మరలం జనియె నంత నారాజకుమారుండును భూసుర నందనుం డున్నయెడకు వచ్చి గృహంబునకుంజని తమతల్లికి మనఃప్రియంబు గావింపుచు నారేయి గడపి మరునాఁడు ప్రభాతకాలంబున ద్విజపుత్రకసహితంబుగా వనంబుఁ బ్రవేశించి పూర్వనిర్దిష్టం బైనప్రదేశంబునకుం జని. 368

క. కనుఁగొనె నాబాలకయుగ
మనుపమతేజోభిరాము డఁగుచిత్రరథుం
దనయాయుతుఁడై యతఁడును
గనె నంతఁ గుమారకుల వికాసితముఖులన్. 369

చిత్రరథుం డను గంధర్వరాజు ధర్మగుప్తనకుఁ దన కూఁతు నిచ్చి వివాహం బొనర్చుట.

ఆ. కాంచి మోదమలర గంధర్వనాథుండు
సాదరముగ వారి సన్మానించి
లలితవృక్షమూలతలమునఁ గూర్చుండి
నృపకుమారుతోడ నిట్లు లనియె. 370

సీ. భూపాలసుత వినుఁ పూర్వదినంబున
జనియుంటి కైలాసశైలమునకు
నాస్థలంబున గంటి నార్యాసమేతుఁడై
వెలయుమహాదేవు విశ్వనాథు
నంత నద్దేవేశుఁ డఖిలసుపర్వులు
వినఁగ నాతో నిట్లు లనుచుఁ బలికె
ధర్మగుప్తుం డనుధరణీశనందనుఁ
డొకఁడు వర్తించు నీయుర్వియందు

ఆ. నతఁ డకించనుండు హతబాంధవుండును
భ్రష్టరాజ్యుఁ డగుచుఁ బరఁగుచుండు
సరసభావ మలర గురువాక్యమునఁజేసి
చెలఁగి నన్నుఁ బూజ సేయుచుండు. 371

క. హతబంధుం డగునాతని
పితరులు నాలోకమునను ప్రియముగ సౌఖ్య
స్థితినున్న వారు తగఁ ద
త్కృతపూజామహిమఁ జేసి కీర్తి చెలంగెన్. 372

ఉ. నీవు వివేకశాలి వతినిశ్చలచిత్తుఁడ వట్లు గావున
న్నే వచియించెఁ గా వినుము నిర్మలసద్గుణగణ్యుఁ డైనయా
భూవరనందనుండు పరభూపతుల స్వాధియించి రాజ్యసం
భావితవృత్తి నుండ ననపాయసహాయత చేయు మేర్పడన్. 373

క. అని యానతిచ్చిన నుమే
శునియాజ్ఞ మదీయ మైనశుభగృహమునకుం
జనుదేరఁగ నంతట మ
త్తనయా ప్రార్థితుఁడ నై తిఁ దద్దయుఁ బ్రీతిన్. 374

సీ. అటుగాన నీశ్వరునా దేశమంతయుఁ
దెలిసి మదీయపుత్రికను గొనుచుఁ
జనుదెంచినాఁడ నివ్వనమున కేనిప్పు
డతిమైత్రితోడ మత్సుత గ్రహింపు
మటుమీఁద భవదీయకుటిలశాత్రవరాజ
సముచయంబుల నెల్ల సంహరించి
నీదుసామ్రాజ్యంబు నీ కిత్తు శివునాన
ప్రేమ నీకనకాంగిఁ బెండ్లియాడి

తే. వైభవము మీఱఁ బదివేలవత్సరంబు
లధికకల్యాణసౌఖ్యంబు లనుభవించి
యంత నిన్నరయక్షవిద్యాధరాది
సేవ్య మగుశివపదమును జేరఁగలవు. 375

క. అని పలుకుచు గంధర్వుఁడు
తనపుత్త్రిక నొసఁగి రాజతనయునకును ప
ర్వినమధ్యమున వివాహం
బొనరించె యథోక్తవిధి మహోత్సవ మెసఁగన్. 376

వ. ఇవ్విధంబున గంధర్వనాయకుం డారాజనందనునకుఁ బర మోత్సవంబుగా నిజతనూజం బాణిగ్రహణంబు సేయించి పారిబర్హంబుగాఁ గనకరత్నమయంబు లైన యమేయ దివ్యాంబరాభరణంబులును భాసమానంబులగుముక్తాహారం బులును చంద్రసన్నిభం బైనరోరత్నంబును దశసహస్ర భద్రగజంబులును నీలవర్ణంబు లైనతురంగనియుతంబులును అనేకసహస్రసంఖ్యాతంబు లైనకాంచనస్యందనంబులును మఱియు నొక్కదివ్యరథంబును దివ్యకార్ముకంబును దివ్యాస్త్ర మంత్రప్రయోగోపసంహారంబులును అక్షయసాయకంబు లును దూణీరయుగళములును అభేద్యం బయినధర్మ వర్మంబును శత్రుమర్దనం బైనఖడ్గంబును అమోఘం బయిన శక్తియును దుహిశృపరిచర్యార్థంబుగా దాసిజన సహస్రంబు నొసంగిన నారాజకుమారుండు మహాదైశ్వర్య సంపన్నుండై నిజభార్యసమేతంబుగాఁబరమానందంబునుం జెందియుండె నంత నాగంధర్వుండు నాదంపతుల వీడ్కొని విమానారూఢుం డై క్రమ్మఱ నిజలోకంబునకుం జనియె

నంత నారాజనందనుం డయ్యమాపుత్రుం డయిన శుచి
వ్రతున కిట్లనియె. 377

తే. సమరమున వైరివీరుల సంహరించి
యస్మదీయమహీరాజ్య మాక్రమించి
మిమ్ము రావింతు నని పల్క సమ్మతించి
చనియె ద్విజనందనుం డాత్మసదనమునకు. 378

వ. తదనంతరంబ. 379

ధర్మగుప్తమహారాజు తనశత్రు వైనదుర్మర్షణుని వధించి తనరాజ్యంబు మరలఁ గైకొనుట.

మ. కృతకృత్యుండగుధర్మగుప్తవిభుఁడీరీతిఁగృతోద్వాహుఁడై
చతురంగంబులుగొల్వఁగాఁజని ద్విషత్సైన్యంబులం ద్రుంచి
యు,ద్ధతిదుర్మర్షణుఁబోరిలోశ్వశురదత్తంబైనయాశ్వంబుచే
హతునిఁజేసిపురంబుఁజొచ్చెనిజమిత్రామాత్యయుక్తంబుగన్. 380

శా. భేరీవాద్యము లుల్లసిల్లఁ బరమప్రీతాత్ముఁడై వైభవ
శ్రీరంజిల్లఁ బురంబుఁ జొచ్చి విలసత్సింహాసనాసీనుఁ డై
గౌరీనాథకృపాకటాక్షమున దోర్దర్పంబు దీపింపఁగా
దా రాజ్యం బొనరింపుచుండెను సమస్తారాతిసంహారుఁడై. 381

సీ. ఏవిప్రసతి మాతృహీనునిఁ దనుఁ దెచ్చి
మచ్చిక చేసి చన్నిచ్చి పెంచె
జాతకర్మాదిసంస్కారంబు లొనరించి
శ్రీగురుకారుణ్యసిద్ధుఁ జేసె
సతతప్రదోషస్నతశీలు గావించి
పరమేశుపూజనాపరుని జేసె

ఘోరదారిద్ర్యాంధకారంబు లెడఁబాపి
భాసురైశ్వర్యసంపన్నుఁ జేసె

తే. సృష్టిమాభూసురాంగన సఫుడు తనయ
సంయుతంబుగ కప్పించి జననిమాఁక్కిఁ
దనదు శుద్ధాంతమునుంచి దయ దలిర్ప
నిజసధూయు క్తుఁడగుచు మన్నింపుచుండె. 332

క. ఆరాజదంపతుల తన
కూరిమి రంజిల్లఁగాను గోడలుఁ గొడుకుం
గా రహి భావింపుచు నతి
గారాబము చేయుచుండె గాంభీర్యమతిన్. 333

వ. ఇవ్విధంబున. 334

మ. జనకుం జంపినవైరము స్మరలఁగా సాధించి దుర్హర్షణుం
జనితామర్షణుఁ బోరిలోఁదునిమిరాజ్యంబేలేఁదాఁగ్రమ్మర్
జపసంస్తుత్యుఁడు ధర్మగుప్తుఁడు శివాచారంబు దీపింప న
జ్జననాథాగ్రణిసాటిగాఁగలరెభూచక్రంబులోఁ బార్థివుల్.

క. దశవర్షసహస్రంబులు
పశుపతిపూజావినోదపరిణుం డై
భృశతరసాప్రాజ్య శ్రీ
వశుఁ డయి నిష్కంటకముగ వసుమతి నేలెన్. 336

వ. ఇట్లు ధర్మగుప్తుండు జన్మాంతరకృతం బయినప్రదోషశివ
పూజావమానదోషంబున బాల్యకాలమునఁ దాదృశం
బగుదైన్యం బనుభవించి క్రమ్మఱ మహేశ్వరారాధనతత్ప
రుండయి తత్సుకృతమున నిజభార్య యైనగంధర్వకన్యక
తోడం గూడి పితృపైతామహం బయినరాజ్యమున నఖండ

సామ్రాజ్యభోగము లనుభవించి యంత్యమున ననంతతేజో
విరాజమానం బయినశివలోకమ్మున సుఖం బుండె నని చెప్పి
సూతుం డి ట్లనియె. 387

సీ. విసుఁడు తాపసులార విఖ్యాతిగఁ బ్రదోష
కాలంబునందు శంకరునిపూజ
గావింప ధర్మార్థకామమోక్షములకు
సాధకంబై యుండు సత్యముగను
నేకాలమం దయిన నీయుపాఖ్యానంబు
వినియెడి సజ్జనవితతి కెల్ల
భవబంధములు వాయు భవశతములనైన
దారిద్ర్యమనుమాట దలఁచరాదు

తే. అట్లు గావున పుణ్యాత్ము లైనవారు
శివసమారాధనముఁ జేసి చిరతరముగ
భుక్తిముక్తులు గాంతు రప్పురుషవరుల
పాదరజములు జగముఁ బావనముసేయు. 388

పంచవర్గరహితము.—

హరిశర శివ సర్వేశ్వర
సురసేవ్య హలాహలాశ శూలవరశయా
సురవైరివీరసంహర
శరహాసయశోవిలాస శైలావాసా. 389

ఉ. గోపతిముఖ్యదేవమునికోటిసమర్చితపాదపీఠ తా
రాపథవాహినీజలవిరాజితమస్తక భానునందనా
టోపవిభేదకారణపటుస్ఫుటకాంచనశైల కార్ముకాం
చాపరపార్థివేశ్వర విపన్నజనావన లోకపావనా. 390

కవిరాజవిరాజితము.—

భవహర శంకర భర్గ శివంకర భక్తవశంకర పాపహరా
భువనసుజీవన పోషితరావణ భూతివిలేపన సౌఖ్యకరా
సవనవిదారణ సన్నుతచారణ శాత్రవమారణ శూలధరా
సువసితభూధర సోమకళాధర శోభితసింధుర దైత్యవరా.

గద్యము. ఇది శ్రీమద్రామభద్రకరుణాకటాక్షవీక్షణసమాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర ఒడగలనాటి కన్నడవంశపయఃపారావారరాకాసుధాకర ఆశ్వలాయన సూత్ర భారద్వాజగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్యతనయ సూరిజనవిధేయ వేంకటరామనాథధేయప్రణీతం బైన బ్రహ్మోత్తరఖండం బగుమహా పురాణముసంబంధ కల్మాషహారి చరితమును గోకర్ణమహాత్మ్యమును జండాలీకథనమును దీపమాలికాప్రదానఫలమ్మును శివయోగి గ్రొనమాణి భద్రుండు చంద్రసేనమహారాజునకుఁ జింతామణి యొసంగుటయుఁ దత్కారణమున సకలదేశాధిపతులు దద్విభవము సహింపఁజాలక యుజ్జయినీనగరముచుట్టు విడియుటయు శంకరసమస్పనమును శ్రీకంఠోపాఖ్యానమును హనుమ దర్శనమును దేవాధిపతులు చంద్రసేనమహారాజుతో మైత్రి గావించి స్వస్థలం దమతమ నగరములకుఁ జనుటయు ధర్మగుప్తజననమును శాండిల్యమహాముని యను గ్రహము వడసి ప్రదోషపూజనము సేయుటయును దత్ప్రభావమున గంధర్వపతి గ్రొనచిత్రరథపుత్రిం బాణిగ్రహణము గావించి చతురంగబలసమేతుం డయి దుర్గ్రహుం జయించి పిత్ర్యం బయినరాజ్యంబు వడయుటయు ననుకథలుఁగల ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము

క. శ్రీదేవదేవ సాంబ మ
హాదేవ గిరీశ భాస్వదంబొపురథా
శ్రీదేవార్చిత శంకర
వేదాంతమయాంగ పార్థివేశ్వరలింగా. 1

వ. దేవా యవధరింపు మఖిలపురాణకథాకథనపటుం డయిన
సూతుం డమ్మునుల నవలోకించి యి ట్లనియె. 2

శా. నిత్యానందము నిర్వికల్పము సదా నిర్వాణసౌఖ్యప్రదం
బత్యంతాద్భుతసంబు నిర్మలమనాద్యంతంబు నిర్దుష్టముక్
సత్యజ్ఞానమయంబు సారమును సంసారాబ్ధిపోతంబునుక్
శ్రుత్యుక్తంబగుశైవతత్త్వమెవఁడెంచున్వాఁడె ధీరుండిలన్. 3

ఉ. ఓమునిచంద్రులార వినుఁ డొప్పుగ మానవులెవ్వరేని ని
ష్కామమనశ్చిత్తులైనను నకామములైన నఖండభక్తిచే
గామవిరూపు శూలిఁ గరకంధరు నాశ్రితపారిజాతమా
హైమవతీమనఃప్రియు మహార్నిశముక్ భజియింపఁగాఁదగున్.

క. భవచక్రోద్భవు లగుమా
నవులకు శరణంబు శంభునామమె తలఁపన్
భువిలో లేదు తదన్యము
శివభజనము సర్వసౌఖ్యసిద్ధి యొసంగున్. 5

క. ధనకనకవస్తువాహన
వనితాసుతభోగమోక్షవాంఛాపరు లై

మనసిజహరు సేవించిన
జనులకుఁ దత్కామితార్థసంసిద్ధి యగున్. 6

మ. అలరక్ సాంబశివుండు కాలమససంహారుండు సర్వాత్మకుం
డలసుప్రాభవుఁ డట్లు గావునఁ దదీయారాధనాంకవ్రతం
బులు నర్తాంత మకాలమృత్యుభయము ల్వోఁ ద్రోయుటా
శ్చర్యమే, తొలఁగుం దారుణకాలమృత్యువు దదత్యుగ్ర
ప్రభావంబునన్. 7

సోమవారవ్రత ప్రభావము

క. వ్రతములలోన మహేశ్వర
వ్రతములు ముఖ్యములు సోమవారవ్రత మా
వ్రతములయందు విశేష
వ్రతమన శోభిల్లుచుండు వసుమతిలోనన్. 8

చ. విమలమనస్కుఁడై నరుఁడు విశ్రుతభక్తి సెలంగ సోమవా
రములఁ బ్రదోషకాలముల రాజితమంటపమధ్యపీఠికన్
హిమగిరిపుత్రికారమణు నిందుకళాధరు పోడశోపచా
రములను బూజచేసిన దురంతవిపద్భయమొందఁడెన్నఁడున్. 9

చ. అనిశము సోమవారదినమం దుపవాసము సల్పి శంభుపూ
జనమొనరింపఁగావలె ద్విజన్యనృపాలకవైశ్యశూద్రులం
దును నెవరైన నాశ్రమచతుష్టయవర్తులు నెవ్వరైన స్త్రీ
జనములు నెవ్వరేనియును సేశుభఁజించుట యుక్తమాకయన్.

క. ఈతి నీయర్థంబున కొక
యితిహాసము గలదు దాని నెఱఁగింతు వినుం
డతిమోదంబున నేత
ద్వ్రితమహిమలు దోఁచినంత వర్ణింతుఁ దగన్. 11

వ. అని చెప్పి వెండియు ని ట్లనియె. 12

చిత్రవర్మమహారాజుచరిత్రము

మ. అమలాచారధరామరేంద్రకలితాధ్యానస్థదేశంబునన్
సమదేభాశ్వశతాంగవీరభటభాస్వద్రాజసంసేవ్యమై
కమలోదీపరహంసకోకవిలసత్కాసారకేళీవనీ
కమనీయం బగురాజధాని వెలయుం గాళింతీరంబునన్. 13

ఉ. ఆపురమేలు సంతతనయప్రతిపాలితధర్ముఁ డుల్లస
ద్రూపజితేభుధర్ముఁడు విరోధిన రేశ్వర కాలధర్ముఁ డ
ట్లాపగచిత్రధర్ముఁడు విశాలసుశస్కుఁడు చిత్రవర్ముఁ డన్
భూపతిశేఖరుండు పరిపూర్ణకృతాధ్వరపూర్వకర్ముఁడై. 14

సీ. కారుణ్యసుప్రభాకలితవిద్యావాప్తి
గమలాక్షు కమలాప్త కమలభవుల
నరభోగసౌందర్యవాగ్వైశేషంబుల
జిష్ణు జిష్ణుకుమార జిష్ణుగురుల
భూతిప్రతాపసంపూర్ణవైభవముల
భర్గ భర్గాత్మజ భర్గసఖుల
ఘనబుద్ధి సత్కళాగాంభీర్యగుణములఁ
జంద్రనందనచంద్రచంద్రగురుల

తే. సహసించు సటంచు దిగంతరముల
సకలజనములు వినుతింప సమ్మదమున
రాష్ట్ర మేలుచు నుండె సురక్షితముగఁ
జిత్ర(లు)నర్మ్ముండు పార్థివశ్రేష్ఠు డగుచు. 15

క. శరణాగతరక్షణమును
హరిహరభక్తియును భూసురారాధనము

న్నిరతం బరినిగ్రహమును
సరసానుగ్రహముఁ గలిగి జనపతి వెలయున్. 16

తే. ధర్మరతుఁ డైనయాచిత్రవర్మనృపతి
కాత్మ ముదమందఁ గలిగెఁ బుత్రాష్టకంబు
నంతఁ జిరకాలమునకుఁ గల్యాణధన్య
సకలజనమాన్యయొక్కకన్యక జనించె. 17

ఆ. చిత్రవర్మ తనదుపుత్రిక నీక్షించి
యార్యఁ గనిన యాహిమాద్రికరణి
సంతసిల్లి యపుడు సంపూర్ణకాముండ
నైతి నే నటంచు నాత్మఁ దలఁచె. 18

వ. అంత. 19

మ. అలఘుప్రాభవుఁ డానృపాలకుఁడు కన్యారత్నముంగాంచి యు
జ్జ్వలతేజోవిభవంబుమీఱ నమితోత్సాహైకచిత్తంబు రం
జిలఁగా జాతకలక్షణజ్ఞుల మహాసిద్ధాంతులన్ వేఁడవే
త్తల రావించి బహూకరించి యడిగెన్ దల్లగ్న భావంబులన్.

శా. ఓవిప్రోత్తములార మీరలు మదీయోత్కృష్టవిచారింపుఁడీ
మావంశంబున రాజకన్యకలు సామ్రాజ్యాభియోగార్హలై
శ్రీ వర్ధిల్లఁగ సుమ రేఖలుఘ వారింబోలి యశ్శాంతముల్
దేవబ్రాహ్మణపూజనాధిరత యై దీపించునో చెప్పరే. 21

క. నావిని యాసైద్ధాంతికు
లావసుధేశ్వరుని జూచి హర్షముతో సం
భావించి పలికి రప్పుడు
ప్రావీణ్యముతోడ శాస్త్రపణితులు మెఱయన్. 22

క. ఈమానిని యాగర్భ
శ్రీమతి నై సత్కళావిశేషాత్మక నై
సీమంతవతీమణి నై
సీమంతిని యనఁగ ధరఁ బ్రసిద్ధి వహించున్. 23

సీ. శరధికన్యకరీతి సౌభాగ్యవతి యగు
భారతిగతిఁ గళాప్రౌఢి మెఱయు
మఱునారిసతిమాడ్కి మాంగల్యవతి యగుఁ
బొలోమికరణి సంపదలు చెందుఁ
దమయంతీలీల సౌందర్యంబు వహియించు
రోహిణినలె మించు రుచిరకాంతి
నయ్యరుంధతిపోల్కి నాచారవతి యగు
సావిత్రికైవడి సాధ్వి యగును

తే. విభునితోఁ గూడి తాఁ బదివేలయేండ్లు
నఖిలసామ్రాజ్యభోగంబు లనుభవించి
యష్టపుత్రుల నొక్కకన్యకను గాంచు
పుణ్యచారిత్ర సీపుత్రి భూవరేంద్ర. 24

వ. అని యివ్విధంబున నిజపుత్రికాజాతకఫలంబులు చెప్పిన సైద్ధాంతకజనంబుల సుధారసోపమానంబు లైనభాషణంబు లాకర్ణించి పరమానందకందళితాంతరంగుండై యాభూపాలుండు వారల సనేకమణిమయభూషణాంబరంబులం బూజించియున్న సమయంబున. 25

తే. అంత నొకధూర్తభాసురుం డమ్మృతముగ
దైవగతిని జతుర్దశాబ్దంబునందు
పతివియోగంబుఁ జెందు నీబాలికయని
రాజునకుఁ దెల్ప మది విచారంబుదోప. 26

క. అమ్మాట వజ్రపాతని
భమ్ముగ నాలించి నృపతి బహుంతరచింతా
సమ్మార్చితేంద్రియత డెం
దమ్మున నొక్కింత ప్రొద్దు తల్లడమందెన్. 27

వ. తదనంతరంబున బ్రాహ్మణవత్సలుం డైనయమ్మహీపాలుండు
గ్రమ్మఱ ధైర్యం బవలంబించి సర్వంబు దైవాధీనం బని
మనంబున నిశ్చయించి నిశ్శంకుండై యా బ్రాహ్మణుల నిజ
నివాసంబులకుఁబోనంబనిచి తానును నభ్యంతరనుండిరంబు
నకుంజని భార్యాసమేతంబుగా నతిస్నేహంబున సక్కన్యకా
రత్నంబు ననుదినంబు నుపలాలనంబునేయుచు నుండె నంత.28

శా. ఆసీమంతిని పూర్ణచంద్రవదనాంభోజాత్రినేత్రాంచలా
శ్రీసౌందర్యవిలాసనైన వివిధధాత్రీవర్ధమానాంగినై
హాసోల్లాసముఖాబ్జనై తరుణరాకాధీశరేఖాకృతిన్
భాసిల్లెన్ బితృబాంధవాదులును సంభావింప నానాటికిన్.

ఉ. ముద్దుమొగంబుమానికపుమోవియుఁదేటవెలుంగుగన్నులు, స్నిగ్ధపుమేల్మిసొమ్ములును నీలకచంబును జెక్కుటద్దము
ల్బెబ్బలితీకంపుసుద్దులును బిన్నతనంబును మీఱి యుండఁగా
ముద్దియయొప్పెబాల్యమునమోహనరూపముగానుపింపఁగన్.

సీ. చెలిక త్తెలను గూడి సీమంతినీకన్య
శైశవక్రీడాప్రసక్తిఁ దగిలె
బొమ్మలపెండ్లిండ్లు సమ్మోదమునఁ జేయు
గురుమైత్రి గుజ్జనగూళ్లు వండుఁ
దులలేనిబంగారుతూఁగుటుయ్యాల నూఁగు
నుద్యానవనముల నొప్పుఁ దిరుగుఁ

బుప్పవాటికలలోఁ బొలుపొంద విహరించుఁ
బంతంబు మెఱసి చేబంతులాడు

తే. దాయములనాడు నోమనకాయలాడుఁ
బాటలసుబాడు బెరిగాయలాటలాడు
ముస్సు ముస్సుగ డాగుడుమూఁతలాడు
నాసుశీల జగన్మోహనాంగి యగుచు. 31

వ. ఇవ్విధంబున నారాజకన్యక బాల్యక్రీడావినోదంబులం
గొంతకాలంబు గడపి పంచమవర్షంబున గురుజనంబులవలన
నక్షరస్వీకరణాదికృత్యముల బహువిధశాస్త్రగ్రంథపరిశీలనము
గావించి సమస్తవిద్యాప్రవీణయు నత్యంతమేధాధురీణయుఁ
బ్రౌఢభాషావిజృంభమాణయు నై యుండె నంత. 32

ఉ. భూవరుతోడ బాల్యమున భూసురపుత్రుఁడు పల్కినట్టి త
ద్భావవిఫలప్రచారము యథాస్థితిగా నొకనాఁటిరేయి ప్ర
స్తావముగాఁగఁ జెప్పిన నిజప్రియదూత కథానులాపనం
బావసుధేశకన్య వినె నంతయు నాత్మసఖీముఖంబునన్. 33

క. విని యాభూవరనందన
ఘనతరసంతాపశోకకర్శిత యగుచున్
మనమునఁ దహతహ జెందుచుఁ
జనియెం గురుపత్ని యున్న సదనంబునకున్. 34

ఉ. ఆయవనీశకన్య చని యాత్మగృహాంతరపీఠమధ్యసం
స్థాయిని భద్రకేశసముదాయిని భద్రఫలప్రదాయినిన్
శ్రీయుత యాజ్ఞవల్క్యమునిశేఖరహర్షవిధేయి గైనమై
త్రేయిని గాంచె సువ్రతపరిశ్రమతుష్టవృషాంకపాయినిన్. 35

క. కని తత్పాదాబ్జములకుఁ
దనఫాలము సోఁక మ్రొక్కి తల్లీ వినుమా
నిను నే శరణము సొచ్చితి
మనమునఁ గరుణించి నన్ను మన్నింపఁదగున్. 36

క. ఏసత్కర్మ మొనర్చిన
భాసురసౌభాగ్యపదము ప్రాపించి శుభో
ల్లాసముగ నుండఁగలిగెను
నాసువ్రత మెఱుఁగఁ బలుకు మసురాగమునన్. 37

వ. అదియనుంగాక దుష్కర్మభయాకులస్వాంత నై భవదేక
శరణ్యనై యున్ననన్ను గరుణించి దీర్ఘసుమంగలి యగు
నట్లుగా ననుగ్రహింపవలయు నని పాదంబులకుఁ బ్రణమిల్లి
యున్న యక్కన్యకారత్నంబు నత్యంతకారుణ్యదృష్టిం
జూచి తద్గుణశీలంబు లింత యొప్పునే యని యగ్గించి యా
శుభాంగికి మహాప్రియంబుగా మైత్రేయి యి ట్లనియె. 38

క. ఓరాజకన్య విను శ్రీ
గౌరిని శాంకరిని నీలకంఠయుతముగా
నారాధింపుము భక్తిని
ఘోరాపద్భయము లడఁచి కుశలము లొసఁగున్. 39

ఆ. సోమవారమునను సురుచిరభక్తితో
సుపవసించి స్నాన మొనరఁజేసి
ధౌతవస్త్రయుగ్మధారణం బొనరించి
శివు నుమేశుఁ బూజ సేయవలయు. 40

చ. శమమయు క్తులై విమలసౌమ్యమనస్కులునై సదాశివా
గమనియమజ్ఞులై విగతకైతవభావముఁ గల్గి సోమవా

రములు ప్రదోషకాలముల రమ్యతమిూఱఁగ షోడశోపచా
రములను భార్గవతీశ్వరుల రంజిలఁబూజలొనర్పఁగాఁదగున్.

క. పూజానంతరమున ద్విజ
భోజన మొనరించి మఱియు భూసురసతులం
బూజించి హరిద్రాంజన
రాజితసుమకంచుకాంబరము లీయఁదగున్. 42

క. ఎటునంటియాపదలు సం
కటములు ప్రాపించినను జగన్నుత మగుధూ
ర్జటిపూజ విడువఁగూడదు
పటుమతి గావించినను శుభం బగు నీకున్. 43

వ. అని చెప్పి యమ్మహామునిపత్ని సీమంతినింజూచి యే నిమ్మహా
వ్రతఫలంబు వివరించెద సావధానంబుగా నాకర్ణింపుమని
యిట్లనియె అభిషేకంబునఁ బాపక్షయంబును బీఠపూజనంబున
సామ్రాజ్యంబును గంధమాల్యాక్షతార్పణంబులవలన ననేక
సౌభాగ్యసౌఖ్యంబులును ధూపదానంబున సౌగంధ్యంబును
దీపప్రదానంబునఁ గాంతివిశేషమును నైవేద్యమున మహా
భాగ్యమును తాంబూలదానమున సంపత్సమృద్ధియు నమస్కా
రంబున ధర్మార్థకామమోక్షప్రాప్తియు మంత్రజపంబున నణి
మాద్యష్టైశ్వర్య సిద్ధులును హోమంబున సర్వకోశాభి
వృద్ధియు బ్రాహ్మణ భోజనంబువలన సమస్తదేవతాసంతు
ష్టియు సువాసినీపూజనంబున దీర్ఘసుమంగలిత్వమునుం గలుగు
నట్లుగావున నీ విమ్మహావ్రతంబు గావించి భవానీశంకరుల
నారాధింపుము తత్ప్రసాదంబున నాపత్సముద్రంబు నిస్తరించి
విప్రియత్వంబునుం జెందక సుఖమున నుండుదువు శివపూజా

మహత్వమువలన మహాఘోరసంకటములైనఁ దొలంగు నని
సోమవారవ్రతప్రభావము దెలియం జెప్పిన నారాజకన్యక
సంతుష్టాంతరంగ యై యమ్మైత్రేయికి పునఃపునఃప్రణామంబు
లొసరించి తదనుజ్ఞాత యై క్రమ్మఱ నిజసౌధంబునకు నచ్చి
తదాజ్ఞాప్ర కారమున నమ్మహావ్రతం బాచరించుచుండెనంత. 44

సీ. చంద్రమండలనిభాస్యంబు గల్గుటఁజేసి
కమలాక్షి శ్రీలక్ష్మికరణి వెలయుఁ
గాఠిన్యవతీ జగౌరవంబు సెలంగి
గిరిరాజపుత్త్రికాకృతి వహించుఁ
బ్రౌఢోక్తిచాతుర్యపాటవంబులు గల్గి
వాగ్దేవిసాటి యై వన్నె కెక్కు
లలితసాంచర్యకళావిశేషము గాంచి
యలరువిల్తునిసతి యనఁగఁ బరఁగు

తే. విశ్వకర్మకృతామాల్యవివిధరత్న
జాలనిర్మితభూషాంచాలి యనఁగ
వెలసె సంప్రాప్తతారుణ్యవిభవ యగుచు
నిఖిలగుణవేటి సీమంతినీవధూటి. 45

క. ఆరాజకన్య యభినవ
తారుణ్యవిలాసరేఖఁ దనరెడు సానల్
దీరినమయూఖమనఁ గ్రొ
క్కారు మెఱుంగనఁగ వెలసెఁ గాంతిస్ఫురణన్. 46

చిత్రవర్మ సీమంతినికి వివాహం బొనర్చుట

ఉ. లాలితరూపకాంతిశుభలక్షణలక్షితగాత్రి యైనయా
బాలికఁ గాంచి యా ప్రజనబాంధవమంత్రిపురోహితప్రధా

నాళీసమేతుఁ డై పరమహర్షము మీఱఁగఁ జిత్రవర్మభూ
పాలకుఁడాత్మపుత్త్రికివివాహమునేయఁదలంచె వేడ్కతోన్.

క. ఆరాజనందనమహో
దారప్రాభవగభీరుఁ డై ర్యాతిశుభా
చారంబులు విని వచ్చిరి
ధారుణిలోఁ గలుగురాజతనయులు వేడ్కన్. 48.

సీ. నరవరోత్తముఁ డైనలచక్రనర్తికి
దమయంతికిని గూర్మితసయుఁ డగుచుఁ
జెలువు గాంచినయింద్రసేనమహారాజ
తనయుఁ డై మదనసౌందర్యుఁ డైన
చంద్రాంగదుని శరశ్చంద్రచంద్రాతపు
చంచనామృతపయశ్చంద్రయశుని
బిలిపించి యతనికిఁ బ్రియపూర్వకంబుగా
సకలబాంధవసమక్షంబునందుఁ

తే. బరమహీనాథసుతులను బరిహరించి
తనదు ప్రియసుత నిచ్చి యుద్వాహమొప్పఁ
జేసె నత్యంతసంతోషచిత్తుఁ డగుచుఁ
జిత్రవర్మక్షమాపాలశేఖరుండు. 49

ఉ. ఆనిషధేంద్రసూనుఁడు మహాయశోమతియంతుఁడు చంద్రశేఖర
ధ్యానపరాయణుండుపరతత్త్వవిదుండుగృహీతభార్యుఁ డై
యానలినాక్షిఁ గూడి కుసుమాస్త్రజయంతవసంతసంతత
శ్రీనిధియొప్పెనప్పుడుశచీవిభుఁడైనమహేంద్రుకైవడిన్. 50.

క. ఆచిత్రవర్మగృహమున
వాచస్పతిసదృశనీతివర్తనశీలుం

డాచం ద్రాంగదుఁ డుండెను
ధీచతురుం డగుచుఁ గొన్ని దినములు నెన్నిన్. 51

మ. అమితోత్సాహముతోడ రాసుతుఁడు బాహ్యారామవాటీవి
హారముగావింపఁగ నోడయెక్కిచనుదేరం దైవయోగంబు
నన్, యమునాతోయమునందు నాతఁడు దదీయామాత్య
సేనాసమూహముతోఁగూడ మునింగె భూజసులు హాహా
కారములేయఁగన్. 52

క. కొందఱు జలముల మునిఁగిరి
కొందఱు గ్రాహోగ్రములఁ గూలిరి మఱిదీనుం
గొందఱు తీరముఁ జేరిరి
కొందఱు గనుపింపరైరి కుశవేగమునన్. 53

సీ. యమునాజలనిమగ్నుఁ డయ్యెఁ జంద్రాంగదుం
డనుపూర్వవృత్తాంత మాలకించి
బంధుమిత్రామాత్యపరివారయుతముగా
శీఘ్రంబ చనుదెంచి చిత్రవర్మ
దత్తరమున నీల్చి దానశోకాభి
సంతప్తచిత్తుఁ డై వంతనొంది
యానదీసలిలమండా నీ రాసుతుఁ
గానక బహుదుఃఖకలితుఁ డగుచు

ఆ. హా మహానుభావ హా రాజనందన
హా యశోనిధాన హా కులీన
యెంతపాపకర్మ మేఁ జేసి యుంటినో
యెడలు వాపె మనల నీశ్వరుండు. 54

క. ఏడీతిని సీమంతిని
నూరాగ్ను సహో భవద్వియోగాతు లా
భీరుల మీతలిపండ్రుల
నారయ నే నెట్లు నేగ్తు నవనీశసుతా. 55.

ఆ. పూర్ణిమాసుధాంశు బోలునీనెమ్మోము
గనులచూడకున్న ధనము లేల
జీవనంబు లేల శ్రీవైభవము లేల
నసుచు వగచుచుండె నవనివిభుడు. 56.

వ. ఇట్లు శోకవ్యాకులమానసుం డై యమ్మహీపాలుండు నితర
వ్యాపారంబులు మాని బహుప్రకారంబుల విలపించుచుండు
నంత పౌరజానపదజనంబు లాబాలవృద్ధంబుగా వచ్చియున్న దీత
టంబునఁ బడి హాహారవముల శోకింపుచుండి రయ్యవసరంబున.

మ. గృహమేధ్యాగ్నిసధేసుదోహనశకృత్పీఠాంబుపాత్రక్రియా
దహనప్రజ్వలనప్రదీపజనసంధ్యాస్నానదేవార్చనా
రహితం బయ్యెను జిత్రవత్పురవరం బాదిత్యుఁ డస్తాద్రిసం
స్పహచంద్రాంగవిప్రయోగభవశోకస్ఫూర్తిఁ దాపిత్తుఁ డై. 58.

సీ. పరదేశమునసుండి పతి యేఁగుదెంచిన
సంతోషభావ మెక్కిఁంత లేదు
కడపటి కొకమంచికొడుకు గలిగిన నైన
సంతోషభావ మెక్కిఁంత లేదు
బహుధనంబుల బ్రాణబంధుండు వచ్చిన
సంతోషభావ మెక్కిఁంత లేదు
ధనవిహీనునకు నిధానంబు దొరికిన
సంతోషభావ మెక్కిఁంత లేదు

తే. ఏమిచెప్పగ వచ్చు నయ్యింద్రసేన
సంభవవియోగభరమును జెంది కుంది
చిత్రపర్వమహీపాలుసీమ గలుగు
సకలజనములు సహగతోత్సాహు లైరి. 59

వ. అంత నచ్చట నిషధదేశాధ్యక్షుం డగు నాయింద్రసేన మహీనాథుండును జారులవలన గర్ణశూలాయమానం బగునిజతనయవృత్తాంతం బాకర్ణించి యనేకప్రకారంబులం బ్రలాపించుచుండె నంత వన్నగరంబునం గల సమస్తప్రజలును దద్వియోగదుఃఖంబు సహింపంజాలక మహాధూమం బుగా బరిదేవనంబులు చేయువారును శిరోజబంధంబులు వీడ శరస్నానంబులు చేసికొనువారును వక్షస్తాడనములు చేసికొనువారును పరమేశ్వరుం డింత వయ దప్పవలయునే యనువారును జంద్రప్రియదక్షుం డగుచంద్రాంగద కుమారముఖావలోకము లేని యిచ్చోట నుండవలయునే యనువారును బ్రాణస్తంబుల నెక్కితకములు చేసితిమో యనువారును నై నిద్రాహారసుఖంబు లనుభవింపక యున్న యెడ సపుత్రకముఁ జిత్రవర్మపురమునుం బోలె నత్యంత కోలాహలసమన్వితం బై యుండె నంత. 60

తే. సుతవియోగాభితప్తుఁ డై స్రుక్కి స్రుక్కి
యడలుచున్నఁ దదీయదాయాదు లొకట
సతని బాధించి తద్రాజ్య మపహరించి
తిగిచి యాయింద్రసేను బంధించి రంత. 61

వ. అంత నిక్కడ. 62

మ. బలుశోకంబునఁ జిత్రవర్మధరణీపాలుండు వర్తించి ని
శ్చలవైజ్ఞానికు లైనవృద్ధజను లాశ్వాసించి తత్పోక్తులం
దెలియం జెప్పఁగ నెట్టకేలకు మహాధీరాత్ముఁ డై లేచి ని
శ్చలభానంబుననాత్మమంత్రిసముఁ జేరన్ వచ్చెఁడాఁగ్రన్నఁడున్.

తే. భూతలాధీశ్వరుండు జామాత కప్పు
డొప్పఁ గావై హికకృత్యంబు లాచరింప
భూసురులఁ బంచి యాస్థాయప్రతీకకును
బత్నమయకాష్యములొనర్చెఁ బథ్యమనుచు. 64

ఉ. అంతటఁ బంచి గేహమున నమ్మునిపత్నియనుజ్ఞఁ జేసి సీ
మంతిని రాహుదష్టశశిమండలసంయుతపూర్ణిమానిశా
కాంతవిధంబునం దనరి క్రమ్మఱు నాస్రుతమాచరింపుచున్
గంతువిరోధిభక్తి మఱి గల్గి మెఱుంగెసు ధీరచిత్త యై. 65

క. ఈరీతి నాపధూమణి
గౌరీశంకరులపూజ గావింపుచు వి
స్తారాధన మొసరింపఁగ
నారయ సటు వత్సరత్రయముఁ గడపె భువిన్. 66

వ. అని చెప్పి సూతుండు వెండియు నమ్మహాముసుల కి ట్లనియె.

శా. కాళిందీసలిలాంతరాళవినిమగ్నస్వాంగుఁ డై విస్ఫుర
చ్ఛైచ్ఛల్యంబుత్తభవేశభక్తిపరుఁడౌచం బ్రాంగదాఖ్యుఁడుమా
పాలుండత్తఱి నాహ్రదంబున జలవ్యాసక్తులఁ యావన
శ్రీలాలిత్యల నాగకన్యకలఁ గాంచెం దైనయోగంబునన్. 67

ఉ. మానితమంత్రహాను నవమన్వంతరూపవిలాసు శ్రీశివ
ధ్యానపరున్ శుభోజ్జ్వలగుణాకరు రాజకుమారుఁగాంచికుం
భీనసరాజకన్యకలు విస్మయమానమనస్కులై ఫణి
స్థానమనోహరం బగుసాతలలోకముఁ జేర్చి రంతటన్. 69

సీ. ఆరసాతలమునం చత్యంతరమ్యంబు
మణిదీపకోటిసమన్వితంబు
భర్గమిత్రమహేం ద్రభవనసంకాశంబు
ఫణిఫణారత్నవి భ్రాజితంబు
వజ్రముక్తాఫలవైడూర్యరాజిత
ప్రాసాదసాహ స్రభాసురంబు
దపనీయతోరణద్వారకవాటంబు
చంద్రకాంతోపలస్థలయుతంబు

తే. మంజులం బైననొకదివ్యమందిరమున
నంచితం బైనరత్నసింహాసనమునఁ
బన్న గేంద్రులు కొల్వఁ గూర్చున్నఘనుని
దక్షకుని గాంచెఁ జంద్రాంగదప్రభుండు. 70

వ. వెండియు నమ్మహానాగేంద్రుండు ఫణాశతసముజ్జ్వలుండును దివ్యాంబరధరుండును దివ్యరత్నకిరీటకుండలమండితుండును నానామణిగణప్రభావిభాసురవిగ్రహుండును సౌందర్యావనవిలాసాతిశోభనుండును దివ్యాభరణభూషితుండును దివ్యచందనచర్చితుండును కాలాగ్నిసంకాశతేజుండును అనేకపన్నగకుమారసేవ్యమానుండును పన్నగేంద్రకన్యకాసహస్రపరివృతుండును దుర్నిరీక్ష్యుండును నైన తక్షక మహాఫణీంద్రుం గనుంగొని యారాజనందనుం డమ్మహాత్ము దుస్సహతేజంబు చూడంజాలక నిమీలితలోచనుం డయి యుండి క్రమ్మఱ ధైర్యం బవలంబించి సభాస్థలంబున సాష్టాంగనమస్కారంబుఁ గావించి కృతాంజలి యై యున్న గంధర్వసుందరుం డగునారాజకుమారుం జూచి తక్షకుండు తనమనంబునఁ గొంతతడ వాలోచించి. 71

క. ఈరా జెవ్వఁడు వీనికిఁ
బేరేనియొ యెచట నుండుఁ బెంపుగ వీనిఁ
మీ రిచటికిఁ గొనితెచ్చిన
కారణ మే మనుచు నాగకన్యల నడిగెన్. 72

వ. అని యడిగినఁ దక్షకునితో నాగకన్యక లి ట్లనిరి. 73

తే. యమునలోన జలక్రీడ లాడుచుండ
నీరమునసుండి యచటి కేతేరఁ జూచి
యిచ్చటికి మేము దెచ్చితి మింతెకాని
ఇతనికులగోత్రనామంబు లెఱుఁగ మధిప. 74

క. అనవుడు నాతక్షకుఁ డి
ట్లనియెఁ గాసుతునితోడ నతిసుందరయా
వనశాలివి నీ వెవ్వఁడ
వనవుడు నతఁ డిట్టు లనియె నాతనితోడన్. 75

సీ. భుజగేంద్ర వినవయ్య భూతలంబునఁ బ్రసి
ద్ధం బైననిషధదేశంబునందు
దమయంతివల్లభుం డనఁ బేరు గాంచిన
నలమహారాజున కగ్రతనయుఁ
డింద్రసేనుం డమ్మహీనాథతనయుండఁ
జంద్రాంగదాభిఖ్య జగతి వెలసి
వనవిహారుండ నై శ్వశురాలయంబున
మక్కువతోనుండి యొక్కనాఁడు

తే. లీలఁగా నావయొక్కి వాహ్యాళి వెడలి
యమునలో రాగ దైవయోగమునఁ జేసి
నీటు మునిఁగినఁ జూచి మన్నించి యచటి

సతులు దెచ్చిరి నీసభాస్థానమునకు. 76

చ. పొలుపుగఁ బూర్వజన్మమునఁ బుణ్యము లెన్నియొనర్చినాఁ
డనో, సలలితదానధర్మములు సద్గురుసేవలు చేసియుంటినో
వెలయఁగఁ దీర్థయాత్రలును విప్రసపర్యలు సల్పినాఁడనో
తలఁపఁగఁ దావకీనమగుదర్శనమబ్బె భుజంగనాయకా. 77

క. ధన్యుఁడ గుణగణ్యుఁడ జన
మాన్యుఁడ నైతిని మహత్త్వ మామకభాగ్యం
బన్యులకుఁ గలదె ఫణిరా
జన్యకృతార్థుండ నైతి సత్యము గాఁగన్. 78

క. మాపెద్దలు గైవల్య
ప్రాపితులై రదియుఁగాక భవదీయకృపా
కూపారము వెల్లువఁగా
నాపైఁ బ్రవహించె నే మనం గలవాఁడన్. 79

వ. అని పలికి మఱియు నిట్లనియె మహత్త్వా నీవు మహానుభావుం
డవు నిఖిలసురాసురగంధర్వచారణ ప్రస్తూయమానుండవు
శరణాగతరక్షకుండవు గావున భవన్మహామహిమంబులు
దెలిసి వర్ణింప నే నెంతటివాఁడ నన్నుఁ గటాక్షించి
రక్షింపవలయునని బహువిధంబుల సన్నుతింపుచు వినయ
వినమితశిరస్కుఁడయి ముకులీకృతకరకమలుండై యున్న
యారాజనందనుమృదుమధురగంభీరభాషణంబులవలన సంతో
షితస్వాంతుండయి తక్షకుండు క్రమ్మఱ నక్కుమారున
కి ట్లనియె. 80

ఉ. ఓవసుధాధినాయకకులోద్వహ నీ కభయం బొసంగుదుఁ
గేవల భక్తి నాత్మఁ బరికింపుచు ముప్పదిమూఁడుకోట్ల దే

వావళిలోన మానసిక వాచిక కాయిక శుద్ధిగల్గి యే
దేవునిఁ బూజసేయుదువు ధీరుఁడ వై వచియింపు మేర్పడన్.
ఆ. అనిన నాతఁ డిట్టు లనియెఁ దఱుకునకు
విను భుజంగరాజ విమలతేజ
యీ ప్రపంచమునకు నెవ్వఁ డీశ్వరుఁడు మా
కతఁడు పూజ్యఁ డయ్యె మతిఁ దలంప. 82
క. ఏ దేవుఁడు సురలందు మ
హా దేవుం డనఁగఁ బరఁగు నట్టియు మేశు
న్వేదాంతవేద్య నభవుని
సాదరమున భక్తిఁ బూజ సలుపుదు మెపుడున్. 83
ఉ. ఎవ్వనిరాజసంబునఁ బ్రజేశ్వరుఁ డీజగముల్ సృజించునో
ఎవ్వనిసాత్వికంబున రమేశుఁడు పోషణచేయుచుండునో
ఎవ్వనితామసంబును వహించినరుద్రుఁడు సంహరించునో
ఎవ్వఁడచింత్యుఁడట్టిపర మేశ్వరునిఁ భజియింతు మెప్పుడున్. 84
తే. ధాతలకు నెల్ల ధాత యై ధనరు నెవఁడు
కారణంబున కెప్పుడు కారణంబు
దేజములకెల్ల నెవ్వఁడు తేజ మరయ
నట్టియభవుఁడె మాకుఁ ది క్కగుఁ దలంప. 85
క. తా నంతట నుండియు సు
జ్ఞానవిహీనులకు దూరసంచారుం డై
కానఁబడ కుండు నేవిభుఁ
డానిర్మలధాముఁ డయినహరుఁ బూజింతున్. 86
మ. ధరణీవారికృశానుమారుతవియత్పద్యోతచంద్రాగ్నిమ
త్పురుషోపేతముగాఁగ నేవిభునకు స్తూ ర్త్యష్టకం బయ్యెభా

స్కరచంద్రాగ్నులు నేమహోత్పలయనాకారంబు లైయొప్పిర
ప్పరమాత్ముం డగుశంకరుండు మునిసంభావ్యుండు పూజ్యుం
క. కొందఱు త్రేతజ్ఞుం డనఁ [డగున్. 87
గొందఱు పరమాత్ముఁ డజుఁడు కూటస్థుఁ డనం
గొందఱు సాక్షి యనంగను
గొందఱభిన్నుఁ డన వెలయుఁ గుశలుఁ దలంతున్. 88
క. ఏదేవునునుగ్రహమున
భేదంబులు లేక బుధులు గిరిభేదిబ్ర
హ్మాదిపదంబుల నైనను
సాదరమతిఁ గోర రట్టిసామి భజింతున్. 89
సీ. ఎవ్వనిరూపంబు నేవేళలందైన
వేదాంతమృగ్యమై వెలయుచుండు
నెవ్వనినామంబు లేప్రొద్దు నుడివినఁ
దాపత్రయంబులు దలఁగిపోవు
నెవ్వనిశరమునం దెప్పుడు సురనది
పుష్పదామాకృతిఁ బొసఁగుచుండు
నెవ్వనిగేహిని యీజగత్త్రయమున
జగదంబ యనఁగఁ బ్రశస్తిగాంచె
తే. నెవ్వనికిఁ గుండలంబు లై యెసఁగుచుండు
వాసుకియుఁ దక్షకుండును భాసురముగ
నట్టిఖండేందుధరుఁడు మహామహుండు
శివుఁడు పూజ్యుండు మాకుఁ బ్రసిద్ధముగను. 90
సీ. ఏదేవుపదపద్మ మెలమితో నిగమాంత
చూడామణిస్ఫూర్తి సొంపు మెఱయు

నేగిరీశునిమూ ర్తి యోగీంద్రసభలలో
ననవరతంబు ప్రఖ్యాతిఁ గాంచు
నేమహామహాదివ్యసామర్థ్యమహిమల
సర్వేశ్వరత్వంబు సంఘటించు
నేపురుషశ్రేష్ఠుఁ డేకరూపంబున
జగదంతరాత్మ యై సంచరించు
తే. నట్టిమృత్యుంజయుండు మహానుభావుఁ
డప్రమేయుఁ డచింత్యుఁ డనంతుఁ డభవుఁ
డాదిమధ్యాంతరహితుఁ డనాదిపురుషుఁ
డయినపశుపతి పూజార్హుఁ డహికులేంద్ర. 91

వ. అని యివ్విధంబునం బలికినఁ జంద్రాంగదుభాషణంబు లాకర్ణించి ప్రమోదమానసుం డయి మహాదేవభక్తితత్పరుండగుతక్షకుండు గ్రమ్మఱ రాజనందను నవలోకించి యిట్లనియె. 92

క. జలజభవాదుల కైనను
దెలియనియర్థంబు మాకుఁ దెలియంగ సహో
త్తెలిపితివి శైవతత్త్వము
గలరే నీవంటిఘనులు గాంభీర్యనిధీ. 93

మ. ఇది పాతాళము దుర్జరామరణరాహిత్యంబు దేవాసుర
ప్రదరాభేద్యము విశ్వకర్మరచితప్రాసాదయుక్తంబు సం
పదుదారంబును బన్నగాలయము భాస్వద్రత్నదీపప్రభా
స్పద మీభోగవతీపురంబునమహోత్సాహంబుతోనుండుమీ.

ఉ. ఇచ్చటిపాదపాళి దగ నెన్నఁగఁ గల్పతరుప్రభావమా
నిచ్చటిదీర్ఘికాజలము లెప్పుడు దివ్యసుధారసంబు లౌ

నిచ్చటినాగకన్యక లహీనవిలాసిను లట్లుగాన నీ
విచ్చటనుండి సౌఖ్యము లనేకములందుము నిర్భయుండవై.

క. అని పలికిన యాతఁనికుఁ
గనుఁగొని రాజన్యసుతుఁడు గ్రమ్మఱఁ బలికెన్
వనజాతాసనపత్నీ
ఘనమణిమంజీరనాదకలనార్భటులన్. 96

శా. ఆకర్ణింపుము నాదువిన్నపము సర్వాధ్యక్షభోగాగ్రతా
న్నికల్పాంగమదేక పుత్త్రకులునై నాతల్లియుందండ్రియున్
శోకప్రాప్తినిగుందుచుండుదురుసంక్షోభించుమత్పల్లియున్
వీకన్వారలకు న్మనఃప్రియము నేఁగావించెదన్ గ్రమ్మఱన్. 97

చ. అదియునుగాక నాహితులున త్తయుమామయు బంధుకోటు
లున్,హృదయములందుఁ జింతిలుచు నెప్పుడు శోకభరంబుఁ
జెంది యుండుదు రటుఁగాన బాలుఁడ జడుండను మిమ్మొక
టేను వేఁడెదన్, సదయత నన్ను మీ రిపుడు చయ్యన
వారలఁ జేర్పఁగాఁ దగున్. 98

క. మావారలు నన్నపగత
జీవుం డని తలఁచి చింతఁ జేకురి యీలో
దైవవశంబున బ్రతికిరొ
చావునకుం దెగిరొ యేమిచందము తెలియన్. 99

వ. అట్లుగాన బహుదినంబు లిచ్చటనుండుట నాకు ధర్మంబు
గాదు మర్త్యలోకంబునకుఁ బోవునట్లుగా ననుగ్రహింప
వలయు నని ప్రార్థింపుచున్న యన్నరదేవనందనువాక్యం
బులకు సంతసిల్లి తక్షకుం డట్ల సేయుదు నని కారుణ్య
కటాక్షవీక్షణంబుల నతని నాదరించి. 100

క. దివ్యమణిభూషణంబుల
దివ్యాంబరదామగంధతిలకాదులచే
దివ్యసమానుని రాసుతు
భవ్యమతిం బూజచేసెఁ బన్నగపతియున్. 101

చ. హరియును దక్షకుండు బహుమానముగానొకకామయాన
మా, తురగముఁజంద్రహాసమును దూణయుగంబునొసంగి
క్రమ్మఱ, నిరుపమరత్నభూషణమణిప్రకరాంబరవాహనా
స్త్రము ద్ధురబలునొక్కరక్కసునిదోడ్పడఁబంపెగృపారసం
బునన్. 102

క. అప్పుడు రాజకుమారుని
దప్పక వీక్షించి పలికెఁ దక్షకుఁ డొగి నీ
వెప్పుడు మదిలోఁ దలఁచెద
వప్పుడ నే వత్తు ననుచు నభయము నొసఁగెన్. 103

ఉ. వెండియుఁ దక్షకుండు ప్రతివీరమహాబలసామజాధిరా
ణ్మండలకేసరిన్ నిజకుమారుని ధీరునిఁ జూచి పల్కె నా
ఖండలవాజిసన్నిభము కామగమైనహయంబు నెక్కి భూ
మండలి కేఁగుమా నృపకుమారసహాయుఁడవై రయంబునన్.

వ. అని యిట్లు వీడుకొల్పిన నమ్మువ్వురుఁ దక్షకునకుఁ బ్రదక్షిణ
నమస్కారంబు లాచరించి యమ్మహాత్మునియనుజ్ఞ వడసి
యఱణంబ. 105

క. ప్రమదంబున నమ్మువ్వురుఁ
బ్రమథాధిపపాదపద్మభజనోత్సుకులై
యమునాజలముల వెలువడి
నిమిషంబున వచ్చి రపుడు నిశ్చలమతులై. 106

శా. కాళిందీతటసీమ వాయుజవకంఖాణాధిరూఢస్థితిన్
లీలోద్యానవిహారముల్ సలుపుచున్ నిశ్చింతుఁడైయుండఁగా
నాలో వచ్చె సఖీమణుల్గొలువ స్నానార్థంబుగాసత్కృ్రియా
శీలంబొప్ప ధరాసురాంగనలతో సీమంతినీసాధ్వియున్.

సీ. ఆనదీతీరంబునందు దర్పకుమాడ్కి-
నతిమోహనాకారుఁ డైనవాని
నర రూపు లైనపన్నగదానవులఁ గూడి
విహరించువాని భూవిభుకుమారు
దివ్యాభరణదీప్తదేహంబు గలవాని
మొలకనవ్వులు గలమోమువాని
సుమమాలికాగంధఘుమఘుమామోదంబు
దశదిగంతంబుల కొసఁగువాని

తే. లసదపూర్వాకృతివిలాస మొసఁగువానిఁ
గాంచి విస్మితచిత్త యై కంబుకంఠి
సాధ్వి సీమంతినీకాంత సద్వికాస
లోచనంబుల నాతనిఁ జూచుచుండె. 108

శా. ఆరాజేంద్రుఁడుకంఠసూత్రరహితంబన్యక్తాంజనాపాంగిశృం
గారప్రాభవహీనగాత్రి గళితగ్రైవేయహారాదికన్
దూరీభూతశుభాంగరాగతిలకన్ దుర్వారశోకార్దితన్
సారాచారపరాయణం గనియె నాసాధ్విన్ విచిత్రంబుగన్.

ఆ. కాంచి దృష్టపూర్వఁగా నిశ్చయముచేసి
హయము డిగ్గి యాలతాంగిఁ బిలిచి
కువలయేశ్వరుండు కూర్చుండ నియమించి
యింపుమీఱ సతికి నిట్టు లనియె. 110

క. వనితా నీవెవ్వరు నీ
జనకునిపే రేమి యెవరిసతి వేమిటి కై
ఘనశోకము బాల్యంబున
జనియించెను దెలియఁబలుకు సత్యముగాఁగన్. 111

క. అని సస్నేహముగాఁ బలి
కిన యావిభుఁ జూచి యశ్రుకీలితనిజలో
చన యై లజ్జిత యగుచును
వనజేక్షణ యూరకుండె వచనరహిత యై. 112

ఆ. అంతఁ దద్వ్యయస్య యారాజనందను
గాంచి మధురవచనగారవమున
యావధూటిచరిత మాద్యంతయుతముగాఁ
దెలియఁబల్కె నపుడు దేటపడఁగ. 113

సీ. ఓమహాత్మక విను మీమానినీమణి
సీమంతిని యనంగఁ జెలువుగాంచు
నీకాంతజనకుండు లోకప్రసిద్ధిగాఁ
జిత్రవర్మ యనంగ ధాత్రి వెలయు
నింద్రసేనుఁడు మామ చంద్రాంగదుఁడు భర్త
నిషధాధినాథుఁడు నిక్కముగను
ఈవధూమణిపతి దైవయోగంబున
యమునాజలనిమగ్నుఁ డయ్యెఁ గాన

తే. నతనిరాజ్యంబు దాయాదు లపహరించి
తల్లిదండ్రులఁ బట్టి బంధన మొనర్చి
రట్లు గావున నీయింతి యధికశోక
తప్త యై యుండ వత్సర త్రయము గడచె. 114

తే. సోమవారంబునందు నీసుదతి యిప్పుడు
సమ్మతంబుగఁ బార్వతీశ్వరులపూజ
సేయుఁ గావున నిపు డభిషేచనార్థ
మరుగుదెంచె దృఢవ్రత యగుటఁ జేసి. 115

వ. అని చెప్పి సూతుం డిట్లనియె నట్లు సఖీముఖంబునఁ దన వృత్తాంతంబు సర్వంబు దెలియంజెప్పి క్రమ్మఱ నారాజ కుమారునిఁ జూచి సీమంతిని వారి కిట్లనియె. 116

క. శ్రీరంజిల నవమదనా
కారుండవు కిన్నరుఁడవో గంధర్వుఁడవో
చారణుఁడవొ మనుజుఁడవో
వారెవ్వరు నీదుపార్శ్వవర్తులు దలఁపన్. 117

క. ఇత్తెఱఁగునఁ బలుమఱు నా
వృత్తాంతము నడిగె దీవు విశదంబుగ లో
కోత్తర సస్నేహముగా
నిత్తఱి ననుఁ జూచినావొ యెన్నఁడైనన్. 118

క. ఈవార్తఁ దెలియఁ బలుకం
గావలయు సవిస్తరముగఁ గారుణ్యముతో
నేవేళనైన బుధులు మృ
దూవాక్యము లాడఁ జనరు సకలవిధములన్. 119

వ. అని యివ్విధంబున నారాజపుత్త్రిక యన్నరేంద్రనంద నుతో సల్లాపంబు లొనరింపుచు బాష్పపూరితలోచనయు గద్గదకంఠయు మోహమూర్ఛాపరవశయు నై ధరణీతలము పయిం బడియున్ననిజకళత్రంబు నీక్షించి చంద్రాంగ దుండును శోకాకులితమానసుం డై మౌనంబున మహా

ర్తంబుండి తదనంతరంబున నమృతోపమానంబు లగుభాష
ణంబుల నయ్యింతి నూరడిల్లం బలికి తత్పాణిగ్రహణంబు
గావించి యిట్లనియె. మేము కామగమనంబునఁ బ్రకా
శించుసిద్ధులము నీభర్త సురక్షితుండై యున్నవాఁడు
నొక్కయెడ మే మిరువురము నైక్యంబుగా నుండుదుము
అతండును రెండుమూఁడుదినంబులకు నిందు రాఁగలండు.
నీవును నతండును గలసి సకలసామ్రాజ్యసుఖము లనుభ
వించెదరు శ్రీసదాశివుపాదంబు లాన నామాట నిజమ్ముగా
నమ్మి శోకంబు మాని యుండు మని పలికిన నతనిమధుర
వచనములకు నూరడిల్లి విస్మయంబు దీపింప సంభ్రమో
ద్భాసితనయనంబుల నారాజనందనుం దప్పక చూచుచుఁ
దన మనంబున నిట్లని వితర్కించె. 120

ఉ. ఇతనిం జూడ మదీయభర్త యగుఁగా డేనిఁ మహాప్రేమసం
గత మై యుండునె నామనం బదియునుంగాక న్నిజాకారశీ
లత నేతెంతురె యన్యలోకగతు లేలా తోఁచె నాబుద్ధి కా
యతసౌందర్యుఁ డితండు ధూర్జటినుఁడో యక్షుండో
గంధర్వుఁడో. 121

ఉ. శమనాగారముఁ జేరియున్నపతి సాక్షాత్కారుఁడయ్యెన్మతి
భ్రమమో మోహమొ స్వప్నమో యిదియథార్థంబోవిచా
రింపని, క్కముగా నే నొనరించునట్టివిలసద్దోరీశ పూజావిధా
నము సార్థంబొ నిరర్థకంబొతలఁపఁ నాభాగ్య మెట్లున్నదో.

సీ. మునిపత్ని వాత్సల్యమున నుపదేశించె
రంజిల్ల సోమవారవ్రతంబు
నెటువంటియాపద లేతెంచి యున్నను

శివపూజ దృఢభ క్తిఁ జేయు మనుచు
సమ్మతంబుగఁ దదాజ్ఞాప్రకారంబున
విడువక వ్రతము గావింతుఁ గానఁ
బరఁగ నుమామహేశ్వరులు సన్మాంగల్య
సిద్ధిగల్గఁగఁ గృపఁ జేసి రొక్కొ-

ఆ. యదియుఁగాక నాకుఁ బదివేలవర్షంబు
లధిపుతోడ సౌఖ్య మబ్బునట్లు
ద్విజులు పల్కఁ బెల్ల నిజమయ్యెఁ గాఁబోలు
నీశ్వరుండు దక్క- నెవ్వఁ డెఱుఁగు. 123

మ. లలితాకారపయఃప్రమాణసుగుణాలాపస్వరవ్యంజనం
బుల నీతండు మదీయభ ర్తృకరణిం బొల్పారె సంభావ్యభా
వ్యలఘుశ్రీఫలనిశ్చయంబులు ఖగవ్యాహారగౌళీవచఃక
కలనాదంబులు వామలోచనభుజాకంపంబులుం దెల్పెడిన్. 124

ఆ. ఫాలలోచనుండు పార్వతీనాథుండు
శంకరుండు దగఁ బ్రసన్నుఁ డయినఁ
బ్రాణధారు లయినమానవావళులకు
భూమిలో నసాధ్య మేమి గలదు? 125

వ. అని వితర్కింపుచు డోలాయమానమానస నై యా
సీమంతినీసతి కరగ్రహణమాత్రపులకీకృతాంగియు గళద
శ్రుసమ్మిశ్రితాపాంగయు లజ్జానమ్రముఖియు నై యున్న
యాశుభాంగి కర్ణదేశంబునఁ గించిద్ప్రహస్యంబుగా నీవు
విషాదంబుఁ జెందవలదు నీవల్ల భుంగూడి సుఖంబున నుండఁ
గలవు ఏను దజ్జననీజనకులకు నతనికుశలవార్త యెఱిం
గింపం బోయెద ననిపలికి క్రమ్మఱ తురంగాధిరూఢుండై

తనసహాయులంగూడి తక్షణంబున నిజపురోపకంఠవనము
నకువచ్చి యచ్చట నిలిచి తక్షకపుత్రుఁ డయిన యశ్వ
సేనునిం బిలిచి నీవు మదీయజ్ఞాతులకడకుం జని వారలకు
మదాగమనం బెఱిఁగింపవలయుఁ బోయిరమ్మని పనిచిన
నతఁడును వల్లెయని యతిత్వరితమ్మునఁ జనుదెంచి తత్సభా
సీనుఁడై యున్న వారలం గని యిట్లనియెఁ. 126

సీ. యమునాజలనిమగ్నుఁ డైనచంద్రాంగదుం
డహిలోకముననుండి యరుగుదెంచి
పురసమీపమున భాసురశౌర్యధుర్యుఁ డై
యుపవనంబున నిల్చి యున్న వాఁడు
భానుతేజుని నింద్రసేనమహారాజు
బంధముక్తునిఁ జేసి పనుపవలయు
శీఘ్రంబుగా రాజసింహాసనము మీరు
విడువుఁడు చక్కఁగా విడువరేని

తే. యాన్నృపాలతనూభవుఁ డరుగుదెంచి
తక్షకాహీంద్రదత్తమర్దమకృపాణ
ధార భవదీయశిరములు ధరణిఁ గూల్చి
లీల నిజరాజ్యపదము పాలింపఁగలఁడు. 127

ఉ. అంగజసుందరాంగుఁడు మహాహితసైన్యవిభంగుఁ డైనచం
ద్రాంగదరాజనందనుఁడు తక్షకుచే బహుమాన మంది సా
రంగధరావతంసకృపఁ గ్రమ్మరవచ్చె ధరిత్రి కాత్మ ను
ప్పొంగుచునేనహీంద్రవరపుత్రుఁడమిత్రదత్తసహాయుఁడన్.

క. అని చెప్పిన దాయాదులు
విని యంత భయంబుఁ జెంది విస్మయమున వా

రనుకూలవృత్తి మే లే
లని పొగడిరి చలితహృదయు లై విభ్రాంతిన్. 129

శా. అంతన్ సత్వరితంబుగా నరిగి వా రయ్యింద్రసేనుఁ మా
కాంతున్ స్వీయసతీసమేతుఁ గని వేగస్తున్నిం జేసి య
త్యంతప్రేమ దదీయపుత్రకథ నాద్యంతంబుగాఁ దెల్పినన్
సంతోషాన్నపమగ్నులై రి మది నాశ్చర్యంబు సంధిల్లఁగన్.

క. ఆక్షణమునఁ బురజనులు సు
రక్షితుఁ డై వచ్చినట్టిరాజతనూజు
న్వీక్షించి సంతసిల్లిరి
నిక్షేపము గన్నభంగి నిర్మలమతు లై. 131

తే. మదనసన్నిభుఁ డైనకుమారుఁ డపుడు
లీలఁ జనుదెంచె ననువార్త లాలకించి
రాజపత్నియు రాజు హర్షాతిరేక
పవశతచేఁ బ్రపంచంబు మఱచి రంత. 132

ఉ. అప్పుడుమంత్రులా ప్రజనులార్యపురోహితభృత్యసంఘముల్
దప్పకవచ్చి రాసుతుని దర్శన మేర్పడఁజేసి కౌతుకం
బుప్పతిలంగఁదోడ్కొనిశుభోజ్జ్వలతూర్యరవంబుమ్రోయమే
లొప్పఁగవచ్చిరందఱుమహోన్నతరాజగృహంబుఁజేరఁగన్.

ఉ. పల్లవపాణు లాడుచును బాడుచు లాజలు నక్షతంబులున్
జల్లుచు రాఁగఁ బౌరజనసంఘము చుట్టును గొల్వ థారుణీ
వల్లభనందనుండు విభవం బలరం జనుదెంచి తండ్రికిం
దల్లికి సాగిమ్రొక్కఁగనుదమ్ములఁబొప్పజలంబులొల్కఁగన్.

వ. అంత. 135

క. చంద్రాంగదునభినవమణి
చంద్రాంగదుఁ గొగిలించి స్వస్థి యొసఁగి రా
చంద్రార్కము వర్ధిలు మని
చంద్రార్కసమాఖ్యు లతనిజననీజనకుల్. 136

శా. నష్టం బైనమహోధనంబు హృదయానందంబుగాఁ గ్రమ్మఱిం
దృష్టం బైనవిధంబున న్మరల నేతెంచె న్నరేంద్రాత్మజుం
డష్టైశ్వర్యధురంధరుం డగుచు నాహా యెంతపుణ్యాత్ము లీ
శిష్టాచారునితల్లిదండ్రులని హర్షించెం జనం బంతయున్. 137

క. ఆనిషధపురంబునఁ గల
మానవులు ప్రమోదమానమానసు లగుచున్
శ్రీనిలయుని జంద్రాంగదు
భానుప్రభుఁ గనిరి నేత్రపర్వముగాఁగన్. 138

క. గరుడుని గన్నమహోరగుల
కరణిని గ్రహరాజుపజ్జగ్రహములరీతిన్
బరనృపతులు చంద్రాంగద
నరపతికడ మెలఁగి కపుడు నమ్రత్వమునన్. 139

వ. అయ్యవసరమునం బరమేశ్వరుకృపాకటాక్షమునఁ బునఃప్రాప్తనిజసూనుం డయిన యింద్రసేనుండు పరమాహ్లాదంబున రుద్రాభిషేకములును సమస్తదేవతామహోత్సవములును నఖండదీపారాధనములును భూసురసమారాధనమును అపరిమితసువర్ణదానములు గావించి నిజకుమారబంధుజనసమేతముగా మృష్టాన్నపానములం బరితృప్తింబొంది యిష్టానులాపములం బ్రొద్దుగడపుచు సుఖగోష్ఠినుండె నంత. 140

క. మరునాఁ డరుణోదయమున

సరసతరాహ్నికము దీర్చి జగతీపతి భూ
సురబంధుమిత్రయుతముగఁ
బరువడిఁ గూర్చుండెఁ దత్సభామధ్యమునన్. 141

శా. కాళిందీసలిలాంతరాళమున నాగస్థానముఁ జేరి ర
త్నాలంకారచయంబు తక్షకమహానాగేంద్రుచేఁ గొంచుని
చ్చాలీలం జనుదెంచి నేడుమరలఁ జంద్రాంగదుండంచు నీ
లీలం బంపెను జిత్రవర్మకడకుఁ లేఖార్థసంవాహులన్. 142

సీ. సప్రాణుఁ డైయున్నచంద్రాంగదునివార్త
చిత్రంబుగా విని చిత్రవర్మ
సంతతచింతావిచారంబులను మాని
సకలబాంధవమిత్రసహితముగను
బౌరులు సంతోషపారవశ్యమునొంది
సొంపు దీపింపఁ జాటింపఁ బనిచె
లేఖార్థవాహకాళికిఁ బ్రీతి మృష్టాన్న
రాజితాభరణాంబరంబు లొసఁగి

తే. యపుడు నిజపుత్రి రావించి కృప దలిర్పఁ
బూర్వభూషితనవరత్నభూషణములు
మేన శృంగార మొనరించి మేరుధీరుఁ
డతఁడు హర్షాంబునిధి నోలలాడుచుండె. 143

వ. ఆసమయంబున. 144

మ. యమునాస్నాన మొనర్పఁబోవునెడ నశ్వారూఢుఁడై వచ్చినె
య్యముతోమత్కరమంటికొన్ని హితవాక్యంబుల్పసంగించిచ
న్నమహాత్ముండెమదీయభర్తయనియానందించెఁ జంద్రాంగద
ప్రమదారత్నముశాంకరవ్రతమహత్త్వంబాత్మభావింపుచున్.

ఉ. నెమ్మిని చిత్రవర్మధరణీపతి శంకరశాంకరీనివా
సమ్ములయందు నుత్సవము సల్పుటకై తగువారిఁ బంచి చి
త్తమ్మునఁ బ్రేమదోషఁగ హితమ్ముగ నల్లునిఁ జూచువాంఛశీ
ఘ్రమ్మున నేఁగి తోడుకొనిరాఁబనిచెన్నిజమంత్రివర్గమున్.

వ. ఇట్లు పంపిన వారలు నతిత్వరితంబున నిషధనగరమునకుం జని చంద్రాంగదసమేతుం డై యున్నయింద్రసేనమహావల్లభుం గాంచి పరమానందకందళితహృదయారవిందులై యారాజున కిట్లనిరి. 147

తే. ఇంద్రసేనమహీశ దేవేంద్రవిభవ
చిత్రవర్మధరాధిపశేఖరుండు
తనదుజామాతఁ జూడఁ జిత్తమునఁ దలఁచి
నెమ్మి మముఁ బంపె నీదుసాన్నిధ్యమునకు. 148

క. కైరవహితురాకకును జ
కోరంబులు తరుణిరాకకును గోకంబుల్
గోరుచు నుండువిధంబున
నీరాసుతురాక కలరు నెల్లజనంబున్. 149

క. కావున నిఁక నాలస్యము
గా వలవదు సత్వరంబు గాఁ బనుపు మనఁ
భూవరుఁడు సమ్మతంబుగ
వేవేగమె యాజ్ఞ యొసఁగె వేడ్క చెలంగన్. 150

వ. ఇట్లు చంద్రాంగదుండు నిజజనకుచేత ననుజ్ఞాతుం డై తల్లి దండ్రులకుఁ బ్రణామంబులు గావించి భూసురాశీర్వాదం బులు భేరీభాంకారరవంబులు చెలంగఁ దక్షకాహీంద్రదత్తం బైనయశ్వరత్నంబు నెక్కి తత్మామాత్యుం డైనయశ్వసేనుండు

దనకు నర్మసఖుండుగా ననేకసేనాసమేతుం డై బహువిధజన
పదఘనారణ్యపర్వతనదీనదంబులు గడచి కతిపయదినములకుఁ
జిత్రవర్మపురమునకుం జేరవచ్చె నంత. 151

సీ. ఆభేరికారావ మప్పు డాకర్ణించి
పౌరులు సంతోషభరితు లగుచుఁ
జనుదెంచి యెదురేఁగి సాధువాదంబుల
నభినుతి గావించి శుభము లెసఁగ
వందనాశ్లేషణస్వస్తిభాషణములు
గడుమైత్రి మెలఁగిరి ఘనత మెఱయ
నప్పురవీథి పుణ్యాంగనాజనములు
నవరత్ననీరాజనంబు లొసఁగఁ

తే. గమలనేత్రలు సౌధభాగములనుండి
సరభసంబుగ నేసలు చల్లుచుండ
భవ్యమైసమహేంద్రవైభవము దనర
వచ్చెఁ జంద్రాంగదుఁడు చిత్రవర్మసభకు. 152

వ. ఆసమయంబున. 153

శా. ప్రౌఢోక్తిప్రతిభాస నింద్రుఁ డఖిలప్రత్యర్థిసేనామద
వ్యూఢోగ్రద్విపసింహుఁ డంధకవిపక్షోదగ్రపూజాక్రియా
బాధప్రజ్ఞుఁడు చిత్రవర్మధరణీపాలుండు చంద్రాంగదున్
గూఢాలింగితుఁగానొనర్చెనపుడుత్కంఠాయితస్వాంతుఁడై.

క. భానుప్రభుఁ డగునిషధ
క్ష్మానాథుఁడు చిత్రవర్మమహితపదములన్
సానందాశ్రుజలంబులఁ
దా నప్పుడు గడిగెఁ వినమితశిరస్కుం డై. 155

తే. అత్తలకు మ్రొక్కి వెండియు నార్యులైన
బాంధవులకును హితులకు బ్రాహ్మణులకు
వందనము లాచరించిన వార లతనిఁ
గాంచి జయవాక్యములను దీవించి రంత. 156

సీమంతినీపునర్వివాహఘట్టము

మ. పునరుద్వాహము సేయఁగాఁ దలఁచి యాభూపాలచంద్రుం
డు భూ,జనసన్మాన్యులు భూసురో త్తములు రాజశ్రేష్ఠులుం
దాను శా,స్త్రనిరూఢక్రియ నిశ్చయించి విలసత్సౌధం బలం
కారశో,భన మై యుండ నొనర్చె నప్పుడు సుహృద్బంధు
ప్రజ లెచ్చఁగన్. 157

క. భూసురభామినులు మహో
ల్లాసంబున భద్రగీతలలితో క్తులతో
నేసలు చల్లఁగ రత్నమ
యాసనమున రాకుమారుఁ డటు కూర్చుండెన్. 158

సీ. కమనీయతరశరత్సమయరాకాచంద్ర
బింబంబుక్రియ ముఖాబ్జంబు వెలయఁ
బ్రాభాతవేళావిరాజత్సరోజాత
సామ్యంబు లైనలోచనము లలర
వర్షావసరవిభాస్వ త్తటిద్వల్లి కా
మానితం బగుచు నెమ్మేను దనరఁ
దిమిరబంధురనిశీథినిదారకలమాడ్కి
వేణీలచితపుష్పవితతు లమర

తే. విశ్వకర్మవినిర్మితవివిధరత్న
చిత్రితసజీవసాలభంజిక యనంగ

వచ్చి కూర్చుండె జీవితేశ్వరునిపజ్జ
నిర్మలాపాంగి సీమంతినీలతాంగి. 159

క. శృంగారశేఖరులకును
మాంగల్యధురీణులకును మానధనులకుం
బంగారుపల్లెరంబుల
మంగళహారతుల నిడిరి మంజులవాణుల్. 160

క. ఆభోగయౌవనులకును
భ్రాభవధుర్యులకు సురభిభరత్రైలమునక్
శోభనములు పాడుచు హే
మాభలు దల లంటి రపుడు మంజులఫణితిన్. 161

క. కంకణరాజత్కరులకుఁ
బంకజనేత్రులకు పుణ్యభాగులకు సుమా
శంకరభక్తుల కప్పుడు
సుంకులు చల్లిరి శశాంకసుందరవదనల్. 162

క. పన్నగజాతీరససం
పన్నంబుగఁ దలలుఁ బులిమి మందోష్ణం బౌ
పన్నీటి జలకమార్చిరి
కన్నియకును రాసుతునకుఁ గామిను లంతన్. 163

ఆ. సుందరాంగులకును శుభచరిత్రులకును
రాజదంపతులకుఁ దేజ మలర
ధౌతవస్త్రములను దడియార్చి రప్పుడు
హారిణనయన లధికహర్ష మునను. 164

సీ. కట్టుంగనిచ్చిరి కనకాంబరంబులు
గమనీయసుందరాకారులకును

లలితార్ధశశిఫాలఫలకంబులను దివ్య
తిలకము ల్దీర్చిరి ధీరులకును
ఘుమఘుమామోదగంధము లలందిరి మేన
గుణరత్ననిధులకుఁ గొమరు మిగులఁ
బుష్పదామములు సొంపుగ నలంకారంబు
గా వ్రేసిరతివలు ఘనయశులకు

తే. హారకుండలమణికంకణాంగదాది
భూషణంబులఁ దొడిగిరి బుధసుతులకు
దీపితంబుగఁ జెక్కిట దృష్టిచుక్క
లింపుగ నొనర్చి రా రాజదంపతులకు. 165

వ. ఇవ్విధంబున నవ్వధూవరు లత్యంతశృంగారాభిరాము లై యాతోరణమున భేరీమృదంగాదితూర్యరవంబులును నానా బ్రాహ్మణపుణ్యాహఘోషంబులుమ పుణ్యాంగనాసహస్ర మధురగీతనిస్వనములును వందిమాగధస్తవనాదములుం జెలంగఁ గల్యాణవేదికాతలమున నొదుంబరభద్రపీఠంబునఁ గూర్చున్న సమయంబున. 166

శా. అన్యక్షత్రియగర్వపర్వతసుపర్వాధీశ్వరుం డైనరా, జన్య
శ్రేష్ఠుఁడు చిత్రవర్మవిహితాచారంబు దీపింపఁగా, ధన్యం
బయ్యె మదన్వయం బని పయోధారానుపూర్వంబుగా
గన్యాదానమొనర్చె నైషధునకుఁ గల్యాణలగ్నంబునన్.

క. జాంబూనదాంబరంబులు
గంబళములు భూషణములు గౌశేయకము
ల్దాంబూలము లాదిగ మో
దంబున విప్రుల కొసంగె ధరణీశుఁ డొగిన్. 168

మ. కలమాన్నంబులు పాయసంబులును శాకానీకము ల్లోష్ణతం
బులు పచ్చల్లుపదంశకాళిమధురాపూపంబులుం జారుల్‌
జలము ల్తేనియ లానవాలు పెరుగు ల్సంతుష్టిగా బంధుమం
డలితోభవ్యముగా భుజించిరివిశిష్టప్రీతినాదంపతుల్‌. 169

తే. భోజనానంతరమునఁ దాంబూలసురభి
గంధమాల్యాద్యలంకారకలితుఁ డగుచు
మిత్రబాంధవభృత్యసమేతముగను
సరససల్లాపముల నుండుసమయమునను. 170

ఉ. హల్లకగంధు లంతఁ బరిహాసము లొప్ప వరాన్వితోల్లస
త్తుల్లకకుసుంభకింశుకసుపుష్పరసంబులు మేనులందు రం
జిల్ల బరస్పరంబుగను జిమ్మనగ్రోవుల నించి యొంపిగాఁ
జల్లుచు బాంధవంబున వసంతము లాడిరి సంభ్రమంబుగన్‌.

శా. రూపస్తుత్యుఁడు ధర్మరక్షణవిచారుం డైనచంద్రాంగద
క్ష్మాపాలుండు నిజాంగనామణికి మున్నఁ తుశ్శ్రీవస్వామిచేఁ
దా పాతాళమునందుఁ దెచ్చినమహోద్యద్దివ్యభూషామణీ
లేపస్రగ్వసనాదికంబు నొసఁగెఁ లేనవ్వు మోమొప్పఁగన్‌.

క. అంతట మణిభూషణహరి
దంతఘుమంఘుమితగంధదామాన్విత యై
యొంతయుఁ దేజంబున నీ
మంతిని విలసిల్లె సర్వమంగళపగిదిన్‌. 173

వ. అంత. 174

మ. శరజన్మప్రతిమప్రతాపనిధి యాచంద్రాంగదుండంత భా
స్వరజాంబూనదచంద్రకాంతమణిశాజత్కుడ్య భాగంబుబం
ధురనీలామలవజ్రవేదికము కస్తూరీవిలిప్తంబు భా

స్ఫురతేజోమణిదీప్త మైనశయనాగారంబుఁ జేరెన్వెసన్.

ఉ. కల్పతరుప్రసూనఫలగంధశుభాక్షతసంయుతంబు సం
కల్పభవప్రతాపజనకం బగులాలితహంసతూలికా
తల్పమునందు రాసుతుఁడు దర్పకరూపధరుం డమోఘసం
కల్పుఁడు విశ్రమించె శితికంఠపదాంబుజభక్తియుక్తుఁడై.

క. అంత భవానీపదయుగ
చింతామృతపానపరవశీకృతవిమల
స్వాంతంబున నచటికి సీ
మంతిని జనుదెంచె రతిసమాకృతి వెలయన్. 177

క. ఈవీరపతివ్రతయును
దైవయోగమునఁజేసి తనపతిఁ బడసెం
గావున నీపుణ్యాంగన
సావిత్రికిఁ బ్రతి యటంచు జనులు నుతింపన్. 178

మత్తకోకిల—

వచ్చియున్నతలోదరిక్ శుకవాణిఁ జూచి కరంబులక్
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి మిక్కిలి కూర్మిఁ జెక్కిలి నొక్కుచుం
మచ్చిక ల్దనరార దీయనిమాటలాడుచుఁ బ్రేమతోఁ
బచ్చవిల్తునికేళి కప్పుడు పైకొనెం దమి మీఱఁగాన్. 179

ఉ. రాజకుమారుఁ డంతఁ బరిరంభణచుంబనబంధనంబులక్
రాజితదంతఘాతనఖరక్షతముఖ్యవిమర్శనంబులక్
రాజమరాళయానమధురాధరనీరదనీలవేణి నా
రాజతనూజఁ గూడె రతిరాజవినోదము లుల్లసిల్లఁగన్. 180

వ. ఇవ్విధంబున నాదంపతు లన్యోన్యప్రేమాతిశయంబులం
గొంత ప్రొద్దు సురతానుభోగములఁ దృప్తిఁబొంది తత్పార

వశ్యమున సుఖనిద్రం జెంది ప్రభాతకాలమున మేల్కాంచి గౌరీశ్వరధ్యానపరాయణుఁడై మంగళస్నానాదికృత్యంబులు శివపూజావిధానంబు లాదిగాఁ గల కార్యకరణీయంబులు నిర్వర్తించి తదనంతరమున మధురాహారంబుల సంతుష్టిం జెందియుండి రంత కతిపయదినంబులకుఁ జంద్రాంగదుండు నిజకళత్రసమేతంబుగాఁ గ్రమ్మఱి నిజరాజధానియగు నిషధపురమునకుంబోవ సమకట్టి యున్న యన్న రేంద్రనందను నభిప్రాయం బెఱింగి. 181

క. విశదయశుండు తదీయ
శ్వశురుం డగుచిత్రవర్మ జామాతకు ధీ
కుశలునకు నరణ మిచ్చెను
దశసాహస్రాశ్వగజరథప్రకరంబుల్. 182

క. మున్నుగ నాత్మతనూజకు
మన్నించి యమూల్యవస్త్రమణిభూషణముల్
చెన్నలర నిచ్చె నప్పుడు
గన్నుల నానందబాష్పకణములు దొరఁగన్. 183

ఆ. మఱియు వివిధగంధమాల్యమృగీమద
కుంకుమాంజనార్ద్రసాంకవములు
దగ సహస్రదాసదాసీజనంబులు
గ్రామశతము లొసఁగెఁ గరుణ వెలయ. 184

వ. ఆసమయంబున. 185

చ. తనగురునాజ్ఞఁజేసి నిషధప్రభునందనువెంట వచ్చిత
జ్జనకళత్రబాంధవుల సన్నిధిఁ జేర్చి యతండు సాదరం
బున మరలింప నాభుజగపుంగవనందనుఁ డాక్షణంబునం

జని దనుజాన్వితంబుగ రసాతలలోకముఁ జేరెఁ గ్రమ్మఱన్.

వ. తదనంతరమునఁ జిత్రవర్మమహీపతిచేత ననుజ్ఞాతుం డై నిజ కళత్రం బగుసీమంతినిఁ దోడ్కొని చంద్రాంగదుం డనేక సేనాపరివృతుం డై కతిపయదినములకు నిజనగరమునకువచ్చి శుభముహూర్తమునఁ దూర్యరవములు భూసురాశీర్వాద నాదములు చెలంగ శుద్ధాంతప్రదేశము గావించి జననీజనకు లకు గురుబంధుజనములకుఁ బ్రణామంబు లాచరించి వారల యాశీర్వాదములు గైకొని పరమానందమున సుఖంబుండి రంత. 187

సీ. అంత శుభాచార మైనసీమంతిని
యత్తమామలకును హర్ష మొసఁగ
బంధువర్గములకు బ్రాహ్మణోత్తములకు
నతిభక్తి వందనం బాచరింప
నాపతివ్రత నంద ఱాశీర్వదించిరి
సతతంబు సౌభాగ్యవతియుఁగాఁగ
మఱియును దదన్వితమాహాత్మ్యమునకును
లాలిత్యమునకు సుశీలతకును

తే. వినయగాంభీర్యధైర్యవివేకములకు
సకలజనములు చూచి విస్మయము నొంది
రట్లు శ్వశురులు కోడలి నభినుతించి
యిది సురాంగన యని మది నెంచి రపుడు. 188

ఉ. మింటను సిద్ధచారణులు మేదినియందు మనుష్యులున్వినిం
పుంటకపుణ్యశీల సుభగత్వము గల్గినదీని కల్ల ము
క్కంటివధూటి సాటి యగుఁ గాని తదన్యులు గారటంచుఁ జే

గంటలకైవడిం బొగడఁగా నుతికెక్కి జగత్ప్రసిద్ధిగన్. 189

తే. లలన యీరీతి యాత్మవల్లభునిఁ గూడి
భయము నయమును బ్రియమును భక్తి గలిగి
స్నానజపపానభోజనశయనములను
సంతతంబును సంతుష్టి సలుపుచుండె. 190

ఉ. రాజతనూజ మద్వ్రతపరత్వమునం బతిఁ గంటినంచు వి
బ్రాజితసోమవారముల రాజకళాధరుఁ బార్వతిం జగ
త్పూజితులం భజింపుచును భూసురదంపతులన్ ముదంబునన్
బూజలు సేయుచుండె నిజపూర్వభవార్జితపుణ్యవైఖరిన్. 191

వ. అంత. 192

సీ. నిషధదేశం బేలునిర్మలాచారుండు
భానుతేజుం డింద్రసేనవిభుఁడు
ఆరాజనందనుం డయ్యెఁ జంద్రాంగదుం
డతనిపట్టపుదేవి యనఁగ వెలసి
సీమంతినీమణి సీమంతిని యనంగ
దీపించు నీధరిత్రీతలమున
సోమవారంబుల సోమశేఖరు సోమఁ
బూజించి దంపతిపూజ సల్పి

తే. కామధేనువుకైవడిఁ గామితార్థ
జాలము లొసంగు ననుచును సకలదిశల
యందుఁ బేరయ్యె నపుడు రాకేందువదన
వనజదళనేత్ర యాచిత్రవర్మపుత్రి. 193

వ. అంతఁ గొంతకాలమునకు నయ్యింద్రసేనమహీనాథుండు
నిజరాజ్యభోగసుఖములయందు విరక్తుం డయి తదనంత

రంబున నిజకుమారుఁడైనచంద్రాంగదునకుఁ బట్టముఁగట్టి
సకలసామ్రాజ్యభారధురంధరుంగా నియమించి భార్యాసమే
తుండయి వనమునకుం జని యచ్చట వానప్రస్థాశ్రమున
మహాఘోరతపం బాచరించి దేహము విడిచి భార్యాసమేత
ముగా దివ్యవిమానారూఢుండయి సిద్ధచారణులు సేవింప
శివలోకమున శివసాయుజ్యము నొందిరని చెప్పిన విని పర
మాశ్చర్యము నొంది శౌనకాదిమహామునులు క్రమ్మఱ
సూతుని కిట్లనిరి. 194

క. మామనములు రంజిల్లఁగ
హైమవతీశ్వరపదార్చనాసాదితమౌ
సీమంతినీప్రభావం
బేమైనను గలిగెనేని యెఱిఁగింపు మొగిన్. 195

క. కొననుండి చెఱుకు మొదటికిఁ
దినదినఁగా మధుర మైనతెఱఁగున నిటలా
క్షునిదివ్యచరిత్రంబులు
వినవినఁగా మాకు మిగుల వేడ్క జనించెన్. 196

వ. అని యడిగిన నమ్మహామునులకు సూతుం డిట్లనియె. 197

ఉ. వింతలు దన్మహత్వములు విప్రియమై వ్రతనిష్ఠ సల్పుచుఁ
గంతువిరోధిసత్కరుణఁ గ్రమ్మఱ లబ్ధనిజేశ యయ్యె నా
నెంతపతివ్రతాతిలక మెంతటినిశ్చలచిత్త యూర సీ
మంతినిసత్ప్రభావగరిమంబు గణింపఁ దరంచె యేరికిన్. 198

తే. అమ్మహాపుణ్యసాధ్వి మహత్వ మొక్క
చిత్రకథఁ జెప్పెద వినుండు మైత్రి వెలయ
నదియుఁ గల్యాణదాయకం బది మనోజ్ఞ

మది సమస్తాఘహరణమై యలరుచుండు. 199

వ. అది యెట్టిదనినఁ జెప్పెద నాకర్ణింపుఁడని సూతుం డిట్లనియె.

క. శ్రీరాజరాజవిభవా
ధార మగు విదర్భరాజధానీమణికిఁ
జేరువయే భూరమణీ
హారం బన నొక్కయగ్రహారము వెలయున్. 201

క. అందు వరమిత్రుఁ డను నిం
పొందఁగ సారస్వతుఁ డన భూసుతయశులై
యుందురు భూసురు లిరువురు
సందేహము లేక సకలశాస్త్రజ్ఞులునై. 202

సుమేధసోమవంతుల చరిత్రము

క. వరమిత్రునిఘనతనయుఁడు
వరఁగు సుమేధుం డనంగ భాసురకీర్తి
స్ఫురణుఁడు సారస్వతునకు
వరపుత్రుఁ డొకండు సోమవంతుఁ డనంగన్. 203

శా. ఆవిప్రోత్తమసూనులొండొరులుఁదుల్య ప్రాయులై సూక్ష్మమే
ధావిభ్రాజితులై కృతోపనయనోద్యత్సర్వసంస్కారులై
వేవాచాకళాధురంధరులునై చంద్రార్కసంకాశులై
శ్రీవిద్యాధికులైరి వారలు విపశ్చిన్ముఖ్యులో నాజనుల్. 204

శ. అకుటిలమతు లయ్యిరువురు
సకలపురాణేతిహాసశాస్త్రాగమము
ల్ప్రకటముగ నభ్యసించిరి
యకలంకవచోవిభూతి నార్యులు మెచ్చన్. 205

వ. ఇవ్విధమునంబెరుగుచు సమస్తవిద్యాప్రవీణులును వివాహ సమయోచితతారుణ్యధురీణులును నైన కుమారులం గనుం గొని తజ్జనకు లిట్లనిరి. 206

ఉ. పుత్త్రకులార మీరు పరిపూర్ణవయస్కులు గాన నిప్పు డి
ద్ధాత్రిం బరిభ్రమించి వసుధాతలనాథుల నాశ్రయించి సు
క్షేత్రపరిగ్రహార్థముగఁ జేయుఁడుయత్నము మీకు నుత్తమ
శ్రోత్రియు లంచు నిత్తురు వసుప్రకరంబులనమ్మహీపతుల్. 207

క. పదపడి పరవాదములకు
నెదురెవ్వరు లేకయుండ నింపు దలిర్పఁ
జదివితిరి వేదశాస్త్రము
లిది సమయము యాచకమున కేగుఁడు మీరల్. 208

తే. శైశవం బాదిగా సర్వసంస్కృతులును
వ్రతము లొనరించితిమి బహుశ్రుతుల మైతి
మిపుడు వృద్ధుల మైతి మే మెంచి చూడ
శక్తులము గాము దేశసంచారమునకు. 209

క. మీరలు పదియేడేండ్లకు
మారులు విద్యాప్రసంగమహిమ విదర్భ
క్ష్మారమణు నడిగి యర్థం
బారూఢిగఁ దెచ్చి పెండ్లియాడుఁడు వేగన్. 210

వ. అని పలికిన నిజజనకులవాక్యములకు సమ్మతించి బ్రహ్మచారు లైన యయ్యిరువురు విదర్భరాజుసముఖమునకుం జనిన నమ్మహీనాథుండును బ్రత్యుత్థానపూర్వకంబుగా వారలం బూజించి యథార్హపీఠంబులం గూర్చుండ నియోగించి యుండునంత. 211

శా. ఛందోవ్యాకరణప్రతర్కఘనశిక్షాజ్యోతిషప్రక్రియా
సందర్భంబు లుపన్యసింపుచును రాజశ్రేష్ఠు మెప్పించి సా
నందస్వాంతునిగా నొనర్చివివిధామ్నాయోక్తమంత్రాళిచే
సింధూద్రవమిశ్రితాక్షతఫలాశీర్వాదము ల్చేసినన్. 212

క. మెచ్చి నరపాలుఁ డప్పుడు
మచ్చికతో ననిరొ నాకుమారవరులతో
నిచ్చటికి మీర లిరువురు
వచ్చుటకును హేతు వెద్ది వచియింపుఁ డనన్. 213

ఆ. వార లిట్టు లనిరి వసుధేశు గనుఁగొని
విత్తవిరహితులము విప్రవరుల
మట్లుగాన నిచటి కస్మద్వివాహార్థ
మరుగుదెంచితిమి ధనాభికాంక్ష. 214

క. అని వారు దెలియ నుడివిన
విని యానృపకుంజరుండు విప్రాత్మజులం
గనుఁగొని యిట్లని పలికెను
ఘనహాస్యరసంబు బాహ్యకము కాకుండన్. 215

సీ. విప్రనందనులార వినుఁడు నావచనంబు
విపులార్థసంసిద్ధి వెలయు మీకు
సదమలచారిత్రి చంద్రాంగదునిపత్ని
సీమంతిని యనంగఁ జెలువుగాంచి
సోమవారంబున సోమశేఖరుపూజ
లాచరింపుచును నిరంతరంబు
దంపతిపూజ లత్యద్భుతంబుగఁ జేసి
తుష్టిగా నొసఁగు నభీష్టధనము

తే. గాన మీలోన మీరా లొక్కరుఁడు యువతి
యొకఁడు పురుషుండుగా వేష మొనర దాల్చి
పోయి యాసాధ్వీమందిరంబున భుజించి
ధనము గొని రండు మత్పున్ని ధానమునకు. 216

చ. అని వచియించిన న్వీని మహాభయ మందుచువి ప్రసూనులి
ట్లనిరి నరేంద్రచంద్ర తగునా మిముబోంట్లకు నిట్టులాడఁగా
జనకులపట్ల దేవతలసన్నిధి సద్గురులందు రాజులం
దునుగపటు ప్రయత్నుఁ డగుదుర్మతిదాఁ జెడు సాన్వయంబుగన్.

ఉ. ఎన్నఁగ మేముభూసురకులేంద్రులముఁ బహువేదశాస్త్రసం
పన్నుల మిట్టికాపటికభాషణ మర్హమె మాకుఁ గైతవ
చ్ఛన్నమనుష్యసంతతికి సాధ్వీసముఁ గలుషంబువైరముఁ
బన్నుగ నిందయుం గలుగు బార్థివశేఖర సత్య మారయన్.

వ. నరేంద్రా భవదీయశాసనమున నిషధపురమున కెట్లు పోవ
నేర్తుము కౌటిల్యమార్గమున సంచరింపుచున్న మ మ్మెవ్వరే
నియు నెఱింగిన దండనార్హులమగుదుము కులశీలవిద్యా
గుణములఁ బ్రయోజనము లగులజ్జాభిమానములు
దొలంగుఁ గావున నే మిట్టి కార్యమునకుం బోవుట
యర్హంబు గా దని పలికిన నవ్విప్రకుమారులవచనంబు
లాకర్ణించి వెండియు నాభూవరుం డిట్లనియె. 219

క. దేవ గురు జనక జననీ
భూవరశాసనము గడచు పురుషులు గలరే
యేవిధమున కర్తవ్యము
గావున నాయాజ్ఞ మీఱఁగారాదు సుమీ. 220

క. శుభమైన నశుభమైనను
ప్రభువులు వచియించినట్టిపలుకులు వినినన్
విభవంబు లబ్బు నిజముగ
నభయము సమకూఱు నమ్మహాత్ముల కెపుడున్. 221

క. మీరెల్ల మదీయాజ్ఞా
ధారకులై యుండవలయు దథ్యం బనినన్
ధీరమతి సమ్మతించిరి
వా రఘుపు విదర్భరాజువచనంబులకున్. 222

వ. ఇట్లు సమ్మతించిన యావిప్రకుమారుల యభిప్రాయంబెఱింగి యాభూవరుండు. 223

క. సారస్వతసుతుఁ డాగమ
పారజ్ఞుం డైనసోమవంతున కెలమి
న్నారీవేష మొనర్చెను
హారిద్రాంజనవిభూషణాంబరమణులన్. 224

సీ. కటిభాగమున దివ్యకౌశేయము ధరించి
నుదుటఁ గుంకుమరేఖఁ గుదురుపఱిచి
ప్రచురతాళంబుల గుచమండల మమర్చి
సొగసుగా మృదులకంచుకముఁ దొడిగి
నీలవస్త్రమునఁ బెన్నెరివేణిఁగ నొనర్చి
ప్రవిమలం బైనపుష్పములు దురిమి
రాణింప మొలను నొడ్డాణంబు బిగియించి
చెక్కిళ్ల మకరిక ల్చక్కఁ దీర్చి

తే. కరములను రత్నకంకణాంగదము లమరఁ
గర్ణములయందుఁ బాజులకమ్మ లొప్పఁ

గంధసూత్రాదిభూషణకలితుఁ డగుచు
సోమవంతుఁడు కృత్రిమభామ మయ్యె. 225

క. క్షితిపతియాజ్ఞావిధమున
నతిశయసౌందర్యవంతు లావిప్రులు దం
పతివేషంబులు దనరఁగ
రతికుసుమాయుధులమాడ్కి రంజిల్లిరొగిన్. 226

వ. ఇట్లు రాజానుశాసనంబున నాబ్రహ్మచారులిరువురు కృత్రిమ దంపతివేషంబులు ధరియించి కాఁగలయర్థంబు లవశ్యం బుగా ననుభోక్తవ్యంబులని ధైర్యం బవలంబించి కతిపయ దినప్రయాణంబుల్క్ జని ఘని యభ్రంకషమణికాంచన సౌధప్రాకారగోపురంబును నిజవైభవపరాభూతగోపురంబును నగునిషధపురంబుం బ్రవేశించి తత్పట్టణవిలాసంబు లాలోకింపుచు రాజమార్గంబున నరుగుదెంచి యచ్చట నానాదేశ సమాగతబ్రాహ్మణవధూవరులం గాంచి వారలుం దామును రాజమందిరద్వారంబు చేరువ నుండునంత. 227

క. ఆవేళ సోమవారము
గావున సుస్నాత యగుచుఁ గౌతుకమున నా
భూవరపత్నియును మహా
దేవాగారంబు సొచ్చెఁ దేజం బలరన్. 228

క. ఆసమయంబున నచటికి
భూసురముఖ్యులును మఱియు భూసురవనితల్
హాసోల్లాసముఖంబుల
నాసాధ్వీమణిని జేర నరిగిరి వరుసన్. 229

తే. మేదురంబుగ వాద్యత్రనాదములును

వేణువీణారవంబులు వేదనాద
ములును ఘంటాఘణత్కారములును శంఖ
నిస్స్వనంబులు దిక్కుల నిండె నపుడు. 230

సీ. కదళికా స్తంభసంగతచతుర్ద్వారంబు
పల్లవతోరణభ్రాజితంబు
హరితరాంకవవితానాలంకృతంబును
బహురంగవల్లికాభ్రాజితంబు
ఫలపుష్పమంజరీపరిమళోపేతంబు
దేదీప్యమానప్రదీపకంబు
... ...
తే. మణిమయం బైనకల్యాణమంటపమున
బృథులసౌవర్ణమయరత్నపీఠమునను
వెలయఁ గూర్చుండి నిషధభూవిభునిసాధ్వి
చిత్తమలరంగఁ బూజలు సేయుచుండె. 231

సీ. ధ్యానంబు గావించెఁ దరుణేందుమౌళికి
నావాహన మొనర్చె దైవపతికి
భద్రాసనం బిచ్చెఁ బార్వతీధవునకు
నర్ఘ్యం బొసంగెఁ గాలాంతకునకు
నభిషేకములు జగత్ప్రభునకు నొనరించె
వస్త్రయుగ్మము కృత్తివాసునకును
శ్రీగంధతిలకంబు శివునకు నలరించె
నక్షతంబులు జగద్రక్షకునకుఁ
తే. గుందమందారబిల్వమాకందవకుళ
చంపకాశోకపున్నాగజలజములను

బూజ లొనరించె రవికోటితేజునకును
సొరిది సీమంతినీభామ సుగుణధామ. 232

క. సౌరభ్యధూప మొసఁగెను
వారిధితూణీరునకును వైభవ మలరఁ
నీరాజన మిచ్చెను క
ర్పూరముతోడను భుజంగభూషణధృతికిన్. 233

క. ధిషణావతియై మణిమయ
చషకంబున మధురభక్ష్యశాల్యోదనముఁ
నిషధేంద్రపత్ని శివునకు
వృషభేంద్రతురంగునకు నివేదన మొసఁగెన్. 234

క. లక్షణవతి యగు నాసతి
నక్షత్రపుహారతిచ్చె నవరత్నములఁ
రక్షితలోకత్రయునకు
దక్షసుతాసహితునకు నత్రాణునకున్. 235

తే. వంశపావని యాచిత్రవర్మపుత్రి
పుష్పములు దోయిట ఘటించి బుధులు దాను
మంత్రపుష్పంబు లొసఁగిరి మహితవృత్తిఁ
జంద్రమౌళికిఁ గారుణ్యసాంద్రమతికి. 236

క. మేరుశరాసనునకు బృం
దారకవినుతునకు సచ్చిదానందునకుఁ
గూరిమిఁ బ్రదక్షిణనమ
స్కారంబు లొనర్చె నపుడు గజగామినియున్. 237

చ. దురితవిపద్దశావ్యసనదుస్సహతాపభయాశుభాళి బం
ధురతరసంసృతిప్రకటదోషముల న్విదళించి ప్రోవుమీ

స్మరహర చంద్రశేఖర భుజంగవిభూషణయంచు భక్తి న
ప్పరమపతివ్రతామణియు భావములోనఁ దలంచె నీశ్వరున్.

చ. శరణు గిరీంద్రజారమణ చంద్రకళాధర కాలకంధరా
శరణు మహోత్త హేమగిరిచాప మహేశ్వర భక్తవత్సలా
శరణు విరించివిష్ణుముఖసన్నుత భద్రఫలప్రదాయకా
శరణు వియన్నదీధర భుజంగవిభూషణ దీనపోషణా. 239

చ. జయజయ రక్తబీజదనుజాధిప శుంభనిశుంభమర్దనీ
జయజయ ఖడ్గఖేటశరచాపగదాంకుశశూలధారిణీ
జయజయ భోగభాగ్య జయ శాశ్వతభద్రఫలప్రదాయినీ
జయజయ యోగిమానసవిశంకరి శాంకరి విష్ణుసోదరీ. 240

క. భువనత్రాణసుధాకర
భవభాంగకర త్రిశూలధారణ శంభో
శివ శంకర మృత్యుంజయ
భవహర మాం పాహి పాహి భర్గనిధానా. 241

క. జపమంత్రవ్రతనిష్ఠా
తపములు సలుపంగ నోపఁ దథ్యముగ భవ
త్కృపఁ నమ్మియుండెదను నా
యపరాధంబులు సహింపు మార్తశరణ్యా. 242

వ. అని బహుప్రకారంబులం బ్రార్థింపుచు శంఖకాహళఘంటా
రవంబులు చెలంగ ననేకచత్రచామరకుముదాదిరాజోపచారం
బులం గొంతప్రొద్దు సేవ గావించి తదనంతరంబున శివ
మంత్ర పారాయణమును శివపురాణశ్రవణమునుం గావింపు
చున్నంత. 243

తే. ఇవ్విధంబున నాపార్వతీశ్వరులకు

సురుతరంబుగఁ బూజామహోత్సవంబు
లింపుతోఁజేసి మఱి విప్రదంపతులకు
సొంపు మీఱఁగఁ బూజ కావింపుచుండె. 244

ఉ. రాజనిభాస్య యానిషధరాజకుటుంబిని భక్తి మీఱి వి
భ్రాజదుమామహేశులుగ భావనఁ జేయుచు నైజమానసాం
భోజమునందు నిశ్చలత భూసురదంపతిపక్షి కెంతయుం
బూజలొనర్చెభస్మమయపుష్పసుగంధములంబ్రియంబునన్.

క. ఆసమయంబునఁ గృత్రిమ
భూసురదంపతు లటించు బుద్ధిఁ దెలిసి సో
త్కాసము మనమునఁ దోఁపఁగ
నాసీమంతినియు వారి నారాధించెన్. 246

క. ఒకరుని భవానిగను వే
ఱొకరుని శంకరుని గాఁగ నూహింపుచుఁ దా
నకుటిలమతిఁ బూజించెను
శుకవాణి దరస్మితాస్యశోభిత యగుచున్. 247

క. వనజాక్షి యిట్లు బ్రాహ్మణ
జనములకును షోడశోపచారంబులఁ బూ
జనము లొనరించె మణిశా
చనభాజనభోజనములు సరవి నొనర్చెన్. 248

సీ. శాల్యోదనంబులు సద్ఘృతంబులు
మొలక బెడలపప్పు మోదకములు
గలవంటకంబు లప్పడములు వడియంబు
లతిరసములు వడ లామవడలు
పరమాన్నములు దేనె ఫలరసప్రకరంబు

లిడ్డెన ల్పులగంబు లడ్డువములు
నూరుబిండులు నల్ల నూరుగాయలు నావ
పచ్చళ్లు పెరుగులు పానకంబు

తే. లాదిగా గలుగుభక్ష్యభోజ్యము లొసంగి
భూసురేంద్రుల కపుడు దాంబూలములును
దక్షిణ లొసంగి యంతఁ బ్రదక్షిణముగ
వందనము లాచరించె నవ్వనరుహాక్షి. 249

శా. శిష్టాచారము తప్పకుండఁగఁ దదాశీరక్షతోఘంబులన్
హృష్టస్వాంతముతోడఁగైకొని శుభశ్రీకామయై యంతటన్
మృష్టాన్నంబులఁ దృప్తిఁజెందినధరిత్రీదేవతాశ్రేణికిన్
స్పష్టార్థంబు లొసంగిపంపె మరలన్ హేమాంగి లీలాగతిన్.

క. తదనంతరమున నాసతి
ముదమున మృష్టాన్న పానములఁ బరితుష్టిం
బొందలుచుఁ బతికి హితంబుగ
సదమలమతి నుండె నపుడు సఖులుం దానున్. 251

వ. అంత దేశాంతరసమాగతబ్రాహ్మణప్రకరంబు లారాత్రి యచ్చట వసియించి మరునాఁడు నిజనివాసములకుం జనిరంత నాకృత్రిమదంపతులు పరజనసందర్శనభీతులై యపరరాత్రంబున మేల్కాంచి గృహములకు సత్వరప్రయాణమునఁ జనుచుండి రాసమయంబున. 252

శా. శ్రీరంభిల్లఁగఁ బూర్వరాత్రమున నాసీమంతినీదేవి దా
గౌరీశంకరులంచుఁ జిత్తమున సంకల్పించి పూజించుటం
దారుణ్యాకృతిభూసురుండు పురుషత్వంబు నిస్సర్జించి కాం
తారూపంబు ధరించినిల్చినపు డత్యాశ్చర్యముం దోఁపఁగన్.

క. ఈరీతిని బ్రభవించిన
తారుణ్యవతీలలామ దర్పకవిశిఖా
సారాహతిఁ బరవశయై
మీఱి రతిప్రీతి నల సుమేధుని జీరెన్. 254

ఆ. నిలువు నిలువు రమణ నీవు పోవఁగనేల
పుష్పఫలవితానపూర్ణమైన
యీవనంబుఁ జూడు మిచ్చోట వసియించి
కామకేళి నన్ను గారవింపు. 255

ఆ. అని వచింపుచుండ నయ్యింతి వలుకుట
హాస్య మనుచుఁ దలఁచి యాద్విజుండు
పడుచుఁదనముసుద్దు లుడిగి మౌనంబున
రమ్మటంచు సత్వరముగ నరిగె. 256

ఉ. వల్లభ నిల్వుమంచుఁ జెలువంబుగ నడ్డము వచ్చుఁ ద్రోవకు
న్నెల్లనె మాటలాడు దమి మించెఁ దిరంబుగ నాదువాశ్యము
ల్లల్లలు గావటంచు బిగి కౌఁగిటఁ జేర్చును మోవి యాను నా
పల్లవపాణి పంచశరభల్లహతి న్నిలుపోప కెంతయున్. 257

క. ఈ లెఱుఁగున నాకామిని
చేతోజాతప్రయుక్తచేష్టలు వెలయఁ
భూతము సోఁకినరీతిని
గోఁతికి శివమెత్తినట్లు కొంత నటించెన్. 258

వ. ఇట్లు కామోన్మాదంబునఁ బ్రవర్తించునయ్యింతిం గనుంగొని
సుమేధుండు నిజకృతం బయినరహస్యకార్యము ప్రకాశం
బగునో యనుతలంపున భయమును జెంది యి ట్లనియె. 259

మ. తగునే యిట్లు కుచేష్టలం బడఁగ నిత్యబ్రహ్మచర్యుండవై

తగ సారస్వతవిప్రనందనుఁడవై తర్కాగమామ్నాయపా
రగమేథానిధివై జితేంద్రియుఁడవై రంజిల్లునీవిట్లు దు
ర్భగకాంతాకృతి సంచరింప నగరే బంధుద్విజగ్రామణుల్.260

చ. పురుషుఁడవెంచిచూడ ననబోఁడివిగావు విగర్హితోక్తులక్
సరసము లాడఁగాఁజనదుచయ్యన బోవుపమన్ననింతి భూ
సురసుతుఁజూచి పల్కెఁబురుషుండనుగాను వధూటి గానిన
న్నరయుము నేనుసోమవతినంచునుజూపెనిజాంగకంబునన్.

వ. ఇట్లు చూపిన. 262

మ. తరుణీరూపవతిన్యథార్థవిలసద్ధమ్మిల్లతుంగస్తనిన్
హరిణీలోచనఁ జంద్రబింబవదనన్ హార్యక్షమధ్యాంచితన్
హరినీలాలకవిద్రుమాధరగరీయశ్రోణి నత్యంతసుం
దరి నాసోమవతిన్గనుంగొనియె నద్ధాత్రీసురుం డంతటన్. 263

క. కని యత్యాశ్చర్యంబును
ఘనతరభీతియును దోఁప గంపితగాత్రుం
డును నతిచంచలచిత్తుం
డును నై యతఁ డూరకుండె దుర్ముఖుఁ డగుచున్. 264

వ. ఇవ్విధంబున నేమియుం దోఁచక వెఱఁగుపడి యున్న
యాద్విజకుమారునిం గాంచి నిజానురాగంబునఁ గామో
న్మాదంబు దోఁప నవ్వరారోహ వెండియు ని ట్లనియె. 265

సీ. మదనసుందర నీవు మానముద్ర వహించి
చిత్తంబు వెలయ భాషింపవేమి
దైవకృతం బిది తప్పింప వచ్చునే
యనుభవింపకతీర దజానకై న
వంచకుఁ డైనభూవరుని జేరఁగనేల

దంపతివేషము ల్దాల్పు నేల
మనము వల్దనక సమ్మతమంది రానేల
యమ్మానినిసమక్షు మరుగనేల

తే. యాపతివ్రత యిది సిద్ధ మగునటంచుఁ
జిత్తమున నెంచి యిట్లు పూజింపనేల
నంతమాత్రన యిటులొట యద్భుతంబు
లింతయుఁ బురాకృతం బని యెఱుఁగవలయు. 266

క. భువిలోన ధూర్తమానవు
లెవరైనను గాని పరులగొడలను నతికై
తవ మొనరించినమాత్రన
నవితథముగ ధాత్రి నశ్యలగుదురు వారల్. 267

క. మనమందిరమున కిప్పుడు
మన మరిగినఁ బురుషభావ మగపడకున్న
న్మనవారియనుమతంబున
మన మిద్దఱమును వివాహ మొందము నెమ్మిన్. 268

ఆ. చింతసేయవలదు శివునిపాదము లాన
సమ్మదముగ నుండు నెమ్మనమునఁ
గాఁగలట్టిపనులు గాకమానవటంచుఁ
బలికి యంత వలపు నిలుపలేక. 269

వ. వెండియు నమ్మహీసురకుమారునితో నమ్మానిని యి ట్లనియె.

చ. జనరహితంబు పుష్పఫలసంయుతమంజునికుంజపుంజరం
జనము మయూరకీరపికషట్పదముఖ్యసమస్తపక్షిని
స్వనితముఁ గామినీపురుషసంగమయోగ్యనివాస మైనదీ
వనమిటు చూడుమిందు రతివల్లభకేళి చరింత మొప్పఁగన్.

వ. అని పలికి. 272

ఉ. అంగజుఁ డేయుపుష్పవిశిఖాహతి కోర్వఁగలేక యాత్మ ను
ప్పొంగుచు లజ్జ బోవిడిచి మోహభరంబును జెంది యప్పుడ
య్యంగన ప్రాణనాథుమధురాధరమున్మునిపంటనొక్కి-యా
లింగన మాచరించెఁ దరళీకృతచిత్తము తత్తరింపఁగన్. 273

వ. ఇవ్విధమున నతిశయప్రేమాతిరేకంబునం బయిం బడి
యున్నయమ్మానిని నాభూసురసుతుండు సాంత్వవచనమ్ముల
నెట్టకేలకు ననునయించెఁ గ్రమ్మఱ నవ్విప్రమిథునంబు నిజ
గృహములకుం బోవుచు నహో సీమంతినీప్రభావంబు
మహోశ్చర్యకరంబని మనంబునం బొగడుచుఁ జనిరంత. 274

క. గృహమున కేతెంచిన తన
దుహితను వీక్షించి కినుక దోఁప గురుండు
న్మహిళారూపం బేమని
యహితోక్తుల నడుగఁ జెప్పి రాద్యంతంబుల్. 275

క. వినినంతమాత్రలో న
జ్జనకులు సక్రోధు లగుచు సరభసముగ నా
జనపతికడ కరుదెంచిరి
తనయాన్వితు లగుచు మదిని దత్తరపడుచున్. 276

వ. అంత నాభూవరుం జూచి సారస్వతుం డి ట్లనియె. 277

శా. శుద్ధశ్రోత్రియు మత్కుమారు గతదోషున్నామినీవేషస
న్నద్ధుం జేసినకారణంబునఁ దగ న్నారీస్వరూపంబు దా
సిద్ధంబయ్యెఁ దదేకపుత్రకుఁడనై జీవింప నెట్లోర్తు నీ
యుద్ధారంబిటులయ్యె నీవు కపటోద్యోగుండవుర్వీశ్వరా.

క. మాండవ్యదండకమండలు

రంజితవటుచర్య లుడిగి రమణీమణియై
మంజుతరభూషణహరి
ద్రాంజనసిందూరకాదు లమర ధరించెన్. 279

క. సుతపీనులైనవారల
పితరులు పరికింప లుప్తపిండోదకులై
సతతము నిరాశు లగుదురు
క్షితివర మద్గతికి నేమి చెప్పెదొ చెప్పుమా. 280

తే. స్నానసంధ్యాదివిధులును జపతపములు
వేదపారాయణంబులు నీటఁ గలిపి
నాతిచందంబుఁ దోల్చిన నాదుసుతున
కెట్లు గతిగల్లు రాజ నీ వెఱుఁగఁ బలుకు. 281

వ. అని బహుప్రకారంబుల నిష్ఠురభాషణంబు లాడుచున్న సారస్వతునివాక్యంబు లాకర్ణించి యాభూపాలుం డతివిస్మయ మానమానసుండయి తనమనంబున నిట్లని వితర్కించె. 282

మ. పరిహాసార్థముగాఁగ నీద్విజసుతుఁ భామాకృతిఁ బంపినం
బురుషత్వంబుఁ బరిత్యజించి సతియై పాల్పొంద విచ్చేసెఁ గ్ర
మ్మఱ నౌరా గిరిజామహేశ్వరులసామర్థ్యంబుఁ దద్భక్తభా
సురమాహాత్మ్యము లెంచిచూడభువిలోఁజోద్యంబులై కన్పడున్.

కం సీమంతినీప్రభావము
లేమని వర్ణింపఁ బురుషుఁ డెంతయుఁ దలఁపఁ
సీమంతినియై నిలిచెను
నామగువతపంబు లెన్న నజునకు వశమే. 284

సీ. అని వితర్కింపుచు నావిదర్భాధీశుఁ
డాప్తమంత్రులు దాను నాఱుణమున

దాపసో త్తము భరద్వాజుని రప్పించి
యమ్మహాముని నాథునసుమతమున
నావిప్ర లిరువురు నాత్మజయుతముగాఁ
దనవెంట రా నతిత్వరితగతుల
నంబికాదేవిగృహంబున కేతెంచి
యారాత్రి గౌరీసమర్చనంబుఁ

తే. జేయ సమకట్టి యమ్మహీనాయకుండు
విగతభోజనపానని వేశుఁ డగుచు
ధీరమతి నమ్మునీంద్రోపదేశమునను
విహితనిష్ఠాసమాధిఁ గావింపుచుండి. 285

దండకము. శ్రీమన్మహాదేవురాణీ నతేంద్రాణి రుద్రాణి శర్వాణి కల్యాణి దాక్షాయణీ శూలపాణీ పృథుశ్రోణి ధూమ్రాక్షసంహారిణీ పారిజాతప్రసూనాంచితస్నిగ్ధవేణీ లసత్కీరవాణీ భవానీ శివా శాంకరీ రాజరాజేశ్వరీ గౌరి శాకంభరీ కాళి కంకాళి రాజీవనేత్రీ సుచారిత్రి కల్యాణగాత్రీమహాదైత్యజైత్రీ నగాధీశపుత్రీ జగన్మాత లోకైకవిఖ్యాత గంధర్వ విద్యాధరాదిత్యకోటీరకోటిస్ఫురద్దివ్యమాణిక్యదీప ప్రభా తుల్య సత్పాదకంజాత కేయూరహారాంగదాది జ్వలద్భూషణవ్రాతకౌమారి మాహేశ్వరీ నారసింహీ మహావైష్ణవీ శాంభవీ భారతీ భైరవీ దుర్గ కాత్యాయనీ పార్వతీ నీదు సామర్థ్యమెన్నంగ బ్రహ్మాదులుఁ శేషభాషాదులుఁ జాల రేసెంతవాఁడఁ బ్రశంసింప నేతజ్జగజ్జాలనిర్మాణసంరక్షణా రంభసంరంభకేళీవినోదంబులుఁ గల్గి వర్తింతు వెల్లప్పుడో యాదిశక్తీ పరంజ్యోతి నారాయణీ భద్రకాళీ శుకశ్యా

మలా భ్రామరీ చండికా లక్ష్మీవిశ్వేశ్వరీ శాశ్వతైశ్వర్య సంధాయినీ యంచు నిన్నెంతయున్ సన్నుతు ల్సేయులో కాళికిన్ సంతతాఖండదీర్ఘాయురారోగ్యసౌభాగ్యసంసిద్ధి గావింతు వశ్రాంతమున్ రక్తబీజాదిదైతేయులన్ ద్రుంచి బృందారకశ్రేణి రక్షింతు వీవెప్పుడున్ నారదాగస్త్యశాండిల్య మాండవ్యమైత్రేయ జాబాలికణ్వాదిమానీంద్ర లత్యంతనిష్ఠాగరిష్ఠాత్ములై హృత్సరోజంబులన్ ధ్యానము ల్సేయుచున్ బూజఁగావింతు రంతర్ముఖత్వంబునం జంద్ర ఖండావతంసా భవద్దివ్యరూపంబు బ్రహ్మాండభాండంబుల న్నిండి వెల్లొందు నేతత్ప్రపంచంబు సర్వంబు నీవై ప్రవ ర్తింతు వీసూర్యచంద్రాదులున్ భూజలాకాశవాతాగ్ని జీవాత్ములు న్నీవ నీకంటె వేఱైన దింతైనయున్ లేదు యుష్మత్కటాక్షార్హ లైనట్టివార ల్గడున్ ధన్యులై మాన్యులై పుణ్యులై గణ్యులై యుందు రీరాత్రిలో నేను మూఢుండ గర్వాధిరూఢుండ దుశ్చిత్తుండన్. మత్తుండన్ జ్ఞానహీనుండ దీనుండ నేజేయు నేరంబులం గాంచి రక్షిం పఁగా భారమే తల్లి సద్భక్తమందారవల్లీ నమస్తే శరచ్చంద్ర బింబాననాయై నమస్తే శశాంకారుణప్రజ్వలత్కుండలాయై నమస్తే పరిత్రాతభూమండలాయై నమస్తే విపద్ధ్వాంతభాను ప్రభాయై నమస్తే పరిధ్వస్తతాపత్రయాయై నమఃకామ దాయై నమో ముక్తిదాయై నమశ్చండికాయై నమస్తేంబి కాయై నమస్తే నమస్తే నమఃం

కవిరాజవిరాజితము.—

జయజయ పార్వతి శంభుకుటుంబినిచారునితంబిని కంబుగళే

జయజయ విద్రుమబింబఫలాధరి చక్రసహోదరి పీనకుచే
జయజయ శాంకరి సాధువశంకరి శత్రుభయంకరి మానినుతే
జయజయ శుంభనిశుంభనిషూదని సత్యవినోదిని శాంతిరతే.

తే. అనుచు వినుతులు చేయుచు నన్నరేంద్రుఁ
డుపవసించెను దద్వ్రతయుతముగాఁగ
మూఁడహోరాత్రములు మానము ద్రఁచాల్చి
భక్తి వెలయంగ నంజలీబద్ధుఁ డగుచు. 288

వ. ఇట్లున్న సమయంబున. 289

సీ. రాకేందుబింబవిభ్రాజితాస్యముతోడ
ధవళాంబుజాతనేత్రములతోడఁ
గటిభాగశోభితకనకాంబరముతోడ
డమరుత్రినూలఖడ్గములతోడ
గళవిరాజన్మణిగ్రైవేయములతోడఁ
జంద్రావతంసమస్తకముతోడ
సౌదామినీపుంజసన్నిభప్రభతోడ
మహితలావణ్యవిగ్రహముతోడ

తే. హారమంజీరకటకకేయూరముఖ్య
భూరిభూషణరాజివిస్ఫూర్తులొలయ
నిర్భరకృపాప్తితోడ విదర్భపతికి
నంబికాదేవి యపుడు ప్రత్యక్షమయ్యె. 290

తే. ఇట్లు సాక్షాత్కరించినయిందుమౌళి
నేపినికి వందనముచేసి కేలుదోయి
ఫాలభాగంబున ఘటించి ప్రముదితాత్ముఁ
డగుచునూరకయుండె నయ్యవనివిభుఁడు. 291

వ. ఇట్లు వినయవినమితశిరస్కుఁడై యున్నయారాజున కంబి
కాదేవి యి ట్లనియె. 292

క. ఏమిటికై ప్రార్థించితి
వేమి భవత్కామితంబు లెఱిఁగింపుము నీ
కామోదంబున నొసఁగెద
నామాట నిజంబుగాఁగ నమ్ము మధీశా!. 293

చ. అనిన ధరాధినాథుఁ డను నంబికతో జగదేకరక్షణీ
వినుము ద్విజేంద్రనందనులు వేడుకఁ గృత్రిమదంపతిత్వముం
బనుపడ నైషధేంద్రసతిపాలికిఁ బోయిన నావధూటి ని
న్నమలరం భజించుకతనఁ లలనామణియయ్యెనొక్కఁడున్. 294

క. దేవీ సారస్వతునకు
నీవిప్రుం డొకఁడె పుత్రుఁ డీయెలనాఁగఁ
భావింప మఱలఁ బురుషుని
గావింపు మటన్న రాజుఁ గనుఁగొని పలికెన్. 295

క. ఈవరముదక్క మఱియొక
టేవరమైనం దలంప నిత్తు నిజముగా
భూవర వేఁడు మటంచన
నావసుధేశుండు పలికె నయ్యంబికతోన్. 296

ఉ. నీకిది యేమిభారము గణింపఁగ నోజగదంబ తొల్లియి
క్ష్వాకుసహోదరిం. బురుషసత్తముఁగాఁగ ననుగ్రహింపవే
లోకులు నన్ను బుద్ధిచపలుం డని నింద యొనర్పకుండఁగా
నీకమలాక్షికిన్ స్మరల నిచ్చలు బుంస్త్వ మొసంగు శాంకరీ.

క. కపటాత్మకుఁ డితఁడని న
న్నపవాదము చెందకుండ నరయుచు మఱి నీ

కృపకుం బాత్రునిఁ జేయుము
కపిలాదిమునిస్తుతాంఘ్రికమల భవానీ!. 298

సీ. అనుచుఁ బ్రార్థించిన నానృపాలుని జూచి
యంబికాదేవి యిట్లనియె మఱల
వినవయ్య నరనాథ వినిపింతు నొకవార్త
సోమవారవ్రతస్ఫూర్తిఁజేసి
యాపతివ్రత తనయాత్మలో భావించి
భజనం బొనర్చె దంపతులటంచు
ముదితసంకల్ప మమోఘంబు కావున
నది మాన్ప నలవిగా దజునకైన

తే. నట్లగుటఁజేసి వీరల కతిముదమున
నెమ్మిఁ గావింపుఁ డిపుడు పాణిగ్రహంబుఁ
భాస్వరఖ్యాతి యైనసారస్వతునకు
నుద్భవించుఁ గులోద్ధారుఁ డొకసుతుండు. 299

క. అని యానతిచ్చి త్రిభువన
జనని తిరోధాన మొందె సారస్వతుఁడుం
దనమనమున వెఱఁగందుచు
జనితానందుండు నిర్విచారుం డయ్యెన్. 300

ఆ. గాఢభక్తి నంబికాదేవి మెప్పించి
వాంఛితంబు దీర వరము వడసి
భూసురోత్తములను పూర్ణకాములఁజేసి
చనియె నృపతి తనదు సదనమునకు. 301

క. పరివారవిరహితుండై
హరుపత్నివరంబునకుఁ గృతార్థుం డగుత

న్నరపతిచే నర్చితుఁడై
యరిగె భరద్వాజమౌని యాశ్రమమునకున్. 302

మ. జనము లేలనఁగా జగజ్జననికిఁ సచ్ఛక్తితో మ్రొక్కి పా
వనశీలుం డగుతాపసేంద్రుని భరద్వాజున్ బ్రశంసింపుచున్
మునిసంకాశుని నావిదర్భనృపతిఁ మన్నించి దీవించుచుం
జని రాభూసురు లాత్మగేహములకున్ సంతుష్టచేతస్కులై.

ఆ. ఆసుమేధునకును నాసోమవతి నిచ్చి
పెండ్లిఁ జేసె గురుఁడు ప్రీతి యలర
నావధూవరమణులు నత్యంతసౌఖ్యంబు
లనుభవింపుచుండి రనుదినంబు. 304

వ. తదనంతరంబున. 305

క. సారస్వతునకు వంశో
ద్ధారకుఁడును సత్కళానిధానుం డగుచున్
గౌరీప్రభావమహిమను
భూరిగుణోదారుఁ డొకసుపుత్త్రుఁడు పుట్టెన్. 306

క. ఈసోమవారసువ్రత
భాసురకథ విన్నపుణ్యపరులకు విజయ
శ్రీసౌభాగ్యశుభంబులు
శ్రీసాంబశివుం డొసంగుఁ జిరతరకరుణన్. 307

వ. అని యివ్విధంబున సీమంతినీప్రభావంబును శంభుమాహాత్మ్యం
బునుం దెలియం బలికిన విని యమ్మహామునులు పరమప్రహృష్ట
హృదయులై సూతుం బ్రశంసించి మతీయును శివభక్తకథా
ణంబు లెఱిఁగింపుమని యడుగఁగుటయును. 308

ఆశ్వాసాంతము

క. శరణాగతసంరక్షణ
శరణీకృతరజతశైల శంకర కరుణా
వరుణాలయ మహితాంబా
పురమందిర పార్థివేష భువనాధీశా. 309

పంచ:—ధరాధరేంద్రకన్యకానితాంతహర్షవర్ధనా
చరాచరాత్మకప్రపంచజాలరక్షణక్షమా
సురాసురప్రసేవ్యమానశోభితాంఘ్రిపంకజా
పరాపరాత్మవామదేవ భానుకోటిభాస్కరా. 310

మా:—కుజనఘనిమయూరా కుంభిదైత్యప్రహారా
భుజగనికరహారా పోషితాజాండవారా
వృజినఘనసమీరా విశ్వరక్షావిచారా
రజితగిరివిహారా రాజయోగప్రచారా. 311

గద్యము. ఇది శ్రీరామభద్రకరుణాకటాక్షవీక్షణసమాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వకళాధురంధర బడగలనాటి కన్నడ వంశపయఃపారావారరాకాసుధాకర ఆశ్వలాయన సూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్యతనయ సూరిజన విధేయ వేంకటరామనామధేయప్రణీతం బైన బ్రహ్మోత్తర ఖండం బనుమహాపురాణంబునందు సీమంతినీ వివాహంబును జంద్రాంగదుండు యమునాజలాంతరాళంబున నాగలోక మునకుం బోవుటయు నందుఁ దక్షకువలన బహుమాన ప్రాప్తుం డై క్రమ్మఱ నిషధపురమునకు వచ్చుటయు సీమంతినీప్రభావ కథనమును ననుకథలం గల తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము



శ్రీకలితాంబాపురసద
నాకంధినిషంగధరణ నానావిద్వ
ద్భీకరశూలపరశ్వథ
నాకాధిపపూజ్యచరణ నాగాభరణా. 1

వ. దేవా యవధరింపు మశేషపురాణకథాకథనదక్షుం డయిన సూతుం డమ్మహామునుల నవలోకించి వెండియు నిట్లనియె. 2

చ. వినుఁడు మునీంద్రులార పృథివీస్థలి నెన్నఁగ శ్రీమహేశ్వరా
జనము లొనర్చుమానవుల సచ్చరితంబులు భుక్తిముక్తిసా
ధనములు జన్మదైన్యభయతాపహరంబులు సర్వలోకరం
జనములు నై యశేషకలుషంబు లడంచును విన్నవారికిన్. 3

క. ఘటనాఘటనసమర్థులు
నిటలాక్షునిభక్తు లలితవినిర్మలహృదయుల్
ఘటికాసిద్ధులు వారల
పటుతరమహిమంబు లెన్న బ్రహ్మకు వశమే. 4

క. వరధేనువులకుఁ దృణమును
జ్జలకుల కుదక మిడినట్లు శివభక్తుల కా
దరణ మొనర్చిన జనులకు
నరయఁగ నది కోటిమడుఁగు లై ఫల మొసఁగున్. 5

వ. అట్లు గావున శివభక్తుల సామర్థ్యంబులు దెలియుటకుం గా
నొక్కయితిహాసము గలదు దానిం జెప్పెద సావధానమతులు
రై వినుండని సూతుం డిట్లనియె. 6

సుందరుండను బ్రాహ్మణునిచరిత్ర

చ. సురుచిర హేమరత్న గృహశోభితమైనయవంతికాపురాం
తరమున నొక్కవిప్రుడు సదావిషయాభిరతుండు సత్యశౌ
చరహితుఁడంగనారతుఁడు చంచలచిత్తుఁడు దుర్మదుండు మం
దరుఁడను పేరుగల్గి సతతంబును గాఁపురముండు నచ్చటన్. 7

ఉ. అంగదహారకుండలముఖాభరణంబులు దాల్చి గంధసా
రంగమదప్రలిప్తరుచిరాంగము శోభిల నాపురంబునం
బింగళనాఁ బరంగి కడుఁ బేర్మివహించినదాని నొక్కవే
శ్యాంగనగూడియుండునతఁడంగజతంత్రములన్మెలంగుచున్. 8

ఋషభయోగి మందరుం డనుబ్రాహ్మణుగృహంబునకు వచ్చుట

తే. స్నానసంధ్యాద్యనుష్ఠానహీనుఁ డగుచు
జాతిమాత్రోపవీతియై సంచరింప
నతనిగృహమున కొక్కనాఁ డరుగుదెంచె
విషమనేత్రకృపాభోగి ఋషభయోగి. 9

వ. అంత. 10

సీ. సిద్ధసేవ్యుఁడు సదాశివమూర్తి యైనట్టి
కృతపుణ్య ఋషభయోగీంద్రుఁ గాంచి
వేశ్యాసమేతుఁ డై విప్రవంశజుఁ డంతఁ
దగ నెదురేగి పాదముల కెఱఁగి
యర్ఘ్యపాద్యాదుల నర్చించి ముద మొప్ప
విమలహిరణ్యపీఠమున నునిచి
మృష్టాన్నపానసంతుష్టుని గావించి
తాంబూల మిచ్చుచుఁ దల్పమందుఁ

తే. బండఁ జేసియుఁ దాను తత్పాదపద్మ
యుగము లొత్తుచు నారాత్రిపగలు భక్తి
సేవ గావింప సంతుష్టచిత్తుఁ డగుచుఁ
జెలఁగె నవ్వేళ నాయోగిశేఖరుండు. 11

క. ఈవిధమున నాబుషభుం
డావిటదంపతులచేత నర్చితుఁ డగుచున్
దైవగతినుండి క్రమ్మఱ
నావేకువ నరిగె నమ్మహామహుఁ డంతన్. 12

క. ఈలీలనుండు నాద్విజు
మూలం బెఱిఁగింతు వినుఁడు పూర్వంబున దు
శ్శీలుండై నిజదాసీ
లోలత గలయాయజామిళుం డితఁ డరయన్. 13

వ. అని చెప్పి వెండియు సూతుం డిట్లనియె నివ్విధంబున నా విప్రుండును దదీయవేశ్యయుఁ గొంతకాలంబు వర్తించి తదనంతరంబున విగతప్రాయులై కాలవశతంబొంది రంత నవ్విప్రుడును నిజకృతకర్మానుభవంబునకై పునర్జనన మందుటకొఱకు దశార్ణదేశాధీశ్వరుం డగువజ్రబాహుఁ డనురాజున కగ్రమహిషి యైనసుమతి యనుదానిగర్భంబు నాశ్రయించి యున్నంత. 14

క. దుర్భరభారాన్వితయై
గర్భిణియై యున్నసుమతిఁ గని సైఁపక నా
విర్భూతకైతవంబున
నిర్భరగరళాన్న మిడిది నెలఁతకు సవతుల్. 15

తే. ఘోరతరమైనతద్విషం బారగించి
సుమతి మృతిదప్పె దైవయోగమునఁజేసి
యంత సంతాపదుస్సహం బొనవస్థ
జెందియుండె మదేభేంద్రమందగమన. 16

శా. ఆలోనొక్కదినంబునందుఁ దనయుం డారాజ్ఞి కింబుట్టెను
ద్వేలాక్రందనఘోషణాన్వితుఁడు దుస్తేజుండునై దుస్సహ
క్లేళప్రాప్తమహాప్రణాళి నతివిచ్ఛిన్నాంగుఁడైయుండెనా
బాలుండట్లనయుండు తజ్జననియుఁ బాథాపరీతాత్మయై. 17

క. ఆరాజునిజకళత్రకు
మారులకు విషాపహారణమంత్రౌషధస
త్కారంబు లాచరించిన
నారోగ్యత లేకయుండి రతిదుఃఖితులై. 18

తే. ఇట్లహోరాత్రములు రోద నేచ్చఁ దగిలి
యున్నఁ జూచి యసహ్యత యొదవుచుండ
బంధుమిత్రపురోహితప్రముఖజనులఁ
గాంచి నరపతి పల్కె నిష్కారణుఁ డగుచు. 19

క. ఈరమణీసుతు లతివి
స్తారాంహోజాతరోగతాపవ్యథితు
ల్వీరలకతమున నిద్రా
హారంబులు దూరమయ్యె ననవరతంబున్. 20

క. నరకాలయులై యిచ్చటి
కరుదెంచినవారు వీరి నతిదూరముగాఁ
బరపెద దేశముపెడలఁ
జిరతరరోగార్తులను విశీర్ణాకృతులన్. 21

వజ్రబాహుండు తనజ్యేష్ఠభార్యయైన సుయతిని పుత్రసహితంబుగా నరణ్యంబున కనుచుట

వ. అని నిశ్చయించి యాభూనాథుండు కనిష్ఠపత్నీవ్యాస క్తుండు గావున నిజసారథిం బిలిచి నీ వికాఁమినీడింభకుల నరదంబుపై నిడుకొని మనదేశంబు వెడలునంతకుంగొని పోయి విజనప్రదేశంబున వారలం డించి రమ్మని పంచిన వాఁడును "వల్లె" యని రాజశాసనప్రకారంబున బహు యోజనవిస్తారం బయినదూరంబు గొనిపోయి యచ్చట. 22

శా. క్రూరవ్యాళభయానకంబు బహుఘోరోగ్రహ్యకాభీలముఁ
బీరచ్ఛన్నము నైనకాఁడవి దుర్వృత్తిన్విసర్జించి ని
ష్కారుణ్యుండగుసూతుఁడేగినమహోత్కంపంబుదీపింపఁగా
నారాజాంగన యంతటంజనియెఁగొండారణ్యమార్గంబునన్.

క. ఘోరవ్యాఘ్రమృగాహన
వారణగవయాచ్ఛభల్లవానరఖిల్లీ
దారుణ మగుకాననమున
దారకు నెత్తుకొని చనియెఁ దరశేషుణయున్. 24

వ. ఇట్లు వాతాతపదుర్గమంబును నిర్మనుష్యంబును వేత్రకీచక వేణుకంటకపాదపలతాకీర్ణంబును నైనయమ్మహారణ్యమార్గం బునంబడి యారాజభామిని ఝిల్లీరవంబులకు నులుకుచు కంకకాకగృధ్రోలూకఘూత్కారంబులకు భయంబు నొందుచు వనమదేభంబులం గాంచి పలాయనంబు నొందుచు వరాహ మహిష జంబుక మార్జాలాది క్రూరమృగసంచా రంబులకు వెఱచుచుం జనుచున్న సమయంబున గమనా శక్తయు క్షుత్పిపాసాతురయు శీతవాతాతపక్లాంతయు

తురాశ్మకంటకప్రచ్ఛిన్నపాదయు ముక్తకేశయు భయ
భ్రాంతచిత్తయునై ప్రాగ్జన్మదురితకర్మంబుల నిందించుకొనుచు
నిట్టూర్పులెగయ ధరణితలంబునం బడుచు లేచుచు మంద
మందగమనంబుల నరుగుచున్నంత. 25

మ. ఒకచో వ్యాఘ్రమహారవంబు లొకచోనుద్దండభల్లూకగం
డకసారంగవృకస్వనంబు లొకచోటఁ భూతబేతాళగు
హ్యకశబ్దంబులు నొక్కతావున మహోదగ్రద్విహ్వారకుఃపిశా
చకవాంకారము లాలకింపుచు నికుంజవ్రాతము ల్దూరుచున్.

క. దుర్గమకాంతారమహీ
మార్గంబులు దప్పి మరల మరలం జనుచు
న్నిర్గళితసకలసుఖుఁయై
దుర్గంబు లతిక్రమించి తొయ్యలి యంతన్. 27

శా. ఆరాజాంగన బాలు నెత్తుకొని ఘోరారణ్యదేశంబులఁ
ధీరప్రజ్ఞ నతిక్రమించి హయదంతిస్యందనాకీర్ణముఁ
దూరీభూతభయంబు సర్వజనసందోహాన్వితం బైనకా
శీరాజేశ్వరసత్పథం బొకటి గాంచెఁ దైవయోగంబునన్.

సుమతిదైవవశంబునఁ బద్మాకరుం డనువైద్యునిపట్టణంబుఁజేరి యతనిచే మన్ననలఁ బొందుట

క. నరనాథకుటుంబిని యా
తెరువునఁ జని కొంతవడికి దృఢమతి నానా
వరనారీశోభితమై
యురువగునొకవైశ్యపురము ముందటఁ గాంచెన్. 29

క. హాటకరత్నధనంబులఁ
గోటికిఁ బడఁగెత్తినట్టికోమటు లొప్పం

బాటతలంబున వెలసిన
పేటఁ బ్రవేశించె నపుడు ప్రియము దలిర్పన్. 30

సీ. ఆవైశ్యపురమున కధినాథుఁడై యుండు
పద్మాకరుం డనుభద్రయశుఁడు
గురుకృషివాణిజ్యగోరక్షణరతుండు
ధనవంతుఁ డత్యంతధార్మికుండు
అతనిమందిరదాసి యరుదెంచి యారాజ్ఞి
నీక్షించి యడిగె నీ వెవ్వరనుచు
నడిగినయింతితో నారాజమహిషియుఁ
దనదువృత్తాంత మంతయు వచించె

తే. నంత నావార్త యాలేమ యరసి వచ్చి
సంభ్రమము దోఁపఁగా నిజస్వామితోడ
విన్నవించిన సతఁడు సవిస్మయముగ
నావధూమణి రప్పించి యాచరించి. 31

క. తనవృత్తాంతం బడిగిన
విని యాసతి దనకు సవతి విష మొసఁగుటయుం
దనబాలకునియవస్థయుఁ
దనదుపరిత్యాగమును యథాస్థితిఁ జెప్పెన్. 32

తే. అంత నారాజ్ఞివచనంబు లాలకించి
యావణిక్పతి దనమది నహహా యెంత
కష్ట మొందె నటంచును గాఢచింత
నొంది తలయూఁచి కారుణ్యయుక్తుడగుచు. 33

ఉ. అమ్మదిరేక్షణ న్నిజగృహాంతికసీమ రహస్య మైనగే
హమ్మున నుంచి దివ్యశయనాసనభోజనపానవస్త్రమా

ల్యమ్ముల నౌషధక్రియల నాదరణం బొనరించి మాతృసా
మ్యమ్ముగఁబూజసేసెబుధమాన్యుఁడువైశ్యవిభుండునెమ్మితోన్.
ఉ. ఆనిలయంబునందు వసుధాధిపగేహిని యాత్మసూనుఁడుం
దాను వసించి యుండ నిరతంబును వైద్యులఁ బిల్వఁబంచి స
న్మానమొనర్చి వైశ్యపతి నవ్యవిషాపహరౌషధంబు లె
న్నేని యొసంగె వారలకు నిష్కపటంబుగ ధర్మకాంక్షియై.
క. ఎన్నిచికిత్స లొనర్చిన
నున్నతముగఁ బూదిలోనిహోమం బగుచు
న్నెన్నాళ్లకు రుజమానక
క్రన్నన నాశిశువు చనియె గతజీవుం డై. 36

మృతుం డైనకుమారునిం గూర్చి సుమతి విలపించుట

వ. ఇట్లు విగతప్రాణుండై పడియున్న నిజకుమారుం గాంచి
యారాజపత్ని హాహాకారంబులు సేయుచు నత్యంతవిషా
దంబునఁ బరిదేవనం బొనరింపుచున్న సమయంబున నయ్యా
క్రందనధ్వని విని పురంబునం గలవైశ్యస్త్రీజనంబు లచ్చ
టికిం జనుదెంచి బహువిధంబు లగుసాంత్వనాలాపంబుల
నూరడింపుచుండ సయ్యింతియుఁ దద్దయు ఖేదంబున నా
బాలకునుద్దేశించి. 37

క. హా రాజసన్నిభానన
హా రాజకుమార ధీర హా సుకుమారా
హా రవిసన్నిభతేజా
హా రమణీయాంగ యనుచు నాక్రందించెన్. 38

ఉ. పాపము లెన్నిచేసితినొ బాలక పూర్వభవంబునందు న
త్యాపదఁ జెందెనిప్పు డహహా విషవేదనచే నితాంతసం

తాపముఁ జెందుఁగాని మరణంబు లభింపకయుండ వ్రాసె నే
కాపురుషుండు బ్రహ్మయెటుగానికదాఁ బెదఁగిఖవారిధిన్. 39

సీ. తనసపత్నుల కేరికిని లేక నావంటి
పాపిష్ఠి కేల గర్భంబు గలిగెఁ
గలిగిన నేమాయెఁ గాపట్యమునఁ గాంత
లీరీతిని విషాన్న మిడఁగఁ దగునె
ఇడినమాత్రన ప్రాణ మెడలకుండఁగ నేల
బహుతాపవేదనాభార మొదవె
నొదవెనే నిజభర్త యదయుఁడై మనమున
నడవులపాలుగా విడువనగునె

తే. విడిచెఁబో భైక్ష్యవృత్తి జీవింపకుండ
దైవ మీచందమున దయఁ దప్పఁదగునె
యిన్నిటికి మత్పురాకృతం బింతచేసెఁ
గాక వేఱొండు గలదె యోరాకుమార. 40

క. పతిసంత్యక్త ననాథను
గతబాంధవఁ గృపణవిపులకలుషాత్మక న
న్నతిదుఃఖాంబుధిఁ ద్రోయుచు
సుత యెక్కడఁ బోతివనుచు శోకించునెడన్. 41

ఋషభయోగి సుమతికిఁ దత్త్వోపదేశంబు చేయుట

తే. ఆవధూటివిషాదంబు సహనయింప
శక్తు లెవ్వరు లేకున్న సమయమునను
వచ్చెఁ దచ్ఛోకదుర్వ్యధివైద్యుఁ డగుచుఁ
బూర్వవర్ణితశివయోగిపుంగవుండు. 42

ఉ. అక్షసరంబుపాదుకలు నంచితభూతివిలేపనంబు రు

ద్రాక్షలు యోగదండమువిరాజితలింగమునొప్పుచుండుఁ బ్ర
త్యక్షశివావతారుఁ డన దైవగతిం జనుదెంచె యోగిహా
రక్షకుఁడుశైవదీక్షకుఁడుమహోత్సుఁడునాబుషభుండులీలతోన్

ఉ. వచ్చినయోగివర్యునకు వైశ్యవిభుం డెదురేగుదెంచి తో
డ్తెచ్చి మహార్ఘ్యపాద్యము లతిప్రియభక్తినొసంగెనంతనా
సచ్చరితుండు రాజసతిసన్నిధికిం గరుణార్ద్రచిత్తుఁ డై
వచ్చి సుధాసమంబులగువాక్కుల నిట్లనిపల్కె నెమ్మితోన్.

సీ. భూపాలసతి నీవు భూరిశోకంబునఁ
బొరల నేటికి మూఢబుద్ధి వగుచు
నెవ్వఁడు జనియించు నెవ్వఁడు మృతిఁ బొందుఁ
దెలియఁబల్కుము నాకు తేటపడఁగ
నీదేహసంఘంబు లెంచిచూచిన జల
బుద్బుదంబుల క్రియఁ బోవుచుండు
సత్త్వాదిగుణము లచ్చపుమాయతోఁగూడి
సకలశరీరము ల్సంభవించు

తే. సాత్త్వికంబున సురలు రాజసమువలన
మనుజులు మహోగ్ర మైనతామసమువలన
మృగచయంబులు పుట్టుఁ దన్మిశ్రములను
దలఁప బహుజంతుకులము లై వెలయుచుండు. 45

క. గురుసంసారభ్రమణుల
కరుదే తమపూర్వజన్మకర్మానుభవం
బిరవొందుసురలకైనను
నరు లనఁగా నెంతవారు నలినదళాక్షీ. 46

క. కొందఱు కాలం బనుచును

గొందఱు కర్మం బటుంచు గుణము లటుంచుం
గొందఱు పంచాత్మక మని
యందురు తనుకారణములు హరినిభమధ్యా. 47

ఆ. జనన మయ్యె ననుచు సంతోషమందరు
మృతిని జెందె ననుచు వెతలఁబడరు
ధీరు లైనవారు దేహంబు వీడించి
భ్రాంతి నొంద రెపుడు పద్మనేత్రి. 48

క. అవ్యక్తమున జనించును
నవ్యక్తమునంద యణఁగు నామధ్యమునన్
సువ్యక్తముగా నెనయును
భవ్యమతీ తనువు నిమిషభంగుర మరయన్. 49

క. ఎప్పుడు గర్భగతుం డగు
నప్పుడ యా దేహి నాశమందుట సిద్ధం
బొప్పఁగ విధివశగతి నగు
నుప్పతిలుట చచ్చుటయు మహోత్పలగంధీ. 50

ఉ. కొందఱు గర్భదేశములఁ గొందఱు సంభవమైనమాత్రనే
కొందఱుయౌవనంబుననుగొందఱువార్ధకతాదశన్ లయం
బందుదు రెల్లజంతువులు నాత్మభవాంతరకర్మరీతులం
జెంది సుఖాసుఖంబులు ప్రసిద్ధముగాభుజియింతురందఱున్. 51

క. పితృమాతృసురతసమయో
ద్ధతతేజోరక్తమిశ్రతాజనితంబై
వితతంబై తను వలరును
సతి యనఁగాఁ బురుషుఁ డనఁగ షండుఁ డనంగన్. 52

ఆ. సుకృతదుష్కృతములు సుఖదుఃఖములు మహో

విద్య తీర్థములును విభవములును
ఆయువును శుభంబు లజుఁడు వ్రాసినయట్లు
యనుభవింపుచుందు రఖిలజనులు. 53

క. అనతిక్రమ మగుకర్మము
ఘనతర కాలంబుఁ గడవఁ గారాదు భువిఁ
దనువులు శాశ్వతములుగా
వనయము శోకింపఁ దగునె యబలా నీకున్. 54

ఆ. నిక్క మనరు జనులు నెఱఁత స్వప్నంబులు
సత్య మగునె యింద్రజాలవిద్య
యీశరీరంబు లెన్నిభంగుల నైన
శాశ్వతంబు లౌనె చంచలాక్షి. 55

సీ. నీకు జన్మంబు లనేకంబు లైయుండ
నిప్పు డీవ్యామోహ మెట్లు గలిగె
నెక్కడ జనకుండు నెక్కడ జననియు
నెక్కడ నందనుం డెంచిచూడ
నెక్కడ వల్లభుం డెక్కడ ప్రియురాలు
దైవమాయాకల్పితములుగాక
నిజదేహజమలంబు నీక్షించి సుతుఁ డంచు
కించిద్జ్ఞ వగుచు శోకింపఁ దగునె

తే. రక్తమాంసపురీషమూత్రాస్థినిచయ
వ్యూయమేదోవసాశుక్ల హేయ మగుచు
నస్వతంత్రం బశాశ్వతం బయినయట్టి
తనువువైఁ గాంక్ష సేయుట ధర్మమగునె? 56

క. తపముల విద్యల బుద్ధిని

జపముల మంత్రౌషధముల సత్క్రియల మహా
నిపుణతల నెంతవారికి
విపులం బగుమృత్యుభయము విడుచునె చెపుమా. 57

ఆ. మేనినీడపగిది మృత్యువు వర్తింప
జనుల కెట్లు సుఖము సంభవించు
వ్యాఘ్రు మెడుటనుండ వనమృగంబులకును
హర్ష మగునె మేఁత లారగింప. 58

వ. అని చెప్పి వెండియు నమ్మహాత్ముం డిట్లనియె. 59

శా. ధీరోదాత్తుఁడనై వచింతు విను సాధ్వీ సంచితాగామిక
ప్రారబ్ధాఘము లెల్లఁ బాయుటకు నశ్రాంతంబు సద్భక్తితో
నారాధింపుము నీమనంబున విరూపాక్షున్ జగద్రక్షకున్
గౌరీవల్లభు నీలకంఠు నభవున్ గంగాధరున్ శంకరున్. 60

క. అని యూనతిచ్చి యిఁక నీ
మనమున శోకోపశమన మయ్యెనొ లేదో
వినుపింపు మనిన యోగీం
ద్రునిఁ గనుఁగొని యింతి పలికె దుఃఖితమతియై. 61

మ. వరయోగీంద్ర భవత్కటాక్షమున భాస్వన్మూర్తి చేకూఁతె నే
నరయన్బాంధవభర్తృపుత్రకులఁ బాయం ద్రోచియేకాంగినై
గరళక్లిష్టశరీరనైతిఁ నిఁక శోకవ్యాకులన్నాస్పఁగా [యల్.
మరణోపాయము దక్క నొండు గలవే మంత్రౌషధప్రక్రి

వ. అట్లు గావున నేను నీబాలకసహితంబుగా నరిగెద మరణో
పాయం బెఱిఁగింపవలయు ననిన దైన్యరసంబు దోఁపం బలికిన
యారాజపత్ని వాక్యంబు లాకర్ణించి కారుణ్యరసార్ద్రచిత్తుఁ
డై యమ్మహానుభావుండు సకలధర్మజ్ఞుండును కృతజ్ఞుండును

గావునఁ బూర్వోపకారంబుఁ దలంచి మృతుం డయినశిశువు
సమీపంబునకు వచ్చి. 63

ఋష్యభయోగీశ్వరుండు మృతుం డైనరాజకుమారుని బ్రతికించుట

ఉ. భూవిసుతప్రభావుఁ డగుపుణ్యుఁడు నాఋషభుండుమంత్రసం
భావిత మైనభూతి కరపద్మమునన్ ధరియించి దీర్ఘని
ద్రావశుఁ డైనబాలుఁ గని తస్సుఖమం దిడి క్రమ్మ అంగ సం
జీవితుఁ జేసె నప్పు డతిచిత్రముగాఁ జనులెల్లఁ జూడఁగన్.

క. మెల్లనె కన్నులు విచ్చుచుఁ
బల్లవితేంద్రియుఁడు నగుచు బాలకుఁ డంతం
దల్లిఁ గనుంగొని మది రం
జిల్లఁగ నాక్రందనంబుఁ జేయంగొడఁగెన్. 65

క. చచ్చినబాలుఁడు గ్రమ్మఱ
విచ్చేయుట దలఁప నెంతవింత యనుచుఁ దా
రచ్చటినగరేశాదికు
లచ్చెరువుగఁ జూచి రపుడు హర్షము వెలయన్. 66

ఉ. క్రొన్నెలవంటినెన్నుదుటఁ గుంతలముల్వెలయంగనున్నయా
చిన్నికుమారుఁ గాంచి మది చెన్నెసలారఁ దదీయమాతఁదాఁ
గన్నులహర్షబాష్పములుగ్రమ్మఁగ బాలకునెత్తిప్రేమతోఁ
జన్నులు నేఁపఁ బాలొసఁగి సాధుజఁడాకృతి నుండెనయ్యెడన్.

చ. పరమతపోబలాఢ్యుఁడు కృపానిధియాఋషభాఖ్యయోగియ
య్యిరువుర దేహయుగ్మమున నీశ్వరమంత్రపవిత్రభూతిచేఁ
గర మనురక్తి లేపసముగా నొనరించినయంతమాత్ర ని
ష్ఠురవిషవేదన ల్విడిచి శోభితవజ్రశరీరులై రొగిన్. 68

సీ. ఆరాజపత్నియు నారాజనందనుం
డత్యంతరుచిరదేహములు దాల్చి
యింద్రవైభవశతం బిసుమడించినభంగి
నతిశయానందసౌఖ్యంబుఁ గాంచి
పాదపద్మములపైఁ బడియున్నయయ్యింతి
గనుఁగొని ఋషభుండు కరుణదోఁపఁ
బలికె నోవత్స నీ విల చిరంజీవివై
యుందువు సామ్రాజ్యయుక్త మగుచు

తే. నెంతకాలంబు జీవింతు వంతతడవు
నీకు ముదిమియుఁ దెవులును లేకయుండు
నీతనూజుండు విద్యాసమేతుఁ డయిన
దనుక నిచ్చోట నుండుము వనజనేత్రి. 69

క. భద్రాశ్వకృపాపాత్రుఁడు
భద్రయుతుం డగు నటంచు బాలకునకుఁ దా
భద్రాయు వనఁగఁ బేరిడి
భద్రగతిం జనియెఁ యోగపారగుఁ డంతన్. 70

వ. ఇ ట్లమ్మహానుభావుం డైనఋషభయోగీంద్రుండు మృతుం డైనరాజనందనుని మహేశ్వర మంత్రపూత భస్మప్రభావ మునఁ గ్రమ్మఱ సంజీవితుంజేసి యథేచ్ఛాగతిం జనియెనని చెప్పి వెండియు నమ్మహామునులకు సూతుం డి ట్లనియె. 71

మ. మునినాథోత్తములార మీరు వినుఁడీముక్కంటిమాహాత్మ్యమున్నునుఁ జెప్పినవేళ్య పింగళయనంబొల్పారువూఁబోడిస
జ్జనసంస్తుత్యమహాప్రభావుఁ డగునాచంద్రాంగదక్ష్మాతలే
శునిసీమంతినికిం జనించె మరల శ్శుంభత్సువర్ణాంగియై. 72

క. ఆకన్యామణి నిషధ
క్ష్మాకాంతునిపుత్రి కీర్తిమాలిని యనఁగా
లోకమున వెలసె సౌంద
ర్యాకారవిలాసములను రంభ యనంగన్. 73

క. ఆదాశార్ణమహీపతి
గాదిలిపత్నియుఁ దనూభవసమేతముగా
మోదమున వైశ్యపురమున
సాదరమతి నుండె నపుడు సరసులు వొగడన్. 74

క. ఆబాలుఁడు నానాటికి
బ్రాబల్యకళావిశేషపారీణుండై
శ్రీబాలచంద్రుకైవడి
ధీబలయుతుఁ డగుచుఁ బెఱిగెఁ దేజం బెసఁగన్. 75

క. ఆరాజకుమారునకును
భూరిగుణుం డైనవైశ్యపుత్రకుఁడు మహో
దారుఁడు సునయుం డనువాఁ
డారయ సఖుఁ డయ్యె నచట నతిశయమైత్రిన్. 76

తే. కాంచనాంగదకుండలకంకణాది
భూషణంబులు ధరియించి పొత్తుగూడి
బాలకక్రీడలను జోడువాయకుందు
రనుదినము వైశ్యరాజనందనులు ప్రీతి. 77

శా. ఆవైశ్యప్రభుఁ డంత బాలకులయోగ్యత్వంబువీక్షించిభూ
దేవశ్రేష్ఠులచే యథావిధిగ నాదిత్ర్పాప్తసంస్కారులం
గావింపం గురుసన్నిధానమునఁ దత్కల్పంబు లూహింప నా
నావిద్యాభ్యసనం బొనర్పిరిప్రయత్నంబొప్పనయ్యిర్వురున్.

క. జననాథ తనయునకుఁ ద
జ్జననికి నప్పురిని నిర్విచారత్వమునన్
ఘనమతి నుండఁగఁ గాలము
చనియెం దగఁ బదియు నాఁటసంవత్సరముల్. 79

సీ. చిరతరకీర్తి పూజితసదాశివమూర్తి
జయవర్తి శివయోగిచక్రవర్తి
గతజీవుఁ డగుబాలు బ్రదికించి చనినయా
ఋషభాఖ్యసద్గురుఋషభుఁ డంత
నావైశ్యపురమున కరుదెంచె నొకనాఁడు
ఘనతరస్వచ్ఛందగమన మొప్ప
నమ్మహామహుఁ గాంచి యమ్మాతృతనయులు
భయభక్తివినయసంభ్రమము దనర

తే. నెమ్మనమ్ముల నాత్మదైవమ్ముగాఁగఁ
దలఁపుచుఁ దదీయపాదపద్మముల వ్రాలి
యున్నవారల నతిమైత్రి నూరడించి
యెలమి నారాజతనయున కిట్టు లనియె. 80

శా. బాలా క్షేమమె నీకు నీజననికిం భద్రంబె నీ వెప్పుడున్
శూలిత్థ్యాన మొనర్తువే గురులకున్ శుశ్రూష గావింతువే
శీలంబొప్ప వహింతువే చదివితే శిష్టాదికగ్రంథముల్
హాళిమమ్ము దలంతువే సతతముం హర్షంబుతో నుందువే.

మ. అనివాత్సల్యము దోఁపబల్కఁగసుమత్యబ్జాక్షియాత్మీయనం
దనుయోగీంద్రునిపాదపద్మములమీఁదన్వ్రాచియాబాలకుం
డనఘుం మాతనయుండు శిష్యుఁడుసుపథ్యంబొరయన్వీని జీ
వనసంయుక్తుఁగఁ జేసినాఁడపు గురుస్వామీ కృపాంభోనిధీ.

క. పతిబాంధవవిరహిత నే
నితరం బేమియు నెఱుంగ నీబాలకునిన్
మతిమంతుని గావింపుచు
నతిశయకృప వెలయ మమ్ము నారయవలయున్. 83

వ. అని యివ్విధమునం బలికిన యారాజపత్ని వాక్యంబులకు సంతసిల్లి మహామహుం డైనఋషభయోగీంద్రుఁ డారాజనందనునకు సన్మార్గం బుపదేశించి కృతార్థుంజేయవలయు ననిమనంబున నిశ్చయించి యక్కుమారు నుద్దేశించి యి ట్లనియె.

ఋషభయోగీశ్వరుఁడు భద్రాయుపునకు నష్టాదశపురాణరహస్యంబు లుపదేశించుట

ఉ. శ్రీగురుదేవహేళనము సేయఁగరాదు పురాణవేదశా
స్త్రాగమధర్మము ల్విడువరాదు మహీసురరాజదేవతా
జ్ఞాగతి మీఱరాదొగి మృషల్వచియింపఁగరాదు నిత్యమ
భ్యాగతపూజ మాని కుడువంజనరాదు నరేంద్రనందనా. 87

క. గురుగో బ్రాహ్మణపూజా
పరతన్వర్తింపు మెపుడు పరధనములకున్
బరసతుల కాస జెందకు
నిరతసదాచారధర్మనియతుఁడ వగుమీ. 86

క. స్నానజపహోమతర్పణ
దానములను విప్రదేవతాగురుపూజా
మానితకార్యములను నీ
మానసమున నలసవృత్తి మానఁగవలయున్. 87

క. కోపము విద్వేషంబును
డాఁపము నాక్రోశవృత్తి దంభమును దురా

లాపంబులు పై శూన్యము
బాపవిచారములు విడువు భద్రగుణాఢ్యా. 88

క. నిరతము విషయాసక్త
స్ఫురితమనోవృత్తి సాధ్వసూయయు హింసా
పరతయు నాత్మస్తుతియును
బరనింద యొనర్పవలదు పార్థివతనయా. 89

క. అత్యాహార మతిశ్రమ
మత్యాలాపములు మఱియు నతిశయకోపం
బత్యుత్కట మగునిద్రయు
నత్యాకాంక్షయును విడువు మనవరతంబున్. 90

క. జనకశ్వశురసతీగురు
జననీబుధభాషణములు సమ్మద మొప్ప
న్వీని విశ్వాసింపుము మది
ననయము నిష్కపటవచన మది నమ్మ దగున్. 91

క. కృపణు ననాథుల వృద్ధుల
నపరాధవిహీను బాలు నబలను భాస్వ
త్కృప వెలయఁగ రక్షింపుము
తపనీయాదికము లొసఁగి దాక్షిణ్యమునన్. 92

సీ. బంధుమిత్రులయెడ భావంబు నిలుపుము
కృపగల్గియుండు దుఃఖితులయందు
సజ్జనులందు హర్షంబు గావింపుము
కుజనులవీక్షింపు కోపదృష్టి
శరణాగతుం డైనశత్రువునైనను
జంపఁగా వలదు నిశ్చయముగాను

యెలమిఁ బాత్రాపాత్ర మెవరైనవేఁడిన
లేదన కిమ్ము దేహీదులైనఁ

తే. దల్లి దండ్రియు గురుఁడు నందనుఁడు విప్రు
డాచరించినయపరాధ మది సహింపు
మాత్మరక్షాపరుండవై యనుదినంబు
నప్రమత్తుండవై యుండు మనఘచరిత. 93

క. కీర్తి మహాభూషణ మగు
కీర్తియ లక్ష్మీకరంబు కృతకృత్యతయుం
గీర్తి శుభంబగుఁ గావునఁ
గీర్తి యుపార్జింపు మెపుడు కృతపుణ్యుఁడవై. 94

తే. హయగజాశ్వరత్న హాటకంబులనైన
నపహరింప ధాత్రి నపయశంబు
విడువవలయు దానిఁ గడుసత్వరంబుగఁ
దృణముగాఁ దలంచి ధీరవర్య. 95

క. గౌరీశ్వర పదభక్తుల
నారాధింపుము ప్రసన్ను లగునట్లుగ సం
సారపయోనిధిమగ్నుల
నారసి వా రుద్ధరింతు రనవరతంబున్. 96

క. ఆయుర్బలధనవిద్యా
శ్రేయఃకీర్తిప్రతాపశీలంబులు క
ర్తాయత్తత వచ్చినచోఁ
బాయక యవి యనుభవింపు భవ్యవిచారా. 97

క. కాలము దేశము శక్తియుఁ
దా లెస్సగ దెలిసి చేయఁదగుకార్యము ష

ర్యాలోచనపూర్వకముగ
మేలగు నెచ్చోటనైన మితభాషితవచనా. 98

క. జపహోమస్నానంబులఁ
దపములఁ బితృకార్యములను దత్పరమతివై
చపలత్వ ముడిగి యుండుము
కపటం బించుకయు లేక కలుషవిదూరా. 99

క. దాక్షిణ్యసమేతం బ
ల్పాక్షర మధికార్థ మమిత మతిహృద్యతరం
బక్షీణ మసందిగ్ధము
దక్షం బగుపలుకువలుకఁ దగుఁ దథ్యముగన్. 100

క. ఆపదలందును శత్రు
వ్యాపారములందు భీతి వలవదు నీకుం
బాపములకు గురువిప్ర
లాపములకు వెఱచి యుండు లాలితబుద్ధిన్. 101

సీ. పరుల నెవ్వరినైన బాధింపకుండుము
పరులబాధ లడంపు కరుణ వెలయఁ
జోరదుష్టారినివారణం బొనరింపు
బాహ్యనేహసుష్ఠిఁ బరఁగవలదు
బంధుమిత్రజ్ఞాతిభార్యాసుతాతిథి
భోజనంబుల సమబుద్ధి వగుము
విద్యాకథాధర్మవిహితవాక్యోపదే
శములందు సతతనిశ్చలుఁడ వగుము

తే. వసుధలము సాధువిప్రభూయిష్ఠ మగును
బుణ్యతీర్థంబు లెచ్చోటఁ బొందియుండు

శివనివాసంబు లేభూమిఁ జెలఁగుచుండు
నచట నిలువు మవశ్యంబు హర్ష మొదవ. 102

క. కులటా వేశ్యా కాముక
ఖలసంగత దేశములను నొకానొకవేళ
న్నిలువకుము జగత్ప్రభు వగు
నలినాక్షుని మదిఁ దలంపు మశ్రాంతంబున్. 103

క. ఎప్పుడు శాంతియు దాంతియు
నెప్పుడును శుచివ్రతంబు నెప్పుడు ధర్మం
బెప్పుడు జితషడ్వర్గిత
దప్పక వర్తింపు మీవు ధరణీశనుతా. 104

క. యతులకు విప్రులకుఁ బతి
వ్రతలకు వరధేనువృషభరత్నములకుఁ బు
ణ్యతరునదీనిజగృహదే
వతలకు వందన మొనర్పు వాలాయముగన్. 105

ఆ. భక్ష్యభోజ్య లేహ్యఫలపుష్పతాంబూల
వస్త్రభూషణాదివస్తువితతి
శివసమర్పితంబుఁ జేసి యాపిష్టుట
ననుభవింపవలయు ననుదినంబు. 106

శా. భద్రాచారపరుండవై నిరతమున్ బ్రాహ్మీముహూర్తంబున
న్నిద్రాస్తిం బరిత్యజించి శుచివై నిష్కల్మషత్వంబునన్
రుద్రాణీరమణున్ గృపాగుణసముద్రున్ శంకరున్ శ్రీమహా
రుద్రున్ జిత్తమునన్ భజింపు మతిధీరోదాత్తభావంబునన్.

ఆ. నిర్వికల్పముగను నీ వాచరించిన
స్నానదానహోమజపతపములు

ననుదినంబుఁ దత్ఫలాపేక్ష లుడిగి త
థ్యముగఁ జేయు మీశ్వరార్పితములు. 108

చ. విహరణభాషణశ్రవణవీక్షణభోజనపానదానసం
గ్రహశయనస్థలంబులను రాజకళాధరుఁ బార్వతీపతిఁ
గుహజనకుఁ వృషధ్వజుని గోత్రశరాసను దేవదేవునిఁ
మహితవిచారు నీదుమది మానక నిల్పి భజింపు మేర్పడన్.

మ. వరపంచాక్షరమంత్రపాఠకులు శైవాచారపారీణు లీ
శ్వరభక్తు ల్భసితత్రిపుండ్రవిలసత్ఫాలప్రదేశాంచితు
ల్గురురుద్రాక్షమణిప్రదీప్తకరయుగ్ము ల్పూజ్యు లైనట్టియా
పురుషశ్రేష్ఠులనిల్చియుందు రెపుడుఁ భూతేశులోకంబునన్.

వ. అని చెప్పి వాత్స్యాయివిధంబున ననేకపురాణంబులయందు
విస్తరింపంబడిన ధర్మసంగ్రహంబు లన్నియు సంక్షేపరూ
పంబున నీకుం దెలియ ననుగ్రహించితి నింక సమస్తపురాణ
గుహ్యంబును నశేషదోషహరణంబును బరమపవిత్రంబును
సకలశుభప్రదంబును సర్వాపద్వినివారణంబును నగు శివ
కవచం బుపదేశించెద భక్తిపూర్వకంబుగా విను మని
భద్రాయు నుద్దేశించి ఋషభయోగీంద్రుం డిట్లనియె. 111

ఋషభయోగి భద్రాయవునకు శివకవచం ఉపదేశంబుచేయుట

క. శివదాహ్వాయుఁ డైనసదా
శివునకు వందన మొనర్చి సేమము వెలయన్
శివభక్తుఁడ వగునీకును
శివకవచ ముపన్యసింతుఁ జిత్తం బలరన్. 112

శా. చేతో జాతహరుం బరాత్పరు విభుం జిత్తంబున నిల్పి ని

ర్ధూతాఘుండు జితేంద్రియుండును జిత క్రోధుండునై లోకవి
ఖ్యాతం బైనషడక్షరంబునఁ గరన్యాసంబుఁ గావించి వాం
ఛాతీతం బగుశైవవర్త్మమున రక్షోన్వీతుఁడుం గాఁ దగున్.

ఉ. ఘోరవిపత్పరంపరల గుందుచు దైన్యపరీతవృత్తిసం
సారగభీరకూపమున సైరిభలీల జరించుచున్న ను
ద్ధారితుఁ జేయుఁగాతఁ బరతత్వమయుం డగుశంకరుండు త
త్తారకనామమంత్రము సదా దురితంబు లడంచుఁ గావుతన్.

తే. అణువులకు నెల్ల నణు వైనయప్రమేయుఁ
డధికములకెల్ల నధిక మైనట్టివిభుఁడు
దనరు జ్యోతిర్మయానందఘనుఁ డజుండు
చిన్మయాత్ముఁడు నన్ను రక్షించుఁగాత. 115

సీ. భూస్వరూపమున నేపురుషుఁడు సకలప్ర
పంచంబుఁ దాన భరించు నెపుడు
జలరూపుఁ డగుచు నేసర్వజ్ఞుఁ డిలఁ గల్గు
నరులకు సంజీవనం బొనర్చుఁ
గాలాగ్ని రూపుఁ డేకల్పాంతమునఁ ద్రిలో
కములెల్ల నెవఁడు దగ్ధములు చేయ
వాయురూపమున సర్వవ్యాపి యై యుండు
గగనాకృతిని బూర్ణుఁ డగుచు వెలయు

తే. నట్టిలోకైకనాయకుఁ డష్టమూ ర్తి
సచ్చిదానందమయుఁడు వృషధ్వజుండు
సలిలవాతాగ్ని బాధలఁ బొలియకుండఁ
జిరకృపాదృష్టి నన్ను రక్షించుఁ గాత. 116

సీ. తత్పురుషాఖ్యుండు తటిదగ్ని వర్ణుండు
పరశుహస్తుఁడు పూర్వభాగమునను
ఘక్కాక్షమాలాగ్నిధరుఁ డఘోరాకృతి
దక్షాధ్వరధ్వంసి దక్షిణమున
రాజశేఖరుఁడు సద్యోజాతుఁ డభవుండు
శ్రీసదాశివుఁడు పశ్చిమమునందు
మునివందితుఁడు చతుర్ముఖుఁడు త్రినేత్రుండు
వామదేవుండు తత్పార్శ్వమునను

తే. శుభ్రదేహుఁ డచింత్యుండు శూలపాణి
యుగ్రవిక్రముఁ డీశానుఁ డూర్ధ్వమునను
సకలదిశల విదిక్కుల సంతతంబు
పంచవక్త్రుండు నన్ను రక్షించుఁగాత. 117

మ. శిరముల్ ఫాలమునేత్రముల్ శ్రవణముల్ జిహ్వాసనగ్రీవలున్
గరవక్షోధరకంధపార్శ్వములు వక్షఃపోశకటూర్యరులున్
జఠరంబు ల్సకలాంగకంబులు మహాజస్రాప్తి రక్షించునీ
శ్వరుఁ డర్ధేందుధరుండు శంకరుఁడు నీశానుండు లీలాగతిన్.

క. శూలాయుధుఁడు గిరీశుఁడు
కాలాంతకుఁ డైననీలకంఠుఁడు పగలున్
రేలును ననుఁ రక్షించును
లాలితకరుణాకటాక్షలక్షితముఖుఁడై. 119

క. చింతితఫలదుఁడు గౌరీ
కాంతుఁడు పరమేశ్వరుం డగణ్యుఁడు బాహ్యా
భ్యంతరదేశంబుల న
న్నంతట రక్షించుఁగాత నవరతంబున్. 120

తే. నిలిచి కూర్చుండి శయనించి నిదురఁ జెంది
మేల్కొనివేళలను గాలమృత్యుహరణుఁ
డంబికారమణుండు త్రియంబకుండు
ఖండపరశుండు ననువేడ్కఁ గాచుఁగాత. 122

వ. మఱియు నఖిలగిరిదుర్గమమార్గంబులయందు నీలకంఠుండును మహారణ్యప్రవాసంబులవలనఁ ద్రిపురాంతకుఁ డైనమృగవ్యాధుండును దుర్మతాభీలశాత్రవవ్యూహంబులవలన భీషణాట్టహాసపరికంపిత బ్రహ్మాండకోశుం డైనవీరభద్రుండును గరితురగరథ పదాతిసమేత బహుంత రాక్షౌహిణీ శతపరివృతుఁ డైన యాతతాయి సమూహంబులవలన ఖండపరశుం డైన మహాదేవుండును చోరాదిగణంబులవలనఁ ద్రిశూలధారుం డైనయంధకాంతకుండును సింహ వ్యాఘ్ర భల్లూక వరాహాదిక్రూరమృగంబులవలనఁ బినాకపాణి యగువామదేవుం డును దుష్టారిష్టవిషమహోత్పాతవ్యాధులవలన జగదీశ్వరుం డగుసాంబశివుండును నన్ను రక్షించుఁగాక యని పలికి మఱియు నప్పరమేశ్వరు నుద్దేశించి శ్రీసాంబ సదాశివ సకల లోకైకనాయకా సకల జగదుత్పత్తిస్థితిలయకారణా చంద్ర కోటీరా భానుకోటిప్రతీకాశా మృత్యుంజయా విరూపాక్షా వృషభవాహనా నాగేంద్రభూషణా వ్యాఘ్ర చర్మాంబరధరా డమరుత్రిశూలఖట్వాంగ గదా ప్రాసభిండివాల కరవాలపాశాంకుశా ద్యాయుధపరిశోభిత దీర్ఘ భుజార్గళా సార్వకాలంబును మహా బలపరాక్రమ తేజఃకీర్తి సంపన్నుండ నగునట్లుగా ననుగ్రహించి నన్ను రక్షింపుము సర్పవిషబాధల నుపశమనంబు నొందింపుము మదీయచో

రగణంబుల మారణంబుగా విదళింపుము కూశ్మాండ మారీ
గణ బ్రహ్మరాక్షస నివహంబులకు సంత్రాసంబుగావింపుము
ఱు త్తృష్ణాతురుండ నగు నన్ను నాప్యాయనంబు నొందం
జేయుము దుఃఖార్తుండ నగునన్ను నానందుండ నగునట్లుగా
బ్రసాదింపుము మరణభయంబువలన సంజీవితుంగా నొన
ర్పుము నరకభయంబులవలన నన్నుద్ధరింపుము శివకవచం
బున నన్ను నాచ్ఛాదింపుము సదాశివుండ నైననీకు బహు
వందనంబులుగావింతు నుచు ననేకవిధంబులుగాఁ బ్రార్థింప
వలయు ననిచెప్పి వెండియు నారాజనందనునకు ముషభుం
డి ట్లనియె. 122

సీ. అవనీశసుత వినుమతిరహస్యం బైన
కవచంబు నాచేతఁ గలితమయ్యె
నదియును బాపత్రయధ్వాంతమిహిరంబు
దారుణాపద్వినివారణంబు
సకలసౌభాగ్యైకసామ్రాజ్యసదనంబు
పశుపతికారుణ్యభాజనంబు
నీశివకవచంబు నేకాగ్రచిత్తులై
హితమతిఁ బఠియింతు రెవ్వరేని

తే. వారు శ్రీసాంబశివునికృపారసమున
నతిశయవ్యాధిమృత్యుభయంబు లుడిగి
చిరతరాయుష్కు లగుచు లక్ష్మీకటాక్ష
పాత్రులై బహుసౌఖ్యము ల్పడయఁగలరు 123

క. కావున భక్తిశ్రద్ధా
ప్రావీణ్యము లొప్ప నీవు పఠియింపుము రా

జ్యావహుఁడ వగుదు విప్పుడు
కైవల్యపదంబుఁ జెందఁగాఁ గలవు తుదన్. 124

క. అని యానతిచ్చి క్రమ్మఱి
మనుజేంద్రతనూజునకు సమంత్రకముగఁ ద
త్తనువున భస్మోల్లేపన
మొనరించెను యోగిచంద్రుఁ డుజ్జ్వలకరుణన్. 125

క. అగణితవాత్సల్యమునన్
ద్విగుణీకృతషట్సహస్రదివ్యమదేభం
ద్రగరిష్ఠబల మొసంగెను
జగతీవరనందనునకు సంయమికరుణన్. 126

ఆ. నిరుపమానకాంతి నిశితభారం బగు
చంద్రహాస మొకటి శంఖ మొకటి
సామతేయునకుఁ బ్రసన్నదృష్టి నొసంగి
హితము వెలయ యోగి యిట్టు లనియె. 127

వ. నిఖలనిగమగుహ్యం బైనశైవకవచం బుపదేశించి నీకు వాత్సల్యంబున ఖడ్గశంఖంబు లొసంగితిం గావున రాజనందనా యేతత్ప్రభావముం జెప్పెద సుస్థిరుండవై వినుము ఈఖడ్గంబు మంత్రతపస్సంభావితమును సునిశితధారమును సకలాధినిషూదనంబును నై యుండు దీనిం గాంచినశాత్రవుండు కృతాంతోపమితుం డయినను విగతప్రాణుం డగునేతచ్ఛంఖనినాదంబు వినిన పరిపంథిజనులు సన్నస్తశస్త్రులును విచేతనులును మూర్ఛాగతులు నై భూతలపతితులగుదు రీసాధనంబులు రెండును బరసైన్యవినాశకములును స్వపక్షసైన్యతేజస్కృవివర్ధనంబులు నై యుండు నీ

విమ్మహాశైవకవచమువలనను ఖడ్గశంఖప్రభావమువలనను ద్వా
దశసహస్రనాగబలమువలనను భస్మధారణ సామర్థ్యము వల
నను శత్రుభూపతుల బరాజితులంగావించి పిత్ర్యంబయిన
భవద్రాజ్యమున కభిషిక్తుండవై యనేకసంవత్సరములు
సామ్రాజ్యభోగముల ననుభవింపఁగలవాఁడ వని యానతిచ్చి
సమాత్యకుం డయిన భద్రాయువు నాశ్వాసించి మహా
భావుం డయిన ఋషభయోగీంద్రుండు నయ్యిరువురచేతఁ
బూజితుండయి యథేచ్ఛావిహారమ్మునం జనియె చెప్పిపూతుం
డమ్మహామునీంద్రుల కిట్లనియె. 128

సీ. మునివరోత్తములార వినుఁ డిమ్మహాశైవ
కవచంబు సర్వరక్షాకరంబు
నిర్మలహృదయులై నిరతంబు సద్వృత్తిఁ
బఠనంబు చేసిన భక్తులకును
బహుతరైశ్వర్యసంపదలు ప్రాపించినఁ
గలుషబృందంబులు దొలఁగిపోవు
సకలశుభంబులు సమకూఱు నెప్పుడు
నిష్టార్థసంసిద్ధి నెసఁగుచుండుఁ

తే. బుత్రమిత్రకళత్రాదిభోగభాగ్య
సౌఖ్యములు చెందుఁ జేకూఱు సమ్ముదంబు
శ్రీసదాశివుకరుణచే సిద్ధముగను
వారలకు సంఘటించుఁ గైవల్యపదము. 129

ఆ. అన్నృపాలసతియు నాత్మజుండును దాను
రాజకళలు వెలుఁగ రమ్యవృత్తి
నద్రిజాకుమాఱు లట్లులఁ జెలువొంది

విగతశోకు లగుచు వెలసి రపుడు. 130

వజ్రబాహుని మగధదేశపురాజు జయించుట

శా. ఆదాశార్ణకవజ్రబాహుఁడు స్వరాజ్యం బప్రమాదంబుతో
నాదిక్షత్రచరిత్ర నేలఁగఁ దదీయారాతిరాణ్మాగధేం
ద్రాదేశంబున సైనికాగ్రణులు రాష్ట్రక్షోభకార్యంబు బా
హాదర్పోద్ధతులై యొనర్చిరి జిగీషాయత్తులై యెంతయున్.

చ. పురములు గాల్చి కూపములుపూడిచి పేటలుదోచికోటలుఁ
ధరఁ బడఁద్రోచి భూరుహావితానముల న్విదళించి గోధనో
త్కరములు సంగ్రహించి వనితామణులం జెరపట్టి సైనికు
ల్దెరువులు గట్టి భూప్రజనతివ్యధనొందఁగఁజేసి రయ్యెడన్.

ఉ. ఆమగధాధినాథుఁ డగు సైన్యరథుండు దశార్ణభూమికిఁ
సామజఘోటకాదృఖలసైన్యముతో రణకాంక్షఁ జేరినఁ
భీమచమూసహస్రపరివేష్టితుఁడై తగ వజ్రబాహుఁ డు
ద్దామబలుం డెదుర్కొనియెఁ దన్మగధాధిపవాహినీతతిఁ.

వ. ఇట్లుభయసైన్యంబులుం దలపడి దేవాసురులవిధంబునం
బోరాడుచున్న సమయంబున. 134

మ. గురుశౌర్యుండగువజ్రబాహుఁడులసత్క్రోదండియై కాండియై
సరథుండై మగధేశుసైన్యముల భాస్వద్బాణవర్షంబులం
గరిగంధర్వరథాశ్వమెల్లను విభగ్నంబై ధరం గూలఁగా
బరవెఁ దుస్సహతేజుఁడై సమరభూభాగంబునఁ బ్రేల్మిడిన్.

మ. జవనాజిహ్మగవర్షముల్ గురియు దాశార్ణక్షమాపాలుయు
ద్ధవిధిస్ఫూర్తి సహింపలేక మగధేంద్రవ్యూహ మక్షోహిణీ
నవకం బుద్ధతిఁ జుట్టుముట్టుకొని సేనానాయకోపేతు న
య్యవనీనాథుని సైన్యముంబొదివె నస్త్రాసారధారాహతిన్.

క. ఘోరారివీరవిశిఖా
సారంబున వజ్రబాహుసైన్యంబున హా
స్త్యారోహక యూరోహక
సారథిరథికాదులెల్ల సమసి రనేకుల్. 137

క. వారును బిఱుతివియక తమ
పౌరుషములు మెఱయ మగధపతిసైన్యమునన్
వారణవాజిస్యందన
వీరభటులఁ గూల్చి రపుడు విస్మయ మొదవన్. 138

మత్తకోకిల.—
ఈ తెఱంగున రెండునేనలు హెచ్చుతగ్గులు లేక వి
ఖ్యాతిఁ బోరుచు నుండ నందు దశార్ణ యోధులు విద్విష
చ్ఛాతబాణపరంపరాహతి జర్జరీకృతదేహులై
భీతులై కకుభాళి కేఁగి రవేతవాహనశస్త్రులై. 139

వ. తదనంతరంబున. 140

క. అలఘుప్రాభవయుతులై
చలమున నమ్మగధరాజసైన్యంబులు దో
ర్బల మెసఁగ దశార్ణనిత్రో
దలపడి పోరాడి రపుడు దరోద్ధతులై. 141

ఉ. కొందఱు చాపదండమును గొందఱు కేతువుఁగొందరశ్వము
ల్గొందఱు సారథిన్ రథముఁగొందఱుఖడ్గము ఖేటకంబునున్
గొందలమందఁజేసి ధరఁ గూల్చి పదంపడి వజ్రబాహునిన్
సందటఁ బట్టి కట్టిరి భుజాబలశోభితు నాహవంబునన్. 142

తే. ఇట్లు బంధించి తెచ్చి నిజేశ్వరునకు
నొప్పగించి తదాజ్ఞచే నుత్సహించి

దండనాయకముఖ్యు లుద్దండవృత్తిఁ
బట్టణంబు చరాచూఱు బెట్టి రపుడు. 143

క. గజవాజిరథోష్ట్రంబుల
నజగోమహిషావికముల నంబరతతులం
గజగమనల హరియించిరి
రజతస్వర్ణధనధాన్యరత్నావళులన్. 144

వ. ఇవ్విధమున నమ్మాగధప్రధానులు రాజభవనముఁ జొచ్చి యందు భాండాగారమునం గల యనేకధనకనక మణిభూషణాంబరములును సువర్ణరజతగజదంతమయమ్ములయిన శిబికాశయనవాహనమ్ములును మొదలయిన సమస్తరాజద్రవ్యము లన్నియుఁ దన్మహిషీసమేతముగా నపహరించి నిర్బయత్వముగా నిజనగరమున కేఁగుచున్న సమయమున నద్దేశంబంతయు నరాజకం బయి మగధసైన్య పరిక్షుబ్ధం బయ్యె నంత బాలవృద్ధవనితాజనంబులు భయాక్రంద నంబు లొనరింపుచుఁ బ్రణష్టధనధాన్య పశుభూషణాంబరులయి యథేచ్ఛాగమనములం జనుచుండి రంత. 145

మ. మగధేశుండు దశార్ణదేశముల శుంభద్విక్రమాభీలుఁడై
తగసప్తాంగములక్ హరించె ననువృత్తాంతంబు దేశాగతా
ధ్వగబృందంబు వచింప రాజసుతుఁడౌ భద్రాయువాలించి
హన్నగరాజప్రతిమానరోషమునజన్యాకాంక్షితోద్యుక్తుఁడై.

భద్రాయువు మాగధుని జయించి తనతండ్రికిమరల రాజ్యము నిచ్చుట

మ. గురుదత్తోచితఖడ్గశంఖధరుఁ డై కోదండభృత్పాణి యై
శరసంపూర్ణనిషంగుఁ డై కవచియై శౌర్యప్రభావాఢ్యుఁడై

సరభుం డై తగవైశ్యనందనుఁడుదాసారథ్యముంజేయఁగా
ధరణీభాగము కంప మొందఁజనియెన్ దాశార్ణకక్షోణికిన్.

చ. ఖగపతి ముక్ సుధాహరణ కాంక్షితివంబునకేగుచాడ్పునన్
భృగుపతి కార్తవీర్యపృథివీశు వధింపఁగఁ బోవుపోలికన్
మృగపతి కుంభికుంభములమీఁదికి వ్రాలువిధంబువోఁపఁగా
మగధపతి స్థయింపఁగఁ గుమారవరుం డరుదెంచె నుద్ధతిన్.

శ. చని చని నిజరాష్ట్రంబునఁ
గనుఁగొనియె నవేతవస్త్రకన్యామణిగో
ధనముక్ విద్రావితమును
జనితాక్రందనము నైనసకలజనంబున్. 149

శా. చండక్రోధము మీఱి మాగధులసత్సైన్యంబు సొత్తెంచి కో
దండజ్యారవ మాచరించిసకలాస్త్రంబుల్ ప్రయోగించి యు
ద్దండాటోపముఁ జూపి శత్రుపటలిక్ థాత్రిస్థలిక్ గూల్చెవే
దండాశ్వధ్వజినీచయంబుల మహోదగ్యద్విక్రమారంభులన్.

శ. వారును గ్రమ్మఱి బహువిధ
దారుణఖడ్గాసిశస్త్రధారాహతిచే
నారాసుతు నొప్పించిరి
సారభుజాశౌర్యధైర్యసంపద వెలయన్. 151

తే. ఇవ్విధంబునఁ దొడరి వారేయునట్టి
యస్త్రవర్షంబు సైరించి హస్తిలీల
భవ్యతరశైవకవచప్రభావమునను
సంగరస్థలి ధీరుఁ డై సంచరించె. 152

శ. మఱియును మాగధబలములఁ
గరితురగపదాతిరథనికాయంబుల భీ

కరలీలఁ ద్రుంచి దా నొక
యరదమును గ్రహించె రథికు హతుఁజేసి తగన్. 153

క. ఆరథమున వైశ్యోత్తజ
సారథికుం డగుచు సమదశత్రవిలస
త్సారంగమధ్యమునఁ గం
ఠీరవగతి మెలఁగె నతిదృఢీకృతతనుఁ డై. 154

వ. ఇట్లు రథారూఢుం డైనయాంధ్రరాజకుమారుం గాంచి మాగధులు సహింపనోపక చతురంగబలంబులతోడఁ దలపడిన సక్రోధుం డయి యాజగజ్జెట్టి శౌర్యోద్రేకంబున భుజగంబులం గాంచిన విహంగవల్ల భుండునుంబోలె వారల వెనువెంట నంటం దాఁకి కమలాకరంబునం గేళిసలుపు కలభంబుచాడ్పున నమ్మొగ్గరంబులోనఁ జొచ్చి బ్రహ్మాండపరిస్ఫోటితంబుగా సింహనాదం బొనరించి శరాసనంబు సజ్యంబుగావించి కఠోరనిర్ఘాతప్రతీకాశంబు లైనవత్సదంతశిలీముఖ భల్లార్ధచంద్రకూర్మనఖరక్షుర ప్రముఖ ఘోరనారాచపరంపరలఁ బ్రయోగించి నీరసారణ్యంబుల దహించుదవానలంబుతెఱంగున నబ్బలంబులఁ జర్జరీభూతశరీరులం గావించి బడలువడం జేయుచున్న సమయంబునఁ గూలెడు తురంగంబులును వ్రాలెడుమాతంగంబులును గ్రుంకెడు శతాంగంబులును నొరలెడుకాల్బలములును ఖండీభూతము లైనమస్తకంబులును నిక్కృత్తంబు లయినకటికంత ప్రదేశంబులును భగ్నంబులైనజానుజంఘలును తెగిపడిన బాహువులును శకలంబు లైనసర్వావయవంబులునుదునియలైనదివ్యాయుధవిశేషములును విభ్రష్టంబు లైనభూషణ

వ్రాతంబులును విచ్ఛిన్నంబు లయినకేతనచ్ఛత్రచామరంబులును విశీర్ణంబు లయినతనుత్రాణంబులును విభిన్నంబు లయినమురజమృదంగపటహకాహళ నిస్సాణాదికంబులును విపర్యమానంబు లయినశోణితనదీప్రవాహంబులును విజృంభమాణంబు లయిన భూతబేతాళ కలకలారావంబులును గలిగి సంగ్రామరంగం బత్యంతభీషణం బై యుండె నయ్యవసరంబున. 155

క. జన్యంబు సేయ నొల్లక
దైన్యంబును జెంది మదికిఁ దత్తర మొదవ
సైన్యేశులు హరిఁ గాంచిన
వన్యేభము లట్ల చని రవారితభీతిన్. 156

ఉ. సోమకథుండు భీతి జను నాత్మ బలంబులఁ గాంచి పల్కె నీ
భీమబలోద్ధతుం డెవఁడొ వీనిమదం బణఁగింతు రండు సం
గ్రామమునందు శూరులు పరాజితు లై చనరా దటంచుఁదా
సామవచఃప్రసంగముల సైనికుల న్మరలించెఁ గ్రమ్మఱిన్. 157

వ. ఇట్లు మగధరాజప్రయత్నమున నెట్టకేలకు సైనికులు మరలి చతురంగబలసమేతు లయి చనుదెంచి యొక్కుమ్మడి నాభద్రాయువుం జుట్టుముట్టి యనేకవిధము లయినశక్తి శూల పరశ్వధ భిండివాల గదా కుంత తోమర క్షురికా ముసలాదిసాధనముల నొప్పించిన నతఁ డట్టహాసంబు సేసి ఋషభయోగీంద్రుం బనమనమ్మునందలంచి కరాళమృత్యు జిహ్వాభీలంబును మహోగ్రప్రభాజాలంబును భగద్భగాయ మానమ్మును నైనకరవాలముకేల నమర్చి ఝళిపించిన దద్ద ర్శనమాత్రమున శిఖిశిఖాజాలమ్ము డగ్గఱినశలభమ్ములవిధ

మ్మునఁ బంచత్వమ్ము నొందువారును వినమ్రభావమ్మునఁ
జెంది పాదాక్రాంతు లగువారును మహాభయభ్రాంతు లై
గంపమ్మునొందువారును నై యున్నసమయమున వెండియు
నమ్మహాబలుండు రోదసీకుహరపరిపూర్ణమ్ముగా శంఖధ్వానంబు
జేసినఁ దదీయభీషణఘోషణం బాలకించి యమ్మాగధులు
మూర్ఛాగతు లై రథికసారథినిషాదిసాదిపదాతిసహితముగాఁ
బరిత్యక్తశస్త్రాస్త్రు లయి భూతలమ్మున బడియున్న వారలం
గని యతండు ధర్మశాస్త్రమర్మజ్ఞుండు గావున మృత
ప్రాయులు నిరాయుధు లయినపురుషులు వధ్యులుగారని
వారల విసర్జించి రణాంగణమ్మున బద్ధుం డై యున్ననిజ
జనకుని బంధముక్తుం గావించిఁ గ్రమ్మఱఁ దత్పత్నీ నివహ
మ్మును దత్పరిస్థానబంధుజనపురోహిత ప్రముఖపౌరజానపద
వర్గమ్మును మఱియును గోవృషాదికమ్మును బంధనిర్ముక్తత
నొందించి విషాదవ్యాకులచిత్తు లయియున్న వారలనందఱి
నత్యంతమధురాలాపమ్ముల ననునయించి యనంతరంబ మదీయ
రాష్ట్రభంగంబుఁ గావించి యిద్ధరాత్మజుల మానభంగంబు
చేయుట యుచితం బని నిశ్చయించి. 158

మ. మగధాధీశ్వరుఁ డైనజైమరథుదుర్మానంబుఁ దూలించివా
డిగజస్యందనతత్పరిస్థానసఖదాసీబంధువర్గంబుతో [డై
మగుడఁ బద్ధునిఁజేసితో డొక్కనుచుశుంభద్విక్రమోల్లాసుఁ
నగరద్వారముఁజొచ్చెరాజసుతుఁడానందంబుసంధిల్లఁగన్.

తే. లావుచెడి సంగరమున పలాయమాను
లైనయోధులు గ్రమ్మఱ నరుగుదెంచి
జనకబాంధవసచివాదిసహితుఁ డైన

రాజపుత్త్రుని గనిరి హర్షంబు వెలయ. 160

మ. కని యీపుణ్యుఁడు సిద్ధుఁడో ఖచరుఁడో గంధర్వుఁడో
యక్షుఁడో, వనజాతాసనుఁడో హరుండో హరియో
వజ్రోల్లసత్పాణియో, యనుచుఁ సంశయమగ్నచిత్తముల
నత్యాశ్చర్యముం బొందుచుఁ, జనులెల్ల నిన్వనుతించి
రప్పుడు మహోత్సాహంబు సంధిల్లఁగన్. 161

క. మృతసముల మగుడ సంజీ
వితులం గావించె నితనివిక్రమగుణముల్
మతిఁ దలఁప నమానుషములు
జితకాశి యితండు యోగసిద్ధుఁడొ చూడన్. 162

ఆ. ఈమహత్తులల్లి హిమశైలకన్యక
యితనితండ్రి శంభుఁ డెంచి చూడఁ
గాకయున్న నొంటిగా నవాఙ్మోహిణీ
బలము గెలువ నొరుల కలవి యగునె? 163

వ. అని బహువిధములం బ్రశంసింపుచున్న యాప్తప్రధాన
జనమ్ములతోఁ దనవృత్తాంతము యథార్థమ్ముగాఁ దెలియం
జెప్పి యనంతరంబ విస్మయావిష్టమానసుండును హర్షాశ్రు
బిందుసందోహలోచనుండును నతిశయప్రేమవిహ్వలుండు
నగువజ్రబాహుని సమీపమ్మునకు వచ్చి. 164

క. తనపాదాంభోజములకు
వినయంబున మ్రొక్కి యున్న విఖ్యాతయశో
ధనుఁ గనుఁగొని గాఢాలిం
గన మొనరించె న్నురుండు కౌతుక మొదవన్. 165

క. ఆవజ్రబాహుఁ డిట్లను

నీ వెవఁడవొ తెలియఁ బలుకు నిజముగ మాకున్
దేవుఁడవో మనుజుఁడవో
ధీవర్య మదీయభాగ్యదేవతవొ తగన్. 166

క. శ్రీమెఱయ భవత్సఖుఁ డయి
భీమాహవరంగమునకు భీతిల్లక స
త్ప్రేమంబుగఁ జనుదెంచిన
యీమంచరథైర్య మెవ్వఁ డేర్పడఁ జెపుమా. 167

సీ. అలఘువిక్రమ నీకుఁ దలిదండ్రు లెవ్వరు
నీదేశ మెయ్యది నిశ్చయముగ
నీధైర్య మీశౌర్య మీతేజ మీబలం
బరయంగ నితరులయందుఁ గలవె
దేవాసురమనుష్యదీప్తంబు లైనము
జ్జగముల గెలువంగఁ జాలు దీవు
నీపూర్వభవకృతానేకపుణ్యంబుల
నభినుతిచేయ నా కలవి యగునె

తే. నాదుపత్నుల హితులను నంచనులను
నాదురాజ్యంబు పురము నంతయును విడిచి
నాదుచిత్తంబు నీయంద నాటియున్న
దతిశయప్రేమబంధకం బగుటఁ జేసి. 168

క. అని యడిగిన భద్రాయువు
కనుదమ్ముల హర్ష బాష్పకణములు దొరుగన్
గన జలధరగంభీర
స్వనమున దా నిట్టు లనియె జనకునితోడన్. 169

ఉ. ఓయనఘాత్మ వీఁడును నయుం డనువైశ్యతనూభవుండు భ

భ్రాయువు నాదువేరును మదంబయు నేనును వీనియింట న
త్యాయతవైభవంబున సహార్నిశము స్వసియింతు మెంతయున్
శ్రేయము మీఱ మత్కథయ శేషముగా వివరింతుమీఁదటన్.

ఆ. ఇపుడు పోయివత్తు నే వచ్చుదనుక నీ
జడుని మగధవిభుని విడువవలవ
దనుచు విన్నవించి యాఋణంబున నేఁగె
సఖుఁడుఁ దాను నాత్మసదనమునకు. 171

వ. అ ట్లరుగుదెంచి. 172

మ. జననీపాదసరోరుహంబులకు శశ్వద్భక్తితో మ్రొక్కి ద
య్యనఁ దాఁ జేసినకార్యమంతయును నాద్యంతంబుగాఁ జెప్పిన
న్వీని తన్మాతయు హృష్ట యై నిజసుతున్వేవేడ్క నాశీర్వదిం
చెను బద్మాకరుఁడంతఁగొంగిటను జేర్చె న్గారవం బొప్పఁగన్.

క. ఈ తెఱఁగున భ ద్రాయువు
మాతృసమేతముగ వైశ్యమందిరమున వి
ఖ్యాతసుఖంబున నుండెను
జేతోమోదంబు వెలయ శివతత్పరుఁ డై. 174

తే. రణములో నొక్కరుండు శాత్రవులఁ గెలిచి
జయము చేకొనివచ్చె నిర్భయతగాఁగ
గురుకటాక్షంబుఁ జెందిన కుశలమతుల
కవని సాధింపరానికార్యములు గలవె? 175

వ. అంత. 176

సూర్యాస్తమయవర్ణనము

తే. అదశార్దూలమాపాలు ననుగుసుతుని
చండశౌర్యప్రభావంబు సైఁపలేక

భానుఁడు పలాయమానుఁడై పరఁచె ననఁగఁ
జరమశై లంబుమాటుకు జరిగె నపుడు. 177

క. మాగధుల నిజైశ్వర్య
త్యాగాపయశం బనంగఁ దనరుచు రోధో
భాగంబున నల్దిక్కు-లఁ
బ్రాగల్భ్యముతోడఁ దిమిరపటలము పర్వెన్. 178

క. దేవజ్యేష్ఠుఁడు రాసుతు
భావికరగ్రహమునకు నభఃపాత్రమునఁ
భావించిన ముత్యము లనఁ
గా వెలసె విశుద్ధతారకానికరంబుల్. 179

ఉ. కంతునిమేనమామ శితికంఠునియాదలపువ్వు సింధుజా
కాంతయసుంగుఁదమ్ముఁడు జగజ్జనరంజనదర్శనుండు భా
స్వంతునియుద్ధి సత్క-లశవారిధిముద్దులపట్టి తారకా [నన్.
కాంతుఁడు చందమామ కుతుకంబునఁ దోఁచెను దూర్పుదిక్కు-

ఆ. సకలభువనజాలసౌధాగ్రతలమున
వెలుఁగుచున్న హేమకలశ మనఁగఁ
గానుపించె నపుడు గగనేందిరాకర్ణ
కుండలంబు చంద్రమండలంబు. 181

క. భద్రాయువు వరకీర్తి స
ముద్రము దా వెల్లివిరిసి భువనంబుల ని
ర్నిద్రగతి నించెనో యన
భద్రకరజ్యోత్స్న వెలసె బ్రహ్మాండమునన్. 182

వ. ఆసమయంబున. 183

ఋషభయోగీశ్వరుఁడు చంద్రాంగదునియుద్దికిఁ జని భద్రాయువు నకుఁ గూఁతునిచ్చి వివాహంబు సేయమని యుపదేశించుట

క. వృషభధ్వజావతారుఁడు
ఋషభుం డారాత్రియందు ఋషులు నుతింపఁ
ధిషణప్రజ్ఞాబలుఁ డై
నిషధేంద్రునిపురికి వచ్చె నెమ్మి దలిర్పన్. 184

వ. ఇట్లు విచ్చేసిన ఋషభయోగీంద్రునకుఁ జంద్రాంగదమహీపాలుం డెదుర్కొని యభివందనంబులు గావించి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి కనకాసనంబునం గూర్చుండ నియమించి యున్నసమయంబున నన్నరనాథునితో యోగీంద్రుండి ట్లనియె. 185

సీ. వినుఁ నైషధేశ్వర వినుపింతు నొకవార్త
దాశార్ణపతికి భద్రాయు వనఁగ
జనియించి నిజమాతృసహితంబుగాఁ దమ
తండ్రిచేతను బరిత్యక్తుఁ డగుచు
నొకవైశ్యపురమున నుండ నంతట గత
ప్రాణుఁ డై యున్నయాబాలు మఱుల
సంజీవితునిజేసి శైవధర్మం బుప
దేశించి ధీమంతుఁ జేసినాఁడ

తే. నతఁడు మాగధుఁ గెల్చి జయంబుఁగాంచి
జనకునకుఁ గ్రమ్మఱుంగ రాజ్యంబు నొసఁగె
నట్టిరాజాత్మజునకు నీయనుఁగుపుత్త్రి
గీర్తిమాలిని నిమ్ము సత్కీర్తి వెలయ. 186

క. అని యానతిచ్చి క్రమ్మఱుఁ

జనియెను యోగీశ్వరుండు చంద్రాంగదుఁడుఁ
దనపత్నియైన సీమం
తిని యనుమతివడసి యుండె దృఢనిశ్చయుఁ డై. 187

వ. అంత నమ్మహీనాథుండు సుఖనిద్రం జెంది యుండు నాసమ
యంబున. 188

తే. వాసరాధీశ్వరుండు దా వచ్చునపుడు
జనుల కెఱిఁగించు వాక్యనిస్వనము లనఁగ
జారచోరుల గుండియల్ ఝుల్లు మనఁగఁ
గొక్కొరోకో యటంచును గోళ్లు గూసె. 189

సీ. పద్మాకరంబులఁ బద్మముల్ వికసించెఁ
గమనీయతరహల్లకములు మోడ్చెఁ
బరిమళాన్వితశీతపవమానములు వీచెఁ
బక్షులకలకలార్భటులు మించెఁ
జక్రవాకములకు సౌఖ్యంబు నేకూఁటె
వితతకాపోతహుంకృతులు మించె
దధిమథనప్రణాదంబులు వీతెంచె
వత్సంబు లంభారవముల నెసఁగె

తే. ముదిత భూపాలగేహాదివిదితరాగ
గీతములు మ్రోసె దేవతాగేహములను
వేదపాఠరవంబులు వెలయుచుండె
లాలితం బైనప్రత్యూషవేళయందు. 190

సీ. యజనాభికతులు ద్రేతాగ్నులు ప్రణయింప
మునివరేణ్యులు సాఁగి మ్రొక్కుచుండ
అధ్వన్యజనులు దేశాంతరంబుల కేఁగ

హాలికులు కేదారములకుఁ జనఁగ
ఘూకబృందంబులు కోటరంబులు చేరఁ
జక్రవాకముల కుత్సవము దనరఁ
బుష్పజాతులు పరిస్ఫుటములై వికసింప
సకలజీవులు సంతసమునఁ బొందల

తే. హరిహరబ్రహ్మమయుఁడు సామాదినుతుఁడు
హల్లకారాతి పద్మినీవల్లభుండు
దేవవంద్యుండు భువనప్రదీపకుండు
భానుఁ డుదయించెఁ బూర్వదిగ్భాగమునను. 191

వ. అంత నిషధభూమండలాఖండలుం డైన చంద్రాంగదనృపాలుండు బ్రాహ్మ్యముహూర్తమున నిద్రమేల్కాంచి మనమునం బరమేశ్వరధ్యానం బొనర్పుచు ననంతరంబునఁ గాల్యకరణీయంబులు నిర్వర్తించి విప్రసంఘములకు బహువిధమ్ము లగుదానము లాచరించి తదీయాశీర్వచనంబులు నైకొని గురువందనము లాచరించి తదనుమతి వడసి దివ్యాంబరాభరణాద్యలంకృతశరీరుండును దటిత్కదత్తతురంగాధిరూఢుం డై వందిమాగధస్తవంబు లాకర్ణింపుచు నిజసందర్శననిమిత్తసమాగతపౌరజానపదవర్గంబుల నెడఁగలుగం జడియుచు కంచుకీజనంబులు బరాబరులు గావింపుచు ముందట నడువం జనుదెంచి మొగసాలహాయావతరణంబు నేసి సభాస్థలమునకుం జని యచ్చట సింహాసనాసీనుం డై సమస్తప్రధానసామంతపండనాయక కవిగాయక విద్వజ్జనహితపురోహితబాంధవప్రకృతిజనములు బరివేష్టించి కొలువం జేరోలగమునసుండి యారాత్రి ఋషభ

యోగీంద్రుం డానతిచ్చిన వృత్తాంతం బంతయు సవిస్త రంబుగా వానల కెఱిఁగించి తవసుమతంబున నారాజనం దనుం దోడ్కొని చనుచితజ్ఞు లయినప్రధానులం బిలువం బంచి. 192

చంద్రాంగదమహారాజు భద్రాయువును శుభలేఖ వ్రాసి పిలిపించుట

ఉ. శ్రీమత్సదాశివశ్రీపాదరాజీవ
మధుపాయమానసన్మానసుండు
తక్షకనాగేంద్రదత్తఖడ్గతురంగ
భూషణాంబరజాతతోషణుండు
చంద్రాంగదుండు రాజన్యచూడామణి
శ్రీయుతుం డైనభద్రాయువునకు
నాశీర్వదించి వృత్తాంతంబు వ్రాయించి
పంపినలిఖిత మేర్పడఁగ వినుము

అ. నీకుఁ గూర్మి వెలయ నాపేర్మిసుత నిత్తు
వైభవమున నీవు వైశ్యపతియు
బ్రాహ్మణోత్తములును భవదీయజననియు
నరుగుదెంచి పెండ్లియాడవలయు. 193

చ. అని లిఖియించి పంపినఁ దదాజ్ఞ శిరంబునఁ దాల్చి సత్వరం
బునఁజనిమంత్రిసత్తములుపాల్పుగవైశ్యపురంబుఁజొచ్చినె
మ్మనములు పల్లవింప నసమానబలోజ్జ్వలు వజ్రబాహునం
దనుఁగనిమ్రొక్కి భద్రలిఖితంబులొసంగుచుఁబల్కిరొక్కటన్

ఉ. ఆలస్యం బీకఁ జేయఁగావలదు కల్యాణంబు సంధిల్లె ను
ద్వేలప్రాభవధుర్యుఁ డైననిషధోర్వీనాయకుం డాత్మలో

బాలారత్నము నీకు నిత్తుననిసంభావించి మమ్మంపినఁ
హాలిన్వచ్చుతి మిత్తఱి న్వెడలు మత్యానందభావంబునన్.

క. ఖ్యాతిగ నీ విభుఁడు భవ
న్నాతయుఁ బద్మాకరుండు మఱియుఁ దదీయ
భ్రాతృకళత్రసుపుత్ర స
మేతముగా దర్శిరండు మిత్రయుతముగాన్. 196

భద్రాయువు వివాహార్థమై నిషధపురమునకు వచ్చుట

సీ. అని విన్నవించిన యాప్రధానులపల్కు
లాలించి భద్రాయువపుడు వేడ్కఁ
గనకభూషణవస్త్రగంధానులేపన
సరసాన్నముల వారి సత్కరించె
నంతఁ బద్మాకరుం డధికహర్షంబున
నారాజనందను నభినుతించి
మంగళస్నానంబు సంగతిఁ గావించి
దివ్యభూషణదీప్తదేహుఁజేసి

తే. రథికుఁగానొనరించి తూర్యములు మ్రోయ
జననితోఁగూడ నతని దోడ్కొనుచు వచ్చె
నాత్మసతియునుఁ బుత్రుతో నరుగుదేర
నిఖిలభూసురయుక్తుఁ డై నిషధపురికి. 197

వ. ఇవ్విధమున నిషధపురముఁ బ్రవేశించిన దశార్ణరాజ
నందను నెదుర్కొని చంద్రాంగదుండు వారల సకలవస్తు
పరివూర్ణం బైనయొక్కనివేశనంబున విడియించి తత్పురం
బతిసుందరంబుగా నలంకారంబు గావించిన నదియును
ననేక తోరణమాలికాలంకృతంబును కర్పూరగంధసారమృ

గమదమి శ్రితసలిలసంసి క్తవిపణిమార్గంబును బహువిధరంగ
వల్లీవిచిత్రిత ప్రతిగృహాంగణ ప్రదేశంబును భేరీమృదంగ
ధక్కా వేణువీణావాదిత్రఘోషణంబును దేశాంతరాగత
చతుర్విధవర్ణాశ్రమజనసంకులంబు నైయుండె నంత నప్పా
రులు ప్రమోదాయత్తచిత్తులై యారాజనందనుం గాంచి.

క. మనకీర్తిమాలినికి నీ
మనుజేంద్రసుతుండు దగును మఱియు నితనికిఁ
మనరాజకన్య దగు నని
మనమున హర్షించి రప్పుడు మమతదలిర్పన్. 199

భద్రాయువునకు వివాహం బొనర్చుట

సీ. అంతఁ జంద్రాంగదుం డత్యంతరయమునఁ
దనకూర్మిపట్టి యుద్వాహమునకుఁ
గాశ్మీర కాంభోజ కర్ణాట దాశార్ణ
మగధ మూళవ మత్స్య మద్రపతులఁ
గేకయ గాంధార కేరళ నేపాళ
గౌళ చోళాదిభూపాలకులను
భూసురశ్రేష్ఠుల భువిలోనిజనములఁ
నతిమైత్రి రప్పించి యాదరించి

తే. వారియనుమతి వడసి దైవజ్ఞకథిత
శుభముహూర్తంబునందు విస్ఫురణ మెఱయఁ
గన్యకాదాన మొనరించె గౌరవమున
శ్రీయుతుం డై వెలుంగు భద్రాయువునకు. 200

వ. ఆసమయంబున. 201

క. సురవరులు పుష్పవర్షము
గురిసిరి దివి మొరసెఁ దూర్యఘోషణములు కి
న్నరు లాడిరి యప్పుడు వధూ
వరుల కరగ్రహణవేళ వైభవ మెసఁగన్. 202

తే. సర్వమంగళకరుణచే సంతతంబు
జగతి దీర్ఘసుమంగిలి వగుమటంచుఁ
గట్టె మంగళసూత్రంబు గళమునందు
నావధూరత్నమునకు భద్రాయువపుడు. 203

క. లలితము లగుమృత్తియములు
నలరులు దోయిళ్లు నునిచి యన్యోన్యముగాఁ
దలఁబ్రాలు వోసి రప్పుడు
చెలువయుఁ జెలువుండు హృష్టచిత్తత వెలయన్. 204

క. శంకరుకారుణ్యంబున
సంకటము లణంగ భూమిచక్రంబు నిరా
తంకమతి నేలు మనిసతి
కంకణమును గట్టె బ్రియుని కరపద్మమునన్. 205

తే. అఖిలసామ్రాజ్యభోగంబు లనుభవించి
యుర్వివంశాభివృద్ధిగా నుండుమనుచు
కీర్తిమాలినికరమునఁ గీర్తివెలయఁ
గంకణము కట్టె రాజశేఖరుకుఁ డపుడు. 206

మ. కనకోదుంబరభద్రపీఠగతు లై కల్యాణవేదిస్థలిఁ [తుల్
మనముప్పొంగ హరిహరాశేషున్నిలిపి నేమంబొప్ప నాజ్యాహు
దనర న్వేల్చి వసిష్ఠమానిసతి సందర్శించి రాదంపతుల్
వనితల్పాటలు పాడుచుండ విలసద్వాద్యధ్వనుల్మ్రోయఁగన్.

క. మేదురకుశపుష్పాక్షత
వేదస్వనముల వివాహవేదిక యొప్పెన్
సాదరణకృతావాహితులను
నాదట వహ్నియుఁ బ్రదక్షిణార్చుల వెలిఁగెన్. 208

వ. తదనంతరంబున. 209

క. నవ్వులు సల్లాపంబులు
నివ్వటిలఁ బంధుమిత్రనివహంబులతో
బువ్వంబులు భుజియించిరి
దివ్వెలు నలుదిక్కులందుఁ దేజము లెసఁగన్. 210

తే. సారబలియును నాందీవిసర్జనంబు
కంకణోద్వాసనంబు పర్యంకవిధియు
నాదిగాఁ గల్గు వరవివాహావశేష
కార్యములు దీర్చి రమ్మహాదార్యపరులు. 211

తే. పేర్మి నారాజకన్యకఁ బెండ్లియాడి
శ్రీయుతాకారుఁ డైనభద్రాయువొప్పె
ధన్యయగు దేవసేనను దగ వరించి
మానితుం డై చెలంగుసేనానికరణి. 212

వ. ఇవ్విధంబునఁ బరమోత్సాహంబునం దినచతుష్టయంబు గడపి సకలదేశాధీశ్వరులం బిలిపించి వారల ననేకమణిభూషణాంబరాదిసత్కారంబులం బూజింపుచున్న చంద్రాంగదుం గనుంగొని వజ్రబాహుం డిట్లనియె. 213

మ. అనఘా యీనరనాథసూనుఁడు మదీయ ప్రాణసంరక్షణం
బొనరించెన్మను మద్విపక్షజనపాలోద్రేకము న్దాన్పి యీ
ఘనువంశంబును దల్లిదండ్రులను విఖ్యాతంబుగాఁ దెల్పుమీ

వనఁజంద్రాంగద భూవిభుండు దరహాసాస్యుండునై యిట్లనెన్.

చంద్రాంగదమహారాజు వజ్రబాహునకు భద్రాయుసుతకు వృత్తాంతం బెఱింగించి మరల నొప్పగించుట

వ. నరేంద్రా విను మితండు భవన్నందనుండు శైశవమున విష వ్రణరోగపీడితుం డయియుండి విషవ్రణబాధాక్రాంత యగుతల్లియుం దానును దదీయక్లేశము సహింప నోపక యున్న నీచేతఁ బరిత్యక్తు లగుచు మహారణ్యంబునం బడి పోవుచుఁ దెరువెఱుంగక పరిభ్రమింపుచు నొక్కయెడఁ బూర్వజన్మకృతపుణ్యవిశేషమున నొక్క వైశ్యపురంబుఁ గని యచ్చట నావైశ్యనాథునిచేత సురక్షితులై యుండు నంతఁ గతిపయదినములకు నబ్బాలకుండు మృతుం డయిన నచ్చటికి దైవయోగంబున ఋషభుం డను శివయోగీం ద్రుండు విచ్చేసి యబ్బాలకుం గాంచి దయార్ద్రభావం బునఁ గ్రమ్మఱ సంజీవితుం జేసి యమ్మాతృకుమారుల దేహంబులు దివ్యంబు లగునట్లుగా ననుగ్రహించి చని కొంతకాలమునకు నయోగీంద్రసార్వభౌముండు మరలం జనుదెంచి యక్కుమారు బహుశ్రుతుంగావించి యనంతర మున శైవవర్మం బుపదేశించి సకలశత్రుభీకరమ్ములయిన ఖడ్గశంఖమ్ము లొసంగి వెండియు భస్మలేపనంబున ద్వాదశ సహస్రనాగబలమునుం గలుగునట్లు కటాక్షించి చనినఁ గొన్నిదినములకు భవదీయరాష్ట్రక్షోభవృత్తాంతమ్ము విని యచ్చటికిఁ జని యక్షగధుల నంపఱిం బరాజితులం గావించి మిమ్మంపఱి సుద్ధరించిన మహానుభావుం డిప్పురుష శ్రేష్ఠునకు మహాత్ముఁ డయినయాఋషభయోగీంద్రుశాసన

మున మదీయపుత్రిక నొసంగి పాణిగ్రహణము గావించితి
నీ విప్పు డిక్కుమారు మాతృసహితమ్ముగాఁ దోడ్కొని
నిజనగరమునకుం జనుము నీవు శ్రేయోవర్ధనుండవై సుఖమ్ము
లనుభవింపం గలవని తనజామాత్రువాజ్ఞాలమున సవిస్తర
ముగాఁ దెలియం జెప్పి యట్టణమ్మున. 215

మ. కుముదాప్తప్రతిమాస్యఁగుందరదనంగుంభీంద్రకుంభస్తనిఁ
సుమనోగంధవిరాజమానచికురఁ సూక్ష్మావలగ్నఁ శర
త్తమలాతీ న్మణిభూషణాంబరయుతఁ దాశార్ణభూభృత్సుతిఁ
సుమతిఁ బ్రేమను బిల్వఁబంచె నిషధక్ష్మోణీశుఁ డచ్చోటికిన్.

తే. మేఘనిర్గత మైన కొమ్మించనంగ
శంబరారాతి యాఉపశర మనంగ
దేవలోకాగతాప్సరస్త్రీ యనంగ
వారిరుహగంధి యచటికి వచ్చి నిలిచె. 217

వ. ఇట్లు చను దెంచిన. 218

క. పాత్రులు క్షత్రియగోత్రప
విత్రులు శివభక్తు లైనవీరిరువురు నో
ధాత్రీశ భవత్పుత్రిక
శత్రము లని చూపి చెప్ప లలితమృదూక్తిన్. 219

సీ. ఆవార్త యాలించి యానవ్రజాధీశుండు
మహితవిస్మయరసమగ్నుఁ డగుచుఁ
దానుజేసినదుష్కృతము లెల్లఁ దలపోసి
తనుఁ దాన నిందించుకొనుచు మఱియు
భవ్యతరానందపారవశ్యము నొంది
పులకీకృతాంగవిస్ఫురితుఁ డగుచు

నయాత్మజునిఁ బ్రేమ మలరఁ గౌఁగిటఁ జేర్చి
కరుణతోఁ దనపత్ని గారవించె

తే. నంత నిషధేంద్ర పూజితుం డై యతండు
భార్యయును దాను శృంగారభరితులగుచుఁ
గొడుకుఁ గోడలి నప్రుడుఁ దోడ్కొనుచు వచ్చి
రగణితవిలాసమున నాత్మనగరమునకు. 220

క. హృద్రాజీవస్థాపిత
రుద్రుని మహిళాసమేతు రుచిరాకారున్
భద్రాచారుని నృపసుతు
భద్రాయువుఁ గాంచి రప్రుడు పౌరులు ప్రీతిన్. 221

సీ. ఈవిక్రమాఢ్యుఁడే యెలనాఁగ మాగధ
బలవితానంబుల భంగపఱిచె
నీయశస్కాముఁడే హేమాంగి మును తన
జనకుని బంధముక్తునిగఁ జేసె
నీపుణ్యపురుషుఁడే యింతి యస్మద్ధన
పశుధాన్యములఁ గృపాపరత నొసఁగె
నీశుభాచారుఁడే యేణాక్షి ఋషభాఖ్య
గురుకటాక్షముఁ గాంచి కుశలుఁ డయ్యె

తే. నితనితలిదండ్రులు దలంప నెంతపుణ్య
లేమి తపమాచరించెనో యితనిసాధ్వి
యనుచు సతు లెల్ల సౌధాగ్రవీథినుండి
పరఁగఁ జూచిరి కన్నులపండువుగను. 222

మ. శివనామస్మరణంబుతో ద్విజకులాశీర్వాదనాదంబుతోఁ
గవివైతాళికమాగధస్తుతులతో గానైక్యగానంబుతో

బ్రవిభాస్వత్కరదీపికల్ వెలుఁగదూర్యధ్వానముల్ మ్రోయఁగా
భవనప్రాంగణసీమయందు నిలిచెన్ భారాన్వితమేతంబుగన్.

క. భాసురగీతము లెసఁగఁగ
భూసురకామినులు లాజపుష్పాక్షతముల్
నేసలు చల్లుచు రాఁగా
రాసుతుఁడును రాజమందిరముఁ జొచ్చెఁ దగన్. 224

వ. ఇట్లు నిజశుద్ధాంతంబుఁ బ్రవేశించి యనంతరంబునఁ గృహదేవతాప్రార్థనంబులును బ్రాహ్మణసమారాధనంబులును దేవతాగృహమహోత్సవంబులునుం గావించి సుహృద్బాంధవజనసమేతముగా మధురాహారములు భుజియించి యాసమయంబున. 225

మ. కమలానందనరూపసుందరుఁడు రాకాచంద్రబింబౌన్నవి
భ్రమఁడుఁ భానుసమానతేజుఁడగునాభద్రాయువంతన్ని జ
ప్రమదారత్నముఁ గీర్తిమాలిని కరాబ్జాతంబు చేపట్టి తా
సుముహూర్తంబునఁ గేళికాభవనముఁ సొత్తెంచెలీలాగతిన్.

మ. కలితాదర్శనతాళవృంతకనిశాకాశీరకస్తూరికా
ఫలపుష్పాక్షతగంధయుక్తమగువూఁబొన్పందుగూర్చుండిర
త్నలఘుప్రాభవు లవ్వధూవరులు సౌహార్దంబు సంధిల్లఁగాఁ
గలకంఠీమణు లూడిగంబులునుశృంగారంబులుం జేయఁగన్.

వ. తదనంతరంబున. 228

క. శిక్షితశాత్రవుఁడు విరూ
పాక్షున కర్పితముగాఁగ ఫలములతోడన్
దక్షిణలు వీటికాదులు
దక్షుండై యొసఁగె విప్రదంపతు లలరన్. 229

క. గౌరీసమర్పణంబుగ
హరిద్రపటీరకుంకుమాంజనముల స
త్కారము లొనర్చి సతులకుఁ
గౌరవమున నిషధరాజకన్యక వేడ్కన్. 230

క. కౌశికవైభవమునఁ బర
మేశునికృప గల్గి ధాత్రి యేలుదువసుచుం
చాశార్ణధరాధీశుల
కాశీర్వాదము లొనర్చి రాద్విజవర్యుల్. 231

క. మంగళ మని పలుకుచుఁ బు
ణ్యాంగనలు సఖీమనోహరాలాపములన్
మంగళహారతు లొసఁగిరి
సంగీతరవంబు లెసఁగ సతికిం బతికిన్. 232

ఆ. అంతఁ గొంతప్రొద్దు హర్షంబుతోఁ నుండి
సకలజనులు వేడ్క సంఘటిల్ల
భద్రముగఁ గవాటముద్రలు ముద్రించి
చనిరి వారివారిసదనములకు. 233

మ. స్మరసౌందర్యవిలాసుఁ డంత నిషధక్ష్మాపాలకన్యామణిన్
బరమప్రేమభవాప్తిఁ గౌఁగిటను సంభావించ కీలించి ని
ర్భరనీవిన్ సడలించి కంతకుచనేత్ర ద్వంద్వవక్త్రాదిభా
సురదేహంబులఁ జుంబనంబు లొసఁగెన్ సూనాస్త్రశాస్త్రజ్ఞతన్.

క. కమలమరందాస్వాద
భ్రమరముగతి నామృగాక్షి భవ్యవయోవి
భ్రమమెల్లఁ గొల్లలాడెను
సమరతుల నృపాలసుతుఁడు చతురతమెఱయన్. 235

తే. పన్నగం బొడ నక్షత్రపఙ్క్తి వీడఁ
జంద్రమండలమున జలస్రావ మొదవ
గగన మల్లాడ శైలము ల్గదల నప్పు
డుపరతి యొనర్చె మరల నయ్యుత్పలాక్షి. 236

వ. ఇవ్విధంబున నన్నవోధవంపతు లనంగసంగరమ్మునకుం
జొచ్చి భుజాబంధననఖక్షతదంతక్షతాదికంబులను గూర్మ
కుక్కుటకుంజరకురంగమార్జాలాదిబంధవిశేషంబులం బ్రవ
ర్తింపుచునుండ నాసురతంబు ప్రభూతఫులకోద్గమంబును
బ్రవర్ధితప్రేమానురాగంబును బరిస్రస్తధమ్మిల్లబంధంబును
బ్రభగ్నపత్రభంగంబును బ్రగళితఘుర్మబిందుసలిలంబును
బ్రస్రావితకామసలిలంబు నై యున్నసమయంబున నతిశ్రాం
తులై సౌధజాలరంధ్రసమాగతశీతలపవనంబుల నాప్యాయ
నంబునొంది తత్పారవశ్యంబున సుఖసుప్తిఁ జెందియున్నంతఁ
బ్రభాతసమయంబునందుఁ బ్రబోధనార్థంబుగా వందిమాగధ
వైతాళికాదిజనంబులు చనుదెంచి యనేకవిధంబులం బ్రశం
సింపుచు నిట్లని స్తుతియించిరి. 237

మ. జయ మార్తాండకులాబ్ధిశీతకర దాశార్ణకమాపాలకా [కా
జయ హేమాద్రిసమానధైర్య విలసత్సామ్రాజ్యధౌరేయ
జయ భూనాయక సార్వభౌమవినుతత్యాగాలసంహారకా
జయ భద్రాయురధీశధీసుత మహాశౌర్యప్రభావోజ్జ్వలా.

సీ. సంక్రందనుఁడు నీకు సామ్రాజ్యము లొసంగు
వైశ్వానరుండు పావనుఁడ జేయు
దండధారుఁడు నీకు దండనీతి యొసంగు
నసురుండు శత్రుజయం బొసంగు

వరుణుండు నిర్మలస్వాంతుని గావించుఁ
బవనుండు నీకు ధోర్బల మొసంగు
ధననాయకుఁడు మహాధనవంతుఁగాఁ జేయు
నీశానదేవుఁ డభీష్ట మొసఁగు

తే. బ్రహ్మవిష్ణుముఖామర ప్రకరములును
సంయమీంద్రులు భాస్కరశశధరులును
నేమ మారసి నిన్ను రక్షింపుచుండ్రు
మిహిరసమతేజ నిద్దుర మేలుకొనుము. 239

క. భవదీయజనకుననుమతి
నవనీభారము వహింప నభిషిక్తుఁడవై
యువరాజ్య మేలవలయును
బ్రవిమలమతి మేలుకొనుము పార్థివతనయా. 240

తే. అబ్జబాంధవుఁడుదయాద్రియందుఁ దోఁచె
నిదుర మేల్కాంచి పశుపతిపదయుగంబు
నాత్మ భావించి యాహ్నికం బాచరింపు
సకలభూపాలజనగేయ సౌమతేయ. 241

వ. అని మఱియు బహుప్రకారంబులం బ్రశంసింపుచున్న వైతాళికజనస్తోత్రపఠనారవంబులవలనను మతంగజఘటా ఘింకారంబులవలనను భేరీమృదంగాదివాద్యఘోషంబుల వలనను నన్న రేంద్రనందనుండు మేల్కాంచి మౌనంబున నొక్కింతదడవు దనమనంబునఁ బరమేశ్వరధ్యానం బొనరించి తదనంతరంబునఁ గాల్యకరణీయంబు లాచరించి పితృమాతృప్రముఖగురుజనంబుల భూసురులకుం బ్రణామంబు గావించి తదాశీర్వాదంబులు గైకొనుచుఁ బరమాహ్లాదం

బునఁ బరిషన్మధ్యంబునకు వచ్చి యచ్చట సమస్తప్రధాన మిత్రబాంధవ విద్వజ్జనపరివేష్టితుం డయి యున్నతమతండ్రి సన్నిధానంబునఁ దేజంబు మెఱయ నర్ఘాసనంబునఁ గూర్చుండి తత్సమయోచితంబు లగురాజకార్యంబులు నిర్వర్తింపుచు సకలప్రకృతిజనంబులకు సంతోషం బొనరింపుచు బాంధవ జనంబులతో మైత్రి నెఱపుచు దీనానాథజనంబులకు వలసిన యర్థంబు లొసంగుచు నతిథిసత్కారంబు లాచరింపుచు యథేష్టభోగంబు లనుభవింపుచు నిజకళత్రసమేతంబుగాఁ బరమానందంబుల సుఖం బుండె నంత. 242

శా. ఆలో నొక్కదినంబునందు మగధక్ష్మాధీశుకారాగృహ
వ్యాలీఢత్వము మాన్పి తెచ్చిమధురవ్యాహారపూర్వంబుగా
నీలగ్రీవపదాబ్జసాక్షికముగా నిర్భీతుఁ గావించి భూ
షాలంకారము లిచ్చి పంపె నతిసౌహార్దంబు సంధిల్లఁగన్.

తే. ఇవ్విధంబున యువరాజ్య మేలుచుండి
యొక్కదినమునఁ గారుణ్య ముప్పతిల్ల
వైశ్యనాథుని బిలిపించి వరవిభూష
ణాంబరంబు లొసంగి భద్రాయువపుడు. 244

క. పద్మాకరు బహుమణిధన
పద్మాకరు మేరుధీరు బాంధవపటలీ
పద్మాకరహంసోదయుఁ
బద్మాకరభవను గాంచి పలికెను మైత్రిన్. 245

ఉ. పన్నగరాజహారునికృపాతిశయంబునఁ జేసి మమ్ము నా
పన్నుల నుద్ధరించితివి ప్రత్యుపకారము సేయనోప నా
మన్నన యాదరించి నిజమందిరసీమకుఁ బొమ్మటంచు వి

ద్వన్నుతకీర్తిపం బెనటు వైశ్యపతిబహుమాన మొప్పఁగన్

వ. అంత నావైశ్యనాథుం డైనపద్మాకరుండు భద్రాయువుచేతం గృహీతసత్కారుండై నిజకుటుంబసమేతముగాఁ దదీయ జననీజనకులచేత ననుజ్ఞాతుండై భద్రాయువుం బ్రశంసింపుచు ఋషభయోగీంద్రమహామహిమంబు లెన్నుచుఁ గతిపయ ప్రయాణముల పురంబు ప్రవేశించి యాత్మమందిరమున సుఖం బుండె నంత. 247

చ. జనకునియాజ్ఞఁ దప్పక యజస్రము సద్గురుసేవసేయుచుఁ
ఘనతరధైర్యశౌర్యములు గల్గి సమస్తవిపక్షమండలిం
దునుముచు ధర్మమార్గమున దోర్బలవిక్రమశాలి రాజనం
దనుఁడు నిజాష్టమంత్రిసహితంబుగనుండెను నిర్విచారుఁడై.

క. పదియాఱువత్సరములకుఁ
బదపడి నిజపురము జేరి భద్రాయువు దాఁ
బదిరెండుహాయనంబులు
సదమలమతి నుండెఁ దనదుజనకునిపజ్జన్. 249

భద్రాయువునకుఁ బట్టముగట్టుట

ఉ. శ్రీయుతదివ్యలక్షణుఁడు శిష్టజనావనశీలుఁ డంబికా
నాయకపాదపద్మభజనారతుఁ డుజ్జ్వలతేజుఁ డైనభ
ద్రాయువుఁ గాంచిభూధరధురంధరుఁజేయఁగ నిశ్చయించెనా
న్యాయతకీర్తిశాలి యగునాజ్ఞకుండు మహాముదంబునన్. 250

వ. ఇవ్విధంబున నవ్వజ్రబాహుండు నిజనందనుం డైనభద్రాయువునకు దాశార్ణమహీమండలసామ్రాజ్యధురంధరత్వంబునకు నభిషేకంబు సేయం దలంచి పురం బలిమనోహారంబుగా నలంకారంబు గావింపఁ దగువారల నియోగించి కోసల

కేకయగాంధారకాశ్మీర విదర్భశూరసేన మద్రమగధమాలవ
మత్స్యపాంచాలాదిమహీపతులను నిషధాధినాథుం డైన
చంద్రాంగదసమేతంబుగా రావించి క్రమ్మఱ వైశ్యపతియైన
పద్మాకరునిం బిలిపించి వారల యనుమతి వడసి బంధుమిత్ర
మాత్య పురోహితబ్రాహ్మణ విద్వజ్జనకవిగాయక ప్రధాన
సామంతదండనాయకప్రముఖనిఖిలజనబృందములు డెందమ్ముల
నానందమ్ము నొందుచుండఁ జతుస్సముద్రోదకములును
గంగాదిమహాపుణ్యనదీతీర్థములును సంగ్రహించి భూసు
రేంద్రులవలన గ్రహింపంతి యగునట్లుగా హోమమ్ము
గావించి దైవజ్ఞనిర్దిష్టశుభముహూర్తమునం గీర్తిమాలినీ
సమేతముగా నొడుంబరభద్రపీఠమునఁ గూర్చుండ నియో
గించి యాగమోక్తప్రకారమునమహర్షిసత్తములునుగన్యకా
ష్టకమును మఱియు బ్రహ్మక్షత్రియాదిపౌరజానపదవర్గమును
సమస్తపరివారములును నభిషేకము లొనరింపం జేసినయనంత
రంబ మూర్ధాభిషిక్తుం డైనయారాజనందనుండు జాంబూనద
పట్టబద్ధఫాలభాగుండును దివ్యదుకూలాంబర ధారణుండును
మృగీమదసమ్మిశ్రగంధసారవిలేపితదేహుండును బహువిధ
పుష్పమాలికాలంకృతుండును హారకిరీటకుండల కంకణాంగు
లీయక నూపురాంగదగ్రైవేయాది సమస్తమణిస్థగితసౌవర్ణ
భూషణభూషితుండును నైత్రిలోకరాజ్య ధురంధరుం డగు
మహేంద్రుండునుంబోలె భాసమానుండగుచు నక్షౌహిణీ
బలసమన్వితుం డగు సైన్యరథం బిలిపించి ధరియించిన
గండపెండేరంబు డాకాలం బ్రకాశింప భేరీమృదంగ
పటహ నిస్సాణపణవ గోముఖవేణు వీణాప్రముఖ

చతుర్విధవాద్యరవములు రోదసీకుహరాంతరాళము నిండి నలుదెసలం బిక్కటిల భద్రగజాధిరూఢుం డై చంద్రమండలప్రతీకాశం బైనశ్వేతచ్ఛత్రము శోభిల్ల నిరుపార్శ్వంబుల విలాసవతీజనములు వింజామరములు వీవ హయగజస్యందన భట సముత్తుంగమ్ము లగుచతురంగములు పరివేష్టించి నడువఁ గరదీపికాసహస్రములు వెలుంగఁ గంచుకిజనములు వేత్రహస్తులై సందడిజనముల జడియం ద్రోయుచు బరాబరులుం గావింపుచు ముందట నడువ ధనకనకవస్తువాహనాద్యుపాయనపాణులై సామంతరాజసంఘము లెదురొక్కని ప్రణమిల్లుచుం జనుదేర జగన్మోహనాకారవిలాసవిభ్రమములు మెఱయ వారకామినీబృందము లెడనెడ నిలిచి మంజీరకింకిణీస్వనమ్ములు చెలంగ మాళవవసంతసౌరాష్ట్ర ఘంటారవభైరవపున్నాగ ముఖారినీలాంబరీప్రముఖరాగములు పాడుచుఁ బాళక్రియామానంబులు దప్పకుండకపిత్థకటకామఖసూచీముఖశుకతుండసర్పశీర్షార్ధచంద్ర శిఖరభ్రమరపతాకాదిహస్తములనభినయింపుచు దండలాస్యాదినృత్యావధానమ్ములు సలుపుచుండఁ బుణ్యాంగనామణులు సౌధాగ్రభాగంబులందుండి పుష్పలాజాక్షతంబులు సేసలుఁ జల్లుచుఁ జూచుచుండ వందిమాగధబృందము లనేకప్రకారంబుల దాశార్ణదేశాధీశ్వరా భూపాలవంశసార్వభౌమాసుమతీగర్భపయఃపారావారరాకాశశాంకా వజ్రబాహుమహారాజనందనా ఋషభయోగీంద్రకారుణ్యకటాక్షవీక్షణసమాలబ్ధ ఖడ్గశంఖాది దివ్యసాధన ప్రకాశమానాద్వాదశసహస్రవేదండజవసమన్వితదీర్ఘ భుజార్గళా నవాఖ్యా

హిణీబలపలాయనకరణచండప్రచండప్రతాపా మగధ రాజగర్వనిర్వాపణా భూలోకపురందరా కందర్పసుందరా ధైర్యవిజితమేరుమందరా జయవిజయాభవ యని ప్రశంసింపుచుఁ గైవారమ్ములు సేయ వాహ్యాళి వెడలి పరమోత్సవంబునఁ బురవీథులం బ్రదక్షిణముగా విచ్చేయుచుఁ బ్రతిగృహాంగణప్రదేశనివాళితనీరాజనంబులు గైకొనుచు సకలజనమనోరంజనముగాఁ గ్రమ్మఱ సభాస్థానమునకుం జనుదెంచి రత్నసింహాసనాసీనుండై బ్రాహ్మణాశీర్వాదంబులు గైకొని వారలకు ననేకగోభూహిరణ్యాదిదానంబు లాచరించి సకలబంధుసమేతంబుగా మృష్టాన్నపానములు భుజియించి కతిపయదినములకు దేశాంతరసమాగతు లయిన రాజులమణిభూషణాంబరవాజివారణాది బహుమానంబుల సంతుష్టులం గావించి క్రమ్మఱ యథాస్థానమ్ములకుం బోవంబనిచి తదనంతరమునఁ గొన్నిదినములకుఁ జంద్రాంగదపద్మాకరులం బ్రియపూర్వకముగా వందనాలింగనాదిసత్కారములఁ బూజించి వారివారిపురములకుం బోవునట్లుగాననుజ్ఞయొసంగి యంత దేవీసహితముగాఁ బరమానందంబున రాజ్యపరిపాలనంబుఁ జేయుచున్న నిజకుమారుం డయిన భద్రాయువుం గాంచి వజ్రబాహుండు పరమాహ్లాదంబున సుఖంబున నుండెనని చెప్పి సూతుం డిట్లనియె. 251

సీ. అంతట మతికొన్ని హాయనంబులకును
వార్ధక్యదశఁ జెంది వజ్రబాహుఁ
డాత్మవిజ్ఞానియై హరుపదాబ్జంబులు
మదిలోన నిల్పి నిర్మలమనీష

నిర్మాణమోహుండు నిర్దుష్టచరితుండు
షడ్వర్గరహితుండు సర్వసముఁడు
విజితేంద్రియుండును విగతదోషుండును
శమదమాదికగుణోజ్జ్వలుఁడు నగుచు

తే. నంతఁ బత్నీసమేతుఁడై యవ్విభుండు
పావనము లైనపుణ్యతపోవనముల
ఘోరతప మాచరించి యోగులు నుతింప
ముక్తిదం బైనశివలోకమున వసించె. 252

ఉ. న్యాయము దప్పకుండ రఘునందనరంతిదిలీపకార్తవీ
ర్యాయతవిక్రమంబున నరాతుల గెల్చి సమస్తధర్మముల్
చేయుచుఁ జంద్రశేఖరవశీకరణాచ్ఛమనోబ్జ మొప్ప భద్రా
యువురాజ్య మేలెఁ బ్రమదంబుగ భూమిజనుల్ను తింపఁగన్.

క. ద్విజబాహుజవిట్శూద్రులు
నిజవర్ణాచారధర్మనిష్ఠాపరు లై
వృజినరహితు లై యుండఁగఁ
బ్రజలను బోలించె నపుడు భద్రాయువొగిన్. 254

మ. పరరాష్ట్రంబుల థారుణీపతులు కప్పంబుల్ సమర్పించి బం
ధురమైత్రిం దను గొల్వఁగా సుజనసందోహంబు వర్ధిల్లఁగా
సురగేంద్రద్విపకూర్మశైలములభారోద్రేకముల్వీడఁగా
ధరణీపాలనమాచరించె సతఁడుదగ్యత్కీర్తిధౌరేయుఁడై. 255

వ. మఱియు నారాజపుంగవుండు శరణాగతులకు నభయంబు
లొసంగుచు వాపీకూపతటాకారామ నిర్మాణ వివాహోపన
యన దేవతాగృహప్రతిష్ఠాగ్రహారాది సమస్తధర్మంబు
లాచరింపుచు నశ్వమేథాదిమహాధ్వరంబు లొనరింపుచు

స్వరాష్ట్రంబునకు నీతిబాధలు లేకుండునట్లుగా భూపరి పాలనంబుఁ గావింపుచు నిజభార్య యైనకీర్తిమాలినితోడ సకలసామ్రాజ్యభోగంబు లనుభవింపుచుఁ బరమానందంబున నుండునంత. 256

వసంతఋతువర్ణనము

క. విధుమదనసఖ్యకర మై
మధుకరశుకపికమయూరమధుకరరసవా
గ్బధిరీకృతదిక్తట మై
మధుమాసము దోఁచె ధరణిమండల మలరన్. 257

మ. చిగిరించెన్సకలద్రుమంబులును బూచెన్మల్లికావ్రాతముల్
సెగలై తోఁచెను మాలతీతతికి రాజీవాకరోద్యానము
ల్లిగులక్ హర్షముదోఁపఁ బుష్పరసము ల్లెండయ్యె నిర్హేళమై
గగనంబెంతయునొప్పెమాధవుఁడభంగఖ్యాతిదోఁ దెంచినన్.

భద్రాయువు భార్యతోఁగూడి వనవిహారంబు సల్పుట

సీ. అంత నాభద్రాయు వతిమనోహర మైన
యామధుమాసంబునందు వేడ్కఁ
బల్లవమంజరీప్రసవాదిహృద్యంబు
కుంజగుంజద్భృంగరంజితంబు
కుందవాసంతికాకుసుమసౌగంధ్యంబు
కోరకితాశోకకురవకంబు
నవఫలభారావనమ్రరసాలంబు
మాధవీమల్లికామంటపంబు

తే. కీరశారీమయూరకోకిలమరాళ
ముఖరకలకలరావసముజ్జ్వలంబు

నైనరమ్యవనంబున కరిగి యచట
సతియుఁ దానును వనకేళి సంచరించె. 259

వ. ఇట్లు వనవిహారంబు సేయుచు నన్నరేంద్రనందనుండు నిజ
కళత్రంబున కిట్లనియె. 260

మ. వనలక్ష్మిం గనుఁగొంటె పంకజముఖి వర్ణింపఁ దాళీగురు
స్తనముల్ భాసురపల్లవాధరముఁ గుందస్వచ్ఛదంతంబులుఁ
వనపక్షిస్వనభాషణంబులును శశ్వద్భృంగనేత్రంబులుఁ
ఘనవల్లీకచముల్ ఫలాభరణముల్ గన్పట్టెఁగాంతాకృతిన్.

ఉ. ఓతరళాక్షి మాధవుసముద్యమ మేమని చెప్పవచ్చు స
జ్జాతులు వంతనొందఁగ విజాతికుజాతులనెల్ల వైభవో
పేతులఁ జేసె మూగులకుఁ బేర్మివచోగరిమంబు నేర్పెమం
దాతపుఁ డత్యుదగ్రకరుఁడయ్యెఁదదీయమహాత్వసంపదన్.

సీ. చంచరీకనికాయఝంకారరవములు
ధరణీసురోక్తమంత్రములుగాఁగ
శుకకోకిలమయూరనికరనాదంబులు
సకలవాదిత్రఘోషములుగాఁగ
మహితపుష్పస్రవన్మకరందబిందుబృం
దములు హరిద్రోదకములుగాఁగఁ
బల్లవమంజరీవల్లికాప్రతతులు
భాసిల్లుతోరణపఙ్క్తిగాఁగఁ

తే. దనరి మాధవవనదేవతావివాహ
భవనములమాడ్కి శృంగారభావమలరఁ
గన్నులకుఁ బండువై యొప్పెఁ గాననములు
హర్ష మిగురొత్తఁ జూడు మబ్జాయతాక్షి. 263

సీ. మంజులపల్లవమంజరీపుంజంబుఁ
గనుఁగొన నేత్రరంజనముగాఁగ
శారికాకలకంఠకీరకోలాహలం
బేప్రొద్దు వీనుల కింపుగాఁగఁ
జంపకాదికగంధసంపత్తి యశ్రాంత
మిష్టమై ఘ్రాణసంతుష్టి యొసఁగ
శైత్యమాంద్యానంతసౌరభ్యమిళితమై
కరువలి తనుసౌఖ్యకారిగాఁగ

తే. మేదురమరందఫలరసాస్వాదనంబు
మెరసి జిహ్వాకు సంప్రీతికరముగాఁగఁ
బరఁగి పంచేంద్రియాహ్లాదపరతఁ దనరె
నీవనంబులఁ జూడు మిందీవరాక్షి. 264

చ. తరువులు గోగణంబులు నదంబులు సత్పురుషుల్ ధరిత్రలో
నయ పరోపకారపరులై జనియించినవారు వీరిలోఁ
దరువులు సారపుణ్యఫలదంబులు సర్వజనశ్రమచ్ఛిదా
కరములు నిత్యసౌఖ్యజనకంబులు గన్గొను మంబుజాననా. 265

మ. ఘనకర్పూరపరాగసైకతములుఁ గస్తూరికామోదముల్
వనదంతావళకుంభనిర్గళితభాస్వన్మౌక్తికంబుల్పిట
ప్పనిశేష్టస్తమరందవర్షములు నీహారాంబుపూరంబులుఁ
గనుఁగొంఁటే మదహంసయానవిలసత్కాంతారమార్గంబులన్.

వ. అని యివ్విధంబునఁ బ్రశంసింపుచు సుపవనలక్ష్మీసందర్శన
కుతూహలుం డయి సపరివారుండై నిజకుటుంబినీసహిత
ముగాఁ జని యమ్మహీనాథుండు కాంతారమ్ములం దిరుగుచు
సహకార పనస కదళీ ఖర్జూర ద్రాక్షాదిఫలంబు లార

గింపుచు వాసంతికాకుందకురంటకకరవీరాదికుసుమగుచ్ఛం
బులు విదళింపుచు మధురఫలరసమ్ములు గ్రోలుచు మరందమ్ము
లాస్వాదింపుచుఁ గృతకశైలమ్ము లెక్కుచు నికుంజగృహా
ములం బ్రవేశింపుచు గిరినిర్ఝరమ్ములఁ దోఁగుచు సరోవర
మ్ములఁ గ్రుంకుచుఁ దాపసాశ్రమములు గనుంగొనుచుఁ
బుండరీకవేదండగండకభల్లూకవరాహ భీషణమృగముల
ఖండింపుచు నిట్లనేకవిధముల వనవిహారములు సలుపుచు
నొక్కయెడ శీతలతరుచ్ఛాయాతలమున విశ్రమించి
యున్న సమయంబున. 267

కృత్రిమదంపతీకథనము

తే. ఓమహాబల రాజేంద్ర యురుగుణాఢ్య
మమ్ము రక్షింపు రక్షింపు సమ్మతముగ
వాడికోఅలబెబ్బులి వచ్చె వచ్చె
ననుచు నాక్రందన మొనర్చె నాద్విజుండు. 268

చ. నరవరుఁ డంత నెమ్మనమునందుఁ గృపారసముప్పతిల్లఁగా
శరము శరాసనంబునను సంధిలఁ జేసినయంతలోన నో
హర పరమాత్మ శూలధర హా శివశంకరయంచునేడ్చుభూ
సురసతిఁ బొట్టె బెబ్బులియు సుస్థిరభీషణరోష మేర్పడన్. 269

క. అంతట ధార్ధూలముపై
నెంతయు నిశితాస్త్రతతు లనేకంబులు భూ
కాంతుఁడు పరపిన నది యా
వంతయుఁ జలియింపదయ్యె నద్రివిధమునన్. 270

తే. ఈవిధంబున నేయ నాభూవరేంద్ర
బాణములు లెక్కగొనక దోర్బలము మెఱయ

విప్రసతి నీడ్చుకొనిపోయె విపినమునకు
నాక్షణంబున శార్దూల మద్భుతముగ. 271

మ. వికటవ్యాఘ్రనిషూదితాంగయగుసాధ్వింగాంచిహాకామినీ
వికచాబ్జేక్షణ విద్రుమాధర లసద్వేదండకుంభ స్తనీ
శుకసంభాషిణి మన్మనాః ప్రియకరీ సోమాస్య యంచున్మహా
నకభూషంబున భూసురుండువగచెన్నా నా ప్రకారంబులన్.

సీ. అని విలాపించుచు నారాజు నీక్షించి
యెలమి నా బ్రాహ్మణుఁ డిట్టులనియె
నీగురుం డగుశివయోగి యెచ్చటి కేఁగె
శైవవర్త్మంబు నేత్రోవఁ జనియె
ద్వాదశసాహస్రవేదండబలమెద్ది
ఖడ్గశంఖంబు లెక్కడ వసించె
నస్త్రమంత్రాదివిద్యాభ్యాస మేమాయె
భవదీయశౌర్య మేభంగి నుడిగె

తే. నిన్నియును గల్గియుండి నీవెంచిచూడ
వనమృగంబును జంపలే వైతి విపుడు
కాన నీపౌరుషంబెల్లఁ గానవచ్చె
వజ్రభావంకుమార నిర్వాణదూర. 273

క. భీతుల నార్తుల దీన
వ్రాతముల ననాథజనుల వాత్సల్యమునన్
బ్రీతిం బోవని మనుజుఁడు
భూతలమున నెంచి చూడఁ బూజ్యుం డగునే. 274

ఆ. ధనము సంగ్రహించి దానం బొనర్పని
గృహపతికిని భ్రష్టవృత్తి మేలు

కాకయుండెనేని గరళాశనంబు మే
లగ్నిఁ జొరుట యంతకన్న మేలు. 275

క. శరణాగతుఁ బ్రోవనిభూ
వరుఁ డధమాధముఁడు వాఁడు వసుధాస్థలిపైఁ
జిరజీవి యయ్యాటకన్నను
మరణం బొందుటయు మేలు మనుజాధీశా. 276

క. అని నిందింపుచు శోకం
బునఁ బొరలుచు లేచుచున్న భూసురనాథున్
గనుఁగొని యారాజేంద్రుఁడు
దనమనమున నిట్టులని వితర్కింఁచెఁ దగన్. 277

ఉ. మిత్రసమానతేజులును మేపుధరాధరధీరులున్ సుచా
రిత్రులు నార్తరక్షణు లరిందములున్ కలుపొంపువల్లకా
దాత్రులు నైనమత్పితృపితామహు లట్లన యిమ్మహీసుర
క్షేత్రముఁ బ్రోచి పుణ్యమునఁజెందక యే నపకీర్తిజెందితిన్.

మత్తకోకిల.—

ఈమహీసురుఁ డెంచిచూడ నహీనదివ్యతపోబలో
ద్దామసాహసుఁ డగ్నికల్పుఁ డుదగ్రతేజుఁడు గావునన్
దామసాకృతి మాని సాత్వికతానిరూఢి వహింపఁగా
నీమహత్తుని వాంఛితార్థము లెవ్వియైన నొసంగెదన్. 279

వ. అని నిశ్చయించి. 280

ఆ. విప్రుఁ జేరి మొగము వెలవెలఁబారఁ ద
చ్చరణపద్మములకు సాఁగి మ్రొక్కి
కేలుదోయి సుదుటఁ గీలించి యత్యంత
వినయ మెసఁగ నిట్టు లనియెఁ బృథుఁడు. 281

క. ఇది రాజ్య మిది కళత్రం
బిది నాదేహము మహాత్మ యిన్నిటిలో నె
య్యది నీ కిష్టము దానిన
పదపడి యే నిత్తుఁ గొనుము బ్రహ్మకులీనా. 282

క. కరుణింపుము దుర్బలుఁడను
బరతంత్రుఁడఁ దలఁప శత్రబంధుండను భా
సురకీర్తివిహీనుండను
మఱి నాయపరాధ మిపుడు మన్నింపు తగన్. 283

క. అని పలుకుచున్న భూవరుఁ
గనుఁగొని యావిప్రుఁ డనియెఁ గాంతాహీనుం
డనునపవాదము వీడఁగఁ
దనకు భవత్పత్ని నిమ్ము ధర్మస్థితిగన్. 284

చ. అనిన నరేంద్రుఁ డిట్లనియె నాద్విజసత్తముతోడమీరెఱుం
గనివరధర్మము ల్గలవె కల్మషదూర భవాదృశు ల్పరాం
గనల వరింతురే దురితకర్ములఁ భజియించు టర్హమే
వినుతతపోధురంధరులు విప్రకులోత్తము లెంచిమూఁడఁగన్.

చ. ధరణితలంబునం గలరు దాత లనేకులు వార లెప్పుడుఁ
గరిహయరాజ్యవస్త్రమణికాంచనము ల్నిజదేహ మైన ని
త్తురు విహితంబుగా మదికిఁ దోఁచి నిజాంగన నిచ్చునట్టియ
న్నరవరు లెందునుంగలరె నవ్యగుణోదయభూసురోత్తమా.

క. పరభామాసక్తుల కిల
నరయఁగ నిష్కృతులు గలవె యవనీస్థలిలో
సురపతి మును పరవనితా
పరుఁడై యెట్లయ్యెఁ దెలియఁ బలుకు మహాత్మా. 287

సీ. అని పల్కుచున్న యయ్యవనీశువాక్యంబు
లాలించి బ్రాహ్మణుం డనియె మరల
బ్రహ్మహత్యయు సురాపానంబు గురువధూ
పరతయుం గనకాపహరణ మనెడి
యఖిలాఘములకుఁ బ్రాయశ్చిత్తమొనరించుఁ
బూని మదీయతపోబలంబు
పారదారికవృత్తి పాపం బనఁగ నెంత
నిమిషమాత్రంబున సమసిపోదె

తే. కాన మఱుమాట లాడక ఘనతమీఱి
నీసతీమణి నిపు డిమ్ము నిశ్చయముగ
నట్లు గాకున్న శరణార్థులైనవారిఁ
బ్రోవనేరని కలుషంబు పొందు నిన్ను. 288

వ. అని యివ్విధంబునఁ బరుషాక్షరంబులుగాఁ బలికిన బ్రాహ్మణుని భాషణంబు లాకర్ణించి పాపభయంబునకు వెఱచి యన్నరేంద్రుఁడు దనమనంబున ధైర్యం బవలంబించి యిట్లని వితర్కించె. 289

ఆ. పాప మెడలి పోవ బ్రాహ్మణోత్తమునకు
మద్వధూటి కీర్తిమాల నొసఁగి
యపయశంబు దొలఁగ నన్నిఁ బ్రవేశింతు
ననుచు నిశ్చయించె నాక్షణంబ. 290

క. స్నానాదికవిహితాను
ష్ఠానంబు లొనర్చి మానసమునందు గురు
ధ్యానముఁ జేయుచు బహువిధ
దానము లొనరించె నపుడు దద్దయుఁ బ్రీతిన్. 291

వ. అంత. 292

శా. శౌర్యౌదార్యగుణార్ణవుండు వినుతశ్రీపాలనాగావళీ
హార్యశ్రుండగువజ్రబాహుతనయుండారాజచంద్రుండుని
ర్ధార్యండై విబుధుల్ను తింప జలధారాపూర్వమానట్లుగా
భార్యాదానమొనర్చె నాద్విజునకుం బద్ధానురాగంబునన్.

ఆ. అటుల దానమిచ్చి యంత వైశ్వానరుఁ
బ్రజ్వలింపఁజేసి పార్థివుండు
దాను వినతుఁడై ప్రదక్షిణంబు లొనర్చి
యందుఁ జొరఁగఁబోవు నవసరమున. 294

భద్రాయువునకు శ్రీసాంబమూర్తి ప్రత్యక్షంబగుట

సీ. శ్రీపార్వతీపరిష్కృతశరీరముతోడ
నవసుధాధవళవర్ణంబుతోడఁ
గుండలీకృతమహాకుండలీంద్రులతోడ
డమరుత్రిశూలహస్తములతోడ
మందాకినీవినిర్మలకపర్దముతోడ
రమ్యమౌవ్యాఘ్రచర్మంబుతోడఁ
జంద్రపాండురవృషభేంద్రయానముతోడఁ
గరవిరాజన్మృగాంకంబుతోడ

తే. నారదాదులు సామగానములు చదువఁ
బ్రమథగణములు సేవింప భద్రయశుఁడు
సకలసురచక్రవర్తి శ్రీసాంబమూర్తి
సౌమతేయున కప్పుడు సాక్షాత్కరించె. 295

వ. అయ్యవసరంబున. 296

చ. కురిసిరి పుష్పవృష్టి సురకోటులు మింట ననేకభేరికా

మురజమృదంగవాద్యములు మ్రోసె వియచ్చరవారకామినీ
సురుచిరలాస్యములెల్లఁగె సూర్యసహస్రదగద్ధగప్రభ
ల్పరఁగెదిగంతరంబులఁగృపాళుఁడుశంభుఁడుఁదోఁచినంతటన్.

క. కద్రూభవభూషణుఁడు జ
గద్రూపకుఁ డైనహరుఁడు గరకంఠుఁడు ని
ర్భద్రాలభిముఖుఁ డగు
భద్రాయువుఁ బాణితలముఁ బట్టి మఱల్చెన్. 298

వ. అయ్యవసరంబున నింద్రాది లోకపాలకులును నారదాది దేవర్షులును సనకసనందనాది పురాణయోగీంద్రులును గపిలాదిసిద్ధులును చిత్రరథాదిగంధర్వులును బ్రహ్మాదిదేవతలును మాణిభద్రాది యక్షులును రంభాద్యప్సరోగణంబులును భృంగీశ్వరచండికేశ్వర నందికేశ్వరాది ప్రమథగణంబులును విఘ్నేశ్వరకుమారవీరభద్రాదిపుత్రవర్గమునుం జనుదెంచిన యంతటం దత్సభామధ్యంబునం గూర్చున్న జగదీశ్వరుండైన యంబికారమణునకు నత్యంతహర్షాశ్రు మిళితనేత్రుండును బులకీకృతగాత్రుండు నై యన్నరనాథుండు ధరణీతలంబున సాష్టాంగదండప్రణామంబు లాచరించి పాణి పంకజంబులు ముకుళించి వేదవేదాంతాభిప్రాయకథనంబులుగా ని ట్లని స్తుతియించె. 299

దండకము. శ్రీశైలకన్యామనఃపద్మసంచారహంసా సురోత్తంస దక్షాధ్వరధ్వంస గంగాతరంగాంబురంగజ్జటాభార హాలా హలాహార కర్పూరగౌరా స్ఫటీద్ధారనీహారవాణీశరచ్చంద్ర చంద్రాతపస్వచ్ఛసత్కీర్తివిస్తార సద్భక్తమందార శర్వామహా దేవ మృత్యుంజయా నీలకంఠా విరూపాక్ష కోట్యర్క-

సంకాశతేజా బిడౌజప్రథానామరస్తూయమానాంఘ్రిపంకేజ
గోరాడ్ధ్వజా వామదేవా శివా శంకరా కామసంహార
కాలాంతకా వ్యాఘ్రచర్మాంబరా భూతిలిప్తాంగరుద్రాక్ష
మాలాధరా శక్తినూలాసిఖట్వాంగహస్తా సమస్తారి విధ్వస్త
లోకప్రశస్తా వియత్సింధుభూతేశ విశ్వేశ్వరా శాశ్వతైశ్వర్య
సంధాయకా దేవదేవా జగద్రక్ష యుష్మత్ప్రభావంబు
వర్ణింప బ్రహ్మాదులు న్నేర రే నెంతవాఁడ న్నినుం గొల్వ
నోచంద్రకోటీరదేవా జగజ్జాలనిర్మాణసంరక్షణారంభకేళి
న్విజృంభించివ ర్తింతువెల్లప్పుడుఁ మాలతీమాధవీమల్లికా
కుందమందార సౌగంధికాంభోజ పున్నాగసేవంతికా ద్రోణ
పుష్పంబు లర్పించి భక్తిఁ భవత్పూజ గావించి సేవించు
మర్త్యాళికిఁ మందిరద్వారభూమిఁ హయాంధోళికావారణ
స్యందనంబుల్ జగన్మోహనాకారలై చంద్రబింబాస్యలై
యున్న కాంతామణు ల్సంతతాఖండలాఖండసామ్రాజ్యముల్
చెందునంత్యంబున న్ముక్తి సిద్ధించు ధాత్రీజలవ్యోమవాతా
గ్నులుఁ సోమసూర్యాది భాస్వద్గ్రహానీకముల్ దారలుఁ
జంగమస్థావరాత్మప్రపంచంబును న్నీవయై యుందు వోభక్త
మందార పూర్వంబునఁ ధారుణీస్యందనంబుఁ జతుర్వేద
ఘోటంబులుఁ బద్మజుఁ తయున్నేరుకోదండము న్విష్ణుకాం
డంబు శోభిల్లగాఁ ద్రైపురావాసదై తేయులం ద్రుంచి సంవర్త
కాలానలాభీల మైనట్టిహాలాహలజ్వాలలఁ మ్రింగిశార్దూలదై
త్యున్విదారించి లోకంబులం బ్రోచి రక్షించు దేవుండ వీవెన్న
గాదీనచింతామణీ దైవచూడామణీ వేదవేదాంత వేద్యా

భవవ్యాధివైద్యా శుకవ్యాసకౌండిన్యమాండవ్య కాండిల్య మైత్రేయకణ్వాదియోగీంద్ర లెల్లప్పుడుఁ మిమ్ము హృత్పద్మ మధ్యంబుల న్నిల్పి యష్టాంగయోగంబులఁ ధ్యానము ల్సేసి దర్శింపఁగా నొప్పుచున్నట్టి శ్రీదక్షిణామూ ర్తి శ్రీసచ్చి దానందమూ ర్తి కృపాస్ఫూ ర్తి నేనెంత వాఁడన్మిముఁ సన్ను తుల్ చేయ విజ్ఞానహీనుండ నన్నుం గటాక్షించి నాతప్పు లుఁ సైఁచి మన్నించు మాపన్నరక్షా విచక్షా జగత్త్రాణ దీక్షా లలాటాక్ష కైలాసవాసా మహోల్లాస తాపత్రయ ధ్వాంతమిత్రా నతోద్యానచైత్రా జితామిత్ర బ్రహ్మ స్వరూపా త్రిలోకప్రదీపా నమస్తే నమస్తేనమః. 300

ఉ. నీనుతిచేయ నాతరమె నిర్మలబుద్ధిహీనుండ న్మహా
జ్ఞానుఁడఁ బ్రాకృతుండ నపచారపరుండను దేవ నీవవా
ఙ్మానసగోచరుండవసమానుఁడ వాద్యుఁడవద్వయుండవా
త్మానుగుణైకరూపుఁడవనాదివతీంద్రియమూ ర్తివెన్నఁగన్. 301

ఆ. నిర్గుణుండవీవు నిష్కారణుండవు
నిర్వికల్పమతివి నిర్మలుఁడవు
నిగమగోచరుఁడవు నిస్సంశయుండవు
నిన్నుఁ దెలియఁ దరమె నిటలనేత్ర. 302

వ. దేవా నీవు ప్రధానపురుషుండవు సచ్చిదానందవిగ్రహుం డవు స్వయంప్రకాశుండవు జగత్కారణుండవు జగదంత రాత్మవు ఆదిమధ్యాంతరహితుండవు సత్యజ్ఞానమయుండవు సర్వజ్ఞుండవు విశ్వస్వరూపకుండవు విధ్వస్తమోహుండవు త్రైకాల్యజ్ఞుండవు సర్వసాక్షివి నిర్వికల్పుండవు నిరంజనుండవు

సదాశివుండవు నైన మి మ్మెటేంగి వర్ణింప నతిమూఢహృద
యుండ నగునాకు శక్యం బగునే యట్లుగావున నాకుం
దోఁచిన చందంబునం బ్రార్థించి ప్రణామంబు లాచరించెద
విహన్నుండ నైన నన్నురక్షింపుమని మతియు ని ట్లనియె.303

క. శాశ్వతరూప పరాత్పర
విశ్వేశ్వర నీలకంఠ విషమేక్షణ వా
గీశ్వరనుతపదయుగళా
పశ్వధిపతి దేవ నీకుఁ బ్రణతి యొనర్తున్. 304

శ. అని నుతియించినరాజుం
గనుఁగొని శంభుండు పలికెఁ గారుణ్యమునం
జనవల్లభ నీసన్నుతి
కిని మెచ్చితి నీవు పుణ్యకీర్తివి ధరణిన్. 305

చ. తలపఁగ నేను భూసురుఁడఁ దత్సతి పార్వతి వట్టిమాయ బె
బ్బులి భవదీయమానసము పొందికనేర్పడఁ జూడ నీదుతో
యల్లినటు వేడితిఁ గసవినయత్వముదైర్యము చిత్రమయ్యె నీ
వలచినకోర్కి లిత్తు ననివాక్యబలోజ్జ్వల వేడు మిచ్చెదన్.

క. అని యానతిచ్చిన శివుం
గని భూవరుఁ డిట్టులనియె గౌరీశ్వర మ
ద్వినుత యగుకీర్తిమాలిని
కిని నాకును ముక్తి యొసఁగుఁ గృపతో ననినన్. 307

మ. సదయుం డై పరమేశ్వరుం డనియె రాజ్యశ్రీసముల్లాసి వై
పదివేలేండ్లు ధరిత్రి నుండుము భవద్భార్యాసమేతుండ వై
తుద సాయుజ్యమునిత్తు మీశనుచు రుద్రుండన్న హర్షంబున
వ్యధినుప్పొంగుచుభూవిభుండనియెశుంభద్భక్తివూర్వంబుగన్.

క. వరమడిగెను భద్రాయువు
సరసత మజ్జనకునకును జననికిఁ బద్మా
కరునకుఁ దత్పత్నికిఁ ద
ద్వరసుతునకు ముక్తి యొసఁగవలయు నటంచున్. 309

తే. కీర్తిమాలిని శ్రీసాంబమూర్తిఁ జూచి
యనియె మాతండ్రి యైనచంద్రాంగదునకు
మఱియు మాతల్లి యైనసీమంతినికిని
నలఘుకైవల్య మొసఁగు మోయభవ యనుచు. 310

వ. ఇట్లు వేడిన. 311

శా. అంతఁ శంకరుఁ డావధూవరులవాక్యంబుల్నమర్థించి య
త్యంతప్రేమఁ దదీయవాంఛితము లుత్సాహంబుతో నిచ్చి సు
స్వాంతం బొప్పఁగ నాశీర్వచనంబున సమస్తాదిత్యవర్గంబుతో
నంతర్ధానముఁ జెందె శీతగిరిజాతాన్వీతుఁడై క్రమ్మఱిన్. 312

క. భద్రాయువంతటను శ్రీ
రుద్రునిచే వరములంది రుచిరాననుఁడై
భద్రగతిఁ బురముఁ జేరెను
భద్రేభతురంగముఖ్యబలములు గొలువన్. 313

వ. ఇట్లమ్మహీనాథుండు బ్రహ్మేంద్రాదిదేవతలకుం బడయరాని సాంబశివప్రసాదంబు వడసి పదివేలసంవత్సరంబులు నిష్కంటకంబుగా నిజరాజ్యం బేలుచుఁ దురంగమేధాదిమహాక్రతువులాచరింపుచుఁ బరమేశ్వరసమారాధన లొనర్చుచు నిజభార్యయగుకీర్తిమాలినియుం దాను నభీష్టభోగంబు లనుభవింపుచు వంశకరులైనపుత్త్రులం బడసి పరమాహ్లాదంబున సుఖంబునన్నుండి రంత. 314

సీ. సమయోచితముగఁ బర్జన్యుండు వర్షించె
ఫలియించె ముక్కారు పంటపొలఁతి
వర్ణాశ్రమాచారవర్తన ల్దప్పక
చరియింపుచుండిరి సకలజనులు
ఫలపుష్పకోరకపల్లవాన్వితములై
యలరుచు నుండె నుద్యానతరువు
లభివృద్ధిగా నుండె నాలమందలఁ బాలు
ప్రజలు సౌభాగ్యసంపన్ను లైరి
తే. యీతిబాధలు మానె ధాత్రీతలమున
దేవగృహములు మిక్కిలి తేజరిల్లె
ధర్మపద్ధతి వెలయ భద్రాయు వెలమి
నవని పాలింపుచున్నట్టియవసరమున. 315

వ. ఇవ్విధమున బహువర్షంబులు ప్రజాపరిపాలనం బొనరించి యనంతరమున నిజనందనునకుం బట్టము గట్టి సకలమహీరాజ్యభారధురంధరుం గావించి కీర్తిమాలిని సమేతంబుగా వానప్రస్థాశ్రమవిధానంబునకుఁ జని పరమేశ్వరు నుద్దేశించి మహాఘోరతపం బాచరించి దేహంబులు విసర్జించి దివ్య విమానారూఢులై సిద్ధగంధర్వవిద్యాధరాదులు జయజయ శబ్దంబులం బ్రశంసింప శివలోకమునకుం జని సాయుజ్యము నొందిరని చెప్పి సూతుం డమ్మహామునీంద్రుల కి ట్లనియె.316

శా. సౌఖ్యారోగ్యజయప్రదం బఘవినాశం బైనభద్రాయుషో
పాఖ్యానంబుఁ బఠించుమానవులు సౌభాగ్యంబుమీఱఁ జగ
త్ప్రఖ్యాతంబుగఁ బుత్రపౌత్రధనదీర్ఘాయుర్యశోవంతులై
ముఖ్యం బైనపదంబుఁ జెందెదరు సమ్మోదానుభావంబునన్.

వ. అని చెప్పి. 318

ఆశ్వాసాంతము

క. లంబోదరగుహజనక చి
దంబరమయ నీలకంఠ హరిణాంకధరా
యంబుజనాభకదంబశు
భాంబాపురవాస దురితహరణోల్లాసా. 319

భుజంగప్రయాతము.—

ప్రియాభూషితార్ధాంగ భీమప్రతాపా
జయశ్రీసమాయుక్త సత్యస్వరూపా
వియద్వాహినీసక్తవేణీకలాపా
దయార్ద్రీకృపాపాంగ త్రైలోక్యదీపా. 320

పృథ్వీ.—

గిరీంద్రవరనందనీకృతవినోదజాతోత్సకా
విరించిముఖదేవతావినుతపాదపంకేరుహా
చరాచరజగత్పతే శమనగర్వనిర్వాపణా
పరాత్పర మహేశ్వరా ప్రమథనాథ గంగాధరా. 324

గద్యము. ఇది శ్రీరామభద్రకరుణాకటాక్షవీక్షణసమాలబ్ధ
గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర బడగలనాటి
కన్నడవంశపయఃపారావారరాకాసుధాకర ఆశ్వలాయన
సూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్యతనయ
సూరిజనవిధేయ వేంకటరామనామధేయ ప్రణీతం బైన
బ్రహ్మోత్తరఖండం బనుమహాపురాణమునందు మందరో
పాఖ్యానమును వజ్రబాహుచరిత్రమును భద్రాయువు

నుత్పత్తియు వజ్రబాహుండు నిజపుత్రకళత్రంబుల దేశము వెడలనడుచుటయు మహారణ్యగమనమును వైశ్యసగర ప్రవేశమును నందు విషవ్రణబాధితుండై విగతజీవుం డైన బాలకుని ఋషభుం డనుశివయోగీంద్రుండు వచ్చి క్రమ్మఱ సంజీవితుం జేయుటయుఁ బునరాగతుండై ఋషభుండు సన్మార్గం బుపదేశించి శైవవర్త్మంబు మొదలుగా ద్వాదశనాగ సహస్రబలంబును దివ్యంబులైన ఖడ్గశంఖంబు లొసంగుటయు మాగధులతోడి యుద్ధంబును బరాజితుం డయిన నిజజనకు బంధమోక్షణుం గావించి హైమరథు మరల బద్ధునిం జేయు టయు భద్రాయువివాహంబును మగధపతి బంధవిమోచనం బును ద్రాజ్యాభిషేకమును వనవిహారమును గృత్రిమ దంపతీకథనమును బరమేశ్వరుండు ప్రసన్నుండగుటయు ననుకథలంగల చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము

క. శ్రీలక్ష్మీరమణార్చిత
బాలేందువతంస భక్తపంకజహంసా
నీలగ్రీవాంబోపుర
హేలా వనవాస పార్థివేశ గిరీశా. 1

వ. దేవా యవధరింపు మశేషపురాణకథాకథనదక్షుం డయిన సూతుం డమ్మహామునుల నవలోకించి యెండియు నిట్లనియె. 2

విభూతిమహత్వము - వామదేవోపాఖ్యానము

ఉ. ఓమునులార యాబుధభయోగిమహత్వము వింటిరింకను
ద్దామతపోబలాఢ్యుఁడు సదాశివతుల్యుఁడు వామదేవుఁడా
శ్రీమహితప్రభావునిచరిత్రము భస్మమహత్వసంపదల్
ప్రేమబలిర్పఁ దెల్పెద నభీప్సితరీతి వినుండు మీరికన్. 3

మ. కలఁడత్యుగ్రమహాతపోధనుఁడునిష్కాముండునిర్ద్వంద్వుఁడుం
గలుషారణ్యదవానలుండు నిరహంకారుండు ధీరుండు ని
ర్మలచిత్తుం డనఁబేఱుతాలయకళత్రాపత్యుఁ డైనట్టియు
జ్వలతేజోనిధి వామదేవుఁడను విప్రశ్రేష్ఠుఁ డుర్వీస్థలిన్. 4

చ. మఱియునతండుశాంతరసమగ్నుఁడుభస్మవిలేపితాంగుఁడుఁ
సురుచిరవల్కలాంబరుఁడు శుద్ధపిశంగజటాకలాపుఁడుం
బరశివతత్వవేదియును భైక్షుపరిగ్రహజీవనుండు నై
ధరఁ జరియింపుచుండ జగదాదరణోత్సుకమానసంబునన్. 5

వ. ఇట్లు భూతలంబెల్లఁ గలయం గ్రుమ్మలుచుండి యొక్క-
నాఁడు. 6

క. అంచితగతి నమ్మని శివ
పంచాక్షరజపవిశుద్ధభావుం డగుచున్
గ్రొంచారణ్యపథంబున
సంచారము జేయుచున్న సమయమునందున్. 7

వామదేవభక్తిఁజేసి బ్రహ్మరాక్షసుండు చనుదెంచుట

తే. అద్భుతాకారుఁ డధికక్రుధాతురుండు
రూక్షకేశుండు నతిఘోరవీక్షణుండు
వాయుజవమునఁ జనుదెంచె వామదేవ
భక్షణాపేక్ష నొక్కబ్రహ్మరాక్షసుండు. 8

క. అత్తఱి నయోగ్యుండ్రుడు
వ్యాత్తాననుఁ దీక్ష్ణకాయు నత్యుగ్రమదో
న్మత్తుని రక్కసుఁ గనుఁగొని
చిత్తంబున భయలవంబుఁ జెందకయుండెన్. 9

తే. అట్లు నిర్భయుఁ డై యున్న యమ్మహాత్ము
మ్రింగుదు నటంచు వేవేగ మీఁదికురికి
బాహువులు సాచి బిగఁబట్టఁ బాపబుద్ధి
నాక్షణంబున నా బ్రహ్మరాక్షసుండు. 10

సీ. పరఁగు చింతామణిస్పర్శంబుచే లోహ
మతిశుద్ధకాంచనం బైనపగిది
మానససరసీనిమగ్నమై కాకంబు
మానుగా రాయంచ యైనరీతి
నమృతపానము జేసినట్టిమనుష్యుండు

చెలఁగి దేవత్వంబుఁ జెందినట్లు
లలితజంబూనదీజల మంటి మృత్తిక
మానితసౌవర్ణ మైనకరణి
తే. నమ్మహాత్మునిదివ్యదేహమ్ము సోఁకి
నంతమాత్రన రక్కసుం డక్కజముగ
దురితబంధంబు లన్నియుఁ దొలఁగఁద్రోచి
నిర్మలజ్ఞానహృదయుఁడై నిలిచెనపుడు. 11

వామదేవమహాముని యొక్క దేహస్పర్శనము చే బ్రహ్మరక్షస్సు తనరాక్షసభావము వదలి పూర్వజ్ఞానము చే స్తుతియించుట

ఉ. తాపసగాత్రలగ్నభసితాంకితనై జశరీరతాస్థితిం
బాపపురక్కసుండు జడభావము వీడి భవాంతరస్మృతి
ప్రాపణశేముషీబలవిరాజితుఁడై మునినాథుభాసుర
శ్రీపదపద్మముల్దనదుశీర్షము సోఁకఁగ మ్రొక్కి యిట్లనెన్. 12
శా. పర్వప్రాణిభయంకరాకృతి నజస్రక్షుల్పిపాసార్తుఁడ
న్నర్వాంధుండను బ్రహ్మరాక్షసుఁడ దుర్గారణ్యసంచారుఁడన్
దుర్వాసాఘవినిందితాంగుఁడ మహాదుష్కర్మశీలుండ నో
యుర్వీదేవకులావతంస నను ధన్యుం జేసి రక్షింపవే. 13
క. కరుణింపుము మునినాయక
కరుణింపు మహానుభావ గాంభీర్యనిధీ
దురితాబ్ధినిమగ్నుని ననుఁ
దరియింపఁగఁ జేయవలయుఁ దథ్యముగాఁగన్. 14
వ. మహాత్మా భవదీయసందర్శనంబునంజేసి మదీయచిత్తము పరిపూర్ణప్రబోధాయత్తంబైయున్నయది న న్నుద్ధరింపవలయు

నని ప్రార్థింపుచున్న యాబ్రహ్మరాక్షసునకు వామదేవ
మహామునీంద్రుం డిట్లనియె. 15

క. నీవెవఁడవు ఘోరాకృతి
నీవనమున సంచరింప నేటికిఁ దెలియ
న్నీవృత్తాంతం బంతయు
భావించి సవిస్తరముగఁ బల్కుమటన్నన్. 16

సీ. ఆబ్రహ్మరాక్షసుం డనియె నమ్మునితోడఁ
బొలుపొందవినుమేను పూర్వమునను
బంచవింశతి యైనభవమున యావన
రాష్ట్రమేలుచు నుందు రాజసమునఁ
జండశౌర్యుఁడ యథేచ్ఛావిహారుండను
గారుణ్యహీనుండఁ గలుషరతుఁడ
దుర్జయుం డనువాఁడ దుష్పార్థివుండను
దుర్మదాంధుండను దుర్గుణుండ

తే. నగుదు నూతనసతుల నిత్యంబు దెచ్చి
ప్రతిదినంబున నొకొక్కపడఁతిసాఖ్య
మనుభవింపుచు నంత గృహంబునందు
వారి నరికట్టియుండుదు ధీరవర్య. 17

మ. ద్విజరాజన్యపులిందహూణసతుల న్వీటుచ్చుద్రకన్యావళిఁ
రజకాభీరకవార కాంతలసహస్రంబు ల్వడి న్దెచ్చి భా
వజకేళిం జరియింతు రేయిఁబవలు న్వాంఛాసమాయత్తత
న్నిజచిత్తంబునుదృష్టిబొందదెపుడున్నిక్కంబువిప్రోత్తమా.

క. ఈరీతిని వర్తింపఁగ
దారుణకామానలాభితప్తుఁడ నగుటన్

ఘోరములగురోగముల శ
రీరము శోషింప దొడఁగె దృఢమాంద్యంబై. 19

ఉ. అంతట శత్రుపీడితుఁడ నై యనపత్యుఁడ నై దురామయా
క్రాంతుఁడ నై విముక్తబలగర్వుఁడ నై నిజబంధుమిత్రసా
మంతవివర్జితుండ నయి మత్కృతకర్మఫలానుభూతికా
లాంతముఁబొందిఘోరనిరయంబునుజెందితిఁబుణ్యహీనతన్. 20

క. మునివరదుష్కృతకలుషం
బునఁ జేసి మదీయపూర్వపురుషులు స్వర్గం
బుననుండి వచ్చి నరకం
బున వసియించిరి సమస్తపుణ్యచ్యుతు లై. 21

వ. వెండియుఁ గృతాంతకింకరులు నన్నుం గొనిపోయి రేతఃకుండీనరకంబునఁ బడఁద్రోచిన నందుఁ బదివేలసంవత్సరంబులు రేతఃపానంబు గావింపుచుఁ గింకరబాధితుండనై యుండి యనంతరంబునఁ బాపావశేషంబునఁ గ్రమ్మఱ నిర్జనంబైనవనంబునఁ బిశాచత్వంబున నుండి నిరంతరంబుఁ తృట్క్షుత్పిపాసమాకులుండ నై దివ్యవర్షశతంబులుండి యనంతరంబ ద్వితీయభవంబున సకలప్రాణిభయంకరం బైన వ్యాఘ్రంబ నై జనియించితి మఱియుఁ గ్రమంబునఁ దృతీయభవంబున ఘోరంబైనయజగరంబును జతుర్థభవంబున వృకంబును బంచమభవంబున విడ్వరాహంబును షష్ఠభవంబునఁ గృకలాసంబును సప్తమంబున సారమేయంబును నష్టమజన్మంబున సృగాలంబును నవమజన్మంబున మృగంబును నేకాదశంబునఁ గర్కటకంబును ద్వాదశంబున శశకంబును త్రయోదశంబున నకులంబును జతుర్దశమున వాయస

మును బంచదశజన్మంబున భల్లూకంబును షోడశజన్మంబున వనకుక్కుటంబును సప్తదశజన్మంబున గార్దభమ్మును నష్టాదశ జన్మంబున మార్జాలమ్మును నేకోనవింశతిభవంబున మత్స్యం బును ద్వావింశతిభవంబున మూషకమును త్రయోవింశతి భవమున నులూకమును చతుర్వింశతిభవమున గజమును బంచవింశతిజన్మమున నిశ్వానమున బ్రహ్మరాక్షసుండ నై జన్మించి తూర్ణార్తుండ నై యుండి మిమ్ముం గాంచి భక్షణా సక్తతం బఱతెంచి భవదీయదేహస్పర్శనమాత్రంబున సంప్రాప్త పూర్వజన్మజ్ఞానుండ నై నిర్మలహృదయుండ నైతి నట్లు గావున భవత్పాదభావంబు దెలియం బలుకవలయు. శరణా గతుం డగు నన్నుద్ధరింపు మని వినయవినమితశిరస్కుం డై ప్రార్థింపుచున్న యా బ్రహ్మరాక్షసునకు యోగీంద్రుం డి ట్లనియె. 22

వామదేవుండు బ్రహ్మరాక్షసునకు భస్మప్రభావంబు దెలుపుట

క. భసితత్రిపుండ్రరేఖా
లసితాచ్ఛమదీయగాత్రలగ్నాంగుఁడ వై
యసురత్వభావదూరుఁడ
వసమానజ్ఞాని వైతి వద్భుతరీతిన్. 23

క. విస్మయము లొదవ నోగా
పస్మారచయంబు లడఁచుఁ బావనకరమా
భస్మము దానిప్రభావం
బాస్మరహరునకును దక్క నలవియె తెలియన్. 24

సీ. విను పూర్వమునను ద్రావిడదేశవాసుండు
వసుధామరుండు భవాదృశుండు

గలఁ డొక్కరుండు సత్కర్మపరిత్యాగి
చౌర్యవర్తనుఁ డనాచారపరుఁడు
శూద్రాంగనామణిసురతకేళిఁ జరింప
నారాత్రి యొకశూద్రుఁ డరుగుదెంచి
యాయుధప్రహతిచే నావిప్రు వధియించి
యూరికి వెలుపలఁ బారవైచె

తే. నంత నవ్విప్రశవమువై నచట నొక్క
సారమేయంబు వచ్చి భస్మానులిప్త
పాదములఁ ద్రొక్కి చరియించెఁ బలలరక్త
భాదనాపేక్ష మదికి నాహ్లాదమొదవ. 25

ఉ. ఆసమయంబునందు నరకాలయమందు వసించియున్నయా
భూసురుఁ బట్టి కర్మఱను బుష్పక మెక్కఁగఁజేసి బల్మిచే
నాసమవర్తికింకరుల నందఱి మోది మహేశుదూత లు
ల్లాసముతోడఁ బోవఁగని లజ్జితుఁడై రవిసూనుఁ డిట్లనున్. 26

మ. కులవిభ్రష్టుఁడసత్యవాదిజడుఁడుక్రూరుండుమూఢుండుచం
చలచిత్తుండు వివేకహీనుఁడు దురాచారుండు నైనట్టి యీ
ఖలునిం దివ్యవిమానమధ్యగతునిం గావించు టర్హంబె ని
ర్మలకైవల్యపదంబుఁ జేర్చుధురె దుశ్చర్యుండు వీఁడారయన్.

వ. అని పలికిన శమనునిం గాంచి యాశంకరకింకరు లిట్లనిరి. 28

చ. కనుఁగొను మీద్విజస్థ శవకాయమునందు లలాటవర్తము
ల్పనుపడఁ గర్ణదేశములు భస్మవిలిప్తము లయ్యె గావున
న్నసిజవైరిశాసనమునం గొనిపోయెద మోక్షకాంత నీ
మనమున సంశయింపకుము మాన్యులు గారె త్రిపుండ్ర ధారణుల్. 29

ఆ. అనుచుఁ దెలియఁ బలికి యాశంభుదూతలు
శమను వీడుకొనుచు సకలజనులు
చూచుచుండ భూమిసురుఁ జేర్చి రప్పుడు
ప్రాకటంపుఁబుణ్యలోకమునకు. 30

వ. అట్లు గాన సమస్తపాపక్షయంబును మహేశ్వరవిభూషణం
బును నైన భస్మంబు నిరంతరంబు నాచేత ధరియింపంబడు
చుండు ననిన విని యాబ్రహ్మరాక్షసుండు క్రమ్మఱ భస్మ
ప్రభావశ్రవణకుతూహలుం డై యమ్మునీంద్రున కి ట్లనియె.31

క. మునినాథ భవద్దర్శన
మున ధన్యుఁడ నగుచు నఘవిముక్తుఁడ నయితిఁ
దనరుచు జన్మాంతరకృత
ఘనతరసుకృతప్రభావకారణమహిమన్. 32

మ. అలఘుప్రాభవ పూర్వజన్మమున సస్యారామవాటీలస
త్సలిలశ్రేత్ర మొసంగితిఁ యవనభూపాలుండనై యొక్క ని
శ్చలచిత్తుం డగుబ్రాహ్మణోత్తమునకుఁ సంప్రీతితోఁ గావునఁ
గలుషవ్రాతము లెల్ల వీడెను భవత్కారుణ్యలేశంబునన్. 33

క. ఇరువదియే నగుభవమున
నురుతరతేజుఁ డగునొక్క యోగీంద్రకృపఁ
దురితంబులఁ బాయుదువని
తరణిసుతుం డానతిచ్చెఁ దథ్యముగాఁగన్. 34

తే. అట్లుగావున నిర్జనం బైనవనము
నందుఁ ద్వత్సంగతి ఘటించె నబ్భుతముగ
నింక భస్మంబు ధరియించియేని దురిత
కర్మములఁ బాయువాఁడ నిక్కము మహాత్మ. 35

సీ. ఈభస్మధారణం బేరీతి నొనరింతు
నెయ్యది తన్మంత్ర మెద్ది ఫలము
నెయ్యది దేశంబు నెయ్యది కాలంబు
నెయ్యది విధిఁ దీని నెఱుఁగఁ బలుక
గాఁ దగు మీవంటిఘనులు మహాత్ములు
పుణ్యవంతులు సర్వభూతహితులు
సదమలచిత్తులు సతతంబుఁ గల్పవృ
ద్ధిముకైవడిఁ బరోపకారపరులు
తే. గాన దుర్జన్మసహితు విజ్ఞానహీను
బాపనిబిడాంధకారరూపప్రవిష్టు
నుగ్రకాయునిఁ బతితు నన్నుద్ధరింపు
భస్మదానం బొసంగి తాపసవరేణ్య. 36

వామదేవమహామునిపావపవిముక్తుఁ డగు బ్రహ్మరాక్షసునకు నితిహాసరూపంబున భస్మధారణవిక్రమం బెఱిఁగించుట.

వ. అని బహుప్రకారంబులఁ బ్రార్థింపుచున్న యా బ్రహ్మరాక్షసునకు విభూతిమహాత్మ్యంబు సవిస్తరంబుగా నితిహాసరూపమునం జెప్పెద నాకర్ణింపు మని వామదేవమునీంద్రుండిట్లని చెప్పందొడంగె. 37

శ. పూర్వమున మందరాహ్వయ
పర్వతవరశిఖరమునకుఁ బ్రమథులు గొలువఁ
నిర్వాణఫలప్రదుఁ డగు
శర్వుం జేలెంచె నొక్కసమయమునందున్. 38

మ. గరుడాభాస్వరసిద్ధచారణమరుద్గంధర్వవిద్యాధరు
ల్సురయక్షోరగసాధ్యరుద్రవసుకక్షోభూతవిశ్వేశ్వను

ల్హారివై శ్వానరముఖ్యదిక్పతులు సేవార్థంబు గౌరీమనో
హరుసాన్నిధ్యముఁజేరవచ్చిరివిమానారూఢులైయందఱున్.

వ. మఱియును సనకసనందనాదిబ్రహ్మర్షులును నారదాగస్త్య మార్కండేయజాబాలిప్రముఖానేకదేవర్షులును దక్షాది ప్రజాపతులును ఊర్వశీపురోగమాప్సరోగణములును జండి కాదిమాతృకాగణములును నందిమహాకాళాదిశంకరకింక రులును శంఖకర్ణ ఘంటాకర్ణ వీరభద్ర కుంభోదర వృకో దర మహోదర కర్ణధామాది భూతనాథులును రక్తనీల పాండువర్ణులును ధూమ్రధూసర కర్బురపాలాశవర్ణులును వ్యాఘ్రసూకర భల్లూక దంతావళ సారమేయ సృగాల మర్కటోలూక సింహాశరభభేరుండగృధ్రముఖులును ఏక వక్త్ర ద్వివక్త్ర బహువక్త్రనిర్వక్త్రులును ఏకహస్తద్విహస్త చతుర్హస్త బహుహస్తులును ఏకనేత్ర చతుర్నేత్ర బహు నేత్రులును దీర్ఘవామనదేహులు నయినభూతగణంబులు పరివేష్టింప సింహాసనాసీనుం డయియున్నసమయమ్మున సన త్కుమారుం డనుమహామునీంద్రుం డరుగుదెంచి సూర్య కోటిసమప్రభుండును బిశంగజటాపటలశోభితుండును నా లోలఫాలనయనుండును ఖండేందుశేఖరుండును నీలగ్రీవుం డును నాగేంద్రభూషణుండును వ్యాఘ్రచర్మధారణుం డును ఘంటాదర్పణమండితుండును ఖట్వాంగపాశాంకుశ త్రిశూలధారణుండును నప్రధృష్యుండును ననిర్దేశ్యుండును గాలాగ్నిరుద్రుండును నయిన పరమేశ్వరునకు నమస్కరించి బహువిధములఁ బ్రశంసింపుచుఁ గృతాంజలిబద్ధుండును వినయవినమితశిరస్కుండు నై యమ్మహాదేవువలన సకల

ధర్మంబులు ప్రశ్నోత్తరంబులవలన నాకర్ణింపుచుండి వెండియు
నమ్మహామునీంద్రుం డిట్లని విన్నవించె. 40

సీ. సర్వజ్ఞ పరమాత్మ సర్వలోకశరణ్య
సుఖరూప వినుము భవస్ముఖమువలన
నపవర్గహేతువు లైనధర్మంబులు
వింటి సన్నియును సవిస్తరముగ
నేధర్మమార్గంబు లెంచి చూచినను బ
హ్వీయాసజనకంబు లగుచు నుండు
నటుగాన నేధర్మ మప్రయాసకరంబు
నఘనాశనంబు మహాఫలంబు

తే. నాగమోక్తంబు ముక్తిదం బగుచునుండు
నట్టిధర్మంబుఁ దెలియ నా కానతిమ్ము
భక్తవత్సల యనినఁ గృపాళుఁ డగుచు
నిందుశేఖరుఁ డమ్మౌని కిట్టు లనియె. 41

తే. ధర్ములలోన నుత్తమధర్మ మగుచు
వ్రతములం దెల్ల నంచితవ్రతము నగుచు
నఖిలజంతురహస్యమై యలరుచుండుఁ
దాపసేంద్రత్రిపుండ్రసంధారణంబు. 42

సాంబమూర్తిసనత్కుమారునకు భస్మప్రభావంబెఱిఁగించుట.

చ. అన విని మౌని యిట్లనియె నాజగదీశ్వరుతోఁద్రిపుండ్రసా
ధనమున కెద్ది ద్రవ్యమధిదైవము లెవ్వరు దత్ప్రమాణముల్
ఘనతరశక్తి యెద్ది కుతుకంబున నన్నియు లోకరక్షణం
బునకు వచింపఁగావలయు భూతగణేశ కృపాపయోనిధీ. 43

క. అని యడిగిన మునిపతి కి

ట్లనియెఁ శంకరుఁడు రౌద్రమన నాగ్నేయం
బనఁగఁ జను దగ్ధగోమయ
మనిశము నది ధారణార్హ మగు విప్రులకున్. 44

ఆ. నాల్గువర్ణములును నాలుగాశ్రమముల
వెలయునట్టిమనుజవితతి కెపుడు
భస్మ ధారణమునఁ బాతకం బగునుప
పాతకమ్ము లెల్ల భస్మ మగును. 45

సీ. వర్ణనీయం బాదివర్ణత్రయంబును
వహ్నిత్రయంబు తత్త్వత్రయంబు
సవనత్రయంబును శక్తిత్రయంబును
వేదత్రయంబును విమలమైన
సత్యాదిగుణము లీశానుండును త్రిపుండ్ర
కాధిదైవతము లై యలరుచుండు
నీవేల్పులకు మ్రొక్కి యెలమి ననామికా
మధ్యమాంగుష్ఠాగ్రమానితముగ

ఆ. బ్రహ్మమయము లైన పంచమంత్రంబుల
మఱి త్రియంబకాదిమంత్రములను
మంత్రితముగఁ జేసి మహితఫాలంబున
దగ్ధగోమయంబుఁ దాల్పవలయు. 46

క. జలసమ్మిశ్రితభస్మము
నలవడ ఫాలమున నురమునందు భుజముల
న్వెలయఁగఁ బూసిన నరులకుఁ
గలిమియు బలిమియును గల్గుఁ గలకాలంబున్. 47

ఆ. మనుజు లెవ్వరేని మంత్రంబుఁ దెలియక

భూతిరేఖ నుదుటఁ బూసిరేని
వారలయిన దురితవర్జితు లై పరి
శుద్ధు లగుచు నుందు రిద్ధచరిత. 48

సీ. పరసతీగమనంబు పరధనాపేక్షయుఁ
బరవృత్తిహరణంబు పరధనంబు
కూటసాక్షిత్వంబు కుత్సితభావంబు
పై శూన్యమును సురాపానరతియు
నీచసంసేవయు నీచప్రతిగ్రహ
మారణ్యదాహంబు ననృతభాష
కన్యారజస్వలాగణికాదికామినీ
సంగమంబును దివాసంగమంబు

తే. వేదవిక్రయమన్నాదివిక్రయంబు
నాదిగాఁ గల్గు కలుషంబు లణఁగిపోవుఁ
దత్క్షణంబున భస్మసంధారణమున
భవ్యగుణగణ్యదివ్యతాపసవరేణ్య. 49

క. శివభక్తులనిందనమును
శివధనహరణంబు మఱియు శివహేళనముల్
భువి నొనరించిన నరులకుఁ
బ్రవిమలనిష్కృతులు లేనిపాపము లొదవున్. 50

క. వీజాతివార లైనను
భూజనములు నుదుట భూతిఁ బూసినమాత్రం
దేజమున సర్వమానవ
పూజితు లై శివపదంబుఁ బొందుదు రనఘా. 51

వ. మఱియును మహేశ్వరవ్రతనిష్ఠాపరు లైనమానవులు శత

కల్పంబులు బ్రహ్మలోకమునను శతత్రయకల్పములు విష్ణు
లోకంబునను నసియించి తదనంతరమునఁ బునరావృత్తి
రహితం బయిన పరమేశ్వరలోకంబునందు ధ్రువంబుగా
నుందురు మునీంద్రా సర్వభూతరహస్యం బైనత్రిపుండ్ర
మాహాత్మ్యంబు సీకుం దెలియఁ బలికితి నీయర్థంబు నీచేతఁ
బ్రయత్నంబుగా గోపనీయంబు గావలయు నని నిర్దేశించి
యప్పరమేశ్వరుం డంతర్ధానంబు నొందు నంత సనత్కుమా
రుండు బ్రహ్మలోకమునకుం జనియె నని చెప్పి క్రమ్మఱ
యోగీంద్రుండు బ్రహ్మరాక్షసున కి ట్లనియె. 52

తే. దివ్యఫలదాయి మామక దేహాలిప్త
భస్మసంపర్కమున నీకు భద్రమైన
తెలివి చెందెనుగాన నిర్మలమనీష
సారభసితంబుఁ దాల్చు విజ్ఞాన మొచవు. 53

వ. అని పలికి. 54

చ. అగణితసత్కృపాకలితుఁడై మునినాథుఁడు శైవమంత్రితం
బుగ నొనరించి ఫాలమున భూతివిలేపన మాచరించినఁ
విగలితపుణ్య మైనయపవిత్రజగద్భయదాత్మదేహముఁ
దెగడుచు బ్రహ్మరాక్షసుఁడుదివ్యశరీరముదాల్చెనంతటన్. 55

చ. గురుచరణారవిందములకుం బ్రణమిల్లితదాజ్ఞఁ గాంచి దా
నరుణనిభప్రభాకలితుఁ డై మణిదీప్తవిభూనయానుఁ డై
హరుపదముంభజించెదగనాదరణీయుఁడు వామదేవుఁడుఁ
ధరణిఁ జరింపఁగా నరిగె ధన్యతనార్తజనాళిఁ బ్రోవఁగన్.

క. ఈకథవిన్నమహాత్ములు
ప్రాకటముగఁ జదివినట్టి భద్రాత్ములు దా

రాకల్పంబుగ నుందురు
శ్రీకంఠపురంబునందుఁ జిరతరభక్తిన్. 57

తే. పుస్తకమునందు భువనప్రశస్తమైన
భస్మమహిమంబు వ్రాసి సద్భక్తినభవు
భక్తకోటుల కొసఁగినపాత్రులకును
బాపములు వాయు హరుకృప భాగ్యమొదవు. 58

చ. శివచరణారవిందములు చిత్తమునఁ భజియింపుచుండుఁడీ
భువనగణేశునిం దలఁచి భూతిలలాటమునఁ ధరింపుఁడీ
సవనవిరోధికిన్ స్తసము సమ్మతిఁ జేయుఁడు సార్వకాలముం
దివిజమునీంద్రులార జననీస్తనదుగ్ధము లానరెన్నఁడున్. 59

వ. అని చెప్పిన విని యమ్మహామునీంద్రులు ప్రహృష్టాంతరంగు
లై క్రమ్మఱ సూతున కిట్లనిరి. 60

ఉ. శ్రీగిరిజాధినాథపదసేవనసక్తమనోవిచక్షణ
శ్రీగురువర్యవాక్సరణిచే నుపదేశముఁ గాంచువారికిఁ
బొగుడ ముక్తిగల్గు ననిఫల్కితి కేవలదేశికోక్తిచే
నేగతి నిష్టసిద్ధి యగు నీకథఁ దెల్పుము మాకు నేర్పడన్. 62

వ. అని యడిగిన సూతుం డిట్లనియె.

సూతుండు శౌనకాదిఋషులకు భక్తిశ్రద్ధాస్వరూపంబుల నితిహాసరూపంబుగా నెఱిఁగించుట

క. శ్రద్ధయె లోకహితం బగు
శ్రద్ధయె నిజజననిపగిది సౌఖ్యము లొసఁగుఁ
శ్రద్ధాపరుల నభీష్టస
మృద్ధులుగాఁ జేయుచుండు రెల్లసుపర్వుల్. 63

శా. శ్రద్ధాభక్తిసమేతు లై విబుధులఁ సంప్రీతిఁ బూజించిన

నిస్ధించు నిజకామితార్థములు నిశ్శ్రేయఃపదప్రాప్తియుఁ
శ్రద్ధాహీనులపూజ వంధ్యతరుపుష్పప్రాయ మై యిష్టసం
సిద్ధిం జేయదు సర్వమానవులకు నిస్ధంబు థాతీర్థలిన్. 64

ఆ. ఓమహాత్ములార యుపదేశమునకన్న
శ్రద్ధ గలిగి యునికి సిద్ధి దనగు
నిమ్మహార్థమునకు నితిహాస మొక్కటి
విన్నవింతు వినుఁడు వీను లలర. 65

క. ప్రాంచద్విపుల సరస్వ
త్కాంచీస్థలి వెలయునట్టి ఘనతరబహుష
ట్పంచాశద్విషయములను
బాంచాల మనంగ నొక్కపట్టణ మలరున్. 66

మ. అనిశం బప్పుక మేలు ఖండితసమస్తారాతిసంఘాతుఁ డై
హనుమత్కేతుఁడు విక్రమస్ఫురణమానాభ్యున్నతిన్మారుతా
శనరాట్కేతుఁడు సత్కృపారసమునఁ సర్వారికేతుండుభూ
జనవిఖ్యాతుఁడు సింహకేతుఁ డసురాజశ్రేష్ఠుఁడుద్యన్మతిన్. 67

ఉ. సారబలాఢ్యుఁ డాసృపతిచంద్రునకుం బ్రభవించె వైరిసం
హారుఁడుదుర్జయుండసుకుమారుఁడుశౌర్యకుమారుఁడర్థిమం
దారుఁడు శైలజాధిపపదాబ్జవిచారుఁడు సింధురాజగం
భీరుఁడు మేరుధీరుఁ డరవిందశరోపమసుందరాంగుఁ డై. 68

వ. అంత. 69

క. జననాథనందనుం డొక
దినమున మృగయాభికాంక్ష దీపింప ధను
స్సునిశితబాణధరుం డై
చనియెం గాంతారమునకు శబరులుఁ గొలువన్. 70

వ. ఇవ్విధంబున నమ్మహారణ్యముం బ్రవేశించి యచ్చటం బర తెంచు వేదండగండక పుండరీకభల్లూకవరాహమహిషాది దుష్టమృగముల విదళింపుచు విహరింపుచున్న సమయమునఁ దద్భటుం డయిన యొక్కశబరుండు చండకుం డనువాఁడు మృగాన్వేషణపరుం డై వనమునం దిరుగుచు నొక్కయెడ జీర్ణం బైనదేవాలయమునందు స్ఫుటితం బయినలింగము గావించి యై వనియోగమున దానిం గొనివచ్చి యారాజ నందనునకుం జూపి యిమ్మహాలింగమున కేను బూజనం బొనరించెద దీనిం బూజించువిధానం బెట్టిది సవిస్తరముగా నానతీయవలయు నని ప్రార్థించినశబరునకుఁ బరిహాసముంగా నారాజకుమారుం డి ట్లనియె. 71

చండకుండను శబరోపాఖ్యానము

సీ. ఇమ్మహాలింగంబు నెమ్మితోఁ బూజించు
క్రమ మెఱిఁగింతు సాంగంబుగాఁగ
వినుము మీవు సంకల్పవిధిపూర్వకంబుగా
నవవారినభిషేచనం బొనర్చి
యొప్పుగాఁ బీఠమం దునిచి యాపిమ్మట
నతిశుభ్రపుష్పగంధాక్షతముల
నర్పించి ధూపదీపాదికంబు లొసంగి
నెమ్మదిలోన ధ్యానమ్ముఁ జేసి

తే. మొదలఁ జితిభస్మ ముపహారముగ నొనర్చి
యంత నాత్మోపయుక్తాన్న మాదరమున
మరల నై వేద్య మొనరించి మంత్రపుష్ప
వందనాదులు గావింపవలయు నెపుడు. 72

క. క్రమ్మఱఁ బూజించి ప్రసా
దమ్ము ధరింపఁ దగు సంతతమును జితాభ
స్మమ్ము నివేదించిన శీ
ఘ్రమ్మున సంతుష్టిఁ జెందు గంగాధరుఁడున్. 73

క. అని యుపదేశించిన విని
జననాథకుమారులకు సత్యం బనుచున్
దనలో నెంచుచు దృఢమతిఁ
జనియెన్ శబరుండు దనదు సదనంబునకున్. 74

చ. నిరుపమభక్తి నాత్మతరుణీసహితంబుగ నీశ్వరార్చనా
పరత వహించి యంతఁ జితిభస్మనివేదన మాచరించి క్ర
మ్మఱనిజభోగవస్తుచయమంతయొసంగుచుఁదత్ప్రసాదమున్
శిరమునఁ దాల్చి పిమ్మట భుజించునతండు మనంబు రంజిలన్.

వ. ఇట్లు శబరీసమేతముగా శబరుం డమ్మహేశ్వరలింగమునకు దృఢభక్తిపరుండై నిరంతరము పూజనం బాచరింపుచున్నంతఁ గొన్నిదినంబులకుఁ జితాభస్మరహితం బైన పాత్రము నిరీక్షించి తత్సంగ్రహణార్థముగా నలుదెసలం బరికించి యెందునుం గానక మఱలి నిజనివాసమునకు వచ్చి విషణ్ణచిత్తమున మౌనవ్రతుండై యున్ననిజవల్లభుంగాంచి తత్కుటుంబిని యి ట్లనియె. 76

క. నీ వేటికి చింతించెదు
శైవసమర్చనము లేల సమకూర్పవు నీ
భావముఁ దెలియం బలుకుము
నా విని యాశబరుఁ డనియె నతవదనుం డై. 77

తే. అతివ వినుమీవినంబున నీశ్వరోప

హారమునకుఁ జితాభస్మ మబ్బదయ్యె
శైవపూజాంతరాయంబు సంభవించెఁ
గాన నిఁకనేమి యొనరింతుఁ గమలవదన. 78

క. గురువాక్యోల్లంఘనమున
దురితంబులు వొందుగానఁ దొయ్యలి వినుమా
పరమేశ్వరుఁ బూజింపక
తిరముగ భుజియింప నొల్ల దృఢమతి నెపుడున్. 79

వ. అని ఇవ్విధమున నుడివిన ప్రాణవల్లభునకుఁ దత్కళత్రం బిట్లనియె. 80

సీ. ప్రాణేశ దీనికై బరితాపమేటికి
నిపు డొక్కసదుపాయ మేను గంటి
బహుదారుమయనిజగృహదాహ మొనరించి
తనమేను వైచి దగ్ధంబుఁ జేతుఁ
దద్భస్మమున నివేదన మాచరింపుము
పరమేశ్వరునకు సాదరత మెఱయ
నని విన్నవించినఁ దనపత్ని వీక్షించి
శబరుండు పలికె విస్మయమునొంది

తే. సరసధర్మార్థకామమోక్షముల కెపుడు
సాధనంబు సుఖార్ణంబు సకలభోగ
భాజనమును దయావనం బైనతనువు
నెట్లు విడిచెదు సంతాపహీన వగుచు. 81

వ. అని పలికిన శబరునిఁ జూచి శబరి యిట్లనియె. 82

క. పరజనులకుఁ దా నిచ్చిన
శరీరమున సుకృత మొదవు సాఁకొజ్జగదీ

శ్వరున కొసంగిన తనువుల
వరపుణ్యం బెన్నఁదరమె వాక్పతికైనన్. 83

ఉ. పూర్వభవాంతరంబులనుబుణ్యము లెన్నియొనర్చియుంటినో
పర్వతకందరస్థలిఁ దపంబుల నేక్రియ సల్పియుంటినో
సర్వసరిజ్జలంబుల భృశంబుగ మజ్జన మాడియుంటినో
శర్వసమర్చనంబునకు సారనిజాంగ మొసంగఁ గాంచితిన్. 84

వ. అని పలికి నిజవల్లభు నొడంబఱిచి పుణ్యజలావగాహనం
బాచరించి శుచీభూతగాత్ర యై హరిద్రాంజనకుంకుమ
గంధపుష్పాద్యలంకృత యై నిజగృహద్వారంబున ననలముఁ
దరికొల్పి ప్రదక్షిణత్రయం బొనరించి యవ్వీతిహోత్రునకు
నభిముఖంబుగా నిలిచి గురువందనంబు గావించి యమ్మహా
దేవుం దనమనంబునఁ దలంపుచుఁ గృతాంజలియై యిట్లని
స్తుతియించె. 85

ఉ. దేవ మదింద్రియంబులు ప్రదీప్తసుమంబులు దేహ మిష్టసం
భావితగంధధూప మతిభాసురచిత్తము దీప మెన్నఁ బ్రా
ణావళియే హవిస్సు కరణంబులు మీకు సితాక్షతంబు లై
జీవితపూజనం బిపుడు చేసెదనయ్య కృపాపయోనిధీ. 86

తే. సర్వలోకాధిపత్యంబు స్వర్గమైన
బ్రహ్మపదమైన వలదు మీపాద మాన
తావకపదాబ్జభక్తి చిత్తంబునందు
వెలయఁజేయుము భవశతంబులకు నైన. 87

క. అని ప్రార్థింపుచు శరీరుని
వనితామణి ధీరవృత్తి వహ్నిజ్వాలా
మున మలరఁ బ్రవేశింపుచుఁ

దనమేను దహింపఁజేసెఁ దక్షణమందున్. 88

క. అంతఁ జితాభస్మము త
త్కాంతుఁడు దా సంగ్రహించి తగఁగఁ గుటీరొ
పాంతంబున శైలసుతా
కాంతుని పూజన మొనర్చెఁ గౌతుకమతి యై. 89

సీ. శబరుండు శివపూజ సలుపుచు వివశుఁడై
మహితప్రసాదసంగ్రహణమునకు
నెప్పటియట్ల తా నొప్పుగాఁ బిలిచినఁ
దనపత్ని వచ్చి ముందటను నిలిచె
నంత నాశబరుఁ డత్యద్భుతస్వాంతుఁడై
ప్రాంజలి యై యున్నపణతిఁ గాంచి
నిర్దగ్ధదేహా వై నీ వెట్లు వచ్చితి
విపుడు నిజాలయం బెట్లు పొడమె

తే. దేజమున నగ్ని దహియించు దినకరుండు
కిరణములను దహించు భూవరుఁడు దండ
మునను దహియించు మనమున భూసురుండుఁ
దగ దహించుట శాస్త్రసిద్ధంబు దలఁప. 90

క. అటుగావున గృహయుతముగఁ
జటులజ్వాలాగ్ని దగ్ధసర్వాంగిక వై
యెటువలె వచ్చితి విప్పుడు
నిటలాక్షుని మహిమఁ దెలియ నేర్తురె మనుజుల్. 91

వ. అని విస్మయాక్రాంతచిత్తుం డై యడిగిన శబరునకు శబరి
యి ట్లనియె. 92

మ. దహనజ్వాలలయందుఁ బొంచి సుఖనిద్రంజెంది నిశ్శల్యస్థ

గ్రహణార్థంబుగఁబిల్వఁగావినుచుజా గ్రత్త్వంబుసంధిల్లినఁ
గృహముం దేహమువూర్వరూపములభంగిం జెందనే లేంచితిఁ
మహితం బైనశివప్రసాదమిడి నన్మన్నించు ప్రాణేశ్వరా. 93

సీ. అని యివ్విధంబున నతిశయహృదయాను
రాగంబు దోఁప బరస్పరంబు
శబరదంపతులు దా సంభాషణముసేయు
నవసరంబున విస్మయము జనింప
దివినుండి వచ్చె దేదీప్యమానం బగు
మణిమయం బైనవిమాన మొకటి
యంత నయ్యిరువుర నతిమైత్రిఁ బుష్పకా
రూఢులఁ జేసిరి రుద్రభటులు

తే. భవ్యశివపారిషదకరస్పర్శనమున
విమలతరమైనదివ్యదేహాములు దాల్చి
సిద్ధచారణగంధర్వసేవ్యమైన
శ్రీసదాశివలోకంబుఁ జేరి రపుడు. 94

వ. ఇట్లు శబరదంపతులు శ్రద్ధాపూర్వకంబుగాఁ బరమేశ్వర
పూజనం బాచరించి నిజదేహంబులతో మహాయోగిజన
సంభావితం బయినశివలోకంబునకుం జని పరమానందం
బున నుండిరని చెప్పి సూతుం డిట్లనియె. 95

క. కులవిద్యాచారంబులు
దలఁపఁగఁ బనిలేదు భక్తితాత్పర్యముచే
నలికాతుని బూజింపుచు
విలసిల్లెడుఘనుని బోలు విజ్ఞులు గలరే. 96

క. ఈశ్వరోపాఖ్యానము

వ్రాసిన జదివినను విన్న వారలకు భవా
నీశుకరుణాకటాక్షా
వేశంబునఁ జెందు సిరులు విద్యాసిద్ధుల్. 97

వ. అని చెప్పి సూతుం డిట్లనియె. 98

చ. స్తుతమతులార క్రమ్మఱ విశుద్ధతమీఱ సుమామహేశ్వర
వ్రతపరిపూర్ణపుణ్యకథ రంజిలఁ దెల్పెద నాలకింపుఁడీ
సుతపశుమిత్రబాంధవయశోబలవర్ధన మార్యవంద్యముఁ
సతతశుభాస్పదంబదియు శాశ్వతముక్తిఫలప్రదంబగున్.

ఉమామహేశ్వరవ్రతమునందు శారదోపాఖ్యానము

క. జనసుతుఁ డార్యావర్తం
బున విశ్వరథుం డనంగ భూసురవర్యుం
డనఘాత్ముఁడు గలఁ డొకరుఁడు
మనసిజమదహరణభక్తిమార్గరతుం డై. 100

క. ఆవిప్రకులోత్తమునకు
దైవనియోగమునఁ జేసి తనయారత్నం
బావిర్భవించె నొక్కతె
సావిత్రీప్రతిభ గలిగి శారద యనఁగన్. 101

సీ. ఆకన్యకారత్న మప్పు డష్టమవర్ష
మునసుండఁ జూచి తజ్జనకుఁ డంత
వైవాహిక మొనర్ప వలయు నటంచును
మది నిశ్చయించి సమ్మదమువలన
నొకవిప్రసుతునకు నకలంకమతి నిచ్చె
నంత నాద్విజుఁడు మధ్యాహ్నసమయ
మునఁ గృతోద్వాహుఁడై మొనసి సాయం

కాలమున సరోవరతీరమునకు నరిగి

తే. యచట సంధ్యాదికృత్యంబు లాచరించి
వేర్మి జనుదెంచునెడ విధిప్రేరణమునఁ
జేసి పన్నగదష్టుఁడై చేష్ట లుడిగి
యూథరాముఁడు డపగతప్రాణుఁ డయ్యె. 102

వ. తదనంతరంబ సకలబంధుజనములు బరతెంచి హాహాకార ములతో విలాపము లాచరింపుచు నిజకర్మయోగమున మరణము నొందినయావిప్రునకు నౌర్ధ్వదైహికాదివిధా నము లాచరించి రంత నాభూసురాంగనయును నిజపతి వియోగమునంజేసి విరహితాలంకారయు నత్యంతదుఃఖా క్రాంతయు నై నిజజనకమందిరమ్మున నుండు నెడ. 103

శారద దీర్ఘసుమంగలి యగుట

శా. శ్రుత్యాచారపరాయణుండుజపనిష్ఠుండాగమాంతజ్ఞుఁడుం
బ్రత్యాహారసమాధిధారణముఖప్రవ్యక్తయోగాఢ్యుఁడా
దిత్యద్యోతనుఁ డీశ్వరాంఘ్రికమలాధీనస్వచేతస్కుఁడై
జాత్యంధుండునునైధ్రువుండనుమహాత్ముండేవు డేతెంచినన్.

క. ఆనాతియు నాద్విజునకు
స్నానాదికములను మధురసాహారములన్
మానితమహోపకారవి
ధానంబులఁ బూజసేసె దద్దయు భక్తిన్. 105

తే. ఇట్లు పూజించి మ్రొక్కిన యింతి మెచ్చి
యాద్విజస్మృడు జాత్యంధుఁ డగుటఁ జేసి
లలన విశ్వస్త యగుట దాఁ దెలియలేక
పలికె దీర్ఘసుమంగలీ భవ యటంచు. 106

క. ఈవిధమున నావిప్రుఁడు
దీవించిన యింతి యనియె ధీరో త్తమ నే
నేవిధి చిరంటి నగుదును
దా విశ్వ స్త నని నుడివెఁ దథ్యము గాఁగన్. 107

వ. మహాత్మా మీర లమోఘసంకల్పులును యథార్థవాదు లును మహర్షి స త్తములు గావున భవదాశీర్వచనం బెట్లు సంఘటింప నేర్చు దురంతచింతా భరా క్రాంతనై యున్న న న్నుద్ధరింప మీరలు దక్క నొండు శరణంబు లేదని చరణం బుల వ్రాలియున్న శారదం గటాక్షించి యత్యంతకరుణా రసపూర్ణహృదయుఁడై యమ్మహామునీంద్రుం డిట్లనియె. 108

చ. కమలదళాక్షి యేనిపుడు కన్నులు గాననివాఁడ నౌట నె య్యము దళుకొ త్తఁగా నిను శుభాంగివిగమ్మనియేవచించితిం బ్రమదము దోఁప నీదయినభ క్తికి మెచ్చితిఁ గాని నిన్ను ని క్కముగఁజిరంటిఁజేతుఁగలకాలమునుల్లముపల్లవింపఁగన్.

క. చతురత నుమామహేశ
వ్రతనియమ మొనర్చి వృషభవాహు భవాని
న్మతి నిల్పి పూజ సల్పిన
నతిశయసౌభాగ్య మొదవు ననవరతంబున్. 110

వ. అనిన శారద యి ట్లనియె. 111

క. మునినాథ నీయనుగ్రహ
మునఁ జేసెద నీవ్రతంబు ముదముదలిర్పన్
జనవినుత సవి స్తరముగ
వినుపింపుము దాని తెఱఁగు విశదముగాఁగన్. 112

వ. అని యడిగిన నమ్మహాభాగుం డి ట్లనియె. 113

తే. చైత్రమున నైన మార్గశీర్షమున నైన
శుక్లపక్షంబునందుల శుభదినములఁ
దనరులస దష్టమీచతుర్దశులయందు
వ్రతము సలుపంగవలయు నవశ్యముగను. 114

ఉమామహేశ్వరవ్రతక్రమము చెలుపుట

సీ. ప్రత్యూషమున సరిత్ప్రావనోదకముల
స్నానం బొనర్చి నిష్కలుషమతిని
ధౌతవస్త్రంబులు ధరియించి దేవర్షి
పితృతర్పణములు సంప్రీతిఁ జేసి
క్రమ్మఱ నిజమందిరమ్మున కేతెంచి
ఫలపుష్పతోరణభ్రాజితంబు
నతిరమ్యమును వితానాలంకృతంబును
మణిమయం బైనట్టిమంటపమునఁ

తే. బంచవర్ణవిరాజితపంచపద్మ
రంగవల్లులు దీర్చి సంరంభ మెసఁగఁ
దండులన్యస్తకలశవస్త్రములమీఁదఁ
గనకమయపార్వతీశుల ననుపవలయు. 115

మ. కలుషాపద్వినివారణార్థముగ సంకల్పంబుఁ గావించి ని
శ్చలభావంబునఁ బార్వతీశ్వరుల శశ్వద్భక్తిఁబూజించియం
జలిబద్ధుండు నిమీలితేక్షణుఁడు నై సంతానసౌభాగ్యము
ల్వెలయంబ్రార్థననేయఁగాఁ దగు యథావిధ్యుక్తమార్గంబు

తే. అనిన శారద పలికె నోమునివరేణ్య [నన్.
సిద్ధముగ మన్మనోరథసిద్ధి గాఁగ
సమ్మతంబుగ మీర లిచ్చట వసించి

యిమ్మహావ్రతరాజ మిఁడేర్పవలయు. 117

క. అని చెప్పిన మునివరుశా
సనమున నుత్సాహ మొదవ శారదయును స
జ్జనబంధుసమ్మతంబుగఁ
బనుపడఁ ద్రవ్రత మొనర్చెఁ బ్రాకటభక్తిన్. 118

పంచచామరము.—

మహాప్రసూనభాసమానమంటపాంతరంబున
న్మహీసురోత్తమోపదిష్టమంత్రతంత్రదీక్షలన్
మహేంద్రముఖ్యదేవమానిమాన్య మైనయాయుమా
మహేశ్వరవ్రతం బొనర్చె మంజువాణి యంతటన్. 119

క. కూర్చాసకాంశుకంబులు
శూర్పయుగంబులును గంధసూత్రములు లస
త్కర్పూరవీటికాదులు
నర్పించె సువాసినులకు నతిదృఢభక్తిన్. 120

వ. ఇవ్విధంబున నాశారదావధూటి దనకు నై ధ్రువమహా
మునీంద్రుం డాచార్యుండుగా మార్గశీర్షమాసమున శుక్ల
పక్షచతుర్దశీదినమున సుమామహేశ్వరవ్రతం బుపక్ర
మించి యథావిధ్యుక్తంబుగా భక్తిశ్రద్ధాసమన్వితయై
యొక్కసంవత్సరము సాంగముగా నాచరించి తదనంత
రమున వ్రతోద్యాపనము గావింప సమకట్టి నిజమందిరం
బలంకృతంబు గావించి క్రమ్మఱ బూర్వోక్తం బైనదినంబు
నందుపవసించి పుణ్యతీర్థజలస్నాతయు ధౌతపరిధానధారి
ణియు మౌనవ్రతపరాయణయు నై సాయాహ్నసమయం
బున గృహంబుఁ బ్రవేశించి యచ్చట కదళికాస్తంభశోభిత

మును నవామ్రపల్లవతోరణమాలికాలంకృతంబును బహు విధఫలపుష్పమంజరీసమేతమును రక్తకాంకవితానాలంకృతమును స్వస్తికపద్మాదివిచిత్రరంగవల్లీ విరాజమానము నైనమంటపప్రదేశమున సువర్ణఖచితం బైనభద్రపీఠము నందు జాతరూపమయము లగుభవానీశంకరప్రతిమలు తండులనవ్యస్తకలశవస్త్రోపరిభాగమున నిలిపి భూసురకృత పుణ్యాహమంత్రఘోషణములును నానేకవిధమంగళవాద్య ధ్వనులును జెలంగ సంకల్పం బొనర్చి హృత్పద్మమధ్యమున గౌరీశ్వరధ్యానము గావింపుచు నావాహనాసనార్ఘ్యపాద్యంబులను బంచామృతస్నానవిధులను రుద్రసూక్తాభిషేకములను దుకూలాంబరయజ్ఞసూత్రసమర్పణంబులను మణిమయభూషణములును ఘుమంఘుమితగంధలేపనములను హరిద్రాకుంకుమాక్షతములను గమలకల్హారమాలతీ మల్లికాదిప్రసూనార్చనములను గాలాగరుదశాంగధూపములను కర్పూరనీరాజనంబులను మధురఫలోపహారములను మంత్రపుష్పప్రదక్షిణనమస్కారములను నానేకవిధములం బూజింపుచు నారాత్రి ప్రథమ ద్వితీయ తృతీయ యామంబులు గడపి జాగరణం బొనరింపుచుండు నంత నైవవశంబునం దన్మహోత్సవసందర్శనార్థసమాగతపౌర జానపదసువాసినీబ్రాహ్మణజనములు నిద్రావశులై యున్న సమయంబున. 121

తే. శారదయు నైధ్రువుండు నిశ్చలమనీష
నాలుగవయామమునఁ బూజనములు సలుప
గజముఖునితల్లి యాశ్రితకల్పవల్లి

యంబికాదేవి ప్రత్యక్ష మయ్యె నపుడు. 122

ఆసమయంబునందుఁ దగ నంధకుఁడైనమహాముసీంద్రుఁడుఁ
భూసురకాంతయు స్నుజగభూషణసాధ్వికిసాఁగిమ్రొక్కి పా
ద్యాసనసంవిధానముల నర్చితగా నొనరించిన న్మహో
ల్లాసముతో భవానియును లాలితభాషల వారి కిట్లనెన్. 123

మీభక్తిశ్రద్ధలకును
మీభాస్వద్వ్రతమునకును మెచ్చితి భవదీ
యాభీష్టార్థ మొసంగెద
నో భూసురవర్య వేఁడు ముత్సాహమునన్. 124

అని యానతిచ్చిన యమ్మహాదేవికిఁ బ్రణమిల్లి ద్రువమహా
ముసీంద్రుం డి ట్లనియె. 125

దైవాధిష్ఠితకర్మయోగమున జాత్యంధుండ నై యుండ నో
దేనీ నిష్పతి నైన యీవనిత భక్తిశ్రద్ధ బూజింప నే
జూవే దీర్ఘసుమంగలీ భవ యటంచుక్ స్వస్తిగాఁ బల్కితి
న్నా వాక్యంబు యథార్థమౌనటుల నానందాస్తిగావింపవే.

పతితోడుతఁ జిరకాలము
నతిమైత్రి మెలంగునట్లు నాపిమ్మట స
త్సుతు నొకనిఁ బడయునట్లుగ
నతివకు వర మిమ్ము మది మహోదర మొదవన్. 127

అని ప్రార్థించిన విప్రుని
వినయోక్తుల కలరి శైలవిభుకన్యక నె
మ్మనమున దయ దళుకొత్తఁగ
వనిత స్వీకించి పలికె వాక్యప్రౌఢిన్. 128

శారదయొక్క పూర్వజన్మ వృత్తాంతము చెలువుట.

ఉ. ఓవసుధామరేంద్ర విను మొక్కటిచెప్పెదనీలతాంగిముం
ద్రావిడదేశమం దొకధరామరవర్యద్వితీయపత్ని యై
పావనశీలవృత్తముల భావజతంత్రకలానుభూతి నా
నావిధకైతవంబుల మనం బలరించుచు నుండె భర్తకున్. 129

తే. ఆద్విజన్మాగ్రగణ్యుఁ డహర్నిశంబుఁ
జిఱుతప్రాయంపుపత్ని మచ్చికలు దగిలి
యగ్రభార్యాపరిత్యాగ మాచరింప
నదియు ననపత్యయై మృత్యుపథముఁ జెందె. 130

క. ఆరెండవభార్యయు శృం
గారవిభూషణదుకూలకలితాంగిక యై
గౌరీపూజలు సలుపుచు
సారాచారముల వెలసె జనులు నుతింపన్. 131

మ. స్ఫురదాకారవిలాసవిభ్రమములం బొల్పారి ప్రాణేశత
త్పరయైభామయటంచు పేరువెలయం బ్రఖ్యాతయైయుండఁగాఁ
బొరుగింట న్వసియించువిప్రుఁడొకఁడాపూబోణివీక్షించి త
త్సురతాపేక్షితుఁడయ్యె మన్మథశరక్షుణ్ణాంతరంగంబునన్.

తే. ఆద్విజన్ముఁడు వశ్యమంత్రౌషధాది
సాధనము లెన్నిచేసిన జడత లేక
తను వరింపనిభామను గని తదీయ
సంగమాపేక్ష గ్రుక్కిళ్లు మ్రింగుచుండె. 133

వ. ఇట్లు దురంతరం బైనవిప్రగేహినీవ్యామోహంబున విప్ర
లంభవ్యథాశిథిలీకృతమానసుం డై కోపతాప్రాక్షి యగు
నక్కామినిచే నివారితుం డై యాకాముకభూసురుండు

నిరాశుండై కొంతకాలమునకుఁ దదీయధ్యానపరాయణ
త్వమునఁ గాలవశత్వమునం జెంది క్రమ్మఱ విప్రకులమున
సంభవించి యీజన్మమున దీనిం బాణిగ్రహణము గావించి
యావిధంబున నిధనంబు నొందె నిమ్మత్తకాశినియుఁబతివ్రత
యగునిజసపత్నికి భర్తృవియోగం బొనరించెం గావునఁ
దద్దోషమున నీభవమున నిట్టి దురవస్థ ప్రాప్తించె నని
యానతిచ్చి యమ్మహాదేవి వెండియు నిట్లనియె. 134

తే. ఆద్విజన్మకులావతంసాగ్రపత్ని
పతివియోగాభితప్తయై పలవరించి
కాలగతిఁ జెంది భుజగియై క్రౌర్యమునను
గలుషమతి దీనిభర్తను గరచి చనియె. 135

క. సతిపతుల కెడలు వాపిన
యతివలు కౌమారసమయమందులను విని
ర్గతభర్తృకలై యుందురు
సతతమును ద్రిసప్తజన్మసముదయమందున్. 136

మ. వినుమీ శారద పూర్వజన్మమున నుర్వీదేవతాపత్ని యై
నను బూజించుట నిమ్మహావ్రతము సానందంబుగాఁ జేయుట
న్నినులోలోత్తరునిర్భజించుటను ఖండీభూతదుర్దోషయై
ఘనకల్యాణముఁ జెందఁగాఁగలదునిక్కంబారయన్ భూసురా.

సీ. ఆభామహృదయేశుఁ డగు భూసురేంద్రుండు
దనపత్ని మదిలోనఁ దలఁచి తలఁచి
కొంతకాలంబున కెంతయుఁ దనమేను
విడిచి క్రమ్మఱఁ బాండ్యవిషయమునను
విప్రుఁడై జన్మించి వేదశాస్త్రజ్ఞుండు

ధనవంతుఁడును గృతోద్వాహుఁ డగుచు
నున్న వాఁ డిచటికి మున్నొటయిరువది
యోజనంబులదూర మున్వియందు

తే. నాద్విజన్మసమాగమం బందుచుండు
స్వప్నసమయంబులందు నీచంచలాక్షి
యంతమిఁదట వేదవేదాంతతత్త్వ
ధన్యుఁ డైనట్టియొక్కనందనునిఁ గాంచు. 138

వ. అని యమ్మహాముసీంద్రునకుఁ దెలియంబలికి శారదం గాంచి గౌరిదేవి యి ట్లనియె. 139

మ. యువతీపూర్వభవప్రసిద్ధపతి సంయోగాప్తినీయందుసం, భవ
ముఁ జెందుఁగుమారుఁడొక్కరుఁడురూపఖ్యాతుఁడా మీఁ
దటఁ, ధ్రువమాంగల్యతనీవిభుంగలసిసంతోషంబువర్ధిల్లనీ
భువిలోన న్వివహరించి శాంకరపదంబుఁ జేరు మారూఢిగన్.

క. అని నిర్దేశించి జగ
జ్జనని తిరోహితము నొందె సంయమివర్యుం
డును శారదచేఁ దగఁ బూ
జనమంది నిజేచ్ఛ నరిగె సమ్మదలీలన్. 141

వ. తదనంతరంబ ప్రభాతసమయమున నాశారదయుఁ గాల్య కరణీయములు నిర్వర్తించి వ్రతాంగం బైనహోమము గావించి కుటుంబసంపన్నులును శ్రోత్రియులు నైన బ్రాహ్మణజనములకు గోభూహిరణ్యాదిదానములును వస్త్ర కలశద్వయసమేతములైన ప్రతిమాయుగ్మములును దానము లొనరించి బ్రాహ్మణసమారాధనములు గావించి తదా శీర్వాదములు గైకొని తానును విభుసాన్న ప్రాశనయై

యనుదినమును భవానీశంకరులం దనమనమున నారాధిం
పుచుఁ బితృగేహంబున సుఖమ్మున నుండె ననిచెప్పి క్రమ్మఱ
సూతుం డిట్లనియె. 142

క. అంతట నాశారదయును
సంతసములు జెంది స్వప్నసమయములందున్
మంతనమునఁ బ్రతిదినమును
గాంతునితోఁ గలయుచుండె గౌరీమహిమన్. 143

ఆ. ఆధరామరుండు నటు ప్రతినిశియందు
సమ్మదమున స్వప్నసమయమందు
నావధూటిసుతత మనుభవింపుచు నుండె
దైవమాయఁ జేసి తథ్యముగను. 144

వ. ఇట్లు గౌరీ ప్రసాదమున వరము వడసి ప్రతిరాత్రియందు
నాత్మేశ్వరుం డైనభూదేవునిసమాగమంబుఁ జెందియుండ
నంతట కతిపయదినముల కవ్వధూటి యంతర్వత్నియై
యున్నఁ దల్లక్షణముల పడిఱించి పురమునం గలుగువృద్ధ
బాంధవజనములందఱు నయ్యింతిం గాంచి యిది పుంశ్చలి
యని మనంబున సంశయించి యందఱు నొక్కయెడకుం
జనుదెంచి యబ్బాలిక నచ్చోటికి రావించి తిరస్కార
పూర్వకంబుగా నందఱు నైకమత్యంబున నిట్లనిరి. 145

ఆ. భామ నీవిభుండు పరలోకగతుఁ డయ్యె
నిపుడు నీకు గర్భ మెట్లు కలిగెఁ
దథ్యముగ వచింపు తబ్బిబ్బులాడిన
శిక్ష కర్హురాల వీక్షణమున. 146

క. అని భర్జింపుచు నడిగిన

జనములవాక్యముల కులికి సంత్రాసమున
న్వనితయు సిగ్గు జనింపఁగఁ
బనుపడ వారలకు మారు వలుకక యుండెన్. 147

వ. ఆసమయంబున. 148

ఉ. ఆదరమింతలేక యపు డార్యజనంబులు మంతనంబునఁ
వేదపురాణశాస్త్రపవిం బరికింపుచు జారికాగుణో
న్మాదిని దీని నీక్షణమున న్వపనంబును గర్ణనాసికా
చ్ఛేదముగోత్రదూరతయుఁ జేయుదమంచునునిశ్చితాత్ములై.

ఆ. శారదయును దనకు శరణ మెవ్వరు లేక
మానభంగభీతి మదిని దోఁప
ధీర యగుచుఁ బార్వతీపరమేశులఁ
జిత్త మలరఁగా భజింపుచుండె. 150

వ. ఆసమయంబున. 151

సీ. కామినికిని బహిష్కారంబు గావింప
దలఁచిన సభికులతలఁ పెఱిఁగి
సందేహాములు మాని యందఱు వినుచుండ
నశరీరవాణి యిట్లనుచుఁ బలికె
నీసాధ్వి సౌజన్యభాసమాననుశీల
సరసవివేకభాస్వచ్చరిత్ర
యీమానవతి దేవతామహత్వంబున
గర్భంబుఁ దాల్చె నిష్కలుషవృత్తి

తే. నీవధూటిని బురజను లెవ్వరేని
జారకాంత యటన్న నాక్షణమునందు
వారిజిహ్వలు తునియలు వ్రయ్యలగుచు

జగతిపైఁ బడు మనికి విస్మయము దోఁప. 152

క. అని భయ మొదవఁగఁ బలికిన
విని యంబఱు పరమహర్ష విస్ఫారితలో
చనులై తమమనముల నా
వనిత పతివ్రత యటంచు వర్ణించి రొగిన్. 153

వ. ఆసమయంబున నివ్వెఱగంది యున్నసభ్యులం గనుంగొని తత్త్వవిదుం డైనయొక్కవృద్ధవిప్రుం డిట్లనియె నీప్రపంచం బంతయు నీశ్వరమాయామయం బీసంసారచక్రంబునందు భావాభావ్యంబులు లేవు నీయర్థంబు భగవంతుం డైన పరమేశ్వరుం డెఱుంగుఁగాని యితరులకుం దెలియ నలవి గాదు తొల్లి యువకేతుం డనురాజర్షివీర్యంబు జలంబులం బడినఁ దజ్జలపానం బొనరించి యొక్కకన్యక గర్భంబు ధరి యించె విభాండకమహాముసీంద్రుశుక్లంబు పానంబుసేసి యొక్కహరిణి గర్భంబుదాల్చి ఋశ్యశృంగుం డనుమహా ముని గాంచె సురాష్ట్రం డనురాజు దేహాంబు స్పృశియించి యొక్కకురంగి గర్భిణియై తామసుం డనుమనువుం బడసె ని త్తెఱంగున నుపరిచరుం డగువసురాజవీర్యంబు యమునా జలంబులం బడిన నందొక్కమత్స్యంబు ద్రావుటం జేసి తద్గర్భంబున సత్యవతి సంభవించె మహిమీగర్భంబున మహిషాసురుండు జనియించె సత్యపురంబునం గల్గునారీ జనంబు లొక్కకారణంబున గర్భము దాల్చిరి. వసుదేవ సమాగమంబు లేక రోహిణీదేవి గర్భంబు దాల్చి బల భద్రునిం గాంచె జాంబవతీనందనుం డైనసాంబునిజఠరం బున మహర్షిశాపంబునం జేసి యొక్కముసలం బుద్భవించె

యువనాశ్వుం డనురాజు మునీంద్రాభిమంత్రితంబు లైన జలంబులు ద్రావ తద్గర్భంబున మాంధాత యనురా జుద్భవించెఁ గావున నివ్వనితయు వారలయట్ల మహావ్రతప్రభావంబువలనను మహర్షిపాదసేవనంబువలనను ననిందితంబైన గర్భంబుఁ దాల్పఁబోలు దీనికి సంశయింప వలవ దేతద్గర్భలక్షణంబు నారీజనంబులు రహస్యంబుగా నడిగిన నీయర్థంబు విస్పష్టం బగు నని పలికిన నావృద్ధబ్రాహ్మణువచనంబులకు సమ్మతించి యోషిజ్జనంబు లేకాంతంబుగా నాశారదావధూటి సాంత్వనవచనంబుల నాశ్వాసించి యి ట్లనిరి.154

ఆ. పురుషసంగమమునఁ బొలఁతులు గర్భంబుఁ
దాల్చుచుందు రెపుడు ధాత్రియందుఁ
బురుషహీన వగుచుఁ బొందుగా గర్భిణి
వగుట కేమి హేతు వంబుజాక్షి. 155

క. లోకంబులోన నిట్టి వ
నేకంబులు గలవు దలఁప నిది యబ్బురమే
యేకాంతభావ మొప్పఁగ
నోకోమలి మాకుఁ దెలుపు ముల్లం బలరన్. 156

సీ. అనిన శారద యిట్లులనిన వారలతోడ
వినుఁ డొకదినమున విప్రవరుఁడు
జాత్యంధుఁ డైనట్టిసంయమి చనుదెంచి
యస్మత్కృతార్చన కాత్మనలరి
మాంగల్యవతి వగు మని పల్కి యటమీఁద
నాదువృత్తాంతమంతయును దెలిసి

తనవచనంబు దథ్యంబుసేయఁ దలంచి
రంబిల్లు గౌరీశ్వర వ్రతంబు

తే. సేయ నియమించె నట్లు నే జేయుచుండ
నంత గౌరి ప్రసన్నయై యానతిచ్చె
వత్స త్వత్పూర్వభవపతి స్వప్నసంగ
మంబున జనించు నీకుఁ గుమారుఁ డనుచు. 157

తే. ఇదియ మామకవృత్తాంత మింతకన్న
నన్య మొక్కటి యెఱుఁగ నోయతివలార
సకలమునకును భగవంతుఁ డొకఁడె సాక్షి
యితరజనులకు నీయర్థ మెఱుఁగ నగునె. 158

క. అని శారద వచియించిన
విని యందఱు నిది దలంప విధికృత మనుచున్
ఘనసంశయవిరహితు లై
చనిరి నిజస్థానములకు సమ్మదలీలన్. 159

వ. అంత. 160

క. పదియగునెల నాశారద
సదమలగుణహారు వేదశాస్త్రవిచారున్
మదమాత్సర్యవిదూరు
న్మదననిభాకారు నొకకుమారునిఁ గాంచెన్. 161

వ. అంత నవ్వనితయుఁ బితృసోదరమాతృబంధుమిత్రసమేతం
బుగా నాత్మనందను నుపలాలనం బొనర్చుచు సుఖంబున
నుండునెడఁ గొన్నిదినంబులకు నొక్కపర్వకాలంబున గోకర్ణ
క్షేత్రమునకుఁ బ్రాగ్దక్షిణపశ్చిమోత్తరదేశంబులం గల్గు
సమస్తజనంబులుం జనుదెంచుచున్నయెడ నాశారదయుఁ

సుమారపిత్రాదిసహితంబుగా నాస్థలంబునకుం జని యందు స్నానదానాదికంబుల రుద్రాభిషేకపూజామహోత్సవంబుల భూసురసమారాధనంబులం గొంత ప్రొద్దు గడపి యొక్క మంటపప్రదేశంబునఁ గూర్చుండి సకలప్రజాసందర్శనంబు గావింపుచుండునెడ నచ్చటికి దైవవశంబున మున్ను ప్రతి రాత్రియందు స్వప్నసమయంబునం గానంబడుచున్న పాండ్యదేశసమాగత బ్రాహ్మణునిం గాంచి భవాంతరనిజ వల్లభుండు గావలయు నని సంశయావిష్టచిత్తయై తదేక స్థాన్యమున నిరీక్షించుచుండ నాసమయమున నాభూసుర శ్రేష్ఠుం డమ్మానినిం గనుంగొని తనకు సార్వకాలమును స్వప్నసమాగమం బొనరించునింతి యిదియ కావలయు నని మనమున సందేహింపుచు నాకామిని ముఖలక్షణంబులు నిరీక్షింపుచుఁ దత్సమీపంబునకు వచ్చి యక్కొమలితో నిట్లనియె. 162

క. మదిరాక్షి నీస్థలం బె
య్యది నీతలిదండ్రు లెవ్వ రభిధానం బె
య్యది యీబాలకుఁ డెవ్వఁడు
హృదయేశ్వరుఁ డెవఁడు నుడువు మింతయుఁ దెలియన్. 163

మ. అనిననార్తదయాద్విజేంద్రునకు నాద్యంతంబుగాఁ బొప్పలో
చన యై యాత్మకథానులాపములు లజ్జానమ్రవక్త్రంబుతో
వినుపింప నిని యెంతకష్ట మనుచున్వి ప్రుండు కారుణ్యముక్
జనియింపందలయూచిసుస్థితముగాఁజంద్రాస్యతోనిట్లనున్.

ఆ. వనిత నీవివాహాదినము దప్పకయుండ
నీవిభుండు దీర్ఘనిద్ర జెందె

నీకుమారతిలక మెట్లు నీకు జనించెఁ
దెలియఁ బలుకవలయు దీనివిధము. 165

క. అని పరిహాసముగాఁ బలి
కిన విప్రునివాక్య మాలకింపుచు లజ్జా
వనతాస్య యగుచు నప్పుడు
వనితామణి యూరకుండె వచనరహితయై. 166

సీ. ఇవ్విధంబున నుండి యెలనాఁగ యొక్కింత
తడవు విచారించి ధైర్యమూఁది
యాభూమిసురున కి ట్లని పల్కి నప్పు డో
యనఘు నీ విట్లు న న్నడుగ నేల
నను నీ వెఱుంగుదు నిను నే నెఱుంగుదు
మనల కిర్వురకును మనసు సాక్షి
సంతతం బగుస్వప్న సమయంబునందుల
ననోన్యసౌహార్ద మలరుచుండ

తే. నుదయమం దెను శాపదేయుం డనంగ
ధీకుఁ డితఁ డని సర్వంబుఁ దెలియఁబల్కి
తవ్ప్రీతఫలంబులోన నగ్గం బొసంగి
నిజతనూభవు నిచ్చె నాద్విజున కపుడు. 167

ఉ. భూసురశేఖరుండు నిజపుత్త్రకుఁ గౌఁగిట గారవించి సం
త్రాసము లేక దానితలిదండ్రులచేత ననుజ్ఞ గాంచి సో
ల్ప్రీసము మీరథాత్మలిఖితంబు యథాస్థితిఁ దప్పకుండఁగా
నాసతిఁ జెట్టఁబట్టుకొని యాత్మపురంబున కేఁగె లీలతోన్.

మత్తకోకిల.—

ఇ ట్లైఱుంగున నగ్గరామరుఁ డింటికిం జనుదెంచి య

మ్మత్తకాశిని నాత్మ గేహినిమాడ్కి నెమ్మది నెంచుచుఁ
నృత్తగీతకళాదివిద్యల నెమ్మిఁ గాలముఁ బుచ్చుచుఁ
జిత్తసంభవకేళిఁ దేల్చె విచిత్రబంధము లొప్పఁగన్. 169

వ. ఇవ్విధమున నాదంపతు లశ్రాంతరతికాములై రతికాములు చందమునం బ్రవర్తింపుచు ననేకసంవత్సరములు భూతల మున యథేష్టభోగము లనుభవింపుచుండిరి యంతఁగొంత కాలమున కావిప్రుండు విగతజీవుం డైన నతనితోడ నాశారదయు ననుగమనంబు గావించెఁ దదనంతరం బయ్యిరువురు దివ్యదేహములు ధరియించి విమానా రూఢులై శివలోకమునకుం జని సుఖమున నుండి రని చెప్పి సూతుం డమ్మునీంద్రుల కిట్లనియె. 170

చ. యతివరులార భక్తివినయంబులు మీఱ సుమామహేశ్వర వ్రతకథ యెవ్వరేనియును వ్రాసిన విన్నఁ బఠించినంత సం తతబహుపుత్రపౌత్రధనధాన్యచిరాయురుపేతులై విని ర్గతభయశోక మైనగరకంఠనివాసముఁ గాంతు రెప్పుడున్.

రుద్రాక్షమహత్త్వము

ఉ. అక్షయభోగదాయకమఘాపహరంబు శుభప్రదంబు ఘో
లాక్షమనఃప్రియంబు సకలద్విజబృందనిషేవణార్హమ్ము
మోక్షఫలప్రదంబును సముజ్జ్వలగాత్రపవిత్ర మైనరు
ద్రాక్షమహత్వమెన్నెదనుదాహసులారవినుండువేడ్కతోన్.

క. రుద్రాక్షవిభూషితు లగు
భద్రాత్ములు నిష్కళంకభాగ్యాన్వితు లై
యద్రిసుతావిభుకృప నిరు
పద్రవులై యుందు రెప్పుడు ప్రజలు నుతింపన్. 173

ఆ. భక్తిరహితుఁ డైన భక్తియుక్తుం డైన
నిర్మలాత్ముఁ డైన నీచుఁ డైన
భద్రఫలద మైన రుద్రాక్షము ధరించి
పాపచయమువలనఁ బాయు నరుఁడు. 174

సీ. వేయురుద్రాక్షము ల్కాయంబున ధరింపఁ
బ్రణమిల్లుచుండు దేవవ్రజంబు
పదియాఱు పదియాఱు బాహుయుగ్మములందు
సికయందు రుద్రాక్ష మొకటిఁ జేర్చి
కరమున నఱువది కరములఁ బండ్రెండు
నొక్కటొక్కటి గర్ణయుగమునందు
నతులితాష్టోత్తరశతము వక్షమునందు
ధరియించెనేని శంకరునిపోల్కిఁ

తే. బూజితుండగు మనుజుండు దేజమలరఁ
గనకముక్తాప్రవాళార్కకలిత మైన
విమలరుద్రాక్షసరము కంఠమునఁ దాల్చి
నరుఁడు బ్రత్యక్షశివుఁడన ధరణి వెలయు. 175

సీ. మంత్రంబు రుద్రాక్షమాలిక గణియింప
జప మొక్కటి యనంతసౌఖ్య మొసఁగుఁ
దలను రుద్రాక్షంబు దాల్చి మజ్జనమాడ
సమకూఱు జాహ్నవీస్నానఫలము
రుద్రాక్షధారిమర్త్యుని జెంద వఘములు
కమలబాంధవుని చీఁకట్లకరణి
రుద్రాక్షధరుఁడు దరిద్రుఁడైనను మహా
సామ్రాజ్యయోగనిశ్చలతఁ జెందు

ఆ. రుద్రరూపమైన రుద్రాక్షమును వివి
లాంబుబిందుసేచనంబుఁ దక్కఁ
బుష్పగంధములను బూజించిరేనియు
శివసమర్చనంబు సేసినటుల. 176

క. ఏకత్రిపంచసప్తన
వైకాదశబహుముఖముల నెసఁగుచు నుండున్
శ్రీకరరుద్రాక్షంబులు
శ్రీకంఠమయంబు లగుట సిద్ధం బరయన్. 177

క. ఇందుల కొకయితిహాసం
బిందుకళాధరుహితం బభీష్టప్రద మా
నందకరం బగునది మీ
సందేహము పాయ వినుఁడు సన్నుతులారా. 178

సీ. శ్రీసింధుమేఖలాసీమంతరత్నమై
దీపించు కాశ్మీరదేశమునను
భద్రసేనుం డనుపార్థివోత్తముఁ డుండు
సకలప్రజానురంజనకరుండు
అమ్మహీవిభునకు నాత్మజుం డుదయించెఁ
దరణితేజుండు సుధర్ముఁ డనఁగ
మఱియు నారాజసుమంత్రికి నంచనుం
డొకరుఁడు గలఁడు చారకుఁ డనంగ

తే. వార లిరువురు బాల్యభావమునఁ జేసి
శయనపానాన్నభోజనసమయములను
శాస్త్రపఠనాదివిద్యాప్రసంగములను
జోడువాయక యుందురు వేడుకలర. 179

మ. రణదుద్యన్మణిదీప్యమానకనకగ్రైవేయకోటీరకం
కణహారాంగదనూపురాదుల నలంకారంబు గావించినన్
తృణమాత్రంబునఁ బాయఁ ద్రోచికడువేడ్కల్మీఱ రుద్రాక్షభూ
షణముల్దాల్చురువారలిర్వురుమహోత్సాహంబు దీపింపఁగన్.

క. అక్షీణకృపాకలితక
టాక్షములఁ దదీయజనకు లనురాగమునన్
శిక్షించిన విడువక రు
ద్రాక్షతతు ల్దాల్చు రెపుడుఁ దన్మాణవకుల్. 181

పరాశరుండు భద్రసేనసభకు వచ్చుట.

తే. అంతఁ గొన్నిదినంబుల కరుగుదెంచె
ముదము దోఁపఁ బరాశరమునినరుండు
భద్రమతి భద్రసేనభూపాలుసభకు
వాసవునిఁ జేర గురుఁడు విచ్చేసినట్లు. 182

క. ఎదురేఁగి మ్రొక్కి భూపతి
ముదమున నర్ఘ్యాదివిధుల మునిసుత్రాముఁ
సదమలమతిఁ బూజించెను
మృదుతరగంభీరమధురమితవచనుం డై. 183.

తే. ఇట్లు పూజించి యమ్మానవేశ్వరుండు
విమలమణిమయకనకపీఠమున నునిచి
కుశలసంప్రశ్న మొనరించి కొన్నివార్త
లడిగి ప్రస్తావమున మాని కనియెఁ బ్రీతి. 184

వ. మునీంద్రా మదీయనందనుం డైనసుధర్ముండు నస్మత్ప్రథాని
కుమారుం డయినతారకుండును వీర లిరువురు బాలకులు
మణిమయాభరణంబులు విసర్జించి రుద్రాక్షభూషణాలంకృత.

శరీరులై యుండుచుఁ వీర లిట్లుండుట కెద్ది హేతువు సర్వ
జ్ఞులు త్రికాలజ్ఞులు నైనమీకు లీయర్థంబు సవిస్తరముగా
మాకుం దెలుపవలయు నని యడిగిన భద్రసేనభూపాలు
నకుఁ బరాశరమహాముసీంద్రుం డిట్లనియె. 185

పరాశరుండు సుధర్మతారకులవృత్తాంతంబు దెలిపెడుకథ.

క. జననాథ వినుఁ భవన్నం
దనవరయుష్మత్పితానతనయులగుణములో
ఘనచరితంబులు దెలియఁగ
వినుపించెద వీరిపూర్వవృత్తాంతంబుల్. 186

క. నంది గ్రామం బనుపుర
మందముగా నుండు కోసలావని సతతం
బందుండు నొక్కఁ డె మనో
నందిని యనువారవనిత నవయౌవన యై. 187

సీ. చతురంతయానము ల్చామరచ్ఛత్రము
ల్భాసురతరములౌ పాదుకలును
లాలితామూల్యదుకూలాంబరంబులుఁ
దపనీయపర్యంకతల్పములును
ఛత్రమాల్యములు దాసీదాసజనములు
గోమహిష్యాదికస్తోమములును
కర్పూరమృగమదగంధలేపనములు
మణికాంచనవిరాజమానగృహము

తే. భూషణంబులు మృష్టాన్న భోజనంబు
నప్రమేయధనంబు ధాన్యాదికములు
గలిగి పరిపూర్ణభోగభాగ్యముల వెలయు

శంబరాంతకఘోటి వేశ్యావధూటి. 188

మ. శివనామస్తవముల్ శివార్చనములుల్ శ్రీకంఠసంసేవయు
న్నివభక్తాంఘ్రిసరోజవందనములున్నీలంబు ధర్మంబు స,త్యవ
చోరక్రియువిప్రభక్తియునుసాహార్దం బొగిం గల్గియ,య్యా
వతీరత్నముకామచారిణియునై యుండున్బ్రమోదంబునన్.

క. తలపొడవు ధన మొసంగిన
పలుగాకులతోడ మద్యపానీయులతో
గులహీనులతోడను రతి
సలుపదు తద్వారకాంత స్వప్నమునందున్. 190

కుక్కటకథనము.

క. అక్కామిని క్రీడార్థము
మక్కువతోఁ బెనిచె నొక్కమర్కటవరముల్
గుక్కుటమును దద్ద్వితయం
బక్కజముగ నింతి మ్రోల నాడుచు నుండున్. 191

తే. వానరమునకు రుద్రాక్షవలయహార
కంకణాంగదముద్రికాకర్ణకుండ
లాద్యలంకారము లొసంగి యబల యొకటి
చూళికను గట్టె నలతామ్రచూడముగను. 192

చ. అనిశము తద్విలాసవతి యాహ్వలు గొల్వఁగ నాట్యమంటపం
బునకరుదెంచివాద్యరవముల్చెలఁగ న్నటియింపుచుండఁగాఁ
గనుఁగొని యభ్యసించి కుతుకం బలరంగమనీయగీతన,ర్తన
ములుసల్పుచుండుదురుదారునువారునుతామ్రచూడముల్.

వ. ఇవ్విధంబున నవ్వారాంగనారత్నం బనేకవిధములం గ్రీడిం
పుచు నభీష్టభోగంబులనుభవింపుచుండు నంతటఁ గొన్నిదిన

ములకు భూతి త్రిపుండ్రరుద్రాక్షమాలికాధారణుండును జటిలుండును ప్రకోష్ఠభాగప్రదీపితమణికంకణుండును మహాధనికుండును శివవ్రతుండును నగు నొక్క వైశ్యుండు రంభాసమాగమంబునకుం జనుదెంచు నలకూబరువిధమునఁ దద్గృహమునకు వచ్చినం గని యతని నర్ఘ్యపాద్యాదిసత్కారముల సంతుష్టుం గావించి సాదరముగాఁ బీఠమునఁ గూర్చుండ నియమించి సరసానులాపములం గొంత ప్రొద్దు పుచ్చి వెండియుఁ బరిహాసమ్ము దోఁప నవ్వారకామిని యిట్లనియె. 194

వేశ్యావైశ్యసంవాదము.

క. శంకరునిభుఁడవు భూషా
లంకృతదేహుఁడవు భద్రలక్షణుఁడవు నా
మాంకంబుగ ముంజేతను
గంకణము ధరింప నేమి కారణ మధిపా. 195

క. నీకేటికి వైశ్యోత్తమ
యీకంకణరాజమిమ్ము హితమతి వెలయన్
నాకభిమతమై యున్నది
వీకన్ ధరియింతు లోకవిఖ్యాతముగన్. 196

చ. అన విని వైశ్యుఁ డిట్లనియె నంబుజలోచన నాదుకంకణం
బనుపమరత్నసంయుత మనర్ఘ్యము గావున దీనిమూల్యమెం
తని వచియింపఁగాఁ బగు మహాధనకోటిశతంబు లిచ్చి నీ
మన మలరన్ ధరింపు మిఁక మచ్చికతోడుత నీ కొసంగెదన్.

మ. అనిన న్వారవధూటి యిట్లనియె వైశ్యాధీశ మీబోంట్లకుం
జనునే వేశ్యలకిచ్చిమూల్యమడుగన్ సంభోగవాంఛాకృతిన్

ధనరత్నాభరణాదు లిచ్చు టరుదే ధన్యుండ వీవట్లుగా
వున నీకంకణమిచ్చి చిత్తమలరఁ భోగింపుమత్యాదృతిన్. 198

వ. అనిన విని వైశ్యుఁ డిట్లనియె. 199

చ. వినుహారిణాక్షి యిద్ధరను వేడుకకున్వలలేదుగావున
న్నొనుమిదె రత్నకంకణముఁ గూరిమి నిచ్చెదనైన దీనికిఁ
దినముల సంఖ్య దెల్పుము మదీయమనోరథసిద్ధికై యన
న్వినికలకంఠి పల్కెఁ బృథివీస్పృశుఁ జూచి గభీరభాషలన్.

తే. యామినీత్రయపర్యంత మాత్మనాథ
నాదుదేహంబు భవదధీనం బొనర్తు
సత్యమీపల్కు దీనికి సాక్షు లక్క
చంద్రులని చాటిచెప్పె నాచంద్రవదన. 201

క. విహితక్రియ వర్తింతును
సహధర్మిణి నగుదు నంచు సమ్మతముగ న
మ్మహిళారత్నము వైశ్యుని
మహితోరఃస్థలము ముట్టె మమతదలిర్పన్. 202

సీ. అప్పుడు పల్లవుం డైన వైశ్యాగ్రణి
కాంతకు రత్నకంకణ మొసంగి
మఱియును దా నొక్క మణిమయలింగంబు
నతిగోప్యముగ దాఁచుమనుచు నిచ్చె
నెప్పుడు భిన్నమౌ నిమ్మహాలింగంబు
నప్పుడు విడుతుఁ బ్రాణానలముల
నని వచించిన నట్ల యగునంచు నాట్యమం
టపమున నొక్కచో డాచి వచ్చి

తే. యాలయంబున కేఁగి మృష్టాన్నపాన

ములను బరితుష్టిఁ బొంది నిర్మలసువర్ణ
తల్పముల వైశ్యవిటుఁడును దానుఁగూడి
పంచశరకేళి నటు పవ్వళించియుండె. 203

క. ఈరీతిని శయనింపఁగ
నారేయి నహేతుకముగ నగ్నిజ్వాలా
ఘోరంబై యల నాట్యా
గారము సందగ్ధమయ్యెఁ గర్తానుగతిన్. 204

ఆ. అంత వారకాంత యచ్చటి కేతెంచి
చిత్తసాధ్వసంబుఁ జెందియున్న
కీశకుక్కుటముల పాశంబు లూడ్చిన
బంధముక్తి దనరఁ బరచె నవియు. 205

సీ. స్తంభంబుతోడ నిర్దగ్ధమై శకలీకృ
తం బైన రత్నలింగంబుఁ గాంచి
వైశ్యుండు వేశ్యయు వ్యథఁజెంది రప్పుడ
య్యతివకు నాతఁ డిట్లనుచుఁ బలికె
నంగన వినుఁ శివలింగంబు నిర్భిన్న
మైయుండ జీవించు టర్హ్యమగునె
కావున నీదు కింకరుల నియోగించు
చితిసేయఁ బంపుము సిద్ధముగను

తే. నిప్పు డఖలామరులును బ్రహ్మేంద్రవిష్ణు
లాదిగా వచ్చి వలవదటన్న వినక
నభవు మది నిల్పి దహనంబునందుఁ జొచ్చి
యిపుడ ప్రాణపరిత్యాగ మాచరింతు. 206

గ. ఇట్లు దృఢనిశ్చయుం డై యున్న యతని యభిప్రాయం
బెఱిఁగి యవ్వైశ్యయుఁ బురబాహ్యప్రదేశంబున్నఁ జితి
గావించిన నవ్వై శ్యుండు సూర్యోదయానంతరంబునఁ గాల్య
కరణీయంబులు నిర్వర్తించి యచ్చటికిం జనుదెంచి శంకర
పథధ్యానం బొనరింపుచుఁ బ్రజ్వలితాగ్నికిఁ బ్రదక్షిణత్రయం
బొనరించి సకలజనంబులు కనుంగొనుచుండ నందుఁ
బ్రవేశించె నంత నవ్వనితయుఁ దన్మరణంబునకు బాష్ప
పూరిత లోచన యై నిర్వేదించి నిర్మలం బయినధర్మంబు
మనంబున విచారించి తాను నవ్వై శ్యునితోడ ననుగమ
నంబుఁ జేయుదునని నిశ్చయించి నిజబంధుజనంబుల నవ
లోకించి యిట్లనియె. 207

తే. ఇతనిచే రత్నకంకణ మే గ్రహించు
సమయమున సూర్యచంద్రకసాక్షికముగ
బాస యిచ్చితి నే నీకు భార్య నగుదు
మూఁడహోరాత్రములటంచు ముదితలార. 208

క. కావున దైవవశంబున
నీవైశ్యుఁడు మృతినిబొందె నిపు డట్టుల నీ
పావకుముఖమున నేనును
నావల్లభుతోడఁ గూడ నరిగెద ననినన్. 209

వ. అపుడు వార లిట్లనిరి. 210

మ. తగునే వారవధూటికి న్నిటులతోఁ దా వహ్ని సొ త్తౌరఁగా
నగరే తోడికులాంగనామణులు విన్నం బూర్వ మేదైన ని
జ్జగతిఁ బెద్దలు చెప్పఁగా వినము నీచారిత్ర మత్యద్భుతం
బగునో హోయిఁకఁజాలునెక్కడివి వేళ్యాస్త్రీలకుఁ సత్యముల్.

మ. విటుల న్మచ్చికచేసి మైత్రి మెఱయన్విత్తంబులార్జించుటో
ఘుష్టికాసిద్ధియు మంత్రసిద్ధి యనుర క్తు ల్మిఱు సాధించుటో
స్ఫుటవీణాదికహృద్యవాద్యములనే ప్రొద్దున్వినోదించుటో
చటులజ్వాలకృశానునందుఁ జొర వేశ్యాస్త్రీలకుఁ ధర్మమే.

క. అని పలికిన బాంధవులం
గనుఁగొని యక్కాంత యనియెఁ గలలో నైనం
జనునే బొంకులు పలుకఁగఁ
దనువులు నర్థములు సిరియుఁ దగు నిత్యములే. 213

తే. సత్యభాషణ మిహపరసాధకంబు
సత్యవాక్యంబు ధర్మంబు జయకరంబు
సత్యమున సర్వశుభములు సంఘటిల్లుఁ
గాన సత్యంబు జనులకుఁ గలుగవలయు. 214

క. రవి పడమట నుదయించినఁ
గువలయబంధుఁడు మహోష్ణగుణుఁడై యున్నఁ
భువిపైఁ దారలు డుల్లినఁ
బ్రవిమలసతోక్తి విడువ భామినులారా. 215

వ. అని యిట్లు దృఢనిశ్చయంబుగాఁ బలికి బాంధవజనముల నొడంబఱిచి యవ్వారకామిని యాతఃక్షణమున మంగళస్నానము గావించి జాంబూనదాంబరయుగ్మధారిణియై హరిద్రాంజనసిందూరకాదులు ధరియించి పురంబునం గల బ్రాహ్మణోత్తముల రావించి తనగృహామునం గల ధనకనకవాహనంబులును సమూల్యకాంచన మణిమయాభరణములు ననేకగోమహిష శిబికాసన శయ్యాప్రముఖ సర్వవస్తువులును వారలకు సమర్పించి పరమేశ్వరధ్యానంబుఁ

గావింపుచు హుతాశనునకుఁ ద్రివారముగాఁ బ్రదక్షిణ
నమస్కారంబు లాచరించి భూసురో త్తములకుం బ్రణమిల్లి
పౌరజానపదవర్గంబు లాబాలవృద్ధంబుగా నిరీక్షింపుచుండ
ముకుళీకృతకరకమలయై దహనంబునం బ్రవేశించుసమయం
బున. 216

మనోరంజనికి సాంబమూ ర్తి ప్రత్యక్షంబగుట

మ. ధవళాంగుండు శశాంకశేఖరుఁడు భ క్తత్రాణపారీణుఁ డిం
ద్రవిరించ్యాదులు చుట్టుఁ గొల్వ వృషభోద్యద్వాహనా
రూఢుఁ డై, భువియు న్నింగియు వెల్గుచుండ గిరిరాట్పుత్రీ
సమేతంబుగా, శివుఁ డేతెంచి కరంబుఁ బట్టి తిగిచెఁ శీఘ్రంబు
వారాంగనన్. 217

వ. అంత. 218

శా. ఆవేశ్యాంగన ఫాలలోచను శశాంకాదిత్యకోటిప్రభున్
దేవర్షిస్తవనీయపాదకమలున్ దేదీప్యమానాంగునిన్
భావాతీతచరిత్రుఁ గాంచి విలసద్భక్తిన్ ప్రణామంబులన్
సేవల్సేయుచునుండె భీతయగుచున్ జిత్తంబురంజిల్లఁగన్. 219

సీ. అంత నాపరమేశుఁ డయ్యింతిఁ గనుఁగొని
పలికెఁ గారుణ్యార్ద్రభావమునను
నీదుధర్మ్మమును నిర్మలజ్ఞానంబు
సత్యంబు దృఢభక్తిసౌష్ఠవంబు
శీలంబుఁ దగఁ బరీక్షించుటకై యేను
వైశ్యరూపముఁ బూని వచ్చి తబల
మంటపదాహంబు మణిలింగభిన్నంబు
నింతయు నామాయ యెంచిచూడ

తే. నిన్ను మెచ్చితిఁ గోరుము నీకు వలయు
నట్టివరము లొసంగెద నాదరమున
నాయురారోగ్యభాగ్యసౌఖ్యాదికముల
ననిన హరుఁ జూచి పలికె నయ్యంబుజాక్షి. 220

తే. వేవ తావకపదయుగసేవ దక్క
నన్యవర మొల్ల మఱి త్రిలోకాధిపత్య
మైన నటుగాక బంధుమిత్రాదులకును
దనకుఁ గైవల్య మొసఁగు నిస్తంద్రతేజ. 221

చ. అన విని యమ్మహాత్ముఁడు దయారస ముప్పతిలంగఁ బల్కెఁ నో
వనజదళాక్షి బంధుపరివారయుతంబుగ దివ్యపుష్పకం
బున వసియింపుమన్న విరిబోణియు నట్లు యొనర్చి వేడుకఁ
జని పరమేశలోకమున సంతసమందుచు నుండె నంతటన్. 222

క. జననాథ దగ్ధమంటప
మున నుండక వెడలి దూరముగ నరిగిన య
వ్వనచరము నీతసూజుఁడు
దనరఁగఁ గుక్కుటము మంత్రితనయుం డయ్యెన్. 223

క. అరయఁగ నీబాలకులకు
మురువుగఁ దమపూర్వజన్మమున రుద్రాక్ష
ధరణములు దాల్చుకతమున
హరకృప నుత్తమకులోదయము గల్గె నృపా. 224

వ. అని యివ్విధమునఁ దెలియఁబలికిన నమ్మితోపమానము
లగు పరాశరమహామునీంద్రువచనము లాకర్ణించి సంతుష్ట
హృదయుండై భద్రసేనమహీనాథుం డమ్మహాత్మునితో
వెండియు నిట్లనియె. 225

క. మునినాథ భవద్దర్శన
మున నజ్ఞానంబు పాసె ముక్తి లభించె
న్మనమలరఁగ సత్సంగతి
జనవితతికిఁ గామధేనుసదృశముగాదే. 226

క. అటుగావున నేనీక నొ
క్కటి యడిగెద నిక్కుమారుకథ తెలియుట కీ
విటమీఁద నితనియాయుఃప
టుతరకీర్తిప్రతాపబలములు చెపుమా. 227

వ. అని యడిగిన నారాజునకు వసిష్ఠపౌత్రుం డిట్లనియె. 228

ఆ. వాచ్యమయినపలుకు వచియింపఁగాఁ దగుఁ
బలుకఁ దగనిపలుకు పలుకఁగూడ
దెంత ధీరులైన సంతాప మందుదు
రట్లు గాన నిక్కు మాడఁ జనదు. 229

క. అయినను నిమ్మపటుంబగు
మానసమున నడిగెదీవు మను జేంద్ర భవ
త్సూనునివార్త యథాస్థితి
యేను వచించెద మదీయహితుఁడవు గానన్. 230

క. నరవర నీనందనునకుఁ
బరమాయుర్వత్సరములు పండ్రెండగు ముం
దఱఁగా నష్టమదినమున
మరణము ప్రాపించు నీకుమారున కనఘా. 231

క. అని నిశ్చయముగఁ బలికిన
మునివచనము కర్ణశూలముగఁ దోఁపఁగ నా
జనపతి భీతాత్మకుఁడై

విని శోకాక్రాంతుఁ డగుచు వివశుం డయ్యెన్. 232

ఆ. అంత నామునీంద్రుఁ డత్యంతకృపతోడ
నానరేంద్రచంద్రు నాదరించి
వత్స భయముఁ జెంద వలదు వినుము మింక
హితమ్మదూక్తు లిప్పు డే వచింతు. 233

క. వేయేటికి శ్రీరుద్రా
ధ్యాయజపస్నానముల యథావిధి సలుపన్
బాయక నీసుతునకు దీ
ర్ఘాయుర్దాయంబు గల్గు నవనీనాథా. 234

వ. అని చెప్పిన యమ్మహాముసీంద్రునకు నరనాథుం డి ట్లనియె.

క. శ్రీరుద్రాధ్యాయజపం
బేరీతి నొనర్పవలయు నెవ్వరు దైవం
బారయఁ దత్ఫల మెయ్యది
యారూఢిగఁ దెలియఁ బల్కు మాదరమొదవన్. 236

వ. అని యడిగిన రాజునకు ముసీంద్రుం డి ట్లనియె. 237

పరాశరుండు భద్రసేనమహారాజునకు రుద్రాధ్యాయ ప్రభావం బెఱిఁగించుట

సీ. ఆదికాలంబున నభవుఁ డొక్కఁడు దక్క
నొగి జగంబులు లేక యుండు నంత
నజుఁ డవ్యయుఁడు సచ్చిదానందమయమూర్తి
యాద్యుఁడు శంకరుం డైనశివుఁడు
తనరజోగుణమున ధాతను నిర్మించె
సృష్టికార్యం బెల్లఁ జేయుటకును

వేదంబుల నొసంగి వేదార్థసారమై
యెసఁగు రుద్రాధ్యాయ మిచ్చెనపుడు

తే. అమ్మహాధ్యాయమును బూర్వాలైనమునులు
భృగు మరీచ్యత్రిముఖులు సంప్రీతిదోప
నభ్యసించిరి వారలయనుమతమున
సంగ్రహించిరి భువిలోనిసకలబుధులు. 238

మ. ధరణీనాథ తదీయశిష్యసుతసంతానోపదేశంబులన్
ధరణింగల్గిన మానవోత్తములు రుద్రాధ్యాయపాఠంబునన్
దురితోచ్చాటనదక్షులై మఱియు నిర్దుష్టాత్ములైయుండఁగా
నరకావాసము శూన్యమైనఁ గని కీనాశుండు దైన్యంబునన్.

యముండు బ్రహ్మసభకుఁ బోవుట

క. ఆనలినజుసన్నిధికిని
భానుసుతుం డరిగి భక్తిఁ బ్రణమిల్లుచుఁ ద
న్మానసమునఁ గృప దోఁపఁగ
దీనోక్తులఁ బలికె నిట్లు దివిజులు వినఁగన్. 240

సీ. ఓపద్మగర్భ నే నొకవార్త వినుపింతు
నది యథార్థంబు మహాద్భుతంబు
నరులు రుద్రాధ్యాయనిరతులై యనిశంబు
విగతదోషులును బవిత్రచరితు
లగుచు దీర్ఘాయుష్కులై సుఖంబుననుండి
కడపటి శంకరుకరుణచేత
సాలోక్య సారూప్య సామీప్య సాయుజ్య
ముక్తులు గాంతురు ముదము వెలయ

ఆ. నస్మదీయలోక మంతయు శూన్యమై

కాంతిరహిత మగుచుఁ గానఁబడియె
నిప్పు డీయోజనతను నే నెట్లు వసియింతు
దీని కొకయుపాయ మానతిమ్ము. 241

క. చిత్రుఁడును జిత్రగుప్తుఁడు
పత్రంబులు గట్టి మూలఁ బడవైచిరి హా
చిత్రంబుగ మద్భృత్యులు
సత్రప్పులై యుండు రాత్మసదనములందున్. 242

సీ. బ్రహ్మఘ్నులును సురాపాయులు కాంచన
తస్కరు ల్వనగృహదాహకులును
ధర్మహీనులును గృతఘ్నులు పుష్పిణీ
గమనులు విశ్వాసఘాతకులును
గుటిలవంచక ఖలక్రూరపాతకులును
వేదాన్నకన్యకావిక్రయులును
హరిహరద్వేషులు నాత్మకర్మత్యాగు
లత్యహంకారాత్ము లాదియైన

తే. జనులు నిరతంబు మత్పురంబునకు వచ్చి
యుండుదురు కోటిసంఖ్యల నుత్కటముగ
నట్టిపురమున కిపు డొక్కఁడైనఁ జేరఁ
డేమనుచు విన్నవింతు నే నోమహాత్మ. 243

వ. అని విన్నవించిన సమవర్తికిఁ బరమేష్టి యి ట్లనియె. 244

మ. అరుదై పొల్తు రవిద్యకుం దుహితలై యశ్రద్ధయు న్మందతా
కరదుర్మేధయు వీర లిర్వురు పగ ల్రాత్రుల్లోకముం జేరి యా
నరసంఘంబులచిత్తము ల్చలన మందంజేతు రట్లైన య
న్నరకస్థానము పూర్ణమై వెలయు సంతాపంబు నీకేటికిన్. 245

క. అని పలికి కమలగర్భుం
డిననందను వీడుకొలిపి హితముదలిర్ప
న్మన మలరఁగ నయ్యిరువుర
కనుమతి గావించి పనిచె నవనీస్థలికిన్. 246

ఆ. అట్లుగాన నరుల కశ్రద్ధతోఁ జేయు
నిఖలకార్యములును నిష్ఫలములు
శ్రద్ధతోఁ నొనర్చు జపతపగవ్యూజాది
సకలధర్మచయము సత్ఫలంబు. 247

క. ఇది ముఖ్యం బగుమంత్రం
బిది పరమం బైనతపము నిది సర్వసుఖా
స్పద మిదియె ముక్తిసాధన
మిది బహుపాతకహరంబు నెల్లజనులకున్. 248

వ. అట్లు గావున. 249

శా. రుద్రాధ్యాయపరాయణుండు ఫణిహారున్ సచ్చిదాకారునిన్
రుద్రున్నద్యుదకాభిషిక్తునిగ నిర్దోషస్థితిం జేసి ని
ర్మిద్రప్రజ్ఞఁ దదంబుమజ్జనముఁ దా నిత్యంబు గావింపఁగా
భద్రారోగ్యచిరాయురున్నతులు సంభావించు నెల్లప్పుడున్. 250

వ. అని యానతిచ్చి వెండియు నిట్లనియె. 251

చ. అనఘులు శాంతమానసులు నాగమవేదులు సంశితవ్రతుల్
ఘనతరశైవసూక్తము లఖండితవృత్తి నెఱుంగునట్టిస
న్మనులు జపంబుచేసిన నమోఘతదీయతపోవిభూతిచే
జనవర నీతనూభవుఁ డజస్రశుభంబులు పొందియుండెడున్.

తే. ఇట్లు నియమించినట్టి మునీశ్వరునకు
నమ్మహీపతి వందన మాచరించి

యిమ్మహాకార్యమంతయు హితము మెఱయ
నిచట మీరుండి తగ నిర్వహింపవలయు. 253

మ. అని ప్రార్థించిన సమ్మతించి కృపతో నాశక్తిపుత్త్రుండు స
న్మునిసంఘంబులఁ బిల్వఁబంచి తగఁ దానున్వారలంగూడి పెం
పునఁ బుణ్యద్రుమసప్రయుక్తకటికంబున్నిల్పి రుద్రాగమం
బున సంసిక్తునిఁజేసి రానృపసుతుం బూర్ణప్రభావస్థితిన్. 254

వ. ఇవ్విధమున నారాజనందనుండు మహామును లభిమేచనము
గావింపుచుండునంత సప్తమదినమ్మున నందఱుఁ గనుం
గొనుచుండ మూర్ఛాగతుండై మహామునీంద్రరక్షితుండు
గావునఁ గ్రమ్మఱఁ గొంతప్రొద్దునకుం దెలిసి వారలం గనుం
గొని యిట్లనియె మహాత్ములారా వినుండు దీర్ఘదంష్ట్రుం
డును భయానకుండును దండహస్తుండును నైన యొక్క
మహాపురుషుండు వచ్చి పాశబద్ధుం జేసి నన్నుఁ గొనిపోవు
చుండునంత నతండు మహాబలపరాక్రమవంతు లైన
పురుషులచేత బద్ధుండై దూరంబుగాఁ జనినవిధంబునం
గానంబడియె నేనును భవత్కటాక్షప్రభావంబున లబ్ధ
జీవుండనైతి నని విన్నవించిన ముదంబంది యమ్మహామును
లన్న రేంద్రనందనుం గటాక్షించి యనేకాశీర్వచనంబుల
నభినందించిరి ఆభూపాలుండును నిర్భయుం డై యుండె
నంత. 255

శా. ఆరాజేంద్రుడుసంప్రహృష్టహృదయుండై భూసురేంద్రాళికిన్
భూరిప్రాభవమొప్పదక్షిణలుతాంబూలంబులున్ హేమవా
సోరత్నాదులొసంగి బాంధవవయస్యోపేతుఁడై షడ్రసా
హారంబుల్భుజియించియుండెఁగొలువై యాస్థానమధ్యంబునన్.

భద్రసేనుసభకు నారదమహాముని వచ్చుట

ఉ. పారదశారదాభ్రహిమభానుసుధాఘనపాండురాజసా
కారుఁడు పాకశాసనముఖత్రిదశస్తుతసచ్చరిత్రుఁడు
న్వారిజగర్భనందనుఁ డవార్యమహామహిమానుభావుఁ డా
నారదమౌని వచ్చె నటనంబులు సల్పుచు వీణెమీటుచున్.

తే. ఇట్లు విచ్చేయుమునిపతి కెదురువచ్చి
యర్ఘ్యపాద్యాదిసత్కృతు లాచరించి
విమలకాంచన పీఠోపవిష్టుఁ జేసి
పలికె నరపాలుఁ డంజలీబద్ధుఁ డగుచు. 258

ఉ. మీరు మహాతపోధనులు మిత్రసమానులు సర్వలోకసం
చారులు పుణ్యమూర్తులు నిజంబుగ నద్భుత మైనవార్తలే
మారసి చూచి వచ్చితిరొ యంతయుమా కెఱిగింపుమన్న నా
నారదమౌని పల్కె నరనాథునిఁ జూచి విచిత్రవైఖరిన్. 259

సీ. మునిపుంగవులు నీవు వినుఁడు భూపాలక
యొకవార్త వినుపింతు నుల్లమలర
భవదాత్మజుని గతప్రాణునిఁ గావింపఁ
దలఁచి మృత్యువుతోడ దండధరుఁడు
చనుదెంచి యుండ నాసమయంబున శివుండు
దెలిసి కోపాగ్ని ప్రదీపుఁ డగుచుఁ
దనపుత్రు వీరభద్రునిఁ బంప నాతండు
ప్రమథయుక్తముగ శీఘ్రముగ వచ్చి

తే. త్వత్సుతాలంబచిత్తుఁ గృతాంతుఁ బట్టి
యాఋణంబునఁ బెడకేల నంటఁగట్టి

ముష్టినిహతుల నొప్పించి యష్టమూ ర్తి
సభకు రమ్మని యీడ్చె నిశ్శంకుఁ డగుచు. 260

వీరభద్రయమశివాదము

మత్తకోకిల.—

అప్పుడర్కతనూజుఁ డెంతయు నబ్బురంబుగ సాధ్వసం
బుప్పతిల్లఁగ మేను గంపము నొందఁగాఁ బ్రణమిల్లి మా
యప్ప యేమిటి కింతకోప మహీనవిక్రమశీల నా
తప్పు సైఁచుము వీరభద్ర కృతాపరాధుఁడ నెంతయున్.

మత్తకోకిల.—

ఈనరేంద్రకుమారకుం డిపు డెన్నఁగా గతజీవితుం
డైనవాఁ డటుగాన మృత్యుసహాయతం జనుదెంచితిం
గాని నేరము లేదు నన్నిటు గాసిసేయఁగ నేల యో
దీనరక్షక సోమనందన దేవదేవ జగత్పతీ. 262

క. అని వేఁడిన రవినందనుఁ
గనుఁగొని హరతనయుఁ డనియెఁ గడువడి మాన్యుం
డనఘాత్ముఁడు శతశతమ
యనజీవితుఁ డతనిఁ ద్రుంప నర్హుం బగునే. 263

తే. నీకు సంశయమైన నోసీరజా ప్త
తనయ మీచిత్రగుప్తు రాఁ బనుపు మిటకు
నితఁడు నిజముగఁ బదివేలయేండ్లుఁ బ్రదుకు
రుద్రసూక్తాభిషేచనారూఢుఁడగుట. 264

క. అనిన విని చిత్రగుప్తుని
నినతనయుఁడు పిలువనంపి హితమతి నడుగఁ
విని యతఁడు వచించెను మా

యనములు పదిరెండు నితని కాయు వటంచున్. 265

వ. అని విన్నవించిన చిత్రగుప్తుని వచనంబు లాకర్ణించి యవ్వీర భద్రుండు కృతాంతునిం గనుంగొని యీరాజకుమారుండు వర్షాయుత్రప్రమాణజీవితుండు నీ విందులకు సందేహింపవలదు యీయర్థంబు నీమనంబున దృఢంబుగా నిశ్చయించి క్రమ్మఱ దశసహస్రవర్షప్రమాణజీవితుంగా లిఖియింపు మని యానతిచ్చిన వల్లె యని యమ్మహాదేవువాక్యంబులకు సమ్మతించి మహాభీతుండై యాశమనుం డున్న రేంద్రనందను మృత్యు బంధంబువలనఁ బాపి తదాజ్ఞాప్రకారంబున లిఖియింపఁజేసి తానును వీరభద్రుచేత బంధముక్తుం డయి మృత్యుకింకర సమేతంబుగా నిజలోకంబునకుం జనియె వీరభద్రుండును బ్రమథగణపరివృతుండై తనలోకంబున కరిగె నేను నీవృత్తాం తంబంతయుం దెలిసి మీసమీపంబునకు వచ్చితి నని పలికి వెండియు నారదుం డిట్లనియె. 266

శా. కదనమున వైరివీరుల
మద మణఁచి భవత్సుతుండు మహిం నేలుచుఁ దాఁ
బదివేలేండ్లు వసించును
ముదమున నని చెప్పి చనియె మునివరుఁ డంతన్. 264

క. ఈరుద్రాక్షమహత్వము
ధీరమతిం విన్న జనులు దీర్ఘాయుష్మ
త్పౌరోగ్యభాగ్యయుతులయి
ధారుణి వర్ధిల్లుదురు సదాశివుకరుణన్. 263

మ. ఇవ్విధమున నారదమహాముసీంద్రుం డరిగినఁ దదనంతరమునఁ

బరాశరాదిమహర్షులు తమతమ యాశ్రమములకుఁ జనిరి కాశ్మీరనాథుం డగుభద్రసేనభూపాలుండు శ్రీరుద్రాధ్యాయ ప్రభావంబున నిర్ధూతకల్మషుండై నిజపుత్రసమేతముగా రాజ్యభోగము లనుభవింపుచు సుఖమున నుండె నని చెప్పిన శౌనకాదిమహామునులు పరమహర్షరసావేశపులకీకృతశరీరులై సూతుం బ్రశంసించి యి ట్లనిరి. 269

క. భూతేశభక్తిపరులకు
ఖ్యాతిగఁ గైవల్య మొదవు నజ్ఞానమహా
పాతకసింధునిమగ్నుల
కే తెఱఁగున ముక్తిగలుగు నెఱిఁగింపఁగదే. 270

పురాణశ్రవణమాహాత్మ్యము

వ. అని యడిగిన నమ్మహామునీంద్రులకు సూతుం డి ట్లనియె. 271

ఆ. వేదబాహ్యులకును విప్రబంధులకును
బుద్ధిహీనులకును బుణ్యులకును
శిష్టసేవ్యమైన శివకథాశ్రవణంబు
ముక్తి నొసఁగు మౌనిముఖ్యులార. 272

క. నరు లెవ్వరేని నిర్ధరఁ
బురహరుచరితంబు భక్తిపూర్వకముగ నా
దరమొప్ప నాలకించిన
నరయఁగ శ్రీరుద్రతుల్యు లగుదురు వారల్. 273

క. అవిరతముగ శైవకథా
శ్రవణం బొనరింప శక్తిచాలకయున్నన్
భువి నొకముహూర్తమైనను
వివరముగఁ దదర్ధమైన వినఁగా వలయున్. 274

ఆ. సకలతీర్థములను సకలయజ్ఞంబుల
సకలదానములను జపతపములఁ
గలుగుసుకృత మొకవు ఋణమాత్రమభవుని
కథలు వినిన మనుజగణములకును. 275

క. కలియుగమున మానవులకుఁ
దలఁపఁగ నీశ్వరపురాణతత్త్వశ్రవణం
బులు దక్క నొండుధర్మము
గలదే కైవల్య మొసఁగఁ గలుషము లణఁపన్. 276

చ. అలసుధద్రావిమృత్యుఁడజరామరభావముఁజెందు నొక్కఁడే
సలలితశైవకీర్తనము శంభుకథాశ్రవణంబుల న్వినిన్
శ్చలత నొనర్చుమానవుని సంతతికిం దనకుం దలంపఁగాఁ
గలుగుసమస్తసౌఖ్యము లఖండితవీతజరామరత్వమున్. 277

క. దీనుం డైనను బాలకుఁ
డైన వయోవృద్ధుఁ డైన నభవపురాణ
జ్ఞానంబు గలుగునాతఁడు
మానవులకు వంద్యుఁ డగు సమంచితబుద్ధిన్. 278

తే. దేహిధారిణులకుఁ గామధేనువైన
శివపురాణంబు వచియించు శిష్టజనుల
నీచబుద్ధినిఁ బల్కఁగాఁ జూచెనేని
వాఁడు దుర్గతిఁ జెందు నవశ్యముగను. 279

మ. వరభూతేశపురాణయుక్తమగుచుఁ వ్యాఘ్రాసనాసీనుఁడై
తరుణుం డైనమహీసురుండు బవళింపన్ వృద్ధబ్రాహ్మణుల్వచ్చినం
బురసంహారుకథాప్రసంగమొగి సంపూర్ణంబు గాకుండినం
గురుభక్తిం బ్రణమిల్లఁగాఁదగరుసాంగోపాంగమానంతకున్.

క. దుర్జనశైలాద్రశ్వాపద
వర్జన మగునెడల విప్రవరసభల వృథా
పార్జన సుక్షేత్రంబుల
నర్జనవర్ణనికథాళి నారయవలయున్. 281

తే. శ్రద్ధ వెలయంగ శివకథాశ్రవణ మాచ
రించినఫలంబు గనుట సమంచితమ్ము
శ్రద్ధ లేకున్న నదియెె నిష్ఫలతఁ జెందు
సత్య మిది మౌనులార భూజనుల కెపుడు. 282

క. అంబరకేశునికథ హృ
ద్యంబుగ పఠియించునట్టి ధన్యులకును హే
మాంబరమణిభూషణధన
తాంబూలము లొసఁగవలయు ధార్మికమతు లై. 283

క. శివదేవ సత్పురాణ
శ్రవణావసరంబులందుఁ జయ్యన జనినఁ
నవభోగమధ్యవేళల
నవిరళసంపద్వినాశ మగువారలకున్. 284

సీ. ఉష్ణీషధారియై యొగిఁ బురాణము విన్న
జనుఁడు భల్లూకమై సంభవించుఁ
దాంబూలవరచర్వణం బొనర్చుచు విన్నఁ
దినుచుండు దుర్గతి శునకమలము
నున్న తాసనమున నుండి యాకర్ణింప
వాయసంబై పుట్టు వసుధయందు
వీరాసనస్థుఁ డై విన్న దుర్మానవుం
డర్జునపాదపం బై జనించు

ఆ. పవ్వళించి వినిన పాపపుమనుజుండు
కొండచిలువ యగుచు నుండు ధరణి
వక్త్రసమత వెలయ వచియించినఖలుండు
గాంచు గురుకళత్ర గమనఫలము. 285

క. పౌరాణికు నిందించిన
క్రూరాత్ముడు రౌరవాదిగురునరకములన్
ధారుణి బాధలఁ బొందుచు
ధారుణిపై శ్వానయోనిఁ దగ జనియించున్. 286

చ. ఘనపురజిత్క-థాశ్రవణకాలమునందు దురుక్తులాడిన
మ్మనుజుఁడు గర్దభంబగు క్రమంబునఁదాఁగృకలాసదేహియై
జననము నొందుఁ గ్రమ్మరను శంకరసంహిత లాలకింప కీ
సునఁ జనినట్టివాఁడు వనసూకరమై ప్రభవించు ధారుణిన్.

పంచచామరము.—

పురాణపుణ్యసత్క-థానుభూతి కార్యమంతయున్
విరోధవృత్తి సాగనీక విఘ్న మాచరించు న
న్నరాధము ల్యమాలయంబున న్వసించి క్రమ్మఱన్
గతాసులై జనించుచుండ్రు గ్రామసూకరాకృతిన్. 288

సీ. చిత్తంబు రంబిల్ల శివకథ ల్వినువారిఁ
బ్రాపించు ధ్రువమైన బ్రహ్మపదము
శ్రవణం బొనర్పక సంతోషమందిన
నరులైనఁ గాంతురు పరమపదము
పౌరాణికునకుఁ గంబళవస్త్రశయ్యల
ర్పించిన ఘను లుండ్రు త్రిదివమునను

బుర భేదనుపురాణమునకు సూత్ర మొసంగు
జనులకుఁ గలుగు విజ్ఞానసిద్ధి

తే. బ్రహ్మహత్యాదిదుర్భరపాతకోప
పాతకము లాచరించినపతితుఁ డైన
సంతతపురాణసత్కథాశ్రవణములను
జెందు నిర్మలమోక్షలక్ష్మీసుఖంబు. 289

విదురవంజుళోపాఖ్యానము

వ. ఈయర్థంబునకు సకలపాపక్షయకరంబును సర్వజనమనోహరంబును నతివిచిత్రంబును పురాతనంబు నైనయొక్కయితిహాసంబు గలదు దానిం జెప్పెద నాకర్ణింపుం డని సూతుండు చెప్పందొడంగె దొల్లి దక్షిణదేశంబున భాస్కళసంజ్ఞికం బైనయొక్క గ్రామంబు గల దాస్థలంబున వసించు ప్రాకృతజనులు మూఢులును ధర్మవర్జితులై యుండుదు రచ్చటి బ్రాహ్మణులు దురాచారులును వేదశాస్త్రపరాఙ్ముఖులును లాంగలధరులును గౌటిల్యమార్గసంచారులును ధర్మజ్ఞానవైరాగ్యశూన్యులును నై యుండుదురు మఱియు నప్పురంబునఁ గలుగుకామినీజనంబులు పాపరతులును నై ర్వరిణులును దుష్టబుద్ధులును నాచారవర్జితులు నై యుండుదురు మఱియును. 290

క. ఆగ్రామమునందు దురా
త్మగ్రామణి యనృతవాది మాయావి మహో
దగ్రుఁడు కువిచారుఁడు జా
రాగ్రణి విదురుఁ డన నొకధరామరుఁ డుండున్. 291

ఆ. ఆద్విజాధముఁడు నిజాంగన వర్జించి
నిరత మరిగి వేశ్యనిలయమునకు
మదనశరవిభిన్న హృదయుఁ డై దానితో
సంతతంబుఁ గ్రీడసలుపుచుండు. 292

చ. అతనివధూటి వంజులసమంచితరూపవిలాసవిభ్రమా
న్విత నవయౌవనాగమవివేకవివర్జిత యై స్మరాంబకా
హతి బెగడొంది కుందుచునహర్నిశమున్నకుమారజారసం
గతి విహరింపుచుండె బహుకామకళాకలనైకచాతురిన్. 293

తే. ఇట్లు జారునితోడ్తత నింపుమీఱి
సంగమక్రీడ నుండు నాసమయమునను
వచ్చి తద్భర్త యొకనాఁ డవార్యవృత్తిఁ
బల్లవాధరహృదయంబు జల్లుమనఁగ. 294

క. జారుఁడు కంపము నొందుచు
నారేయి పలాయమానుఁ డై యేగినచో
నారమణి నప్పుడు బలా
త్కారంబునఁ గొప్పుఁబట్టి ధరఁ బడ నీడ్చెన్. 295

తే. ఇవ్విధంబునఁ బడఁద్రోచి యింతిఁ బట్టి
జానుకూర్పరచరణహస్తప్రహార
ములను మర్దింపుచుండ నమ్ముదిత భీతి
యడరఁ దనభర్త జూచి యిట్లనుచుఁ బలికె. 296

క. ధరణీసురవర నీతో
సురతసుఖం బెన్నఁడెఱుఁగ సుస్నిగ్ధవయఃం

పరిపూర్ణగాత్రి నగుటను
జరియింతు యథేష్టగతుల జారులతోడన్. 297

వ. అని పలుకుచున్ననిజపత్నివాక్యంబు లాకర్ణించి సంతప్తహృదయుండైయాబ్రాహ్మణుఁడు భీతచిత్తుండుమ గంపితశరీరుండు నయి పరస్త్రీగమనంబున మహాపాతకం బగునని పలుకఁబడినశాస్త్రంబు మనంబునం దలంచి యల్పసుఖంబున కయి దుర్గతిం బ్రవేశింపవలసె స్మరవిహ్వలంబును మహాపాపకారణంబు నయినమదీయశరీరంబు వ్యర్థంబు ప్రాణావసానకాలంబున భయంకరు లయిన కాలకింకరులం గాంచి యేవిధంబున ధైర్యం బవలంబించి యుండుదు నేరీతి సంతప్తఘోరకర్దమాది ఘోరనరకంబులబాధ లనుభవింతుఁ గ్రమ్మఱ ననేకకోటిజన్మంబులఁ గ్రిమికీటకాదియోనులం బుట్టి నిరంతరదుఃఖపీడితుండ నయి యెట్లుండనేర్తు నామనంబు వేశ్యాజనసంగమం బపేక్షించియుండుఁ గాని నిజభార్యాగమనం బభిలషింపకున్నయది యే నేమిసేయుదు భృగుపాతనశూలాధిరోహణాదిబాధలకన్నఁ గోటిగుణితంబైనసంతాపంబు సమకూరె హా దైవమా పంచశరసాయకాపాతంబుల నిశీథినిసమయంబు లెట్లు గడపుదు నని వగచుచున్నభర్తృవచనంబు లాకర్ణించి నిర్భయం బయినచిత్తంబున నిజవల్లభునకు నాబ్రాహ్మణి యి ట్లనియె. 298

శా. వారస్త్రీరతి నీవు రేయిపవలు న్వ్యర్థింపఁగాఁ జూచి నే
ధీరుండైన మహీసురేంద్ర ననురక్తిం గూడి భోగించితిఁ
దారుణ్యస్థితి నుండుకాంతలకు రత్యాసక్తి లేకుండునే
మేర ల్గా విటు కోపము ల్నెరప నామీఁదఁ ద్విజన్మాగ్రణీ.

క. అని పలికిన యాకామినిఁ
గనుఁగొని బ్రాహ్మణుఁడు పలికెఁ గారుణ్యమునన్
వనితా హిత మగువాక్యము
వినుపించెద వినుము నీదువీనులు దనియన్. 300

మ. తరుణీ నీవిఁకఁ దావకీనవిటలబ్ధం బైనచిత్తంబు వే
సరవోకుండఁగఁ దెచ్చి యిచ్చినను వేశ్యాస్త్రీల కేనిచ్చి త
త్సురతక్రీడలసంచరించెదనుసంతోషంబుగాఁగామత [న్.
త్పరజారావళిఁగూడియుండుముమహోత్సాహంబు సంధిల్లఁగ

తే. అనుచు నొడఁబాటు జెంది నెయ్యంబు మీఱ
నాదురాచారు లిద్దఱు హర్ష మొసవ
నొగి యథేచ్ఛావిహారులై యుండునంతఁ
గాలగతిఁ జెందెఁ బతి గొంతకాలమునకు. 302

క. ఆకామినియును గామో
ద్రేకంబునఁ గొన్ని నాళ్లు దిరుగుచు నంతన్
గోకర్ణక్షేత్రమునకుఁ
బ్రాకటమతిఁ జనియె నొక్కపర్వమునందున్. 303

వ. అట్లు చని యాపంజులయు నమ్మహాస్థలంబునఁ బుణ్యతీర్థం
బులయందుఁ గృతస్నాతయై విభూతిలిప్తఫాలభాగయు
రుద్రాక్షమాలికాధారిణియు నయి యొక్కశివాలయంబు
నకుం జని ప్రదక్షిణనమస్కారంబు లాచరించి యచ్చటఁ
బౌరాణికుండయిన యొక్కవిప్రుండు పురాణపఠనం బొన
రించుచున్నఁ గాంచి తానును దత్సభాసదులతోడఁ గలసి

తత్కథాశ్రవణం బొనరింపుచున్నంతఁ బ్రసంగవశంబునఁ బరపురుషసంగమంబు గావించిన పుంశ్చలీజనంబుల మదన మందిరంబులందు నరకంబున యమకింకరులు సంతప్తలోహ పరిఘంబులు ప్రవేశింపఁజేయుదు రని వచియించిన బ్రాహ్మణునివాక్యంబు లాకర్ణించి యాయింతి మహాభీతచిత్తయై కొంతదడవునకు నావిప్రునకుఁ బ్రణమిల్లి రహస్యంబుగా నిట్లనియె. 304

మ. గతదోషం బగునట్లు మేధతతి గంగాస్నానకోటిక్ర మహో
న్నతిఁ గావించిన నైననిష్కృతులు చెందఁ రానిపాపంబు లే
నతికామాతురవృత్తిఁ జేసితి మహాహంకారతం గ్రొవ్వి యే
గతి నెవ్వారలనాశ్రయింతునిఁకదుష్కర్మంబులన్నాపఁగన్.

క. గురుఁడవు తల్లివి దండ్రివి
నరయఁగ నన్నుద్ధరింప నర్హుండవు భూ
సురవర మన్నరకార్ణవ
తరణోపాయంబుఁ దెలుపు దయసంధిల్లన్. 306

క. అని మది నిర్వేదింపుచుఁ
దనపదముల వ్రాలియున్న తరుణిం గని యా
ఘనవిప్రుఁడు గారుణ్యం
బునఁ గరముల లేవనెత్తి పొందుగఁ బలికెన్. 307

మ. తరుణీ నీవిఁక భీతిఁ జెందకు మహోద్యద్దివ్యయోగంబునం
బరమజ్ఞానము దోఁచె నిప్పుడు భవత్పాపౌఘవారాశిసం
తరణోపాయ మెఱుంగఁబల్కెదనుచింతంబాసి వైరాగ్యత
త్పరవై ధర్మపురాణము ల్వినుము కైవల్యప్తిసీకయ్యెడిన్.

క. పాపచయంబులు పశ్చా
త్తాపంబున శుద్ధిఁ బొందుఁ దద్దయు నుచిత
వ్యాపార మార్యసేవ యు
మాపతిభజనంబు ముక్తిమార్గము లరయన్. 309

క. అవిరతముగఁ బుణ్యకథా
శ్రవణం బొనరింపు మార్యసాంగత్యమునఁ
శివదేవుని భజియింపుము
ప్రవిమలకైవల్యమొదవుఁ బాపము లణఁగున్. 310

తే. శంకరధ్యాననామసంస్మరణములును
దత్కథాకర్ణనములు సంతత మొనర్ప
సమయు నఘములు దొల్లి యజామిళుండు
నామము వచించి కాదె ధన్యాత్ముఁడయ్యె. 311

మ. వనితా నీవు పురాణమల్వినను మనోవాక్కాయకర్మంబులం
దనుగావించినపాపములన్నమయుఁ జెందున్నత్కియాసిద్ధి పు
ణ్యనదీస్నానఫలంబు లబ్బు శివలోకావాప్తి చేకూఁ తెడున్
ఘనవిజ్ఞానవిశిష్టమార్గ మొదవుం గల్గుంజతుర్వర్గమున్. 312

వ. అని హితోపదేశం బొనరించిన యమ్మహీసురోత్తముని పాదంబులకు సద్భక్తిపూర్వకంబుగా వందనంబులు గావించి తదీయాజ్ఞాప్రకారంబున నప్పుణ్యక్షేత్రంబువందు నిత్యంబును తీర్థంబులం గ్రుంకుచుఁ బరమేశ్వరధ్యానం బొనరించుచుఁ బురాణకథాశ్రవణంబు సేయుచు నిర్ధూతకల్మషుఁడై యావిప్రభామిని కొన్నిదినంబులకుఁ బరోక్షంబు నొంది దివ్యశరీరంబుఁ దాల్చి విమానారూఢయై సిద్ధగంధర్వులు

సేవింపఁ బరమేశ్వరలోకంబునకుం జని యచ్చట భవానీ
శంకరులకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి గౌరీ
సమ్ముఖంబున సుఖంబుండి యొక్కసమయంబున నయ్యింతి
భవానికిం బ్రణమిల్లి యి ట్లనియెఁ. 313

తే. తల్లి మామకభర్త భూతలమునందు
సకలదుష్కర్మములుచేసి చనియె నట్టి
బాడబుం డిప్పు డెచట నున్నాఁడొ తెలియ
నానతిమ్మని వేఁడిన నగజ పలికె. 314

మ. హరిణీలోచన నీవిభుండిపుడు వింధ్యారణ్యభూమిన్భయం
కరపైశాచికరూపుఁడై పథికులం గాఁజంపుచున్నాఁడు ము
న్నరకావాసముఁ జేరి కింకరవితానక్రూరశూలాహతిఁ
బరితాపంబును జెందియుండెనని చెప్పన్ దుఃఖితస్వాంత యై.

సీ. కారుణ్య ముదయింపఁ గాంతాశిరోమణి
గిరితనూజకు నమస్కృతి యొనర్చి
శాంకరీదేవి యస్మద్విభుం డట్లుండ
నే నిట్లు లుండుట నీతి యగునె
యేయుపాయంబున నీదుస్స్వభావుండు
పైశాచరూపంబుఁ బరిహరించు
నావిధం బెఱిఁగింపు మనవుడుఁ గ్రమ్మఱ
నగరాజతనయ యిట్లనుచుఁ బలికెఁ

ఆ. జెలువ నీమగండు శివకథాశ్రవణంబుఁ
జేసెనేని పిదపఁ జెందు ముక్తి
యనిన భవ్యభూతి యది యొట్లు సమకూఱు
దేవి నీవ యానతీయవలయు. 316

మ. అనుచున్వేఁడిన సత్కృపాకలితయైయాదేవియుండుంబురుం
డనుగంధర్వుని జేరి నీవిపుడు వింధ్యారణ్యముం జేరి యా
వనమం దొక్కపిశాచరూపుఁ డగుచు న్వ్యర్థించువిప్రుండుత
ద్భనపాపంబు లడంగ శంకరకథాగానంబు గావింపుమా. 317

ఆ. అటుల నాచరించి యతని ముక్తునిఁ జేసి
యిటకుఁ దోడితెమ్ము హితము వెలయ
ననుచు నాజ్ఞయొసఁగ నాతుంబురుండును
జనియె నప్పుడు వింధ్యశైలమునకు. 318

క. నారదసఖుఁ డగు తుంబురుఁ
డారణ్యస్థలిఁ జరించునట్టిదురాత్ముఁ
ఘోరపిశాచశరీరు న
వారితనాదంబు గలుగువానిం గాంచెన్. 319

ఆ. విపులరక్తనేత్రు వికటాట్టహాసునిఁ
బాశబద్ధుఁ జేసి పట్టి తెచ్చి
యొక్కచోట నునిచి ముక్కంటికథలు వీ
ణారవమున గాన మాచరించె. 320

శా. ఆపైశాచికదేహుఁ డీశుకథ లట్లాలించి నిర్ధూతదు, ష్పాప
వ్యూహకుఁడై పిశాచతనువ్యుత్సర్జించి దివ్యస్ఫుర, ద్రూపం
బుంధరియించి ముక్తుఁడగుచున్ రుద్రాక్షమాలాధరుం, డై
పంచాక్షరమంత్రపూతహృదయుండై చెందెఁగైవల్యమున్.

క. ఆపతితుఁడు మును పశ్చా
త్తాపంబు వహించె గానఁ దత్సుకృతమునం

సీపిత మగుశివలోకము
ప్రాపించె నిర స్తకర్మబంధుం డగుచున్. 322

క. పతియాజ్ఞ శిరమునం దిడి
హితముగ వీటలబ్ధవి త్త మిచ్చినకతనన్
సతిగాంచెను సద్గతి దా
నతోయదుష్కర్మరహిత యై మోదమునన్. 323

వ. ఇవ్విధంబునం దుంబురుండు జగజ్జనసీశాసనంబున నా బ్రాహ్మణుని పైశాచత్వంబు నివారించి దివ్యవిమానారూఢునిం జేసి తోడ్కొనివచ్చి పరమేశ్వరసన్నిధానంబున నునిచిన నా బ్రాహ్మణుండును నిజభార్యాసమేతంబుగాఁ బ్రణమిల్లిన నుమామహేశ్వరులు సంతసించి బహుకాలంబు మద్భక్తులై యథేచ్ఛావిహారులరై యుండురని వరం బొసంగినఁ బ్రమోదంబున నుండిరని చెప్పి సూతుం డిట్లనియె. 324

సీ. మునులార వినుఁడు ముముక్షుజనార్హంబు
భద్రప్రదంబు నభంగురంబు
నాయుష్కరంబు నిత్యారోగ్యకరమును
ధన్యంబు సర్వపాతకహరంబు
కామార్థధర్మమోక్షప్రదాయకమును
సామ్రాజ్యఫలదంబు సౌఖ్యకరము
నింద్రాదిసేవితం బీశ్వరాభిమతంబు
విజ్ఞానహేతువై వెలయునట్టి

ఆ. యీపురాణరాజ మెవ్వరు చదివిన
వినిన వ్రాసినను సవిస్తరముగ

భవ్యుఁ డొసఁగు పుత్రపౌత్రాభివృద్ధియు
సకలవాంఛితములు శాశ్వతముగ. 325

శా. దానాత్రప్రపరోపకారసుగుణోద్యజ్జ్యోతిరామన్నల
శ్రీనారాయణమంత్రివర్యులు సదా శ్రీమంతులంబాపుర
స్థానాధిష్ఠితపార్థివేశ్వరునకు న్నవ్వచ్చి నర్పించి ర
జ్ఞానత్రోపణమిూపురాణమిల నాచంద్రార్కమై వర్ధిలన్. 326

శా. కైలాసాచలవాస భక్తజనరక్షాదీక్ష ఫాలాక్ష చం
ద్రాలంకారనిజోత్తమాంగ మునిహృద్రాజీవరోలంబకా
లోలీహానవిభూషితాంగ విబుధాళిస్తుత్యపాదాంబుజా
శూలప్రోజ్జ్వలబాహుదండ గజరక్షోవీరసంహారకా. 327

క. కరుణాకర పరభీకర
పురసంహార భక్తవరద పోషితభువనా
సురకుత్కీలశరాసన
పరమేశ్వర మృత్యుహరణ పరమాత్మ శివా. 328

ఉత్సాహ.—

శ్రీపురాణపూరుషాభ్రసింధుజూట భానుజా
టోపభేదనక్రియాపటుప్రభావ కుక్షీసం
దీపితాబ్జజాండభాండ దేవదేవ భాసురాం
బాపురస్థలీనివాస పార్థివేశ శంకరా. 329

పంచచామరము.—

పినాకినీతటప్రచారభిల్ల వేషభాసురా
పినాకహస్త కృత్తివాస భీమరూప శంకరా
ఘనాఘనాభనీలకంఠ కామదర్పసంహరా
సనందనాదిమానినేవ్య శైలజామనోహరా. 330

గద్యము. ఇది శ్రీరామభద్రకరుణాకటాక్షవీక్షణసమాలబ్ధ
గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర సూరిజనవిధేయ
బడగలనాటి కన్నడవంశోపయఃపారావార రాకాసుధాకర
ఆశ్వలాయనసూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె
అయ్యనార్యతనయ సూరిజనవిధేయ వేంకటరామనామ
ధేయప్రణీతం బైన బ్రహ్మోత్తరఖండం బనుమహాపురా
ణంబునందు విభూతిమహాత్మ్యంబును వామదేవబ్రహ్మ
రాక్షససంవాదమును శ్రద్ధాలక్షణంబును శబరోపాఖ్యా
నంబును ఉమామహేశ్వరవ్రతమహాత్మ్యంబును శారదాచరి
త్రంబును రుద్రాక్షప్రభావంబును కోశకుక్కుటకథనంబును
వేశ్యావైశ్యసంవాదంబును రుద్రాధ్యాయప్రకరణమును
శమనుండు బ్రహ్మసభకుం జనుటయు భద్రసేనుసభకు
నారదుం డరుదెంచుటయు వీరభద్రయమవివాదంబును
బురాణశ్రవణమాహాత్మ్యంబును విదురవంజులోపాఖ్యా
నంబు ననుకథలంగల సర్వంబును బంచమాశ్వాసము.

సీ. శకవర్షగణనంబు శైలరామమునీంద్ర
పరిమితంబైథాత్రి బరఁగుచుండు
యువనామసంవత్సరోపేతకార్తిక
మాసరాజితపౌర్ణమాసియందు
ధన్యులు విష్ణువర్ధనసగోత్రులు జ్యోతి
సుబ్బన్నపుత్రులు సుగుణమణులు
రామన్న లక్ష్మీనారాయణ చెంగల్వ
రాయఁడు నన ముప్పు రమలయశులు

తే. చిత్తముల భక్తివెలయ బ్రహ్మోత్తరాఖ్య
ఖండ మాంధ్రప్రబంధంబుగా ఘటించి
యెలమి నంబాపురముపార్థివేశ్వరునకు
భాసురముగ సమర్పణ చేసిరపుడు.

శా. శ్రీనారాయణుఁ డార్తరక్షకుఁడు రాజీవాయతాక్షుండు వి
జ్ఞానానందమయస్వరూపుఁ డగుకృష్ణస్వామి రక్షించు న
క్షీణప్రజ్ఞుల సుబ్బనార్యసుతులక్ శ్రీజ్యోతిరామన్న ల
క్ష్మీనారాయణులన్వదాన్యమణియాచెంగల్వరాయాగ్రణిన్.

బ్రహ్మోత్తరఖండము సంపూర్ణము.

మొవ్వపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—20-5-1955

పద్యకావ్యములు

		ప్రతి	రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము	...		2	3
అడవివల్లెలు	...		0	8
అధ్యాత్మరామాయణము	...		2	0
అనంతునిఛందము, (ఛందోదర్పణము)	...		2	0
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము	...		1	0
అప్పకవీయము, క్రొత్తకూర్పు	...		5	0
అప్పకవీయవిమర్శ, శ్రీగిడుగు రామమూర్తిగారిది	...		0	12
అంబరీషోపాఖ్యానము, సటీక	...		0	8
అముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము), సటీక	...		8	8
అంజనేయదండకము, హనుమద్దండకము	...		0	4
అన్యాపదేశాలాపాలము, ద్విపద, లఘుటీక	...		0	12
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...		15	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—				
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...		1	8
,, టీక, పాత్రప్రతి	...		8	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...		11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...		7	8
శాంతిసప్తకము	...		7	8
ఆది సభాపర్వములు గలసంపుటము	...		4	0
ఆరణ్యపర్వము	...		4	0
విరాటోద్యోగపర్వములు	...		4	0
భీష్మద్రోణపర్వములు	...		4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...		4	0
శాంతిపర్వము	...		4	0
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...		4	0

	ప్రతి	రూ.	అ.
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది		1	8
ఆంధ్రనామసంగ్రహము, పద్యకావ్యము, మూలము	...	0	4
డిటో సటీక	...	0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబమూర్తుంటువు కాలికో	...	2	0
ఆనందరంగరాట్చందము	...	1	8
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...	0	6
ఆంధ్రశివభద్రాయణము—జనమంచి శేషాద్రిశర్మగారిది, 3 సంపుటములు	...	15	0
7 సంపుటములు	...	18	0
ఆంధ్రభాషార్ణవము	...	1	8
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	1	4
ఉత్తరరామాయణము, చక్కనిముద్రు	...	6	0
ఉత్తరహరివంశము	...	3	0
కవికంఠోక్తి	...	0	4
కవిజనాశ్రయము	...	1	0
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...	0	12
కవిరాజమనోరంజనము	...	1	4
కవిజనరంజనము	...	0	12
కళాపూర్ణోదయము	...	4	0
,, లఘుటీకాసంక్రమణికతో	...	5	8
కృష్ణదండకము	...	0	2
కవిగజాంకుశము	...	0	4
కృష్ణరాయవిజయము	...	1	0
కాశీఖండము	...	3	8
క్రీడాభిరామము	...	1	8
కుమారసంభవము, నన్నెచోడకృతము	...	5	0

		ప్రతి	రూ.	అ.
తుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...		0	8
డిటో గట్టుప్రభువుళ్ళతము	...		0	12
గజేంద్రమోక్షము, సటీక	...		0	10
గయోపాఖ్యానము, ద్విపద (కృష్ణార్జునసంవాదము) గోపమంత్రిది			0	8
గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జ. వే. సుబ్రహ్మణ్యశర్మగారిది			1	0
,, గొర్తి సూర్యనారాయణశాస్త్రిగారిది	...		1	0
గయోపాఖ్యానము, రామసామాత్యునిది	...		0	12
గరుడాచలము-యక్షగానము, పెద్దచ్చు	...		0	6
గణితాగణ్యప్రవర్తనతారావళి	...		0	4
గీతమంజరి, చిలకమర్తి లక్ష్మీనరసింహము	...		0	6
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	...		1	12
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది	...		1	8
చెన్నపురీవిలాసము	...		0	8
చెన్నబసవపురాణము, అత్తలూరి పాపకవి	...		2	8
ఛందోదర్పణము (అనంతునిఛందస్సు)	...		2	0
జైమినీభారతము, పిల్లలమర్రి పినవీరభద్రకవి	...		2	8
తెనుఁగుసమస్యలు	...		0	4
దశావతారచరిత్ర, ధరణిదేవుల రామయమంత్రి	...		4	0
దసరాపద్యములు	...		0	3
దేశింగురాజుకథ (జంగంకథ)	...		0	8
ధర్మాభిరామము, నూతనకవి సూరనకృతము	...		0	12
ధ్రువోపాఖ్యానము, సటీక (భాగవతములోనిది)	...		0	12
నరసభూపాలీయము, సటీక (కావ్యాలంకారసంగ్రహము)			3	0
నలోపాఖ్యానము, సటీక	...		0	12
నలచరిత్ర, ద్విపద, చక్రపురి రాఘవాచార్యప్రణీతము	...		2	4

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎన్ప్లనేడ్, చెన్నపురి.